అక్టోబరు 2001 యువతరం మాసపత్రిక రు.15

# విజయవిహారం

## ఎన్‌కౌంటర్



## పింగళి దశరథరామ్

## మా టార్గెట్ చంద్రబాబు

- 'పీపుల్స్‌వార్' భారతక్క



## హైద్రాబాద్‌లో లేడీడాన్స్

## బురిడీబాబా దేవుడెలా అయ్యాడు?

## కంప్యూటర్ క్లాస్‌రూమ్

లయతో ఇంటర్వ్యూ



నిరుద్యోగులకు కానుక

## నూటొక్క ఉపాధి ప్రత్యామ్నాయాలు

ధారావాహిక

## డర్బన్‌లో దళిత కెరటం



# భలేవారే ... ఇలా ఎక్కడన్నా జరుగుతుందా?... హ్హ హ్హ హ్హ ...

**ఇలాంటి వార్తలు మనం ఎప్పుడైనా, ఎప్పటికైనా చూస్తామా?**



అమెరికా, ఆఫ్ఘనిస్తాన్‌పై యుద్ధం ప్రకటిస్తుంది. ఇండియా దాని మిత్రదేశాలు అమెరికాపై 'ఆంక్షలు' విధిస్తాయి. సహాయాన్ని నిలిపివేస్తాయి. ఆఫ్ఘనిస్తాన్‌తో సమస్యని శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించుకోమని జార్జిబుష్‌ని ఢిల్లీకి పిలిచి భారతప్రధాని వార్నింగ్ ఇస్తారు.

అమెరికాలోని న్యూయార్క్‌లో కొంత భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుని దానికి 'అజాద్ న్యూయార్క్' అని పేరుపెట్టి, మళ్ళీ ఆ 'అజాద్ న్యూయార్క్'లో కొంతభాగాన్ని చైనాకి రానిచ్చేసి దాంట్లో 'కారాకోరం' రోడ్డు వేయిస్తుంది. అమెరికా ఏవన్నా నోరెత్తితే, ఇరువర్గాలూ 'వాస్తవాధీనరేఖ'ని ఉల్లంఘించ రాదని, సమస్యని చర్చలతో పరిష్కరించు కోవాలని ఇండియా వార్నింగ్ ఇస్తుంది.



న్యూయార్కు పేలుళ్ళకి బాధ్యుడైన బిన్‌లాడెన్ వెళ్ళి పాకిస్తాన్‌లోని కరాచీ, క్లిఫ్టన్ ఏరియాలో ఐ.యస్.ఐ. కేటాయించిన విలాసవంతమైన ఫ్లాట్‌లో దాక్కుంటాడు. బిన్‌లాడెన్‌ని అప్పగించమని అమెరికా పాకిస్తాన్‌ని అడిగితే, ఆ పేరుగలవాడెవడూ తమ దేశంలో లేదని పాకిస్తాన్ అధ్యక్షుడు ముషారఫ్ బుకాయిస్తారు. అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ నోర్మూసుకుని ఊరుకుంటారు.

వీడియోలు, సాక్ష్యాధారాలు సమర్పించి,తతత - ఆఫ్ఘనిస్తాన్‌ని, పాకిస్తాన్‌ని 'టెర్రరిస్ట్ స్టేట్స్'గా ప్రకటించాలని అమెరికా ఇండియాని బ్రతిమాలు కుంటుంది.

బిన్ లాడెన్ ఉగ్రవాదికాదని, స్వాతంత్ర్య సమరవీరుడని ముషారఫ్ వాషింగ్‌టన్ వెళ్ళి బుష్‌కి చెబుతారు. బుష్ 'వెర్రివెంగళప్ప'లా ఊరుకుంటారు.

**ఈ జోకులన్నీ సరదాకి. కేవలం నవ్వుకోడానికి. వీళ్ళ మీదో వాళ్ళ మీదో జోకేస్తే జనం నవ్వరు సరికదా, నవ్విపోతారు. అదే జోకుకి జయలలితనో, చంద్రబాబునో, వాజ్‌పాయ్‌నో, అద్వానీనో జతకలిపితే చక్కగా పేలుతుంది. కనుక మనసారా నవ్వుకోడానికి తప్ప ఎవరి మనసూనొప్పించడం మా ఉద్దేశంకాదు. సో ఇట్సాల్ జస్ట్ ఫర్ ఫన్.**
**డోన్ట్ మిస్టేక్ అజ్..... - ఎడిటర్**

## విజయవిహారం

**18**

## ఏమో?



రెండు విమానాలు వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ని కూల్చాయని, మరో విమానం పెంటగన్‌ని పేల్చేసిందని తెలిసి జార్జిబుష్, అధ్యక్షుడికే ప్రత్యేకించిన ఎయిర్ ఫోర్స్‌వన్ విమానాలు ఎక్కి - రహస్య స్థావరానికి పారిపోయి దాక్కుని - అక్కణ్ణించి శత్రువుల గుండెలదిరే ప్రకటనలు ఇచ్చారు.

ప్రమాదం తగ్గిందని తెలుసుకుని మర్నాడు ధైర్యంగా రాజధానికి చేరుకున్నారు.

పరిస్థితుల్ని సమీక్షించడానికి తక్షణం అధికారుల్ని సమావేశపరిచారు.

"ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశ ప్రజలంతా ఏం చేస్తున్నారు?" జార్జిబుష్ ప్రశ్నించారు.

"సూపర్ మార్కెట్లో కావలసిన వస్తువులన్నీ కొనుక్కుని అప్పుడు మనం కోల్డ్‌వార్ కాలంలో నిర్మించుకున్న భూగర్భ నేలమాళిగల్లో దాక్కున్నారు" అధికారులు విన్నవించారు.

"అదేమిటి, నిన్న నేను రహస్య స్థావరం నించి అంత గంభీరమైన ప్రకటనలు ఇచ్చినా ప్రజలు ధైర్యం తెచ్చుకోలేదా?" బుష్ ఆశ్చర్యపడ్డారు.

"వాళ్ళు మీ ప్రకటనలకే భయపడి దాక్కున్నారుసార్" అధికారులు మళ్ళీ మనవిచేశారు.

"అదెలా?" బుష్‌కి మతిపోయినంత పనైంది.

"నిన్న మీరు టెర్రరిస్టులతోనైనా, వాళ్ళకి ఆశ్రయమిచ్చి, ప్రోత్సహించిన దేశాలతోనైనా తేడా చూడకుండా పిచ్చపిచ్చగా బాంబులు వేసి యుద్ధం చేస్తానని చెప్పారు కదా?"

"అవునూ........ దానికి అమెరికన్లు ఎందుకు భయపడుతున్నారు?" బుష్ అయోమయంగా అడిగారు.

"మరి టెర్రరిస్టులకి ఆశ్రయమిచ్చింది, ఇప్పించిందీ, ప్రోత్సహించింది అమెరికానే కదా, మీరు రహస్య స్థావరంలో కూర్చుని అమెరికా మీదే బాంబులు వేస్తారేమోనని ప్రజలు హడలిపోయి దాక్కున్నారుసార్" అధికారులు వివరించారు.

## షాక్

110 అంతస్థుల వరల్డ్ ట్రేడ్ సెంటర్ రెండు టవర్లూ కూలిపోయిన సంగతి అధ్యక్షుడు జార్జిబుష్‌కి తెలియబరిచేందుకు అధికారులు వచ్చారు. ఒక్కసారే అధ్యక్షుడికి ఈ వార్త తెలిస్తే ఆ షాక్‌వల్ల ఆయన ఆరోగ్యానికి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని, ఆయన పర్సనల్ డాక్టర్లు ఆందోళన పడ్డారు.

అందుచేత మెల్లమెల్లగా ఓ క్రమపద్ధతిలో అధ్యక్షుడికి ఈ వార్తని తెలియజేయాలని డాక్టర్ల బృందం నిర్ణయించింది. ఒక డాక్టర్ ధైర్యం చేసి "సార్, ఒక వేళ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఒక టవర్‌లో ఒక అంతస్థు కూలిపోయిందనుకోండి, అప్పుడు మీరేం చేస్తారు?" అని ప్రశ్నించాడు.

అప్పుడు బుష్‌కి చిరాకేసి "ఏం పరాచికాలాడు తున్నావా? అలా జరిగితే ఆ కూలిపోయిన ఒక్క అంతస్థు తాలూకు డెబ్రిస్ (రద్దీ) మీ డాక్టర్స్ బృందంతోటి ఎత్తించి శుభ్రం చేయిస్తాను" అని అరిచారు.

డాక్టర్ల బృందమంతా షాక్‌కి గుండాగి చచ్చిపోయారు.



## నెట్మ్యాజిక్...

అమెరికా అధ్యక్షుడు ముల్లా బిన్ బుష్





లిబర్టీ విగ్రహానికి బురఖా

తాలిబనే నెగ్గితే... అమెరికా ఎలా ఉండబోతుందో... ఇంటర్‌నెట్‌లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. మచ్చుకి ఈ మూడు దురూహలను చూడండి!



తాలిబన్‌మార్కు న్యూయార్క్ సిటీ



# దారుణం

చంద్రబాబు అధికారుల్ని సమావేశపరిచి "అమెరికాలో బాంబు పేలుళ్ళు దారుణం! దానివల్ల మన రాష్ట్రానికి ఐ.టి. రంగంలో రావలసిన 800 డాలర్ల విలువైన ప్రాజెక్టులు ఆగిపోతున్నాయి" అని బాధపడ్డారు.

"అవును సార్, పాపం కర్నాటక వాళ్ళకి రావలసిన 32,000 డాలర్ల ఐ.టి. ప్రాజెక్టులు, తమిళనాడుకి రావలసిన 29,000 డాలర్ల ఐ.టి. ప్రాజెక్టులు కూడా ఆగిపోతున్నాయట" ఒక అధికారి విచారంగా అన్నాడు.

"అయితే ఆ బాంబు పేలుళ్ళు నేనను కున్నంత దారుణం కాదన్నమాట" - చంద్రబాబు ఆశ్చర్యపోయారు.



# రిస్క్ ఎందుకని...

ప్రపంచటెర్రరిస్టు సంస్థల మహాసభ జరుగుతోంది. బిన్‌లాడెన్‌కి అపూర్వమైన సన్మానం జరిగింది. వివిధదేశాల్లో టెర్రరిస్టు నేతలు బిన్‌లాడెన్‌ని అభినందిస్తూ ప్రసంగించారు.

చివర్న బిన్‌లాడెన్‌తో ఇష్టా గోష్టి జరిగింది.

"నాలుగు విమానాల్ని ఆత్మాహుతి దళాల పైలెట్లు నడిపి పేల్చెయ్యడమంటే ప్రశస్తమైన పనే. కానీ మీ వాళ్ళు కొద్దిగా కూడా జంక కుండా విమానాల్ని ఎలాగుద్ది వేయగలిగారు? ఆఖరిక్షణంలో ఒక్క లిప్త మనసు మార్చుకున్నా మీ ఆపరేషన్ ఫెయిలయ్యేది కదా, వాళ్ళు ఆఖరిక్షణం వరకూ అంత పట్టుదల చూపడానికి కారణం ఏమిటి? మీ నాయకత్వ బలమా?, మీ సిద్ధాంత బలమా?" టెర్రరిస్టు నేత ఒకరు లాడన్‌ని ప్రశ్నించాడు.

బిన్‌లాడెన్ చిర్నవ్వు నవ్వి "అదేమోకాని, రిస్కెందుకని మేం ముందరే వాళ్లకి ల్యాండింగ్ నేర్పించలేదు" అని చెప్పాడు.



# ఎక్కడికి?

జార్జిబుష్‌కి ముల్లాఒమర్‌కి హాట్‌లైన్ సంభాషణ.

జా.బు : బిన్‌లాడెన్‌ని మా కప్పగించాలి, డెడ్ ఆర్ అలైవ్, మనిషినైనా శవాన్నైనా.

ము.ఒ : ఎలా, అతిథిని అప్పగించాలంటే మా సంప్రదాయాలు ఒప్పుకోవు.

జా.బు : అప్పగించకపోతే మీ మీద యుద్ధం చేస్తాం, మిస్సైళ్ళూ, బాంబులూ వేసి బూడిద చేస్తాం.

ము.ఒ : ఎలా అప్పగించాలి, ఆయన ఇప్పుడు మా దేశంలో లేడు కదా. బిన్‌లాడెన్ ఆఫ్ఘనిస్తాన్ విడిచి వెళ్ళిపోయాడు కదా..

జా.బు : మేం నమ్మం. ఎక్కడికి వెళ్ళాడు, ఎలా వెళ్ళాడు?

ము.ఒ : ఎక్కడికో తెలీదు, విమానమెక్కి వెళ్ళిపోయాడు.

జా.బు : వామ్మో విమానమా, నాకు తెలుసు బిన్‌లాడెన్ ఎక్కడికి బయల్దేరాడో. (జార్జిబుష్ ఫోన్ పడేసి, వైట్ హౌస్ బయటికి పరిగెత్తారు)

# బుష్ డెన్...!

- బిన్ లాడెన్‌కి, జార్జిబుష్ సీనియర్‌కి ఏమిటి పోలిక?
- జార్జిబుష్ సీనియర్ ఇరాక్‌లో గగనతలంపై ఆంక్షలు విధించి కొన్నాళ్ళు ఇరాక్ విమానాలు ఎగరకుండా చేశాడు. బిన్‌లాడెన్ అమెరికాలో గగనతలంపై ఎలాంటి ఆంక్షలు విధించకుండానే కొన్నాళ్ళు అమెరికాలో విమానాలు ఎగరకుండా చేశాడు.

- వాజ్‌పాయ్ బుష్‌తో ఏమంటున్నారు?
- లాడెన్‌కో పకడో ఔర్ కాశ్మీర్ బచావో

- ముషారఫ్ బుష్‌తో ఏమంటున్నారు?
- లాడెన్‌కో పకడో ఔర్ కాశ్మీర్ దిలావో

- చంద్రబాబు కరీంనగర్ జడ్.పి. అధ్యక్షుడైతే
- తెలంగాణా మీద కాకుండా, న్యూయార్క్ పేలుళ్ళ మీద జిల్లాపరిషత్ సమావేశంలో తీర్మానం ఆమోదించి దాన్ని అమెరికాకి పంపేవారు.

- బుష్ స్థానంలో వాజ్‌పాయ్ ఉంటే ఏం చేసేవారు?
- ఏదైనా ఎన్నికలు ముంచుకొచ్చేదాకా నిద్రపోయి, ఎన్నికలముందు 'దేశభక్తి యుద్ధం' అని హడావుడి చేసేవారు.







- ప్రస్తుతం ఎం.ఎల్.వాదులనగా ఎవరు?
- ఇంకెవరు? ముల్లా ఒమరిస్టులు, లాడెనిస్టులు.

- కమ్యూనిస్టుల్ని 'లెఫ్ట్' అని ఎందుకంటారు?
- 'లెఫ్ట్' అంటే 'వదిలివేయబడ్డ' లేదా 'విడిచిపెట్టబడ్డ' అని అర్థం, అందుకని.

- ప్రస్తుతం లాడెన్‌కి అడక్కుండా ఆశ్రయం ఎక్కడ దొరుకుతుంది?
- 'దండకారణ్యం' (విముక్తి ప్రాంతం)లో.

- లా.. 'డెన్'లో ఈ 'డెన్' ఏమిటి?
- లావుగల టెర్రరిస్టుల స్థావరం (డెన్)

- జా. 'బుష్'లో ఈ 'బుష్' ఏమిటి?
- జబ్బగల టెర్రరిస్టులకి నీడనిచ్చేపొద (బుష్)

బృందం బలాదూర్ అనిపించింది. వీళ్లలో ప్రతి ఒక్కరికీ దౌత్యవేత్తగా వెళ్లగలిగే అర్హతలున్నాయనిపించింది. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ప్రపంచంలో ఒక చిన్న దేశానికైనా భారత దేశం తరపున ఒక దళితుడు దౌత్యవేత్తగా లేకపోవడం. దళితులు అక్కడ చెప్పదలుచుకున్న, చెప్పిన అంశాల్లో అదొకటి.

బేరసారాలే కాదు బహిరంగ వేదికల మీద తమ బాధల్ని వెళ్లబోసుకుని దళిత ప్రతినిధులు అనేక దేశాల ప్రతినిధులను ఉద్విగ్నతను ఆపుకోలేక ఫెడెల్‌కాస్ట్రో 'దళితుల గురించి చర్చించకుండా ఈ సదస్సు జరుగడంలో అర్థమే లేదు' అంటూ ఆవేదనతో వూగిపోయారు. దర్బన్ వేదిక మీద దళితులు అంది వచ్చిన ఏ అవకాశాన్ని కూడా వదులుకోలేదు.

దర్బన్ సదస్సులో ప్లీనరీ, చర్చలు వాదోపవాదాలు కాకుండా మరో ఆసక్తికరమైన అంశం 'బాధితులను మాట్లాడించడం'. Voices of Victims పేర సదస్సు బాధితుల వేదనలు రికార్డు చేసింది. రోజూ వందలాది మంది సదస్సుకు ఎంతోమంది ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వచ్చారు. వాళ్లను తీసుకొచ్చిన ఎన్.జి.వో.లను నేను అభినందిస్తున్నాను. నాకు తెలుసు మీ పరిమితమైన వనరుల్లో అనేకమంది, అనేక జాతులు, తెగలు, ఆదివాసులు, మూలవాసులు ఎన్నో ఆశలతో వచ్చారు. ముఖ్యంగా దళితులు. భారతదేశం నుంచి వచ్చిన దళితులు అనేక బాధలు అనుభవిస్తున్నారు. చదువు కాదు ముఖ్యంగా దళితుల కుల దయనీయ స్థితి వర్ణనాతీతం. వాళ్ల బాధల్ని వేం గుర్తించాం. ఇప్పుడు న్యాయం అని భారత దేశ ప్రతినిధులకు నాయకత్వం వహించిన ఆనంద్‌కుమార్ సదస్సును ఒప్పించగలిగారు. ఏసి మన్నతో పాటు, ఆఫ్రికన్, రోమా దేశాల ప్రతినిధులు, పాలస్తీనా దేశస్తులు దళితులకు సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా 'అంతర్జాతీయ యువజన సంఘటనను ఏర్పరచారు. ఈ సంఘటన కులాన్ని ఒక ప్రధాన అవరోధంగా గుర్తించింది.

అదే విధంగా దళితులు అంతర్జాతీయ దళిత సంఘీభావ సమితిని ఏర్పాటు చేసుకోవడానికి కూడా ఈ సదస్సు ద్వారా

# ఊపిరి పోస్తుందా?


## ఘంటా చక్రపాణి

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సోషియాలజీ,
డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్
యూనివర్సిటీ, హైదరాబాద్







విదేశీ ప్రభుత్వాల ప్రతినిధులు, ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు, మానవ హక్కుల సంఘాల ప్రతినిధులు సమావేశమై ఈ బాధల్ని వినేవారు. ఆ వేదిక మీద మాట్లాడే అవకాశం దళితులకు కూడా వచ్చింది. తమిళనాడు నుంచి వచ్చిన 'మణిమేఘలై' అనే దళిత వితంతువు తన భర్తను కిరాతకంగా చంపి ఆ తలను బావిలో పడవేసిన అగ్రవర్ణపు అహంకారాన్ని వణికే గొంతులో వినిపిస్తున్నప్పుడు హాలు హాలంతా మూగవోయింది. "మేం దళిత జాతి వాళ్లం. మా గ్రామ సర్పంచ్ పదవి దళితులకు రిజర్వ్ అయ్యింది. నా భర్త మురుగేశన్ పదో తరగతి వరకు చదువుకున్నాడు. కూలీ పని చేసుకుని బతికే నా భర్త ఎస్.సి.లకు రిజర్వ్ అయిన సర్పంచ్ పదవికి పోటీ చేయాలనుకున్నాడు... గ్రామస్తులు సాగనివ్వలేదు... ఎన్నో అవాంతరాలు కల్పించారు. ఎన్నికల ప్రక్రియ నిలిపి వేశారు. చివరకు సాయుధ బందోబస్తుతో జరిగిన ఎన్నికల్లో నా భర్త గెలిచాడు... కక్షగట్టిన పెద్దకులాల వాళ్ల నా భర్తను ఆయన వెంటవున్న మరో ఆరుగురు దళితులను దారికాసి తలలు నరికి బావుల్లో పడేశారు" అంటూ బోరున విలపించారు. మణిమేఘలై గొంతులో దళితుల బాధను విన్న విదేశీ ప్రతినిధులకు భారత దేశపు ప్రజాస్వామ్యం ఎంత బూటకమైందో అర్థమైంది. కులం ఎంత అహంకార పూరితమైందో, ఎంత క్రూర మైందో, ఎంత అమానవీ యమైందో, రాక్షసమైందో బోధపడింది. దళితుల దీనస్థితి, అభద్రతలో కూడుకున్న బతుకులు అవగతమయ్యాయి. అందుకే వాళ్లెవరూ కులాన్ని మరిచిపోలేకపోయారు. దళితుల్ని మరిచిపోలేకపోయారు. 'మాకు మీ పట్ల సానుభూతి వుంది. మీరు సమస్యను ఇంత దూరం ఎంతోఆశతో మోసు కొచ్చారు. మీ పట్ల గౌరవం వుంది. కానీ మీ ప్రభుత్వం మా చేతులు కట్టేసింది. వేం మీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమీ చేయలేం క్షమించండి' ఈ సమాధానం కనీసం అరడజను దేశాల దౌత్యవేత్తలు చెప్పారు. దళితుల విజయానికి ఆ ఒక్కమాట చాలనిపించింది. ఇక్కడ చేసే తీర్మానం కంటే దళితుల కోసం మానవత్వం కోసం వాళ్ల కార్చిన కన్నీళ్లే విలువైనవనిపిం చింది. సదస్సు ప్రధాన నిర్వాహకురాలు ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల విభాగం హై కమీషనర్ మేరీ రాబిన్‌సన్ ఎన్.జి.వో. ఫోరం ముగింపు తరువాత పాత్రికేయుల సదస్సులో మాట్లాడుతూ 'నాకు తెలుసు. ఈ

ఆకట్టుకోగలిగారు. అధికారిక ప్లీనరీలో మాట్లాడడానికి ఆశ్చర్యకరంగా దళితులకు రెండుసార్లు అవకాశం వచ్చింది. ఆ రెండు సార్లు ప్రసంగించిన దళిత విభాగం నాయకుడు పాల్ దివాకర్ కులవివక్షతను కళ్లకు గట్టినట్టు వర్ణించాడు. కల్వకోల్‌లో బాలస్వామి అనే దళితుడిని చంపేసిన తీరును ఆయన వివరిస్తున్నప్పుడు సభ గంభీరముద్రతో నిండిపోయింది. అనేక మంది కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

జరుగకపోయినా నిర్లక్ష్యానికి గురయిన గొంతులు పలికిన వేదనని విన్నాం' అని చెప్పడాన్ని గమనిస్తే దళితులు దర్బన్ సదస్సు మీద ఎంతటి చెరిగిపోని ముద్రవేశారో అర్థం చేసుకోవచ్చు.

ఇదంతా ఒక ఎత్తయితే (అధికార ప్రభుత్వాల మధ్య) సదస్సు కంటే ముందు ప్రభుత్వేతర సంస్థలతో, యువతతో కూడా ఐక్యరాజ్య సమితి సమాంతర సదస్సులు నిర్వహించింది. దాదాపు 168 దేశాల నుంచి వేలాది మంది ప్రతినిధులు హాజరయిన ఈ సదస్సులో దళితులదే పైచేయి అయ్యింది. దళితుల డప్పుల చప్పుడుతో ప్రతి రోజూ సదస్సు వేదిక మారుమోగేది. వేలాది మంది ఎరుపు, నలుపు, తెలుపు రంగుల భేదం లేకుండా జనం గుమిగూడే వాళ్లు. సాయంకాలాలూ వాళ్ళ వాళ్ల బాధల్ని పంచుకునే వాళ్లూ, కన్నీళ్లను తుడుచుకునే వాళ్లు ఆలోచనలు చేసుకునే వాళ్లు. సదస్సు చర్చనీయాంశంలో అనేక అంశాలు చేరేవి. నల్లజాతికి తెల్లవాళ్ల పరిహారం చెల్లించే అంశాన్ని, పాలస్తీనాను విముక్తి చేసే అంశాన్నీ, నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఎలాంటి పోరాటం అవసరమనే అంశాన్ని, తృతీయ ప్రపంచ దేశాలకు 'రుణ విముక్తి', దళితులకు 'కుల విముక్తి' ఎలా కలగాలా అనే అంశాలపై సీరియస్‌గా చర్చలు జరిగేవి. ఎన్‌జివోల ఫోరం కులాన్ని ప్రధానమైన అంశంగా ఫోకస్ చేయడమే కాకుండా ఐక్యరాజ్య సమితికి సమర్పించిన నివేదికలో కనీసం 18 పేరాల్లో కుల సమస్యను చర్చించింది. చర్యలను సూచించింది. ఇవన్నీ దర్బన్‌లో సాధించిన విజయాలే. అంతకు మించి 'దర్బన్‌కు దండు'గా బయలుదేరిన దళిత ప్రతినిధులు విదేశీ మీడియాను విపరీతంగా ఆకర్షించారు. దళితుల స్థితిగతులపై పత్రికలు, టెలివిజన్ ఛానళ్లు ప్రపంచ వ్యాప్తంగా హోరెత్తించాయి. ఒక్కొక్క ప్రతినిధి కనీసం పదేసి ఇంటర్వ్యూల చొప్పున టన్నుల కొద్దీ సమాచారాన్ని ప్రపంచ పరివ్యాప్తం చేయగలిగారు. ఇది అసామాన్య విజయం.

## అంతర్జాతీయ దళిత సంఘటన

దర్బన్ సదస్సు దళితుల పట్ల స్పందించిన తీరు కొన్నిసార్లు ఆశ్చర్యకరంగా అనిపించింది. అధికారిక, ఎన్.జి.వో.ల సదస్సులకు ముందు (26, 27 తేదీల్లో) దర్బన్‌లో దాదాపు 750 మంది ఆవేశ పరులైన యువకులు సమావేశమయ్యారు. రకరకాల అణచివేతలకు గురయిన ఆ 'యూత్‌ఫోరం' సదస్సును ఐక్యరాజ్య సమితే నిర్వహించింది. 'మేం రేపటి మా జీవితాల్లో ఎలాంటి వివక్ష, అణచివేత వుండకూడదని కోరుకుంటున్నాం' అని సదస్సు తీర్మానించింది. వర్ణ వివక్ష కంటే కుల వివక్ష సీరియస్ సమస్యగా సదస్సు పేర్కొంది. "వర్ణ వివక్ష కేవలం నాలుగు వందల సంవత్సరాల నాటి పాపం. కానీ కులవివక్ష నాలుగు వేల సంవత్సరాల శాపం" అవకాశం ఏర్పడింది. పీడితులంతా కలిసి పోరాడేందుకు, పోరాట అనుభవాలను పంచుకునేందుకు దర్బన్ ఒక వేదికయ్యింది. కులం, వర్గం, వర్ణాల బానిసత్వం వివక్ష రూపాలు ఏవయినా ఆ బాధ, ఆవేదన ఒక్కటేనని దానికి సంఘటిత పోరాటం ఒక్కటే మార్గం అని దర్బన్ చాటిచెప్పింది. ఇలా అనేక విజయాలను దర్బన్ దళితులకు అంది ఇచ్చింది. ఇవన్నీ చూసిన తరువాత, విన్న తరువాత అందరూ కలుసుకుని, కలతలు కలబోసుకున్న తరువాత ఒక్క వినయ్‌కుమార్‌కే కాదు దర్బన్ వెళ్లిన దళితులందరి ముఖాల్లో ఎంతో... ఆశ... ఆనందం... ఆవేశం... ఆవేదన కలగలిసిన భావం, ఆ భావాల సారంగా అచంచల ఆత్మవిశ్వాసం ద్యోదకమైంది. అయితే ఈ అనుభవాలని, అనుభూతుల్ని, ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టుకుంటారా, ప్రపంచ బాధితుల సభ ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తారా అన్నది వేచి చూడాల్సి వుంది. కృపాకర్ మాదిగ అన్నట్టు ఇప్పుడిక పోరాటానికి సానబెట్టాల్సి వుంది. దర్బన్ నేర్పిన పాఠాలు ఒక్క పోరాటానివో, ఒక్క జాతివో, ఒక్క మనిషివో కాదు. అవి ప్రపంచ పీడితుల జాతివి ప్రపంచ పీడిత వర్గానివి, ప్రపంచ పీడిత తెగలవి స్త్రీలవి, ఆదివాసులవి, ఆడవిబిడ్డలవి.అందులో, ఆ బాధలో దళితులొక పాయ మాత్రమేనని కూడా గమనించి వుంటారు. దర్బన్ రోడ్ల మీద నూతన ఆర్థిక విధానాలు, నయా వలసవాదాలు వ్యతిరేకంగా ఆగస్టు 31న భారీ ర్యాలీ జరిగింది. రంగు, రూపు, భాష మత బేధాలు లేకుండా వేలాది మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో దళితులు అగ్రభాగాన నిలిచారు. దళితులు, పాలస్తీనియన్లు, భూమిలేని నిరుపేద ఆఫ్రికన్లు చేయి చేయి కలిపి దర్బన్ ప్రపంచ సదస్సు జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ (ఐసిసి)ను దిగ్బంధం చేశారు. ఆ వూరేగింపులో పాల్గొన్న అనేక మంది ఉద్వేగంతో వూగిపోవడం నేను గమనించాను. దళితులు ఇప్పుడు ఆ పోరాట పటిమను, ఆ నిబద్ధతను నేర్చుకోవాల్సి వుంది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు భారత దేశమంతటా విశాల దళిత ఉద్యమాన్ని నిర్మించాల్సి వుంది.

నిజానికి దేశంలో దళితజాతీయఉద్యమం ఇంకా విస్తరించనే లేదు. 1970-80లలో జరిగిన ప్రమాణాలు ప్రయోజనాలు సాధించకుండానే విఫలమైపోయాయి. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో ఉప్పెనయి ఎగసిన దళితఉద్యమాలు కుప్ప కూలిపోయాయి. దళితులు చీలికలు పేలికలైపోయి ఎవరి కుల జెండాలు వాళ్ల పట్టుకుని వూరేగుతున్నారు. ఈ పరిస్థితుల్లో విశాల దళిత ఉద్యమం అదీ జాతీయ స్థాయిలో సాధ్యపడు తుందా అన్నది ప్రధానమైనప్రశ్న. దర్బన్ ఇచ్చిన ఊపు ఏదైనా కొత్త ఉద్యమానికి ఊపిరి పోస్తుందేమో వేచి చూద్దాం. అలా జరిగినప్పుడే దర్బన్ సదస్సుకు ఒక సార్థకత చేకూరుతుంది. అదే అంతిమంగా అసలైన విజయం అవుతుంది ●

---

సర్పమిత్రుడు

# కేదార్



ఉపయోగం ఏమిటో తెలియచెప్పడం.

మనముందు ప్రత్యక్షం కానంతవరకు - పాముల్ని పరమ భక్తి ప్రపత్తులతో పూజిస్తాం. పుట్టల్లో పాలుపోస్తాం. దైవ స్వరూపంగా కీర్తిస్తూ గానం చేస్తాం. కొంపతీసి ఆ పామే కనక కళ్లబడిందనుకోండి. కర్రపుచ్చుకొని దాన్ని చంపేదాకా కంటి మీద కునుకురాదు. ఈ రెండో పనే వద్దంటాడు ముంబయికి చెందిన కేదార్ ఎస్. భిడె. "ఈ భూమ్మీద మనిషి పుట్టకముందు 120 మిలియన్ ఏళ్ల క్రితమే పాములు పాకాయి. ఓ చేత్తో పూజిస్తూనే మరో చేత్తో చంపడం దారుణం. వాటిని సరిగ్గా అర్థం చేసుకుంటే - అవి మన బెస్ట్ ఫ్రెండ్స్‌గా మారతాయి" అంటాడు కేదార్. అనడమే కాదు. ఓ చిన్న పిల్లాడిలా వాటితో ఆయన సయ్యాటలాడే తీరు చూస్తే ఒళ్లు గగుర్పొడుస్తుంది. భయంకర విషసర్పాలు సైతం ఆయనతో ఇట్టే దోస్తీ చేస్తాయి. పాములకి సంబంధించి ఆయన ఓ ఎన్‌సైక్లోపీడియా. నేషనల్ జాగ్రఫిక్ ఛానెల్ లేదా డిస్కవరీ ఛానెల్‌గా చెబుతారంతా. పాములకి సంబంధించిన ఎలాంటి చిన్న వివరాలకైనా, ఆశ్చర్యంలో ముంచెత్తే ఎలాంటి గణాంకాలనైనా ఇట్టే చెప్పగలడు.

ముంబయిలో హైజీన్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న కేదార్ గత పదేళ్లుగా పాములతో స్నేహం చేస్తున్నాడు. తన ఖాళీటైంను తన సంపాదనను వాటికోసవేం వెచ్చిస్తున్నాడు.

'రెప్‌టైల్ రెస్క్యూ అండ్ స్టడీ సెంటర్' పేరిట ముంబయి శివారులో - రెండు గదుల భవనంలో ఒక సంస్థను ఏర్పాటు చేశాడు. దేశంలోనే ఇలాంటి స్టడీసెంటర్ ప్రస్తుతానికి ఇదొక్కటే. పాములపట్ల అవగాహనను పెంపొందించడం, మానవాళికి వాటి ఉపయోగం ఏమిటో తెలియచెప్పడం, పాముల్ని రక్షించి వాటికి సురక్షితమైన చోట్ల వదిలేయడం - ఇలాంటి పనులు చేస్తుంది ఈ సెంటర్.

మూడేళ్ల వయసులో కేదార్ తన ఇంట్లో ఓ పాముని చూసినప్పటినుంచీ - వాటి పట్ల ఆయనలో ఆసక్తి ఎక్కువైంది. జువాలజీ, మెరైన్‌సైన్స్ సబ్జక్టులతో డిగ్రీ చదువుతున్నప్పుడు ఈ ఆసక్తి క్రమంగా పెరిగి - పాముల తోటిదే లోకమైంది. డిగ్రీ అయ్యాక పూనాలోని స్నేక్‌పార్క్‌కి వెళ్ళి రెండు నెలలు ట్రైనీగా పని చేశాడు. పాములతో ఎలా మసలుకోవాలో మెళకువలు ఒంటపట్టించు కున్నాడు. ఆ తర్వాత ముంబయిలోని హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి పాములపై పరిశోధన చేశాడు.

మొట్టమొదటిసారి పాముని పట్టుకోవాల్సి వచ్చినప్పుడు ఆయనకి ముచ్చెమటలు పోశాయి. అప్పటికి అతడి వయసు 20 ఏళ్లు. ఓ రోజు దారిలో ఎక్కడో పట్టిన పామును భుజాన వేసుకొని ఇల్లు చేరాడు. అది చూసి కేదార్ తల్లి భయంతో గావుకేక పెట్టింది. 'వస్తే గిస్తే నువ్వొక్కడివే ఇంట్లో అడుగుపెట్టు... లేదా దాంతో పాటే నువ్వు బయటికి తగలడు' అని చెడామడా తిట్టిపోసింది. ఇలాంటి పిచ్చివేషాలు ఇంకోసారి వేస్తే ఊరుకోనని తండ్రి హెచ్చరించాడు. కేదార్ మాత్రం తన ఆసక్తిని, అభిమానాన్ని చంపుకోలేదు. పదేళ్ల తర్వాత ఇప్పుడు - కొడుకు విజయాన్ని చూసి కేదార్ తండ్రి గర్వంతో ఉప్పొంగి పోతున్నాడు. ఇప్పటి దాకా వేయికి పైగా పాముల్ని పట్టి - ముంబయిలోని బోరివిలి నేషనల్ పార్క్‌లో వదిలేశాడు. ఇద్దరు సన్నిహితులతో కలిసి మూడేళ్ల క్రితం పాముల రెస్క్యూ సెంటర్‌ని ఏర్పాటు చేశాడు. దీని నిర్వహణ కోసం స్వంత డబ్బునే వెచ్చిస్తున్నాడు. స్కూళ్లలోనూ, ఎవరైనా ప్రత్యేకంగా కోరితే ప్రదర్శన ఏర్పాటు చేస్తాడు. దాదాపు రోజూ ఏదో మూలనించి ఫోను వస్తూనే వుంటుంది. ఏం భయంలేదని భరోసా ఇచ్చి - కర్రను, టార్చిని పట్టుకొని అక్కడ వాలిపోతాడు ●

# తలాక్‌గ్రామ్‌తో పెళ్ళికి చెల్లుచీటి

మే 17, 2000 మీరట్‌లోని వయ్యాజ్ అలీ ప్రాంతం...

వీధి చివరున్న పాత ఇల్లు ట్రైలర్ జబ్బార్‌ది. ఆయన చెల్లెలు షద్మా కూడా కొన్నాళ్లుగా అదే ఇంట్లో వుంటోంది. ఒక రోజు ఆమె పేరిట ఓ టెలిగ్రామ్ వచ్చింది. ఎన్నడూలేంది ఇదేమిటని జబ్బార్ భయపడ్డాడు. షద్మాలోనూ ఆందోళన మొదలైంది. సంగతేమిటో తొందరగా చదివి చెప్పమని పోస్టుమేన్‌నే అడిగారు. అతడు చదివింది విన్న జబ్బార్ నిలువునా కంపించిపోయాడు. నోట మాట రాక షద్మా కుప్ప కూలింది. కళ్లల్లోంచి నీళ్లు కట్టలు తెంచుకున్నాయి.

షద్మాకి ఆమె భర్త షాదాబ్ పంపిన టెలిగ్రామ్ అది.

'మైనే తుమ్హే తలాఖ్ దియా' అంటూ అందులో రాసి వున్న మూడుముక్కలు షద్మా ఆశల్ని ముక్కలు చేశాయి. రాత్రికి రాత్రే ఆమెను అనాథగా మార్చాయి. కనీసం తన మనసులోని మాటను చెప్పుకునే చివరి అవకాశం కూడా ఇవ్వలేదామెకి. ఒకే ఒక టెలిగ్రామ్ ముక్కతో చాలా తేలిగ్గా వివాహబంధానికి చెల్లుచీటీ రాశాడు షాదాబ్.

'...ఈ సంగతి ముందే తెలిస్తే నా ఇంటిని చక్కబెట్టుకునేదాన్ని. నా అత్తింటి వాళ్లు పైసమీద యావతో ఎంత దుర్మార్గానికైనా తెగించేవాళ్లే. కానీ నా మొగుడు నా మాట తప్పకుండా వినేవాడే. ఈ టెలిగ్రామ్‌తో ఆ ఆశ కూడా పోయింది.' అని షద్మా కన్నీరు మున్నీరైంది.



ఇది ఒక షద్మా కథ కాదు. షాదీ బంధాన్ని తెంపేస్తున్న ఇలాంటి టెలిగ్రామ్‌లూ కొత్త కాదు. టెలిగ్రామ్ ద్వారా తలాఖ్ ఇస్తున్న కేసులు ఉత్తరాదిన ప్రత్యేకించి మీరట్ ప్రాంతంలో రోజురోజుకీ పెరుగుతున్నాయి. మీరట్‌లోని ఒక్క ఘంటాఘర్ పోస్టాఫీసు నుంచే ప్రతినెలా 15 నుంచి 20 దాకా ఇలాంటి 'తలాక్‌గ్రామ్‌లు' బట్వాడా అవుతున్నాయి. ఇదే ప్రాంతానికి చెందిన సురేష్‌చౌహాన్ అనే ఓ పేరున్న ప్లీడరు - తన క్లయింట్ల తరఫున ప్రతినెలా దేశంలోని వివిధ ప్రాంతాలకు 50 దాకా ఇలాంటి టెలిగ్రామ్‌లను పంపిస్తున్నట్టు ఒక చేదు వాస్తవాన్ని వెల్లడించాడు.

'అసలు నిజమైన ముస్లిం ఎవరూ తలాఖ్ అనే మాటని అనడానికే ఇష్టపడడు. పెళ్లి తలాఖ్ దాకా రావటమనేది చాలా ఘోరమైన పరిస్థితి. ఇంతకంటే దారుణం ఇంకొకటి లేదు. పవిత్ర ఖురాన్ దీన్ని ఏ మాత్రం సమర్థించదు. ఏమైనా విభేదాలు వస్తే ఏదో విధంగా రాజీ కుదర్చాలనే చెబుతుంది. కానీ డబ్బు కోసమో, పెళ్లాం మీద మోజు తగ్గటం వల్లో , ఈ దురాచారాన్ని పాటించేవారి సంఖ్య రానురాను పెరుగుతోంది.' అని మండిపడతాడు గులాం రబ్బానీ అనే ఒక సంప్రదాయ ముస్లిం. రబ్బానీలా తలాఖ్‌ను ఖండించే ముస్లింలు చాలామందే వున్నా మనదేశంలో ఈ దురాచారం మాత్రం బలంగా పాతుకుపోతోంది. ఇప్పుడు 'తలాఖ్‌గ్రామ్' రూపంలో ఈ ఆచారం మరింత వికృతంగా మారి ఎంతో మంది మహిళల్ని రాత్రికి రాత్రే రోడ్డున పడేస్తోంది.

టెలిగ్రామ్ ద్వారా తలాఖ్ ఇవ్వటంలో ఎలాంటి చిక్కులు లేకపోవడమే ఈ తరహా కేసులు పెరగడానికి ముఖ్య కారణంగా కనిపిస్తోంది. ఇందులో భార్యని కనీసం ముఖాముఖి కలుసుకోవలసిన అవసరం లేదు. ఆమె అభిప్రాయానికి విలువ ఇవ్వాల్సిన పనే లేదు. తనకు తలాఖ్ సంగతి తెలీదని గానీ, దాన్ని తాను ఒప్పుకోలేదని గానీ చెప్పే అవకాశం భార్యకి ఎంతమాత్రమూ వుండదు. మామూలుగా షరియత్ నియమాల ప్రకారం ఇచ్చే తలాఖ్‌లలో - తాను ఆ తలాఖ్‌ని ఒప్పుకోవడంలేదని చెప్పే అవకాశమైనా వుంది. అంతేకాదు, ఆమె అనుకుంటే సెక్షన్ 498(ఎ) కట్నం కేసు కింద భర్తపై నాన్‌బెయిలబుల్ కేసు కూడా పెట్టవచ్చు.

ఈ 'వయా టెలిగ్రామ్ తలాఖ్'లో స్త్రీకి ఆ అవకాశమే లేదు. టెలిగ్రామ్ మాత్రం పురుషుడి డిఫెన్సు ఆర్గుమెంటుకి ఒక బలమైన ఆధారంగా పనికొస్తోంది. మామూలుగా టెలిగ్రామ్ వచ్చినప్పుడు రశీదుపై ఆనవాయితీగా చేసే సంతకమే ఆమె పాలిట శాపమవుతోంది. తలాఖ్‌కి తన భార్య అంగీకరించిందని చెప్పడానికి ఈ టెలిగ్రామ్ రసీదును ఆధారంగా చూపెట్టి వివాహబంధాన్ని చాలా తేలికగా తుంచేస్తున్న భర్తల సంఖ్య పెరుగుతోంది. టెలిగ్రామ్ అంటే ఏదో దుర్వార్తను మోసుకొచ్చేదన్న భయమూ, ఆందోళనా ఉండటం సహజమే. దీంతో వెనుకాముందు చూడకుండా రసీదుపై గబగబా సంతకం చేసేసి టెలిగ్రామ్ విప్పి చూసేదాకా మనసు కుదుటపడదు. అలా - టెలిగ్రామ్ అంటే సహజంగా వుండే భయంతో చేసిన సంతకమే - తలాఖ్ విషయంలో మహిళలకు వారి పెళ్లిపాలిట చివరిసంతకం అవుతోంది. అంటే తాను తలాఖ్ ఇచ్చే సంగతి భార్యకి తెలుసని వాదించేందుకు భర్తకి బలమైన సాకు దొరికింది.

షద్మా వాస్తవానికి భర్త తనకు తలాఖ్ ఇవ్వడాన్ని ఒప్పుకోలేదు. ఒక దశలో భర్తపై 498(ఎ) సెక్షన్ కింద నాన్‌బెయిలబుల్ కేసు కూడా పెట్టింది. కానీ ఆమె భర్త షాదాబ్ అప్పటికే తాను తలాఖ్ ఇస్తున్నట్టు టెలిగ్రాం పంపాడు. టెలిగ్రాం రశీదు మీద సంతకం చేసి - పోస్ట్‌మేన్ చేత చదివించుకునే దాకా అది 'తలాఖ్ గ్రామ్' అని షద్మాకి తెలియలేదు. కానీ అప్పటికే ఆలస్యం అయ్యింది. ఆ రశీదే షద్మాకి తెలియకుండా ఆమె తలాఖ్‌కి ఒప్పుకున్నట్టు రుజువు చేసే సాక్ష్యంగా మారింది. దాంతో కేసు పోడ అంటకుండా తేలిగ్గా తప్పించుకోగలిగాడు షద్మా భర్త.



ఈ 'తలాఖ్‌గ్రామ్'లు పురుషులకి నాన్ బెయిలబుల్ చట్టాల నుంచి కాపాడుకునే ఓ రక్షా కవచంగా మారాయి. అంతేకాక - తలాఖ్ కేసులలో భార్య, ఆమె పిల్లల మెయింటెనెన్స్‌కి పురుషుడు కొంతమొత్తం చెల్లించాలన్న నియమం వుంది. ఈ టెలిగ్రాఫిక్ తలాఖ్‌లలో భర్తలకి అది కూడా ఎగ్గొట్టేందుకు ఛాన్స్ దొరికింది. 'ఇద్దత్' (తలాఖ్ తర్వాతి 100 రోజుల వ్యవధి) దాకానే ఏదో మొక్కుబడిగా చెల్లించి ఆ తర్వాత భార్యను, ఆమె పిల్లల్ని వాళ్ల ఖర్మానికి వాళ్లను వదిలేస్తున్నారు. దీనివల్ల నష్టపోతున్నది షద్మా లాంటి ఏ ఆధారం లేని పేద మహిళలే.

ఈ రకమైన టెలిగ్రామ్ తలాఖ్‌లపై మెజారిటీ ముస్లింలు ముఖ్యంగా మహిళలు తీవ్రంగా మండిపడుతున్నారు. "ఒకవేళ భార్యతో గొడవలొస్తే కుటుంబం మధ్యలోనే పరిష్కరించుకోవాలని షరియత్ చెబుతోంది. రెండు కుటుంబాలవారిని పిలిపించి, సమస్యను చర్చించి రాజీ కుదర్చాలనే చెబుతోంది తప్ప ఇలా చేయమని ఎక్కడా చెప్పలేదు. ఈ టెలిగ్రామ్ తలాఖ్ అంత దారుణమైందీ, హాస్యాస్పదమైందీ మరోటి లేదు" అని మీరట్‌కి చెందిన అన్వర్ సలీం అనే విద్యార్థి అన్న మాటలు సగటు ముస్లింల అభిప్రాయానికి అద్దం పడతాయి.

ఇదిలా వుండగా, ఈమధ్య ఢిల్లీలో ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎంపిఎల్‌బి) కీలక సమావేశం జరిగింది. దీనికి చాలా ప్రాధాన్యత వుంది. ఎందుకంటే దేశవ్యాప్తంగా వున్న 27 మహిళా ఎన్‌జివోల ప్రతినిధులకు మొట్టమొదటిసారి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనే అవకాశం వచ్చింది. తలాఖ్ త్రయం, బహు భార్యాత్వం, మెయింటెనెన్స్ తదితర సమస్యలకు ఇకనైనా పరిష్కారాలు దొరుకుతాయేమోనని ముస్లిం మహిళలు చాలా ఆశగా ఎదురు చూశారు. తమ సమస్యలపై గొంతు విప్పే అవకాశం వచ్చిందనుకున్నారు. కానీ వారి ఆశలపై సమావేశం నీళ్లు చల్లింది.

ముంబయ్‌కి చెందిన 'ఆవాజె నిస్వాన్' అనే మహిళా స్వచ్ఛందసంస్థ ప్రతినిధి హసీనాఖాన్ సమావేశం ఎందుకు నిరాశ పరిచిందో చెబుతూ "... వివక్షను తొలగిస్తూ ముస్లిం పర్సనల్ లాని క్రోడీకరించాలని మేము ఎప్పటినుంచో అడుగుతున్నాం. కానీ సమావేశం ప్రారంభానికి ముందే ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి మా నోళ్లు నొక్కే ప్రయత్నం చేశారు. పర్సనల్ లా క్రోడీకరణ అంశాన్ని లేవనెత్తొద్దన్నారు. షాబానో కేసు, ట్రిపుల్ తలాఖ్ అంశాల వూసు ఎత్తవద్దన్నారు. చర్చలన్నీ ఖచ్చితంగా షరియత్ నియమాల పరిధిలోనే జరగాలని రాసిన పెద్ద బ్యానర్‌ను కట్టారు ఇంకేం మాట్లాడగలం మేము" అని ఆవేదనగా చెప్పింది.

రెండు రోజులు జరిగిన సమావేశంలో - చాలా మంది మహిళలు తమ సమస్యల్ని ప్రస్తావించారు. బాధాకరమేమిటంటే - ఈ సమస్యలన్నీ ఎక్కువగా తలాఖ్‌కు సంబంధించినవే. మహిళలకి ఇస్లాం ఏ విధమైన హక్కుల్ని కల్పించిందో చాలా మంది అడిగి తెలుసుకున్నారు. వాటిని అమలు చేయాలని అభ్యర్థించారు. కాని ఎంపిఎల్‌బి మాత్రం మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని కేవలం సామాజిక సమస్యలుగానే చూసింది. "మా హక్కుల అమలుకు చట్టం తేవాలని అడిగాం... కానీ ఎంపిఎల్‌బి దీన్ని చాలా తేలిగ్గా తీసుకుంది. ట్రిపుల్ తలాఖ్ అనేది ఎంత నమ్మకద్రోహమైన చర్యో వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టాలని ఓ ఉచిత సలహా ఇచ్చింది. కానీ ఇలాంటి ప్రచారాలతో పరిష్కారం దొరికే సమస్యలా ఇవి?" అని హసీనాఖాన్ వాపోయింది.

ఇదే ఎన్జీవోకు చెందిన మరో ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం - ప్రస్తుతం 65 శాతం ముస్లిం మహిళలు ఏకపక్షంగా తలాఖ్ బారిన పడుతున్నారు. అంటే భర్తే ఏకపక్షంగా తలాఖ్ ఇవ్వాలని తనకు తాను నిర్ణయం తీసుకున్న కేసులు ఇవి. ప్రతినెలా 15 కొత్త తలాఖ్ కేసులు నమోదవుతున్నాయి. తలాఖ్ ఇచ్చేటప్పుడు కనీసం ఆమెను పిలిచే కనీస మర్యాద కూడా పాటించట్లేదు. ఈ తలాఖ్‌లన్నీ చాలా వరకు ఇ-మెయిల్, ఫాక్స్, ఫోన్, లెటర్, టేపుల ద్వారానే చేరుతున్నాయి. కొన్ని కేసుల్లో ఎంత దారుణమైన పరిస్థితి వుందంటే - భార్య ఇంటి తలుపుపై తలాఖ్... తలాఖ్ అని రాసి చేతులు దులుపు కుంటున్నారు. ఇంత తేలికగా సంసారాలకు చెల్లుచాటిరాసే స్వేచ్ఛ పురుషుడికి వున్నట్టు స్త్రీకి అస్సలు లేదు. ఇలాంటి వివక్ష - కేవలం ప్రచార కార్యక్రమాలతో పోతుందా అని ఆ ప్రతినిధి ప్రశ్నిస్తున్నారు.




నీలోఫర్ అఖ్తర్ అనే అడ్వొకేట్ - ముస్లిం వివాహ అంశంపైన ఓ కీలకమైన పత్రాన్ని సమావేశంలో సమర్పించింది. ఈ పత్రంలో కొన్ని ముఖ్యమైన అంశాలను ఆమె ప్రస్తావించారు. "... నిజానికి సంసారం సవ్యంగా సాగనప్పుడు పెళ్లిని తలాఖ్‌తో రద్దు చేసుకునే అవకాశాన్ని - పవిత్ర ఖురాన్ - ముస్లిం మహిళలకి కూడా కల్పించింది. కొన్ని ప్రత్యేక కారణాలపై భార్య తన భర్త అంగీకారంతో నిమిత్తం లేకుండా, మధ్యవర్తుల జోక్యం అవసరం లేకుండా ఏక పక్షంగా తలాఖ్ (తలాఖ్-ఎ-తఫ్వీద్) చెప్పవచ్చు. కానీ 1937 నాటి షరియత్ చట్టంకానీ ముస్లిం పర్సనల్‌లాగానీ ఇంత ముఖ్యమైన అంశాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. భారతీయ కోర్టులు మాత్రం స్త్రీకి వున్న ఈ హక్కుని గుర్తించాయి. దీనికి సంబంధించిన చట్టాలు వందేళ్లనించి అమల్లో వున్నాయి"

తలాఖ్‌కి సంబంధించి నీలోఫర్ మరో ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించింది. "తలాఖ్-ఎ-బిదత్ (ఒకే సిట్టింగ్‌లో పురుషులు మూడుసార్లు తలాఖ్ చెప్పడం) అనేది ఇస్లాం వ్యతిరేకమైనది. ఇది ఇస్లాంకి పూర్వం అరేబియాలో వున్న దురాచారం. ఖురాన్‌లో దీని ప్రస్తావనెక్కడా లేదు. ప్రవక్త కూడా దీనికి ఆమోదముద్ర వేయలేదు. విభేధాలొచ్చినప్పుడు రెండు పక్షాల వారిని ఒక్కచోటికి చేర్చి, వాటిని పరిష్కరించి రాజీ కుదిర్చేందుకే ప్రయత్నించాలని ఖురాన్ (4.35) చెబుతోంది" అని పేర్కొంటూ నీలోఫర్ కొన్ని సూచనలు చేసింది. ముస్లిం పర్సనల్ లా బోర్డులో మహిళలకి ప్రాతినిధ్యం పెరగాలని కోరింది. 156 మంది సభ్యులున్న ఎంపిఎల్‌బిలో ఇప్పుడు కేవలం 15 మంది మాత్రమే మహిళలున్నారు. ఇస్లామిక్ చట్టాల క్రోడీకరణలో మహిళలకి ఎక్కువ భాగస్వామ్యం వుండాలని, చట్టబద్ధమైన అధికారాలున్న ముస్లిం వివాహ కోర్టులని ఆర్బిట్రేషన్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేయాలని నీలోఫర్ ప్రతిపాదించింది.

ఢిల్లీలో జరిగిన ఎంపిఎల్‌బి సమావేశం ఒక విషయంలో మాత్రం మహిళలకు ఉత్సాహాన్నిచ్చింది. ఎంతో మంది మహిళా మేధావులు, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎంపిఎల్‌బితో తమ అభిప్రాయాలను పంచుకునేందుకు ఒక ఉమ్మడి వేదికగా మారింది ఢిల్లీ సమావేశం.

కుటుంబ వివాదాలను పరిష్కరించేందుకు షరియత్ కోర్టుల్ని ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నట్టు ఎంపిఎల్‌బి పేర్కొంది. కానీ ఈ కోర్టులకి ప్రస్తుతమున్న ముస్లిం పర్సనల్ లాలో మార్పులు చేసేందుకు ఎలాంటి న్యాయపరమైన లేక మతపరమైన అధికారాలుండవని స్పష్టం చేసింది. మార్పులు చేసే అవకాశం లేనప్పుడు ఇలాంటి కోర్టులతో కలిగే ప్రయోజనం మాత్రం ఏముంటుందని సమావేశానికి హాజరైన మహిళా మేధావులు ప్రశ్నించారు.

బ్రిటిష్ హయాంలో 'షరియత్ చట్టం 1937'కు రూపకల్పన జరిగింది. ముస్లింల వ్యవహారాలన్నీ ఈ చట్టం పరిధిలోనే నియంత్రించబడతాయని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. స్వతంత్రం వచ్చాక రాజ్యాంగం కూడా షరియత్ చట్టానికి ఆమోదం తెలిపింది. ఇదే ఇప్పుడు ముస్లిం పర్సనల్ లా పేరిట అమల్లో వుంది. అప్పటి నుంచి ఈ చట్టంలో ఎలాంటి మార్పులు, సంస్కరణలు రాలేదు.

ఉదాహరణకి తలాఖ్ కేసులలో భర్త - భార్యకి మెహర్‌ని తిరిగి ఇచ్చివేయాలి (మెహర్ అంటే వివాహ సందర్భంలో భార్యకి నగదు రూపంలోనో, ఆస్తి రూపంలోనో భర్త ఇచ్చే బహుమతి. నిజానికి మెహర్‌ని సవ్యంగా ఇచ్చే సందర్భాలు తక్కువే. ఒకవేళ ఇచ్చినా అది సంసారానికే ఖర్చయ్యే అవకాశం ఉంది. అందువల్ల తలాఖ్ ఇచ్చినప్పుడు భార్యకి మెహర్‌ని తిరిగి ఇచ్చివేయాల్సి వుంటుంది. అంటే భవిష్యత్తులో ఇది ఆమె, ఆమె పిల్లల పోషణని దృష్టిలో ఉంచుకొని పెట్టిన నియమం.)

1973లో సుప్రీంకోర్టు ఒక రూలింగ్ ఇస్తే 'మెహర్' భార్య, ఆమె పిల్లల పోషణకి సరిపోయినంత లేనప్పుడు ప్రతినెలా మెయింటెనెన్స్ కింద కొంత మొత్తాన్ని చెల్లించాలని పేర్కొంది.

తలాఖ్ సందర్భంలో భార్యకి మెహర్‌ని తిరిగి ఇచ్చివేయాలని ముస్లిం పర్సనల్ లా కూడా చెబుతోంది. అయితే మెయింటెనెన్స్ మాత్రం కేవలం 'ఇద్దత్' (తలాఖ్ తర్వాత మూడు నెలల పది రోజుల వ్యవధి) వరకే చెల్లిస్తే సరిపోతుందని చెబుతోంది. సుప్రీం కోర్టు రూలింగ్ మాత్రం 'మెహర్' సరిపోనప్పుడు మెయింటెనెన్స్‌ను జీవిత కాలం చెల్లించాలని స్పష్టంగా పేర్కొంది.

కానీ రాజీవ్ హయాంలో ప్రవేశపెట్టిన 'ది ముస్లిం విమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్ - 1986' పై సుప్రీం కోర్టు రూలింగ్‌ను నిర్వీర్యం చేసింది. అంటే - మెయింటెనెన్స్ మొత్తాన్ని కేవలం 'ఇద్దత్' వ్యవధి వరకే చెల్లిస్తే సరిపోతుందని చెబుతున్న ముస్లిం పర్సనల్ లాదే మళ్ళీ పైచేయి అయింది. ఈ చట్టం లింగ సమానత్వాన్ని ఉల్లంఘించేదిగా ఉందని కోర్టులో సవాలు చేసినా ఇది ఇప్పటికీ న్యాయ స్థానం గడపలోనే ఉంది.

మెయింటెనెన్స్ కింద భార్య, ఆమె పిల్లల పోషణకు సరిపోయినంత మొత్తాన్ని, ఏకమొత్తంగా ఇద్దత్ వ్యవధి లోపలే చెల్లించాలని ప్రస్తుతం సమావేశానికి హాజరైన పలువురు మహిళా ప్రతినిధులు పట్టుబట్టారు ●

(సౌజన్యం : సేవ్)

## వివిధ ఇస్లామిక్ దేశాల్లోని చట్టాలు

**పాకిస్తాన్‌లో** : బహుభార్యత్వం అనేది పురుషుడికి ఉన్న తిరుగులేని, సవాలు చేయ వీలులేని హక్కేమీ కాదు. రెండు లేక ఎక్కువ పెళ్ళిళ్ళు చేసుకునే పురుషులు - ముందుగా ఆర్బిట్రేషన్ కౌన్సిల్ నుంచి లిఖిత పూర్వక అనుమతి విధిగా పొందాలి. పెళ్లిని విధిగా రిజిష్టరు చేయించాల్సి వుంటుంది. దీనివల్ల - కేవలం తలాక్ తలాక్ తలాక్ అనేసి పెళ్లిని తేలిగ్గా రద్దుచేసుకునే అవకాశం ఉండదు. విడాకులు పొందిన స్త్రీకి భర్త నుంచి మెయింటనెన్స్ పొందడాన్ని హక్కుగా గుర్తించారు. దీన్ని కేవలం ఇద్దత్ (మూడు నెలల వ్యవధి) వరకు మాత్రమే పరిమితం చేయలేదు.

**ఇరాన్‌లో** : పెళ్ళి విషయంలో తల్లితండ్రులు, సంప్రదింపులు, కంట్రాక్టుల ప్రమేయం లేకుండా కొత్త కుటుంబ చట్టాన్ని అక్కడి ప్రభుత్వం తీసుకొచ్చింది. వధూవరులు ఇద్దరు సాక్షులముందు ప్రమాణం చెయ్యాలి. ప్రభుత్వ ప్రతినిధి ఆ పెళ్లిని రిజిష్టరు చేస్తారు. విడాకుల విషయంలో స్త్రీ పురుష లిరువురికి ఒకే రకమైన హక్కులున్నాయి. సంప్రదాయ పరంగా పురుషులకు సంక్రమిస్తున్న ప్రత్యేక హక్కులపై పార్లమెంటరీ చట్టం పరిమితిని విధించింది. కుటుంబంలో భార్యభర్తలుగా కలిసివున్నపుడు సంపాదించిన ఆస్తిలో - విడాకులు తర్వాత భార్యకి కూడా వాటాపొందే హక్కుంది.

**మలేషియాలో** : వివాహిత మహిళల ఆస్తి హక్కులను పరిరక్షించేందుకు ఇస్లామిక్ కుటుంబ చట్టం పలు నిబంధనలు చేసింది. విడాకులు ఇవ్వడంలో భర్తకి ఎంతైతే స్వేచ్ఛ ఉందో భార్యకీ అంతే స్వేచ్ఛ కల్పించింది.

**ఇండోనేషియాలో** : భార్యకు విడాకులు ఇవ్వగోరే భర్త - పెళ్ళి వ్యవహారాలు పర్యవేక్షించే ప్రభుత్వ అధికారికి ముందు దరఖాస్తు చేసుకోవాలి. రెండో పెళ్ళి చేసుకోవడానికి కోర్టు లేదా ఆర్బిట్రేషన్ కౌన్సిల్ అనుమతి పొందాలి.

**ఇండియాలో** : ఒక పురుషుడు నాలుగు పెళ్ళిళ్ళు చేసుకోవచ్చు. తలాక్ అని మూడుసార్లు అనేసి తనకు తోచినప్పుడు పెళ్ళిని రద్దు చేసుకోవచ్చు. కారణాలు చెప్పాల్సిన పని లేదు. కనీసం విడాకులు ఇచ్చే సమయంలో ఆమెను పిలవాల్సిన అవసరం కూడా లేదు. ఏకపక్షంగా పురుషుడు మాత్రమే తలాక్ ఇచ్చే ఇలాంటి పరిస్థితి ఒక్క ఇండియాలో మాత్రమే ఉంది. మెయింటెనెన్స్‌కు సంబంధించి మహిళలకు ఉన్న హక్కులు కూడా చాలా అస్పష్టంగా ఉన్నాయి.



మీతోపాటు మీ ప్రియ నేస్తాల పేరిట విజయవిహారం చందా చెల్లించండి, మైత్రీ కానుకగా విజయవిహారాన్ని అందించండి!

# హైద్రాబాద్‌లో లేడీడాన్‌లు

అది ఆధిపత్యపోరే...

కాని అదేదో రెండు మెగా కార్పోరేట్ సంస్థల మధ్య జరిగిన పోరు కాదు...

తుపాకి మొనతో నాగరిక లోకాన్ని వణికిస్తున్న దావూద్, చోటారాజన్ వంటి మాఫియా గ్యాంగ్‌స్టర్ల మారణహోమం లాంటిదా అంటే అదీ కాదు.

రాష్ట్రరాజధాని హైదరాబాద్ నడిబొడ్డున, బతుకుతెరువుకోసం వచ్చిన అమ్మాయిలను చీకటి దందాలోకి ఈడ్చి, ఆధిపత్యం కోసం చివరికి దారుణంగా చంపేస్తున్న వ్యభిచార ముఠాలు, వాటికి బాస్‌లైన లేడీడాన్‌ల అమానుషం ఇది.

వ్యభిచారాన్ని డబ్బు కొల్లగొట్టే దందాగా మార్చిన వీరు ముఠాలుగా మారి -నగరాన్ని పరగణాలుగా విభజిం చుకున్నారు.

తమ ఇలాకాలోకి కొత్తవారొస్తే, తమ మాటని ధిక్కరిస్తే గొంతుకోసి చంపేస్తారు.

ఇలా ఎంతమంది అభాగినులు హతమయ్యారో... కొందరి చావులకు హుసేన్ సాగర్‌లోని తథాగతుడే మూగసాక్షి.

ఇప్పుడు భాగ్యనగరంలోని బస్టాపుల్లో, పార్కుల్లో, ప్రధాన కూడళ్లలో-వల్పటి వెలుతురులో కొన్ని నీడలు కనిస్తాయి.

అవి నీడలు కాదు. ఈ లేడీడాన్‌ల చేతికి చిక్కి, బతకలేక వ్యభిచారం రొంపిలోకి దిగి అంగడిబొమ్మలుగా మారిన అభాగినులు.

ఎక్కడ వున్నవాళ్లు అక్కడే- ఎవరి ముఠాలో వున్నవాళ్లు ఆ ముఠాగీసిన గిరిలోనే శరీరాన్ని అమ్మకానికి పెట్టాలి. లేదంటే చావే గతి.

మతాన్ని అడ్డం పెట్టుకొని విధ్వంసం సృష్టిస్తున్న ముంబయి మాఫియాల తరహాలోనే-

ఈ ముఠాలు ఇప్పుడు మరింత వికృతంగా ప్రవర్తిస్తున్నాయి.

గుండా తండాలను పెంచిపోషిస్తున్నాయి. ప్రత్యర్థి గ్యాంగులపై మారణాయుధాలతో దాడులు జరుపుతున్నాయి.

వీళ్ల మోడస్ ఆపరండీ ఇలా వుంటుంది.

రాజధాని హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లైన కోఠి, సికింద్రాబాద్ స్టేషన్, పంజగుట్ట, అమీర్‌పేట్, బంజారాహిల్స్, ఆబిడ్స్...లాంటి ప్రాంతాల్లోకి రాత్రిపూట వెళితే... అడుగడుగునా క్రీనీడల్లో కొందరు యువతులు కనిపిస్తారు. చూపులతో కవ్విస్తారు. వీరి చూపులకు, చేష్టలకు



కాళ్ళు, చేతులు వైర్లతో బంధించి పొడిచి చంపేశారు

యువకులు డంగైపోతారు. దగ్గరికి వెళతారు. పాతికో, యాభయ్యో పడేసి తాత్కాలిక సుఖాన్ని పొందవచ్చని వారి ఆశ. ఎంతకో బేరం కుదురుతుంది.

కాని వీళ్లకి తెలియదు-ఆ యువతుల వెనక లేడీడాన్‌లు వున్నారని. వారి వెనకాల గుండాల మందబలం వున్నదని. అన్నింటికీమించి వారికి స్థానిక పోలీసుల అభయ హస్తమున్నదని....

బేరాలను లేడీడాన్‌లే దగ్గరుండి మాట్లాడతారు. కుదిరితే తన ముఠాలోని యువతిని విటుడితో పంపిస్తారు. కథ ఇక్కడితో అయిపోలేదు. దందాలో క్లైమాక్స్‌కి ఇది మొదలు.

బేరమాడుకున్న భామల్ని తీసుకొని యువకులు తమ వెహికల్‌పైనో, లేక ఏ ఆటోలోనో వెళతారు. ఎక్కడికి తీసుకుపోవాలన్నది యువకులకు ఓ సమస్యే. దీనికి కూడా లేడీడాన్‌లే పరిష్కారం చూపిస్తారు. తమకు తెలిసిన వారి ఇల్లు వుందని అక్కడ ఎంజాయ్ చెయ్యొచ్చని చెబుతారు. ఇదేదో బాగుందని, వీరి



పద్మ

మాటలు నమ్మి, డబ్బు ముందుగానే అడ్వాన్సుగా ఇచ్చేసి, అమ్మాయి వెంట వెళతారు యువకులు. ఏదో నిర్మానుష్య ప్రదేశానికి చేరుకుంటారు. అంతలోనే అక్కడికి పోలీసులమని చెప్పి హఠాత్తుగా కొందరు ప్రత్యక్షమవుతారు. అచూకీ సరిగ్గా తెలిసినట్టే వాళ్లెలా వచ్చారో యువకులకి అర్థం కాదు. భయంతో బిక్కచచ్చిపోతారు. కాని ఆ వచ్చింది లేడీడాన్ మనుషులేనన్న సంగతి వీరికి తెలియదు. ఆ పోలీసు వేషగాళ్లు యువకుల దగ్గరున్న వాచీ, ఉంగరాలు, డబ్బు, వాహనం లాంటివన్నీ లాక్కుంటారు. ఎదురు తిరిగితే చితకతంతారు. ఇంకా యాగీ చేస్తే ఉన్న పరువు పోతుందని బతుకు జీవుడా అంటూ బయటపడతారు

యువకులు. ఇలా ఒక్కో లేడీడాన్ రోజా కనీసం నలుగురైదుగురు విటులని నిలువునా ముంచడం మామూలే. ఈ క్రమంలో- తమ ఏరియాలో దందా చేసేందుకు కొత్తవారు వచ్చినా , వారి ముఠాలో అందమైన ముఖాలుకనిపించినా తమ గిరాకి తగ్గిపోతుందని వారిని హెచ్చరిస్తారు. ఖాతరు చేయని వారిని ఖతం చేస్తారు. ఇలాంటి గ్యాంగ్‌వార్ సంఘటన హైద్రాబాద్‌లో జరిగింది.

హైదరాబాద్ నడిబొడ్డులోని పంజాగుట్ట, గ్రీన్‌లాండ్స్ ప్రాంతంలో దందా నిర్వహించే రెండు ముఠాల మధ్య గ్యాంగ్‌వార్ మొదలైంది.

ఇది బయటి ప్రపంచానికి తెలియదు. ఆగస్టు 28న హైటెక్ సిటీ సమీపంలో ఒక యువతి మృతదేహం పోలీసుల కంటబడింది. సహజ మరణం కాదు ఆమెది. దారుణ హత్యకు గురైంది. కాళ్లు, చేతుల్ని ప్లాస్టిక్ వైర్లతో కట్టేసి, విచక్షణా రహితంగా పొడిచి చంపేశారు. శవం ఎవరిదో, హత్యకు కారణాలేమిటో మాదాపూర్ పోలీసులకు అంతుపట్టలేదు. కేసు మిస్టరీగా మారింది. మృతురాలి వస్త్రధారణనుబట్టి ఆమెను జూనియర్ ఆర్టిస్టుగా అనుమానించారు. లిపిస్టిక్ పూసిన పెదవుల చివర రక్తం గడ్డకట్టింది. కనుబొమ్మల మధ్య కత్తితో పొడిచిన గుర్తులున్నాయి. పొత్తికడుపుపై, ఛాతీపై లెక్కలేనన్ని కత్తిపోట్లు ఉన్నాయి. హతురాలి చేతిపై జ్యోతి, శ్రీనివాస్ అనే పచ్చబొట్టు పేర్లున్నాయి. అంతకు తప్పించి ఎలాంటి వివరాలు లేవు. దీంతో కేసు మిస్టరీ ఛేదించేందుకు మాదాపూర్ ఎస్.ఐ అశోక్ మృతురాలి ఫోటోను పత్రికలకు పంపించారు.

ఈ హత్య జరిగిన మరుసటిరోజే అంటే ఆగస్టు 29న రంగారెడ్డి జిల్లా పరిధిలో ఇలాగే మరో హత్య జరిగింది. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మురుగు కాల్వలో ఒక యువతి మృతదేహాన్ని కనుగొన్నారు పోలీసులు. ఈవిడను కూడా అమానుషంగా హత్య చేశారు. ఈమె మృతదేహంపై కూడా ఎన్నో కత్తిపోట్లు వున్నాయి. వివరాలేమీ తెలియలేదు. మాదాపూర్, కుషాయిగుడా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక రోజు తేడాతో జరిగిన రెండు హత్యలు అంతుపట్టకుండా తయారయ్యాయి. పోలీసు ఉన్నతాధికారులు ఈ కేసుల దర్యాప్తును సవాలుగా తీసుకున్నారు.

ఇదిలా ఉండగా పత్రికల్లో ప్రచురించిన మాదాపూర్ హతురాలి ఫోటోలను చూసిన పాతబస్తీ చత్రినాకా ప్రాంత వాసులు మృతదేహాన్ని తమ బస్తీలో ఉండే జ్యోతి అనే అమ్మాయిదిగా గుర్తించారు.

ఈ సంగతిని పోలీసులకు తెల్పియజేసారు. ఎలాగో ఒక కేసులో మృతురాలిని గుర్తించడమైతే జరిగింది. కానీ ఆమెని ఎవరు చంపారనేది ఇంకా తెలియలేదు.

ఈ కేసు దర్యాప్తులో పోలీసులు తలమునకలై ఉండగా మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు ఓ గుర్తుతెలియని మహిళ ఫోన్ చేసింది. "ఒక శవాన్ని మీరు చూశారు. ఇంకా మేమిద్దర్ని చంపాల్సి ఉంది. వారిని చంపాకే మమ్మల్ని



జ్యోతి

పట్టుకోగలుగుతారు" అని చెప్పింది. ఇలాంటి ఫోన్లు వరసగా రెండు రోజులు వచ్చాయి.

సెప్టెంబర్ 4వ తేదీన ఎర్రగడ్డ సమీపంలోని బోరబండలో నివసించే లక్ష్మి అనే యువతి ఇంటిపై దాడి జరిగింది. ఆమెను గుర్తుతెలియని వ్యక్తులు ఇష్టమొచ్చినట్టు కొట్టి కత్తితో పొడిచారు. ఆమె ఇంట్లోని టెలివిజన్ ఎత్తుకుపోయారు. సంజీవరెడ్డి నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.చక్రపాణి ఈ కేసు దర్యాప్తు ప్రారంభించారు. అనేక మందిని విచారించారు. దాడికి గురైన లక్ష్మి ఇంటి దగ్గర ఒక పాన్‌షాపు ఉంది. అందులోని ఓ కుర్రాడు దాడి చేసినవారిలో ఒకరిని గుర్తిస్తానని చెప్పాడు. దాడిచేసిన వారికోసం పోలీసు బృందాలు గాలింపు మొదలు పెట్టాయి. సెప్టెంబర్ 11న ఎర్రగడ్డలోని గోకుల్ థియేటర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు యువకులను, ఒక మహిళను అదుపులోకి తీసుకున్నారు.

వెంటనే పోలీసు బృందం వారిని సిఐ చక్రపాణి ముందు హాజరు పరిచారు. మామూలు పద్ధతిలో ఎంతసేపు విచారణ చేసినా తామెవరో చెప్పని వారు, పోలీసు మర్యాద రుచి చూడగానే బోరబండలో దాడిచేసింది తామేనని చెప్పారు. అయినా ఇంకేమి చేశారో చెప్పమని ప్రశ్నల వర్షం కురిపించడంతో ఇంకా ఇద్దరు మహిళలను హత్య చేశామని, మరో ఇద్దరిని చంపడానికి ప్రయత్ని స్తుండగా మీరు పట్టుకున్నారని మొత్తం కక్కే సారు. అసలు కథ తెలియడంతో సంజీవరెడ్డి నగర్ సి.ఐ. చక్రపాణి అప్రమత్తులై వెంటనే మాదాపూర్, కుషాయిగూడ పోలీసులను సంప్రదిం చారు. అక్కడ దొరికిన రెండు మృతదేహాలకు సంబంధించి హంతకులు పట్టుబడ్డారని చెప్పారు.

## ఆధిపత్యం కోసం హత్యలు చేశాం

అసలు మీరు ఎందుకు ఇద్దరిని చంపాల్సి వచ్చిందని ప్రశ్నించిన పోలీసులకు వారిచ్చిన సమాధానం ఆశ్చర్యాన్ని కలిగించింది. పంజాగుట్ట ప్రాంతంలో అమ్మాయిలను రోడ్ల పక్కన నిలుచోబెట్టి దోపిడీలు కొనసాగించే ముఠాకు గుంటూరు జిల్లా నివాసి సరోజ బాస్‌గా వుంది. ఆమెకు మాజీ నేరగాడు యాదికుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీశైలం అనే ముగ్గురు అండగా ఉన్నారు. గ్రీన్‌లాండ్స్ ప్రాంతంలో దందా చేసే మరో ముఠాకు జ్యోతి అనే ఇంకో లేడీడాన్ నాయకురాలిగా వుంది. ఆమె వద్ద పద్మ, లక్ష్మి, మజార్, రియాజ్, మహ్మద్ ఉన్నారు. జ్యోతి అపుడపుడు కొందరు జూనియర్ ఆర్టిస్టులను తీసుకుని వచ్చి చీకటి వ్యాపారం చేయిస్తుండేది. దానికి పోటీగా జ్యోతి వద్దకు వచ్చే జూనియర్ ఆర్టిస్టులను సరోజ తన వైపు తిప్పుకోవడానికి ప్రయత్నించింది. ఈ విషయం జ్యోతికి తెలిసింది. ఆమె ఒకసారి సరోజను కిడ్నాప్ చేయించింది. సరోజను తీవ్రంగా కొట్టి, చాకులతో చేతుల మీద పొడిచారు. మళ్ళీ ఇలా చేస్తే ప్రాణాలు తీస్తామని హెచ్చరించి వదిలివేశారు. తర్వాత రెండు రోజులకే సరోజ గ్యాంగ్‌లోని ఇంద్రకరణ్ రెడ్డిని కిడ్నాప్ చేసి నగర శివార్లలోనికి తీసుకెళ్ళి తీవ్రంగా ఇనుపరాడ్లతో కొట్టి హెచ్చరించి వదిలివేశారు. దాంతో జ్యోతి గ్యాంగ్‌తో తమకు ముప్పు తప్పదని భయపడింది సరోజ...



సరోజ

వారిని హతమార్చడానికి పథకం రూపొందించింది. గ్రీన్‌లాండ్స్ వద్ద గిరాకీ కోసం ఎదురు చూస్తున్న జ్యోతిని ఆగస్టు 27వ తేదీన సరోజ కలిసింది. తన తప్పులు మన్నించమని వేడుకుంది. తనకు తెలిసిన బేరాలను అప్పగిస్తానని నమ్మబలికి జ్యోతిని ఒక ఆటోలో ఎక్కించుకుని మాదాపూర్ సమీపంలోని అయ్యప్పనగర్‌కు తీసుకుని వచ్చింది. అప్పటికే దారిలో వారిద్దరు చెరి రెండు బీర్లు తాగారు. అయ్యప్పనగర్ చేరాక ఆటోను పంపించి వేశారు. అదే సమయంలో వారిని వెంటాడుతూ వచ్చిన యాదికుమార్, ఇంద్రకరణ్‌రెడ్డిలు జ్యోతి మీద దాడిచేసి కాళ్లు, చేతులు కట్టివేశారు. తీవ్రంగా చిత్రహింసలకు గురిచేసి ఆమెను దారుణంగా హత్య చేసి పారిపోయారు.

మరునాడే బ్లూమూన్ హోటల్ వద్ద నిలుచున్న పద్మను కిడ్నాప్ చేసి కుషాయిగూడ ప్రాంతానికి తీసుకెళ్లి కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని మురుగుకాల్వలో పడవేశారు.

రెండు రోజులు అక్కడక్కడ తిరిగి నగరానికి చేరుకున్నారు. ఇదే సమయంలో మాదాపూర్ పోలీసులకు ఫోన్ చేసి ఇంకో ఇద్దరిని



సి.ఐ. చక్రపాణి

చంపుతామని హెచ్చరికలు చేశారు. జ్యోతి గ్యాంగులో మిగిలిన లక్ష్మి ఇంటిపై సెప్టెంబర్ 4వ తేదీన దాడిచేసి మజార్, మహ్మద్, రియాజ్ ఆచూకీ కోసం ప్రశ్నించి, ఆమెను తీవ్రంగా గాయపరిచారు. చివరకు పోలీసులకు చిక్కారు.

జ్యోతి గ్యాంగును తాము హత్య చేయకపోతే వారు మమ్మల్ని చంపివేస్తారని సరోజ స్పష్టంగా పోలీసుల ముందు పేర్కొనడం గమనార్హం. ఇలాంటి గ్యాంగులపై పోలీసుల నిఘా కరవైనందున వీరి ఆగడాలు శృతిమించు తున్నాయి. రాజధానిలో ఇలాంటి వ్యభిచార గ్యాంగులు ఇంకెన్నో ఉన్నాయి. తన ప్రత్యర్థి అయిన జ్యోతి గ్యాంగు నాశనం అయ్యిందని సరోజ గర్వంగా చెప్పడం విశేషం. సంజీవరెడ్డి నగర్ సి.ఐ. చక్రపాణి, ఎస్.ఐ. సుధీర్ కేసు దర్యాప్తు చేశారు.

\- శ్రీ ముఖేష్

**పోలీస్ స్టేషన్‌కు ఓ గుర్తుతెలియని మహిళ ఫోన్ చేసింది. "ఒక శవాన్ని మీరు చూశారు. ఇంకా మేమిద్దర్ని చంపాల్సి ఉంది. వారిని చంపాకే మమ్మల్ని పట్టుకోగలుగుతారు" అని చెప్పింది.**

# మా మొదటి టార్గెట్ ముఖ్యమంత్రి

## - 'పీపుల్స్‌వార్'



జాతీయ స్థాయిలో చెప్పుకోదగ్గ ప్రాబల్యం ఉన్న నక్సలైట్ గ్రూప్ 'పీపుల్స్‌వార్'. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో 'కోవర్టు'ల పేరిట స్వంతశ్రేణులను పెద్ద సంఖ్యలో బహిరంగంగా శిక్షించడం ద్వారా కలకలంరేపింది. ఆగస్టు'01 సంచికలో 'కోవర్టు' హత్యాకాండపై విజయవిహారం విశ్లేషణను వివరంగాప్రచురించాం. వార్, పోలీస్ కథనాలతోపాటు, బాధితకుటుంబాలతో మాట్లాడి వారిఆవేదనని పాఠకులకు అందించాం. ఈ నేపథ్యంలో సి.పి.ఐ.(ఎం.ఎల్) పీపుల్స్ వార్ పార్టీ అభిప్రాయాలను, ఆలోచనలను ఉన్నదిఉన్నట్లుగా మన విజయవిహారం పాఠకులకు అందించాలని మేము చేసిన ప్రయత్నం ఇప్పుడు ఒకమేరకు సఫలమైంది.

◆ **పోలీసులు ఏర్పాటు చేస్తున్న కౌన్సిలింగ్‌ల వల్ల పార్టీకి ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయి?**

పోలీసులు, పీపుల్స్‌వార్‌ను నిర్వీర్యం చేయడం కోసం, లొంగిపోయిన వారిని, సిద్ధాంత అవగాహన లేక బయటికి వచ్చిన వారిని చేరదీసి రూపొందించుకున్న పోలీసు పథకమే కౌన్సిలింగ్. పోలీసుల కౌన్సిలింగ్ ప్రజలను మభ్యపెట్టడం కోసం, మా తల్లిదండ్రులను బెదిరించి వారితో ప్రకటనలు ఇప్పిస్తే, ప్రజల దృష్టిలో తాము దోషులుగా నిలబడతామన్న దురుద్దేశ్యంతో ప్రభుత్వం, పోలీసులు కౌన్సిలింగ్ వ్యూహాన్ని పన్నుతున్నారు. విప్లవకారుల తల్లిదండ్రులను నయానా, భయానా బెదిరించి తమ పిల్లలను లొంగిపొమ్మని, అలా లొంగిపోతే బ్యాంకు రుణాలు, కేసుల ఎత్తివేతతోపాటు లొంగిపోయిన వారికి జీవన భృతి కల్పిస్తామని మభ్యపెడుతూ పోలీసులు నాటకాలాడుతున్నారు. ప్రభుత్వానికి లొంగిపోయిన వారి సంఖ్య చూపించడం కోసం నక్సల్స్ సిద్ధాంతం లేక, నచ్చక లొంగిపోతున్నారని ప్రచారం చేయడం కోసమే ఈ పోలీసులు నిర్వర్తిస్తున్న కౌన్సిలింగ్ మాయాజాలం. ఈ కౌన్సిలింగ్ పరంపరను నెలకొకసారి నుంచి నెలకు నాలుగుసార్లుగా మార్చి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సిలింగ్ మేళాలను నిర్వహిస్తున్నారు.

◆ **కోవర్టులతో పార్టీపరంగా భారీ నష్టం సంభవించిందని, ఆయుధాలతోపాటు దళాలకు దళాలే తుడిచిపెట్టుకుపోయి వార్ నిర్వీర్యమైందని పోలీసులు చెబుతున్న దాంట్లో వాస్తవం ఎంత?**

సిద్ధాంత అవగాహన లేక, త్యాగనిరతిని కోల్పోయి పోలీసుల పంచన చేరి, వారు పెట్టిన ఎంగిలి కూటికి ఆశపడి పోలీసు మనుషులుగా దళాల్లో చేరినవారే కోవర్టులు. వార్ నాయకులను, దళాలను అంతమొందించడంలో భాగంగా దళాల కదలికలను ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేస్తూ నష్టం చేకూర్చిన మాట వాస్తవం. అయితే నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో కోవర్టుల కదలికలను కనిపెట్టిన పిజిఏ (పీపుల్స్ గెరిల్లా ఆర్మీ) కోవర్టులను అంతమొందించడమే కాకుండా పోలీసుల వ్యూహాలను తిప్పికొట్టి, దళాలపై పోలీసుల ఎత్తులను, జిత్తులను తుడిచిపెట్టేలా చేసింది. దళాల్లో కోవర్టులుగా ఉండి ఇమడలేక బయటికి వచ్చిన వారిని పోలీసులు భూతద్దంలో చూపించి దళాల్లోని చురుకైన నాయకులుగా చూపిస్తూ, వారితో 'వార్'పై అసత్య ప్రకటనలు చేయిస్తున్నారు. ఎవరు కోవర్టులో, ఎవరు నిజమైన విప్లవకారులో మాకు, పోలీసులకు తెలుసు, కానీ ప్రజలను తమవైపు ఆకర్షించుకునే ప్రయత్నంలో భాగంగానే పోలీసులు కోవర్టులతో అసత్య ప్రచారం చేయిస్తున్నారు. కోవర్టుల ఆచూకీ సకాలంలో కనుగొన్నాం కాబట్టే దళాలను, ఆయుధాలను, ఆయుధ సంపత్తిని రక్షించుకున్నాం. ప్రజల నుంచి, మా కుటుంబాల నుంచి మమ్ములను వేరు చేయడం కోసం పోలీసులు పంపిన విప్లవ ద్రోహులు (కోవర్టులు) ఇక ముందు దళాల్లో చేరలేరు, ఒకవేళ చేరినా వారిని ప్రజల సమక్షంలో బహిరంగంగా శిక్షిస్తాం...

◆ **ఎవరిని మీరు టార్గెట్‌లను చేశారు...? చేస్తారు...?**

ప్రజల అండదండలతో దోపిడీ లేని రాజ్యం కోసం పోరాడుతున్న విప్లవ పార్టీని (పీపుల్స్‌వార్ గ్రూప్) అంతమొందించడానికి కంకణం కట్టుకున్న అధికార పార్టీ నాయకులు, మంత్రులు, హోంమంత్రి, ముఖ్యమంత్రిలను ముందుగా టార్గెట్ చేశాం. వీరిని ఒక్కొక్కరిగా అంతమొందిస్తాం... అలాగే ప్రమోషన్ల కోసం పోలీసులు, పోలీసు అధికారులు, పోలీసు సొమ్ము తిని విప్లవ నాయకుల ఆచూకీ తెలుపుతున్న రాజకీయ నాయకులు, బూర్జువా పార్టీలకు చెందిన నాయకులను, ఇన్ఫార్మర్లుగా మారిన యువకులను ఏరివేస్తాం... గతంలో ఇన్ఫార్మర్లుగా వ్యవహరించిన వారిని హెచ్చరికలు చేసినా ప్రవర్తనను మార్చుకోకుంటే అంతమొందిస్తాం... పోలీసులు తమ ప్రమోషన్ల కోసం అమాయక యువకులను, యువతులను, లొంగిపోయేలా అవకాశం వుండి లొంగిపోయినా పాశవికంగా కాల్చి చంపుతూ ప్రమోషన్లు కొట్టేస్తున్నారు. వారిని కూడా 'వార్' వదలిపెట్టదు. ఇక రాజకీయ నాయకులు తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం ఎదిరించిన ప్రతి వ్యక్తిని తీవ్రవాదిని చేసి పోలీసులతో చంపించటం ఆనవాయితీగా పెట్టుకున్నారు. వారిని సైతం వదలం. రాష్ట్ర ప్రభుత్వం ఇన్ఫార్మర్ల వ్యవస్థను పెంపొందిస్తూ, కోట్ల రూపాయలను ఇన్ఫార్మర్ల కోసం ఖర్చు చేస్తూ, యువకులను చేరదీసి వారికి డబ్బు ఆశతో పాటు ఉద్యోగాలు కల్పిస్తామని భ్రమపెట్టి నక్సల్స్ ఆచూకీకై వినియోగించుకుంటున్నది. అలాంటి యువకులు తగిన మూల్యం చెల్లించుకున్నారు. ఇకముందు చెల్లించుకుంటూ ప్రజల ఆగ్రహానికి గురవుతారు.

◆ **మీ టార్గెట్‌లు ఎవరు?**

మా టార్గెట్‌లలో మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ఆ తర్వాత హోంమంత్రి దేవేందర్ గౌడ్, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ ఎర్రబెల్లి దయాకర్‌రావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు, నర్సంపేట ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మహబూబాబాద్, పరకాల శాసనసభ్యులు శ్రీరాం భద్రయ్య, బొజ్జపల్లి రాజయ్య, కాంగ్రెస్ పార్టీకి చెందిన శాయంపేట ఎమ్మెల్యే కొండా సురేఖ, శాయంపేట నియోజకవర్గ 'దేశం' ఇన్‌ఛార్జ్ పూజారి సుదర్శన్ గౌడ్, కొత్తగూడ జడ్‌పిటిసి మధుసూదన్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాకుబ్ రెడ్డిలతో పాటు బిజెపి నాయకులను హతమారుస్తాం. వరంగల్ ఎంపీ బోడకంటి వెంకటేశ్వర్లును, పోలీసు అధికారులు నర్సంపేట, హన్మకొండ, వరంగల్ (మట్టెవాడ), ములుగు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లైన దయానందరెడ్డి, గులాం సంధానీ, భాస్కర్‌రావు, నాగరాజులను ఏ మూల దాక్కున్నా వెంటాడి, వేటాడి హతమారుస్తాం. ములుగు శాసనసభ్యుడు పొడెం వీరయ్య గిరిజనుడై వుండి అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నాడు. అతను తన ప్రవర్తనను మార్చుకోవాలి.

◆ **మీరు వారినే టార్గెట్‌లుగా ఎందుకు చేశారు?**

ఈ ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ వస్తోంది. దానికి ఈ అధికార పార్టీ నాయకులు, బిజెపి, కాంగ్రెస్ నాయకులు తమ పబ్బం గడుపుకోవడం కోసం ప్రజాధనాన్ని దోచుకుంటూ, నిలదీసిన వారిని తీవ్రవాదులుగా ముద్రిస్తూ అమాయక విప్లవకారులను అంతమొందించడంలో ప్రధాన పాత్ర వహించారు.

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లన్నింటి వెనుక మంత్రి కడియం శ్రీహరి హస్తం ఉంది. తన పార్టీకి చెందిన కార్యకర్తలను రక్షించుకోవడం కోసం అమాయక యువకులను పోలీసులతో చంపించాడు. అందుకే హతమారుస్తాం. ఎర్రబెల్లి దయాకర్‌రావు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, శ్రీరాం భద్రయ్య, రాజయ్య, కొండా సురేఖలు పోలీసు అధికారులతో కుమ్మక్కై గ్రామాలపై దాడులు చేయిస్తూ గ్రామాలను స్మశానాలుగా మారుస్తున్నారు. అమాయక యువతీ యువకులపై కేసులు బనాయిస్తూ తమకు అడ్డు లేకుండా చేస్తున్నారు. కాబట్టి వీరిని సైతం వదిలిపెట్టకుండా చంపేస్తాం. ఎంపీ వెంకటేశ్వర్లు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకోవడమే కాకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడు. నియోజకవర్గంలో పోలీసులు దాడులు, అమాయకులను ఎన్‌కౌంటర్ల పేరిట చంపేస్తుంటే కనీసం పెదవి విప్పడం లేదు. రక్షణను పెంచుకుని బుల్లెట్ ప్రూఫ్ కారును కొనుగోలు చేసి సంచరిస్తుంటే వదిలిపెడతామను కుంటున్నాడు. కానీ ఆయనను మేం వదలం. ఇక పోలీసు అధికారులు సమాచారం పేరుతో నరకాన్ని చూపిస్తూ అమాయకులను చిత్ర హింసలకు గురిచేస్తు న్నారు. ప్రమోషన్లు కొట్టేయటం కోసం బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తు న్నారు. గ్రామాల్లో ఆడామగా భేదం లేకుండా అక్రమ కేసులు బనాయించి దళాల ఆచూకీ చెప్పమని కరెంట్ షాక్‌లు, రోకలి బండలు పెట్టి హింసి స్తుంటే రైతులు వ్యవసాయం చేసుకోలేక, సంసారానికి పనికిరాక నరకయాతన అనుభ విస్తున్నారు. వీరు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు వేసుకుని గదుల్లో దాక్కున్నా చంపేస్తాం.

◆ **అజ్ఞాతంలో ఉండి ఎందుకు పోరాటం చేస్తున్నారు? ప్రజాస్వామ్య బద్ధంగా బయటికి రావచ్చు కదా...?**



మేం అజ్ఞాతంలో లేము. పోలీసులు, రాజకీయ నాయకులే అజ్ఞాతంలో ఉన్నారు. పిరికిపందల్లా సెక్యూరిటీని పెట్టుకుని రాజకీయ నాయకులు ప్రజల ముందుకు రావటానికి భయపడాల్సిన అవసరమేముంది. ప్రజలచే ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా ప్రజలకు మేలు చేసే విధంగా ప్రవర్తించవచ్చు కదా... గన్‌మెన్‌లను పెట్టుకుని ఎన్నుకున్న ప్రజలను దరిచేరకుండా దూరం చేస్తూ, ఎవరిని ఉద్ధరిద్దామని నాయకులుగా చలామణి అవుతున్నారు. ఇక పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి జనాలను భక్షిస్తూ తుపాకులతో స్వైరవిహారం చేస్తూ అమాయకులను అంతమొందించటమే ధ్యేయంగా పెట్టుకుని నిశాచరుల్లా అడవుల వెంట







# ...చంద్రబాబునాయుడు

## ...' భారతక్క

పీపుల్స్‌వార్ యాక్షన్ కమిటీ ప్లాటూన్ కమాండర్, వరంగల్‌జిల్లా కమిటీ సభ్యురాలైన భారతక్క ఇటీవల ఖమ్మం సరిహద్దు అడవుల్లో 'ఎక్స్‌ప్రెస్ మీడియా సర్వీస్' ప్రతినిధి ద్వారా 'విజయవిహారం'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో విభిన్న అంశాలపై తమ పార్టీ పంథాను సమగ్రంగా వివరించారు. 80 మంది దళసభ్యుల మధ్య భారతక్కతో ఈ ఇంటర్వ్యూ నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా సాగింది. ఈ ఇంటర్వ్యూలో పేర్కొన్నవి పీపుల్స్‌వార్ భారతక్క అభిప్రాయాలే కాని విజయవిహారం అభిప్రాయాలు కావు. ఈ అభిప్రాయాలను విజయవిహారం ఆమోదించడం లేదు. భారతక్క చెప్పింది సమర్థించేందుకు కాదు, సమాచారాన్ని ప్రజలకు అందించేందుకే - ఆ ఇంటర్వ్యూ ఇక్కడ సంక్షిప్తరూపంలో ఇస్తున్నాం.

- ఎడిటర్

- ముఖ్యమంత్రి, హోంమంత్రితోసహా అనేకమంది మా టార్గెట్‌లు
- ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావలసిందే. టి.ఆర్.ఎస్. వల్ల ఒరిగేదేమీ లేదు
- పోలీస్ 'కోవర్టు'లు ఇక ముందు దళాల్లో చేరలేరు, చేరినా బహిరంగంగా శిక్షిస్తాం!
- గతంలో దొర్లిన పొరపాట్లు పునరావృతం కానివ్వం, ఒకటికి పదిసార్లు పరిశీలించి యాక్షన్‌లోకి దిగుతాం!

- భారతక్క

తిరుగుతున్న వీరు అజ్ఞాతంలో ఉన్నట్లా, లేక మేము అజ్ఞాతంలో ఉన్నట్లా... నిర్ణయించాల్సింది ప్రజలే...

◆ **చేసిన పొరపాట్లు సరిచేసుకుంటున్నారా?**

గతంలో మేము పొరపాట్లు చేశాం. టార్గెట్‌లను, ప్రజా కంటకులను హతమార్చే భాగంలో కొంతమంది అమాయకులు బలైన మాట వాస్తవమే. ఆ తర్వాత చేసిన పొరపాట్లను తిరిగి చేయకుండా ఉండటం కోసం కేంద్ర కమిటీ నిర్ణయం మేరకు జిల్లాలో ఎప్పటికప్పుడు ప్లీనరీలు ఏర్పాటు చేసుకుని, విమర్శలు - సద్విమర్శలతో చర్చించుకుంటూ, పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించటం జరిగింది. గతంలో చేసిన తప్పిదాలను ఇకముందు ఎలాంటి పరిస్థితుల్లో చేయకూడదని నిర్ణయించుకున్నాం. లీగల్ వారి వల్ల సరియైన సమాచారం సకాలంలో అందక పొరపాట్లు జరిగాయి. అయితే ఇపుడు అలా కాకుండా ఏ పని చేయాలన్నా యాక్షన్ కమిటీ ప్లాటూన్ ఒకటికి పదిసార్లు చర్చించుకొని అనుకున్న లక్ష్యాలను మాత్రమే పూర్తిచేస్తుంది. ఏటూరు నాగారంలో తెలుగుదేశం నాయకుల వాహనం అనుకుని పొరపాటుగా కాల్పులు జరిపాం. అలాగే ములుగులో కానిస్టేబుల్‌కు బదులుగా మరొకరిపై కాల్పులు జరిపాం. ఇలా కొన్ని కాలవ్యవధి లేక తొందరపాటుగా జరిగిన సంఘటనలు మాత్రమే. ఇక ముందు ఇలాంటి పొరపాట్లకు తావివ్వం.

◆ **కేంద్రంలో, రాష్ట్రంలో, అధికారంలో ఉన్న పార్టీలను, ఆ పార్టీల నాయకులను ఎందుకు వెలివేస్తున్నారు?**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏలుతున్న బిజెపి, తెలుగుదేశం పార్టీలు సంస్కరణల పేరుతో సామ్యవాద దేశాలకు తొత్తులై, ప్రపంచ బ్యాంకు చేతిలో కీలుబొమ్మలై దేశాన్ని, రాష్ట్రాన్ని ముఖ్యంగా రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం సంస్కరణల పేరుతో మోసం చేస్తోంది. జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు, పచ్చదనం -పరిశుభ్రత, మళ్లీ బడికి పథకం, దీపం, ఆదరణ లాంటి వాటితోపాటు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ కోట్ల రూపాయలను దుర్వినియోగ పరుస్తున్నారు. వీటివల్ల ప్రయోజనం చేకూరిందెవరికి, కేవలం తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు లాభపడ్డారే తప్ప మరే ఇతర వ్యక్తులకు ప్రయోజనం చేకూరలేదనేది వాస్తవం.



పార్టీ ప్రయోజనాల కోసం, అందులోని వ్యక్తుల కోసం రూపొందించుకున్న పథకాలను కొత్త పేరు పెట్టి ప్రజలను భాగస్వాములు చేస్తున్నామని ప్రకటనలు చేసి, ఈ పథకాల పేరుతో తెలుగుదేశం, బిజెపిలకు చెందిన నాయకులు లక్షలు,కోట్లు ఆర్జించుకుంటున్నారు. అందుకే ఈ రెండు పార్టీలను వెలివేస్తున్నాం. మహిళలకు పెద్దపీట వేస్తూ వారికి పురుషులతోపాటు సమానంగా హక్కు కల్పిస్తామని, 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి, డ్వాక్రా పథకాన్ని ప్రవేశపెట్టి ఇంట్లో ఉన్న మహిళలకు లేని ఆశ కల్పించారు. కూలీనాలీ చేసుకుని పొట్ట గడుపుకునేవారి జీవితాలు డ్వాక్రా పుణ్యమా అని లగ్జరీకి అలవాటుపడ్డాయి. ప్రతి ఒక్కరూ 'రిచ్‌నెస్' కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ సమావేశాలకు మాత్రమే పరిమితం చేస్తూ వీరికి చెందాల్సిన పథకాల ప్రయోజనాలను నాయకులు పొందుతున్నారు. ఇలా గారడీ చేష్టలు చేస్తూ ఇంట్లో మహిళలను రోడ్డు మీదికి నెడుతున్న పార్టీలను, నాయకులను, మాతోపాటు ప్రజలు వెలివేసే కాలం ఆసన్నమైంది. ఈ ప్రభుత్వం ప్రజోపయోగ పనులు చేపడితే సహాయం చేస్తాం. లేకుంటే వెలివేస్తాం. అవసరమనుకుంటే బహిష్కరిస్తాం.

◆ **గ్రామాల్లో రోడ్లను వేయొద్దని హెచ్చరికలు జారీ చేశారు కదా! రోడ్లు వేస్తే వచ్చే నష్టమేంటి? రోడ్ల వల్ల రహదారి సదుపాయం మెరుగవుతుంది కదా!**

ప్రజలకు తిండి, రైతులకు గిట్టుబాటు ధర, నకిలీ విత్తనాల, పురుగు మందుల చలామణీ, అప్పుల బాధతో ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలిచావులు, కరవు కాటకాలతో వలసలు లాంటి వాటితో అలమటిస్తున్న ప్రజలకు అండగా నిలిచి అక్కున చేర్చుకోవలసిన ప్రభుత్వం ఎంగిలి మెతుకుల్లా చేతిని విదిల్చి, వాటివల్ల రాబడి ఉండదని గ్రహించి సామ్రాజ్యవాదుల ఆదేశానుసారం ప్రపంచ బ్యాంక్ నిధులతో రోడ్ల కార్యక్రమం చేపట్టింది. కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు వేసే బదులు ఆకలితో అలమటిస్తున్న ప్రజలను ఆదుకోవచ్చు కదా! నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పనతో పాటు రైతులకు ఉచిత కరెంట్ ఇస్తే ప్రయోజనమైనా దక్కుతుంది. కానీ తెలుగుదేశం నాయకుల జేబులు నింపటం కోసం రోడ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి కోట్ల రూపాయలు దండుకుందామని చూస్తున్నారు కాబట్టే రోడ్లు వేయకుండా అడ్డుకుంటున్నాం. ఒకవేళ ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తే రవాణా సౌకర్యం మెరుగైనప్పటికీ శత్రువులు మమ్మల్ని నామరూపాల్లేకుండా చేస్తారు. శత్రువుల బారి నుంచి కాపాడుకోవటానికైనా రోడ్లు వేసే కార్యక్రమాన్ని ఆపివేస్తాం.

◆ **టిఆర్ఎస్‌కు మీ మద్దతు ఉందా?**

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం పోరాడే ప్రతీ వ్యక్తికి మా మద్దతు ఉంటుంది. కానీ ఇతర పార్టీల్లో టిక్కెట్లు రాక, పార్టీల్లో మనుగడ లేక ప్రతి ఒక్క నాయకుడూ ప్రత్యేక తెలంగాణా నినాదాలు చేస్తున్నారు. బూర్జువా పార్టీల ముసుగులో ఉండి కొత్తగా టిఆర్ఎస్‌ను స్థాపించిన చంద్రశేఖర్‌రావు కూడా మంచి వ్యక్తేమీ కాదు. టిఆర్ఎస్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలన్నాడు తప్ప, రాజ్యహింసపై ఏనాడూ పెదవి విప్పలేదు. రాజ్యహింసపై, దోపిడీ విధానంపై పెదవి విప్పని ఏ పార్టీకి మద్దతు ఇవ్వం. తెలంగాణాలో పారామిలిటరీ దళాలను పారద్రోలడానికి కంకణం కట్టుకున్న పార్టీలకు మా మద్దతు ఉంటుంది. అణగద్రొక్కబడుతున్న తెలంగాణా ప్రజలకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావలసిందే. కానీ టిఆర్ఎస్‌తో ఒరిగేదేమీ లేదు.

◆ **ప్రజా సంఘాలకు మీకు సంబంధం ఉందా?**

ప్రజల సంక్షేమం కోసం, కనీస హక్కుల కోసం పోరాటం చేసే ప్రతి ప్రజాసంఘానికి, పీపుల్స్‌వార్ మద్దతునిస్తుంది. కానీ మద్దతిచ్చిన ప్రతి ప్రజాసంఘానికి 'వార్'తో నేరుగా సంబంధాలున్నాయని పోలీసులు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదు. ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి 'వార్'తో సంబంధాలున్నట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలా చేయటం వల్ల లాభం కంటే పోలీసులకు నష్టమే ఎక్కువ. ఎందుకంటే పోలీసు బాధలను తట్టుకోలేక ప్రజాసంఘాల వారు ఆయుధాలు పట్టినా ఆశ్చర్యపోనక్కరలేదు. ప్రజల మాన ప్రాణాల రక్షణ కోసం ఏర్పడ్డ ప్రజాసంఘవాదులపై తీవ్రవాదులుగా ముద్ర వేస్తే ప్రజలకు రెక్కలు విరిచినట్లవుతుంది. కానీ ప్రజల మద్దతు ఉన్నంతవరకు ప్రతి ప్రజాసంఘానికి మా మద్దతు కొనసాగిస్తూనే ఉంటాం.



◆ **'వార్'లో మహిళా దళ సభ్యులు లైంగిక వేధింపులకు గురవుతున్నారని విన్పిస్తున్న ఆరోపణల్లో వాస్తవం ఎంత?**

పీపుల్స్‌వార్ గ్రూప్ (పిడబ్ల్యుజి) ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు పార్టీని నమ్ముకున్న ప్రతిఒక్కరూ సోదర సోదరీమణులే. వీరి మధ్య అక్కా-తమ్ముడు, అన్నా-చెల్లి సంబంధాలు తప్ప మరే ఇతర అక్రమ సంబంధాలు ఉండవు. అక్రమ సంబంధాలు, లైంగిక వేధింపులు కేవలం పోలీసుల సృష్టే. దళ సభ్యుల మధ్య చిచ్చు పెట్టడం కోసం పోలీసులు పన్నిన కుట్రలో భాగమే ఈ లైంగిక వేధింపుల దుష్ప్రచారం. పోలీస్ ఇన్ఫార్మర్లు, కోవర్టులు, పోలీసులు కలిసి దళాల్లో ఉన్న సభ్యులపై పత్రికా ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలంటే లైంగిక వేధింపులని చెబితే ప్రజలు ఊరికే నమ్ముతారని చెబుతూ పోలీసులు, ఈ ప్రభుత్వం చేస్తున్న పని. వీరు ఎన్ని మార్గాలు ఎంచుకుని ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరు. ఎందుకంటే పీపుల్స్‌వార్‌లో అందరి ఉద్దేశ్యం, ధ్యేయం ఒక్కటే. మా లక్ష్యాలను విచ్ఛిన్నం చేయటం కోసం తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు క్షమించరన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

◆ **రౌడీషీటర్లపై మీ వైఖరి ఏమిటి?**

గతంలో అమాయకులను వేధిస్తూ మహిళలను అల్లరిపెట్టిన వారిని 'పీపుల్స్‌వార్' వదిలిపెట్టకుండా శిక్షించింది. కొకొండ ఎన్‌కౌంటర్ తర్వాత నగరంలో రౌడీషీటర్లపై దృష్టి కేంద్రీకరించలేదు. ఇప్పటినుంచి నగరంలో అరాచకాలు సృష్టిస్తున్న రౌడీలను, అల్లరిమూకలను, పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటైన నల్లదండును నామరూపాల్లేకుండా చేస్తాం.

◆ **మీరు ఎల్‌టిటిఇతో, ఉల్ఫా తీవ్రవాదులతో ఆయుధ సంబంధాలు కలిగి వున్నారా? మీరు ఆయుధాలు వారి ద్వారా సమకూర్చుకుంటున్నారా?**

మాకు వారితో ఎలాంటి సంబంధాలు లేవు. మాకు ఆయుధాలు కొనుగోలు చేయాల్సిన అగత్యం అంతకన్నా లేదు. పోలీసుల వద్ద ఉన్న ఆయుధాలన్నీ మావే. పోలీసులను హతమార్చి, ఠాణాలపై దాడులు చేసి, రాజకీయ నాయకుల గన్‌మెన్‌ల వద్ద నుంచి కూడా ఆయుధాలు లాక్కుంటాం. ఇవి చాలు. మందుగుండు సామగ్రి సైతం మాకు పోలీసుల నుంచి వస్తున్నదే. సారా కాంట్రాక్టర్లను బెదిరించి వారిచ్చే చందాలతో ఆయుధాలు కొనుగోలు చేస్తున్నామని, గంజాయి స్మగ్లర్ల నుంచి ఆయుధాలను తెప్పించుకుంటున్నామని పోలీసులు ఆరోపిస్తున్నారు. వారి ఆరోపణల్లో వాస్తవం లేదు. పోలీసులే గంజాయి సాగుదారులను చేరదీసి మొక్కకు ఇంత ఇవ్వాలని డిమాండ్ చేసి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఆ వాస్తవాన్ని కప్పిపుచ్చి నేరం మాత్రం మాపై మోపుతున్నారు.

ఎవరు ఎలాంటి ఆరోపణలు చేసినా ప్రజలకు వేమేమిటో, మాకు ప్రజలంటే ఏమిటో తెలుసు. సిద్ధాంతాన్ని అణచివేయలేమని తెలిసి సిద్ధాంతాన్ని నమ్ముకున్న విప్లవకారులను అణచివేస్తూ నిర్బంధం తీవ్రతరం చేస్తున్నారు. నిర్బంధం ఎంత ఎక్కువైతే ఉద్యమం అంత ఊపందుకుంటుంది ●

(ఇంటర్వ్యూ, ఫోటోలు : ఇ.ఎమ్.ఎస్.)






ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ శాంతి ఉద్యమంలో గాంధీజీని విమర్శించే వారు అనేకమంది వున్నారు. బ్రిటిష్‌కు వ్యతిరేకంగా గాంధీజీ నిర్వహించిన కొన్ని అహింసాయుత ఉద్యమాలు హింసాత్మకంగా, భయకంపితం చేసేవిగా మారేవని కొందరు చేసిన విమర్శలను కూడా నోబెల్ కమిటీ సలహాదారుడు ప్రస్తావించాడు. ఈ సందర్భంగా 1920-21న సహాయ నిరాకరణోద్యమంలో జరిగిన చౌరీ చౌరా ఘటనను ఆయన ఉదహరించారు.

గాంధీజీ అన్నిటికన్నా ఎక్కువగా భారతీయ జాతీయ వాది అని అనేకమంది విదేశీయులు తరుచుగా తరచుగా విమర్శిస్తుంటారు. గాంధీజీ ఆదర్శాలు మౌలికంగా విశ్వజనీనమైనవా, లేక భారతీయమైనవా అనే సందేహాన్ని కూడా ప్రొ.వర్మ-ముల్లర్ ప్రకటించారు. "దక్షిణాఫ్రికాలో ఆయన జరిపిన ప్రసిద్ధమైన పోరాటం భారతీయుల తరుపున మాత్రమేగానీ, అంతకన్న దారుణమైన జీవన పరిస్థితులను ఎదుర్కొంటున్న నల్లజాతి ప్రజల గురించి కాదని ఎవరైనా చెప్పగలరు".

1937లో నోబెల్ శాంతి బహుమతిని బెల్‌వుడ్‌కు చెందిన లార్డ్ సెసిల్‌కు ప్రకటించారు. ఆ తర్వాత 1938, 1939లో కూడా ఓల్ మరో రెండు సార్లు నోబెల్ శాంతి బహుమతి కోసం గాంధీజీ పేరును ప్రతిపాదించారు. కానీ పదేళ్ళ తర్వాత మళ్ళీ గాంధీజీ పేరు నోబెల్ కమిటీ షార్ట్‌లిస్ట్‌లో పరిగణనకు వచ్చింది.

## 1947 : జయాపజయాలు

నోబెల్ శాంతిబహుమతికి గాంధీజీ పేరును 1947లో బాంబే ప్రధానమంత్రి బి.జి.శేఖర్ సంయుక్త రాష్ట్రాల ప్రధాని గోవింద్ వల్లభ్‌పంత్, లోక్‌సభ స్పీకర్ జి.వి.మావలంకర్ ప్రతిపాదించారు. అప్పటి నోబెల్‌కమిటీ ముందున్న షార్ట్‌లిస్ట్‌లోవున్న ఆరు పేర్లలో గాంధీజీది ఒకటి.

1937 తర్వాత భారతరాజకీయ చరిత్రలో గాంధీజీ పాత్ర గురించి నోబెల్ కమిటీ సలహాదారుడు చరిత్రకారుడు జెన్స్ ఆరుప్ సీప్ ఇలా అంచనాకట్టారు : "1937 నుండి 1947 వరకు సాగిన పదేళ్ళలో గాంధీజీ ఆయన ఉద్యమాలు ఒకే సమయంలో బ్రహ్మాండమైన విజయాన్ని ఘోరమైన పరాజయాన్ని - భారతదేశ స్వాతంత్ర్యాన్ని, భారతదేశ విభజనను - చవిచూశాయి". సీప్ రాసిన నివేదిక గాంధీజీకి అనుకూలంగానే వున్నప్పటికీ, విస్పష్టమైన రీతిలో ఆయనకు మద్దతు ప్రకటించేదిగా లేదు. దేశవిభజన సమయంలో గాంధీజీ అహింసా విధానం నిర్వహించిన పాత్ర పట్ల అనిర్దష్టమై వైఖరి వుండటం ఈ ద్వైదీభావానికి కారణమని టోనెసన్ రాశారు. భారతదేశంలో అత్యంత ప్రసిద్ధుడైన నాయకుడిని అహింసావాదానికి సంకేతంగా పరిగణించి నోబెల్ శాంతి బహుమతి ఇచ్చినట్లయితే కలిగే రాజకీయ ప్రభావం ఏమిటని కూడా కమిటీ ఆలోచించింది మళ్ళీ మరోసారి చారిత్రక వాస్తవాలను పరిశీలిద్దాం. దేశ విభజన పట్ల గాంధీజీకి వున్న వ్యతిరేకత రహస్యం కాదు. "తాత్కాలిక ఉన్మత్తతకు లోనైన భారతదేశం మీద విభజనను రుద్దే హక్కు బ్రిటిష్‌కు లేదు" అని గాంధీజీ దృఢంగా విశ్వసించిన సంగతి కూడా అందరికీ తెలును. "మతం ప్రాతిపదిక మీద దాని విభజన వల్ల ఏర్పడే ప్రమాదానికి వ్యతిరేకంగా హెచ్చరించడంలో గానీ, దానివల్ల చెలరేగిన హింసాజ్వాలలను, హింసను అరికట్టడంలోగానీ గాంధీజీ కన్నా ఎక్కువ కృషి చేసినవారు లేరు".

అయినప్పటికీ శాంతి బహుమతికి గాంధీజీ అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా నార్వేజియన్ నోబెల్ కమిటీకి సలహా ఇచ్చిన చరిత్రకారులు ద్వితీయ ప్రపంచయుద్ధ కాలంలో (1939-1945) బ్రిటన్, అమెరికాల నాయకత్వం గాంధీజీకి వ్యతిరేకంగా చేసిన ప్రచారానికి ప్రభావితం కాలేదని ఎలా విశ్వసించగలం?

యుద్ధకాలంలో బ్రిటిష్ నాయకత్వం గాంధీజీని ఎంతగానో ద్వేషించింది. అందుకు కారణం 1942 ఆగస్టు ఫ్రాన్సిస్ హిచెన్స్ అన్నట్లు ఆ ఉద్యమం "సద్యోజనిత విప్లవం". అది బ్రిటిష్ సైనికులకు, పౌరులకు వ్యతిరేకమైనదేకాక మొత్తం విదేశీ పాలనకే వ్యతిరేకమైన ఉద్యమం. బ్రిటన్, అమెరికాలలోని నాయకత్వాన్ని ఇదే అమితంగా బాధించింది. అందువల్లనే అంతర్జాతీయమైన గుర్తింపునిచ్చే నోబెల్ శాంతి బహుమతి వంటి గౌరవాలు గాంధీజీకి లభించకూడదని ఆదేశాలు భావించి వుండాలి. యుద్ధకాలంలో నార్వే కూడా హిట్లర్ నాయకత్వంలోని అక్షరాజ్యాలకు వ్యతిరేకంగా మిత్రరాజ్యాలైన బ్రిటన్, అమెరికాల పక్షం వహించింది. అందువల్ల సహజంగానే అత్యంత ప్రభావవంతమైన ఆదేశాల పలుకుబడికి, ఒత్తిడులకు నార్వే తలవంచి వుండాలి. కానీ ఇందుకు సంబంధించిన విషయాలేవీ రాతపూర్వకంగా నమోదయ్యే అవకాశం లేదు.


అక్టోబర్ 2 : గాంధీజీ జయంతి

## 1948 : మరణానంతర అవార్డుపై చర్చ

నోబెల్ శాంతి బహుమతికి నామినేషన్లు స్వీకరించే ముగింపు తేదీకన్నా రెండు రోజులు ముందుగా, 1948 జనవరి 30న మహాత్మాగాంధీని కరడుగట్టిన హిందూ మతోన్మాది నాథూరాం గాడ్సే దారుణంగా హత్యచేశాడు. గాంధీజీ పేరును ప్రతిపాదిస్తూ ఆ ఏడాది నోబెల్ కమిటీకి ఆరు నామినేషన్లు అందాయి. అలా నామినేట్ చేసిన వారిలో గతంలో నోబెల్ శాంతి బహుమతి పొందిన ఇద్దరు - క్వేకర్స్, ఎమిలీ గ్రీక్‌బాల్చ్ - కూడా ఉన్నారు. అప్పటి కమిటీ ముందున్న సంగ్రహ జాబితాలో మూడు పేర్లు మాత్రమే వున్నాయి. గాంధీజీ మరణించడానికి ముందు అయిదు నెలలపాటు ఆయన నిర్వహించిన కార్యకలాపాలపై కమిటీ సలహాదారుడు సీప్ ఒక నివేదిక రూపొందించారు. నైతిక, రాజకీయ వైఖరుల మీద గాంధీజీ వేసిన ప్రగాఢమైన ముద్ర భారతదేశం లోపల, వెలుపల వున్న అసంఖ్యాక ప్రజలకు మార్గదర్శకమైందని ఆయన పేర్కొన్నారు. "ఈ విషయంలో గాంధీ మతస్థాపకులతో పోల్చదగినవారు" అని సీప్ వ్యాఖ్యానించాడు.

# శాంతి బహుమతిని ఎందుకు ప్రకటించలేదు!



కానీ అప్పటివరకు నోబెల్ శాంతి బహుమతిని మరణానంతర బహుమతిగా ఎవరికీ ఇవ్వలేదు. అయితే అప్పటికి అమలులో వున్న నోబెల్ ఫౌండేషన్ నిబంధనల ప్రకారం నిర్దిష్ట పరిస్థితులలో నోబెల్ ప్రైజు మరణానంతరం కూడా ఇవ్వవచ్చు. ఆ విధంగా గాంధీజీకి శాంతి బహుమతి ప్రకటించేందుకు అవకాశం ఏర్పడింది. కానీ గాంధీజీ ఏ ఆర్గనైజేషన్‌కు చెందిన వారు కాదు. ఆయన వెనుక ఎలాంటి ఆస్తి లేదు; వీలునామా లేదు. మరి బహుమతి మొత్తాన్ని ఎవరికివ్వాలి? దీంతో నార్వేజియన్ నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఆగస్ట్ షౌ కమిటీలోని ఇతర సలహాదారుల అభిప్రాయాలు అడిగారు ఒక సలహాదారుడు ఓల్ టోర్లీఫ్ రోయెడ్ ఆచరణ సాధ్యమైన కొన్ని పరిష్కారాలు సూచించినప్పటికీ, మిగిలిన వారు బహుమతి ప్రకటించడానికి వ్యతిరేకత తెలిపారు. చివరికి 1948 నవంబరు 18న "సజీవులై వున్న వారిలో తగిన అభ్యర్థులెవరూ లేనందు వల్ల" శాంతి బహుమతి ప్రకటించకూడదని నిర్ణయించింది.

కానీ గతంలో నోబెల్ శాంతి బహుమతిని వివిధ సంస్థలకు ప్రకటించిన సందర్భాలున్నాయి. ఫ్రెండ్స్ సర్వీస్ కౌన్సిల్ (లండన్), అమెరికన్ ఫ్రెండ్స్ సర్వీస్ కమిటీ (యుఎస్) కు 1947లో, ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ది రెడ్ క్రాస్, జెనీవాకు 1944లో, నాన్సెన్ ఇంటర్నేషనల్ ఆఫీస్ ఫర్ రెఫ్యూజీస్, జెనీవాకు 1938లో శాంతి బహుమతి ప్రకటించారు.

గాంధీజీ కూడా భారత దేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, సామాజిక, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలలో పునరుజ్జీవనం కోసం, సమాజం అభ్యున్నతి కోసం నాలుగు సంస్థలను స్థాపించారు. ఈ సంస్థలు భారత దేశంలో శాంతి, అహింస, మత సామరస్యాల కోసం గణనీయమైన కృషి చేశాయి. అవి పబ్లిక్ ట్రస్టులు. గాంధీజీ సేవాసంఘ్ (1923లో స్థాపించారు), హరిజన్ సేవాసంఘ్ (1933లో స్థాపించారు), ఆలిండియా విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (1934లో స్థాపించారు), తాలిమిసంఘ్ (1937లో స్థాపించారు) లలో వేటికైనా నోబెల్ కమిటీ బహుమతిని ఇవ్వవచ్చు. కానీ అలా జరగలేదు.

## ఎందువల్ల గాంధీని ఎంపిక చేయలేదు?

1960 వరకు నోబెల్ శాంతి బహుమతిని అత్యధికంగా యూరోపియన్లకు, అమెరికన్లకు మాత్రమే ప్రకటించారు. ఈ మేరకు నార్వేజియన్ నోబెల్ కమిటీ దృష్టి చాలా సంకుచితంగా వుందని చెప్పక తప్పదు. నోబెల్ బహుమతీ గ్రహీతలందరికంటే గాంధీ విభిన్నమైన వ్యక్తి. ఆయన నిజమైన రాజకీయవేత్త కాదు; అంతర్జాతీయ న్యాయ ప్రతిపాదకుడు కాదు; మానవతా దృష్టితో సహాయకార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్త కాదు; అంతర్జాతీయ శాంతి మహాసభ ఆర్గనైజర్ కూడా కాదు. నోబెల్ బహుమతీ గ్రహీతలందరికంటే మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ విలక్షణమైన, విభిన్నమైన వ్యక్తి.

గాంధీకి బహుమతి ప్రకటించినట్లయితే బ్రిటిష్ అధినేతలకు మనస్తాపం కలుగుతుందని నార్వేజియన్ నోబెల్ కమిటీ సంకోచించి వుంటుందనే అభిప్రాయం చాలా మందిలో బలంగా వుంది. కానీ నోబెల్ కమిటీ పురాపత్రాల్లో ఇందుకు సంబంధించిన అభిప్రాయమేదీ సూచనప్రాయంగా కూడా లేదు. కానీ గాంధీజీకి మరణానంతర పురస్కారంగా శాంతి బహుమతిని ప్రకటించాలనే విషయాన్ని కమిటీ తీవ్రంగానే పరిశీలించింది. కానీ ఇప్పట్లో మాదిరిగా ప్రాంతీయ ఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రోత్సాహం కల్పించడానికి శాంతిబహుమతి ఇచ్చే సంప్రదాయాన్ని అప్పటి నోబుల్ కమిటీ పాటించలేదు. మూడుసార్లు నోబుల్ కమిటీ షార్ట్‌లిస్ట్‌లో వున్న గాంధీజీ పట్ల అమితమైన గౌరవాదారాల్ని ప్రకటిస్తూనే మౌనంగా విస్మరించారు.

నార్వేజియన్ నోబుల్ కమిటీతో సంబంధమున్న వ్యక్తులు అనేకమంది భారతదేశంలోనూ, ఇంకా ఇతర దేశాలలోను వున్నారు. గాంధీజీకి నోబుల్ శాంతిబహుమతి ఎందుకని ప్రకటించలేదు. ఇప్పటికైనా వారు నిష్కపటంగా వెల్లడిస్తారని ఆశిద్దాం!

('ఔట్‌లుక్'లో టోనెసన్ రాసిన 'ది మిస్సింగ్ లారెట్', 'ది హిందూ'లో వివేక పింటో రాసిన 'ది పీస్ నోబుల్ అండ్ ది మహాత్మా' వ్యాసాలలోని సమాచారం ఆధారంగా కె.రాజేశ్వరరావు ఈ వ్యాసాన్ని రూపొందించారు)



ఓ ప్రకంపనం...

మంద్రంగా మొదలై - ముందుకు దూకిన జవనాశ్వాల హోరై - ఝుంఝూ ప్రభంజనంలా ఉధృతమై... అలా... అలా తారాస్థాయికి చేరిన తకిటతక తబలా ఝుంకార విన్యాసం చెవులని తాకితే - అది ఖచ్చితంగా ఏ ఉస్తాద్ అల్లారఖా ఖాన్‌జీదో, జాకీర్ హుస్సేన్‌జీదో అయి వుంటుంది. ఈ ఇద్దరూ కాదంటే 27 ఏళ్ల అనూరాధ పాల్‌దైనా అయి వుండాలి.

ఇది నిజమా? ఒక అమ్మాయి ఉస్తాద్‌జీ సరసన కూర్చోగల స్థాయికి చేరడమే! ఎస్!! ఇలా అందరూ ఆశ్చర్యంతో చూస్తుండగానే అనూరాధ ఆ స్థాయికి చేరిపోయింది.

ఇవాళ - సంగీత ప్రపంచంలో అల్లారఖా, జాకీర్‌ల తర్వాత అంతటి కళానైపుణ్యం వున్న తబలా వాద్యకళాకారిణిగా అనురాధ పాల్ అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. చిన్న వయసులోనే ఇంత ఉన్నత శిఖరాన్ని చేరిన అనురాధ ప్రయాణం మొదట్లో ఎన్నో ఒడిదొడికులతో మొదలైంది. ఆమెది సంగీత నేపథ్యం వున్న కుటుంబం కాదు. కుటుంబంలో కళాకారులెవరూ లేరు. అయితే అనూరాధ నానమ్మకి మాత్రం హిందుస్థాని మ్యూజిక్ అంటే ఎంతో ఇష్టం. ఆ ఇష్టంతోనే మనవరాలికి హిందుస్థాని నేర్పించేందుకు ఏర్పాట్లు చేసింది.

అయితే ఆమె ఆసక్తి సరిగమల మీదకన్నా - ఓ పక్క తన తమ్ముడికి తబలా మేష్టారు చెప్పే పాఠాలపై బలంగా పాకింది.

తబలా నేర్చుకుంటానని పట్టుపట్టింది. మగరాయుడిలా ఇదేం పిచ్చి అని నానమ్మతో పాటు ఇంట్లో అంతా తిట్టిపోశారు. అనురాధకి ఇవేమీ పట్టలేదు. తన పట్టూ వీడలేదు. ఏకంగా ఉస్తాద్ అల్లారఖాజీ దగ్గరికే వెళ్లింది. తనను

# 'ఉస్తాద్'జీ'తోనే వహ్వా అనిపించుకున్న

## తబలా కళాకారిణి

# అనురాధ పాల్



శిష్యురాలిగా స్వీకరించమంది. 'తబలా' అంటే పురుషులకే అనువైన వాద్యం అన్న అభిప్రాయం బలంగా వుండేది. తబలా వాదనలో లబ్ధప్రతిష్ఠులైన వారంతా కూడా దాదాపుపురుషులే. అలా మగవారి ఆధిపత్యం వున్న తబలా వాయిద్యాన్ని ఎంచుకొని, స్త్రీగా తనపట్ల చూపే వివక్షను తట్టుకొని ఈ స్థాయికి చేరడం అంటే మాటలు కాదు. మొదట్లో ఉస్తాద్‌జీయే తబలా వాద్యంలో ఆడవాళ్లు నెగ్గుకురావడం ఎంత కష్టమో వివరించారు. కానీ అనూరాధ ఆసక్తిని, పట్టుదలని చూసి ఆయనే ఆశ్చర్యపోయాడు. అలా శిక్షణ మొదలైంది. ఉస్తాద్‌జీ దగ్గర శిక్షణ పొందేవారంతా అబ్బాయిలే. ఆమె మాత్రమే ఒంటరి శిష్యురాలు. ఆ శిక్షణ కూడా చాలా కఠోరంగా వుండేది. ఏ చిన్న లోపం కనిపించినా ఉస్తాద్‌జీ ఆగ్రహం కట్టలు తెంచుకునేది. ఆయనతో మసలుకోవడం ఎలాగో అంతుపట్టక ఎన్నోసార్లు గట్టిగా ఏడ్చేసేది. కాని ఆ తర్వాత ఉస్తాద్‌జీకి అనూరాధ ఎంత ప్రియశిష్యురాలయ్యిందంటే - ఓ కచేరీ తర్వాత బంగారు కడియం తెప్పించి, తానే స్వయంగా తొడిగి 'అమ్మాయీ! నీ నైపుణ్యం అపూర్వం. పట్టుదల, నిజాయితీతో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని నాకు మాటివ్వు' అని అడిగారు.

ఏడో యేట తబలా సాధన మొదలు పెట్టిన అనూరాధకి మొదట్లో రేడియో, టీవీలలో చేసిన కచ్చేరీలు బాగా పేరు తెచ్చాయి. కిషోరీ అమోంకర్, ఉస్తాద్ అల్లా రఖా ఖాన్, పండిట్ జస్రాజ్, హరిప్రసాద్ చౌరాసియా, శివకుమార్ శర్మ వంటి ఉద్దండులతో కలిసి కచేరీలు చేసిన అతి పిన్న వయస్కురాలిగా అనూరాధ గుర్తింపు పొందింది. ఇంగ్లాండ్‌లో జరిగిన వరల్డ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్‌లోనూ, అమెరికాలోనూ ఎందరో మహామహులతో దీటుగా అనూరాధ కచ్చేరీలు చేసింది. ఎం.ఎఫ్. హుస్సేన్ 'గజగామిని' చిత్రానికి పూర్తిగా తబలా వాద్యంపైనే నేపథ్యంలో అద్భుతమైన బీట్‌ను సమకూర్చింది. అనూరాధ మొదటి సోలో ఆల్బమ్ 'అను' రెండవ ఆల్బమ్ 'అనోఖా' దేశ, విదేశాల్లో సంచలనం సృష్టించాయి ●

# ఎన్‌కౌంటర్,
# పింగళి దశరథరామ్...

పేర్లుకావివి పేలిన రెండు అగ్నిపర్వతాలు.

ఒక జనరేషన్ యువతరం గుండెల్లో,
నాటి సమకాలీన సామాజిక రాజకీయ
హైన్య స్థితిపట్ల - బద్దలైన అసహ్యం,
అశాంతి, తిరుగుబాటు, నిరసనల పేరు
- పింగళి దశరథరామ్

ఒక అర్థ దశాబ్దం ఆంధ్రదేశపు అసమర్థ,
అక్రమ, అవినీతి రాజకీయనేతలు కన్న
పీడకల పేరు - ఎన్‌కౌంటర్

* * *

రాజకీయనేతలు కొందరు లోపలా,
కొందరు బయటా - విరగబడి
నవ్వుకున్నారు, సంబరాలు
జరుపుకున్నారు.
పాత్రికేయులు కొందరు లోపలా,
కొందరు బయటా - నిట్టూర్పు
విడిచారు, పెదవి విరిచారు.
యువజనం లక్షల మంది కొందరు
లోపలా, కొందరు బయటా-
వెక్కి వెక్కి ఏడ్చారు, జ్ఞాపకాల్ని
గుండెల్లో పదిలపర్చుకున్నారు.

16 సంవత్సరాల క్రితం
1985 అక్టోబర్ 20 నాటి రాత్రి
విజయవాడ సత్యనారాయణపురం
రోడ్డుమీద రిక్షాలో 20 కత్తిపోట్లకి
నెత్తురోడిన ఆ 29 ఏళ్ళ యువకుడి
చిత్రం లక్షలాది మంది గుండెల్లో
ఇంకా పచ్చిగానే ఉంది -

నమ్మిన ఆదర్శాల కోసం,
ఎవరి ఆసరా, అవసరం లేకుండానే,
తనకి చాతనైన పద్ధతిలో,
జీవితాంతం ఎటువంటి రాజీ పడకుండా
చివరి నెత్తుటిబొట్టు వరకూ
ఒంటరిపోరాటం చేశాడా యువకుడు -

అతడి బలహీనతల్ని విస్మరించారు.
అతడి తప్పుల్ని మన్నించారు.

అతడి నిజాయితీని,
కొండతో ఢీకొనగల తెగింపుని,
16 సంవత్సరాల తర్వాత కూడా
ఆ జనరేషన్ ఇంకా మర్చిపోలేదు.

అందుకే ఇవ్వాల్టికీ
ఏ పాత్రికేయుడైనా ధైర్యంగా ఒక
ప్రశ్న వేస్తే
'అరె, వీడు పింగళి దశరథ్‌రామ్‌లా
మాట్లాడుతున్నాడు' అంటారు -

అందుకే ఇవ్వాల్టికీ
ఏ పత్రికైనా ధైర్యంగా ఒక నిజాన్ని
బయటకి లాగితే
'అరె, ఈ పత్రిక ఎన్‌కౌంటర్‌లా దమ్మున్న
పత్రిక' అని మెచ్చుకుంటారు -

ఎన్‌కౌంటర్ రాతల్లో ఎన్ని మాలిన్యాలున్నా
దశరథ్‌రామ్ రక్తం వాటిని చాలావరకు
క్షాళన చేసింది.

రాజకీయులకి నచ్చకపోవచ్చు,
మేధావులు మెచ్చకపోవచ్చు
సామాన్యుడి స్మృతిపథంలో మాత్రం
'ఎన్‌కౌంటర్' అంటే - ఒక రాజీలేని
తిరుగుబాటు అని అర్థం.
'పింగళి దశరథరామ్' అంటే - ప్రాణాలకు
తెగించి నిజాలను బయటకు తేగల దమ్మున్న
జర్నలిస్టు అని అర్థం.

దశరథరామ్ ఎంచుకున్న పద్ధతి పట్లా,
అతని రాతలపట్ల మనకు
సవాలక్ష విమర్శలు ఉండవచ్చు -

అతని సాహసాన్ని, సమరస్ఫూర్తినీ
విస్మరించలేం.

నమ్మిన ఆశయం కోసం నిజాయితీగా
ఒంటరిగానైనా ప్రాణాలొడ్డి, పోరాడాలనే
అతని ఆదర్శాన్ని ప్రశంసించకుండా ఉండలేం.

దశరథరామ్‌ను విమర్శించడం తప్పుకాదు కానీ
అతని పట్ల మౌనం పాటించడం మాత్రం
ఖచ్చితంగా నేరమే.

దశరథరామ్ 16వ వర్ధంతి సందర్భంగా
అతని జీవితాన్నీ, కృషినీ వెలుగునీడల్ని
స్పృశించేందుకే ఈ వ్యాసం -

- రమణమూర్తి

## ఇంట్లో సూర్యుడు...

నాలుగేళ్ళ చిన్నారి రాము మనసంతా దుఃఖంగా ఉంది. పక్కింట్లో చూసిన స్టీలు కంచం మీదే రాము మనసంతా ఉంది. అలాంటి స్టీలు కంచమే తమ ఇంట్లో కూడా ఉండాలి. అలాంటి స్టీలు కంచంలోనే తను కూడా భోంచెయ్యాలి - అదీ ఆ పసివాడి ఆరాటం.

తాతగారు ఎవరో ఇంటికొచ్చిన అతిథులతో మాట్లాడుతున్నారు.

"తాతయ్యా... తాతయ్యా... నాకు స్టీలు కంచం కావాలి. నేను స్టీలు కంచంలోనే అన్నం తింటాను" రాము మారాం చేసే గొంతుతో అడిగాడు.



పింగళి వెంకయ్య

తాతగారి దృష్టి మనవడి వైపు మరలింది. ఆయన మొహం మీద ఒక నిర్మల హాసం మెరిసింది.

"రాము పైకి చూడ్రా, ఏం కనిపిస్తోందిరా?" తాతగారు వాత్సల్యంగా అడిగారు.

చిన్నారి రాము తల పైకెత్తి శిథిలమైన చూరువైపు చూశాడు.

"సూర్యుడు" అని జవాబిచ్చాడు.

"మహా మహారాజులకి కూడా సూర్యుడు ఇంట్లో కనిపించడ్రా - మనం చాలా గొప్పవాళ్ళం నాయనా. మనింట్లో సాక్షాత్తూ సూర్యుడు కనిపిస్తాడు. మనం చిన్న చిన్న కోరికలు కోరకూడదు నాయనా" అన్నారు తాతగారు.

మనవడి మొహం వెలుగుతో నిండిపోయింది. తాతగారి ఆదర్శాల కాంతి ఆ పసిమనసులో స్థిరమైన స్థానం సంపాదించుకుంది.

ఆ తాతగారి పేరు పింగళి వెంకయ్య. ఈ మహత్తరమైన దేశానికి, ఈ జాతి సమున్నత వారసత్వాన్నీ, ఆదర్శాలనీ, సాంప్రదాయాలనీ ప్రతిబింబించే జాతీయ పతాకాన్ని రూపొందించి ఇచ్చిన మహనీయుడాయన. గాంధీజీ నాయకత్వంలోని స్వాతంత్ర్య పోరాటంలోకి దూకి తన సర్వస్వాన్ని త్యాగం చేసిన మహానుభావుడు.

అచ్చమైన గాంధీ ఆదర్శాలకు ప్రతిరూపంగా - స్వతంత్ర భారతంలో అధికారానికి పదవులకూ దూరంగా ఉండిపోయారాయన. జీవిత చరమదశలో కటిక పేదరికాన్ని అనుభవించింది మన జాతీయపతాక నిర్మాత పింగళి వెంకయ్య గారి కుటుంబం.

పింగళి వెంకయ్యగారి చిన్నారి మనుమడే - మన పింగళి దశరథరామ్.

ఈ సన్నివేశాన్ని నాడు వెంకయ్యగారి ఇంటికి అతిథులై వచ్చి వీక్షించిన వారు కె.ఎల్.రావు, జి.యస్. రాజు.

పింగళి వెంకయ్య ద్వితీయపుత్రుడు హేరంబ చలపతిరావు కొడుకే పింగళి దశరథరామ్. చలపతిరావుకు కూడా యుద్ధంలో పాల్గొని స్వర్ణపతాకాలను సాధించిన ఘనత ఉంది.

చిన్నతనంలోనే తండ్రి చలపతిరావు మరణించడంతో దశరథరామ్ బాల్యమంతా తాతగారి సంరక్షణలోనే గడిచింది.

తాతగారి పెంపకం ప్రభావం వల్లనే - దేశభక్తి, స్వార్థత్యాగం, నిర్భీతి, నిరాడంబరత్వం, నిజాయితీ మొదలైన లక్షణాలు దశరథరామ్ వ్యక్తిత్వంలో జీవిత పర్యంతం అవిభాజ్యమైన భాగాలైనాయి.

## 8వ తరగతి వరకే...

దశరథరామ్‌కి 7 సం. వయసు వచ్చేసరికే 1963లో పింగళి వెంకయ్య కన్నుమూశారు.

కుటుంబం దుర్భర దారిద్ర్యం అనుభవించింది. దశరథరామ్ తల్లి జానకమ్మ టైలరింగ్ చేస్తూ పిల్లల్ని పోషించారు.

పుస్తకాల చదువుకంటే జీవితపు చదువు మీదే చిన్ననాడే గురికుదిరిన దశరథరామ్ 8వ తరగతి తర్వాత అర్ధంతరంగా స్కూలు విడిచిపెట్టాడు.

జీవిత వాస్తవికత దశరథరామ్‌లో తిరుగుబాటు వేదాంతాన్ని అలవరిచింది. చిన్నప్పటి నుంచీ ద్వంద్వ ప్రవృత్తిని, హిపోక్రసీని దశరథరామ్ ద్వేషించేవాడు. స్కూల్ హెడ్మాస్టరుతో తగాదా పెట్టుకుని దశరథరామ్ స్కూలు మానేశాడు.

స్కూలు చదువు విడిచిపెట్టినా, దశరథరామ్‌లో విద్యాదాహం, విజ్ఞానతృష్ణ ఆగలేదు. విపరీతంగా పుస్తకాలు చదివేవాడు.

తర్వాత ఎన్‌కౌంటర్ పత్రిక నడిపే కాలంలో దశరథరామ్ డిగ్రీ పూర్తి చేసి 'లా' చదవాలని కోరుకున్నాడు. కానీ ఆ సంకల్పం నెరవేరలేదు.

పుస్తకాల్ని ప్రేమించే దశరథరామ్ 2, 3 లక్షల రూపాయలు విలువైన లైబ్రరీ తయారు చేసి తన పిల్లలకి కానుకగా ఇవ్వాలని కలకన్నాడు. దురదృష్టవశాత్తూ ఆ కల నెరవేర్చుకునే వ్యవధిని అతడికి 'ముంచుకొచ్చిన మృత్యువు' ఇవ్వలేదు.

## సమైక్యతావాది

నిరంతర పుస్తకపఠనం దశరథరామ్‌ని స్పష్టమైన తాత్విక, ఆదర్శాలు కల వ్యక్తిగా తీర్చిదిద్దింది.

తొలి నుంచీ దశరథరామ్ సమైక్యతావాది. రాష్ట్రంలో జరిగిన రెండు వేర్పాటు ఉద్యమాల్ని అతడు సమర్థించలేదు. సమైక్యతని బోధించే విశాలాంధ్రను, 1972-73 నాటి జై-ఆంధ్ర ఉద్యమకాలంలో ఒక సందర్భంలో గుడివాడ నుంచి సమీపంలోని ఒక గ్రామానికి తీసుకెళ్ళే పనికి అందరు భయపడుతున్న సమయంలో దశరథరామ్ ధైర్యంగా ముందుకొచ్చాడు. బరిసెలు, కర్రలు, మారణాయుధాలతో కాపుకాసిన జై ఆంధ్ర ఉద్యమకారుల మధ్య నుంచే, నిర్భయంగా, సైకిల్‌ని వేగంగా తొక్కుకుంటూ విశాలాంధ్రని ఆ గ్రామానికి చేరవేశాడు దశరథరామ్.

## బీహార్ పిలిచింది



బాల దశరథ రామ్

రాజకీయాలవైపు ఆకర్షించబడ్డ దశరథరామ్ మచిలీపట్నంలో సోషలిస్టు నేత తూమాటి బాలకోటేశ్వరరావు శిష్యుడయ్యాడు. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోకి చురుగ్గా ప్రవేశించి హింద్ మజ్దూర్ సంఘ్ అనుబంధంగా మచిలీపట్నంలో హోటల్ వర్కర్స్ యూనియన్ రిక్షాపుల్లర్స్ యూనియన్ వంటివి చురుగ్గా నిర్మించాడు.

"డాక్టర్ రామమనోహర్ లోహియా, యం.యన్.రాయ్, జయప్రకాష్ నారాయణ్, ఎమ్.సి. చాగ్లా, కె.యల్.రావు, టంగుటూరి ప్రకాశం, ఆచార్య నరేంద్రదేవ్, గాంధీ, అచ్యుతపట్వర్థన్ జె.బి. కృపలాని పొట్టి శ్రీరాములు వంటివాళ్ళు కొద్దిమంది మాత్రమే" విలువలున్న రాజకీయవేత్తలని దశరథరామ్ అభిప్రాయం. (చూడండి: ఎన్‌కౌంటర్, నెం.54, 15.10.1984)

"బోస్, లోహియా, భగత్‌సింగ్, యం.యన్.రాయ్, జయప్రకాష్ నారాయణ్ రచనలతో" తాను ప్రభావితుడినైనానని దశరథరామ్ చెప్పుకున్నాడు. (చూడండి: ఎన్‌కౌంటర్, నెం.50, 25.7.1984)

ఇదంతా ఒక ఎత్తు జయప్రకాష్ నారాయణ్‌పైన దశరథరామ్‌కి ఉన్న ఆరాధన ఎత్తు. "జయప్రకాష్ జైలు డైరీ" పుస్తకం తనను అమితంగా ప్రభావితం చేసిందని దశరథరామ్ తనతో చెప్పేవారని - నాస్తికోద్యమ నేత, దశరథరామ్ మిత్రుడు - సాంబశివరావు చెప్తున్నారు. అప్పట్లో ఒక సందర్భంలో రామ్, సాంబశివరావుకి ఆ పుస్తకాన్ని ప్రెజెంట్ చేశాడట కూడా.

జె.పి. పట్ల తన అభిమానాన్ని దశరథరామ్ తరవాత తన ఎన్‌కౌంటర్‌లో పదే పదే వెల్లడించేవాడు.

జె.పి. నేతృత్వంలో ప్రారంభమైన "సంపూర్ణ విప్లవం" యువ దశరథరామ్‌ని అమితంగా ఆకర్షించింది. దశరథరామ్ కలం రాసిన మొట్టమొదటి పుస్తకం పేరు "బీహారు పిలిచింది".

తర్వాత ఆయన కలం నుంచి "పోలీసు తిరుగుబాటు", "అగ్నిపూలు" అనే రచనలు వెలువడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెర్రచేసి ఈ 3 పుస్తకాలనీ స్వాధీనం చేసుకుంది.



## 18 సంవత్సరాలకే జైలు...

ఇంతలో దేశమంతటిపైనా ఇందిరా ప్రభుత్వం ఎమర్జెన్సీతో విరుచుకుపడింది. జె.పి.తో సహా ప్రఖ్యాత నాయకులందర్నీ జైలులోకి పెట్టింది.

ఎమర్జెన్సీ పైన పోరాడేందుకు రాష్ట్రంలో "జన సంఘర్ష సమితి" అనే సంస్థను స్థాపించాడు దశరథరామ్. పద్దెనిమిదేళ్ళ యువ దశరథరామ్‌ను ప్రభుత్వం మీసాడిటెన్యూగా కటకటాల వెనక్కి పంపింది.

ఆ రోజు 'ఎమర్జెన్సీ' జైల్లో అక్కడ అందరికంటే చిన్నవాడు దశరథరామే.

# ఎన్ కౌంటర్ దశరథరామ్ ని తలుచుకుందాం!



## సాహసానికీ, సమరస్ఫూర్తికీ జేజేలు చెబుదాం!

## తప్పుల్ని తప్పులుగా, ఒప్పుల్ని ఒప్పులుగా మాట్లాడుకుందాం!

**(28.1.1956 - 20.10.1985)**

అప్పటికీ ఆవేశం ఆపుకోలేక ఎవరు వారిస్తున్నా వినకుండా జైల్లోనుంచే రాష్ట్ర ప్రభుత్వం మీద కేసు కూడా పెట్టాడు రామ్.

ఒకసారి అరెస్టయ్యాక కూడా తెలివిగా తప్పించుకుని అండర్ గ్రౌండ్‌కి వెళ్ళిపోయాడు. ఆ సమయంలో 43 రకాల ఉద్యోగాలు చేశాడని చెపుతారు. హోటల్ బాయ్‌గా, టూరిస్టు బస్ క్లీనర్‌గా, రైల్వేపోర్టర్‌గా, పేపర్‌బాయ్‌గా, చిత్తుకాగితాలు ఏరుకునేవాడుగా అనేక అవతారాలెత్తాడు. ఇలాంటి వైవిధ్యమైన అనుభవాలవలన తక్కువ వయసులోనే ఎక్కువ జీవితాన్ని చదివిన పరిణతి దశరథరామ్‌కి కలిగింది. ఈ అనుభవమే మున్ముందు ఎన్‌కౌంటర్ పత్రిక నడపడంలో ఉపయోగపడింది.

చివరికి మళ్ళీ విజయవాడలో అరెస్టయ్యాడు. ఈ కాలమంతటా రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రతిపక్ష నాయకులని, చివరికి నక్సలైట్ నాయకులని కూడా కలిశాడు దశరథరామ్. పి.డి.ఎస్.యు. స్థాపకుడు జంపాల, విప్లవకవి చెరబండరాజు వంటివారితో దశరథరామ్ జైల్లో చర్చలు జరిపాడు. ప్రతిపక్ష నేతల్ని దగ్గరగా పరిశీలించాడు. రాజకీయ నాయకుల మీద భ్రమలు వదిలిపోయాయి.

### ఎన్‌కౌంటర్ ఆవిర్భావం



జనతా అధికారం లోకి వచ్చాక రాజకీయ ఖైదీలంతా జైలు నుంచి విడుదల అయ్యారు. దశరథరామ్ కుటుంబం మచిలీపట్నం నుంచి విజయవాడ మకాం మార్చుకుంది. తన ఆశయాల సాధన కోసం తానే ఏదైనా స్వతంత్రంగా చెయ్యాలని, ఏదో ఒకటి సాధించి చూపాలనే తపన దశరథరామ్‌ని కాల్చేసింది. 1979-81 కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల అఖిలపక్ష ఉద్యమం ఉచ్ఛస్థితికి వెళ్ళింది. అదే కాలంలో కమెండో, రేపు వంటి పత్రికలతో సన్నిహితంగా మెలిగి పాత్రికేయ మెళకువల్ని అభ్యసించాడు దశరథరామ్.

తన ఆశయాలకనుగుణంగా ఒక పత్రికని స్థాపించి, దాన్ని తాను ఆశించే వినూత్నమైన శైలిలో నడపాలని దశరథరామ్ నిశ్చయించుకున్నాడు.

"ఎన్‌కౌంటర్" అనే పేరు దశరథరామ్ ఎంచుకున్నదే. అన్యాయాలపై అక్రమాలపై ప్రజలు ఎక్కడికక్కడ ఎదురుదాడి చెయ్యాలని దశరథరామ్ ఆశయం. అందుకే తన పత్రికకి "ఎన్‌కౌంటర్" అనే పేరు. ఎన్‌కౌంటర్ మాస్ట్‌హెడ్ అక్షరాలని సైతం దశరథరామ్ ప్రత్యేక శ్రద్ధతో డిజైన్ చేయించుకున్నాడు.

తల్లి మిషన్ తాకట్టు పెట్టింది. ఒక మిత్రుడు 500 రు. ఇచ్చాడు. మరో మిత్రుడికి ఒక ప్రెస్ ఉంది. కేవలం 2000 రు. పెట్టుబడితో 1980 జనవరిలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది.

అప్పటికి దశరథరామ్ వయసు కేవలం 23 సంవత్సరాలు.

### పక్కింటి అమ్మాయితో ప్రేమవివాహం



1980లో మొదలుపెట్టిన ఎన్‌కౌంటర్ కొన్ని నెలలు గడిచాక ఆగిపోయింది. తర్వాత దశరథరామ్ దృష్టి సినీరంగంపైకి మళ్ళింది. మిత్రులందరూ కలిసి 'సన్నజాజి' అనే అభ్యుదయ చిత్ర నిర్మాణం తలపెట్టారు. అది పూర్తి కాలేదు. ఆర్థికంగా నష్టాల్లో చిక్కుకుని అప్పులపాలయ్యాడు.

విజయవాడలో దశరథరామ్ కుటుంబం పక్కింట్లోనే, సుశీల వాళ్ళ కుటుంబం ఉండేది.

దశరథరామ్ ఎన్‌కౌంటర్ పత్రికకి వీరాభిమాని సుశీల. అప్పట్లో రూపాయి పావలా ధర ఉన్న ఎన్‌కౌంటర్ పత్రికని తన అభిమానం చూపించేందుకు 5 రూపాయలకి కొనేవారు సుశీల. ఆ అభిమానమే తర్వాత ప్రేమగా మారింది. సుశీల దశరథరామ్‌ల ప్రేమని పెద్దవాళ్ళు ముందు కొద్దిగా తటపటాయించినా తర్వాత అంగీకరించారు.

సుశీల తండ్రి కట్నం ఇవ్వజూపినా దశరథరామ్ నిష్కర్షగా తిరస్కరించాడు.

1981 మేలో సింపుల్‌గా కొద్దిమంది మిత్రుల సమక్షంలో దండల పెళ్ళి చేసుకుని సుశీల, దశరథరామ్ దంపతులయ్యారు.

పెళ్ళి జరిగిన తర్వాత కొంతమంది మిత్రుల ప్రోద్బలంతో, మళ్ళీ ఎన్‌కౌంటర్ తెచ్చే ప్రయత్నాలు ప్రారంభించాడు దశరథరామ్.

### ఎదురులేని ఎన్‌కౌంటర్

మళ్ళీ ప్రారంభమైన ఎన్‌కౌంటర్ 5 సంచికల్లోనే నిలదొక్కుకుని పెరగడం ప్రారంభించింది.

రెండు వేల కాపీలతో ప్రారంభమైన పత్రిక ఒకదశలో లక్షకాపీలకు చేరుకుని చరిత్ర సృష్టించింది. ఎన్‌కౌంటర్‌లో మొదట్నుంచీ ఎటువంటి అడ్వర్టైజ్‌మెంట్లను తీసుకోకుండా కేవలం సర్క్యులేషన్‌పైనే ఆధారపడి పత్రిక నడుపుతూ లక్ష కాపీలకు చేరడం నిజంగా ఒక రికార్డు. దశరథరామ్ ఎన్‌కౌంటర్‌కు మొదట్నుంచీ ఏ విధమైన పబ్లిసిటీ ఇవ్వలేదు.

### వివాదాస్పద భాష

ఎన్‌కౌంటర్ శైలి మొదట్నుంచీ వివాదాస్పదమైనదే. అయితే అదే శైలి ఎన్‌కౌంటర్‌కి ప్రత్యేకమైన ఆకర్షణగా మారింది.

లోఫర్లు, డాఫర్లు, లుచ్చాలు, లఫంగి, బేవార్స్, కుక్క, ముట్టుగుడ్డలు కూడా ముట్టడానికి అర్హత లేనివాడు లాంటి తిట్లు ఎన్‌కౌంటర్‌లో లైనులైనుకీ తగుల్తాయి.

సామాన్య కార్మికుడు నాలుగు రోడ్ల కూడలిలో మాట్లాడుకునే భాషవాడితే తప్పేమిటని దశరథరామ్ వాదం.

### ఎన్నికల్లో పోటీ

తారాజువ్వలా దూసుకెళ్తున్న ఎన్‌కౌంటర్ పత్రిక అప్పట్లో అన్ని పక్షాల రాజకీయ నేతల మీదా తనదైనశైలిలో విరుచుకుపడి విమర్శలు, దూషణలు గుప్పించేది.

మొదట్నుంచీ ఏదో ఒకటి సాధించి తీరాలనే పట్టుదల ఉన్న దశరథరామ్ పని విషయంలో యాంత్రికంగా కాక చాలా ఎమోషనల్‌గా ఉండేవాడు. ఆ క్రమంలో ఒక రాజకీయనేత సవాల్‌కి రెచ్చిపోయి అతడ్ని ఓడించి తీర్తానని సవాల్ చేసి 1983 అసెంబ్లీ ఎన్నికల్లో రాజమండ్రి నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశాడు.

డబ్బు బలం, జబ్బ బలం దండిగా ఉన్న కొమ్ములు తిరిగిన ఆబోతుల్లాంటి పార్టీ లీడర్లని, ఏ అండాలేని 26 ఏళ్ళ సిన్సియర్ యువజర్నలిస్టు ఓడించడం అయ్యే పని కాదు. కానీ - ఆ పోటీ సందర్భంగా దశరథరామ్ కాకలు తీరిన రాజకీయ పార్టీలకి ముచ్చెమటలు పట్టించిన విషయం మాత్రం నిజం.

### డబ్బంటే లెఖ్ఖలేదు

ఎన్‌కౌంటర్ చిన్న స్థాయిలో ఉన్నా లక్ష సర్క్యులేషన్‌కి పెరిగినా దశరథరామ్ ఏనాడూ డబ్బు వెంట పరుగెత్తిన మనిషి కాదు, రాజీ పడ్డ మనిషి కూడా కాదు.

పత్రిక ఎంత పెరిగినా ఎప్పుడూ అప్పుల్లోనే ఉండేవాడు. పత్రిక కూడా ఆర్థిక సమస్యలవల్ల రెగ్యులర్‌గా తేలేకపోయేవాడు.

తన జీవితకాలంలో తాను ఒక 'సెలబ్రిటీ' స్థాయికి ఎదిగినా ఎప్పుడూ ఎటువంటి గర్వమూ లేకుండా చిన్నా పెద్దా అందరితో కలిసిపోయేవాడు. స్నేహితుల్ని తేలిగ్గా నమ్మేసేవాడు. ఒక్కోసారి అందువల్లే చిక్కుల్లో పడేవాడు. సీరియస్ రాతలు రాసే మనిషైనా, ఎప్పుడూ నవ్వుతూనే ఉండేవాడని చెపుతారు.



అమరుడు దశరథరామ్
(నేపథ్యంలో లోక్ నాయక్ జయప్రకాశ్, [illegible] చిత్రాలు)

బెదిరింపులకి బెదిరేవాడు కాదు. ప్రలోభాలకు లొంగేవాడు కాదు. ఒకసారి ఒక ఉన్నత స్థానంలో ఉన్న రాజకీయ నేత డబ్బు పంపిస్తే, విసిరికొట్టి 'నువ్వు పంపించిన కరెన్సీ నోట్లు నా ఆఫీసులోని చిత్తు కాగితాలతో సమానం' అని చెప్పుతో కొట్టినట్టుగా జవాబిచ్చిన సందర్భం కూడా ఉంది. అదేవిషయం ఎన్‌కౌంటర్‌లో వివరంగా రాశాడు కూడా.

ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా తాను అక్రమాలను, దారుణాలను వెలికితీసే సందర్భాల్లో, బాధితులని స్వయంగా ఆదుకున్న ఉదాహరణలు కూడా అనేకం ఉండేవి.

పింగళి వెంకయ్య మనుమడిగా, దశరథరామ్ ఆడంబరాలకు ఎప్పుడూ దూరంగానే ఉన్నాడు. తన వ్యక్తిగత అవసరాల గురించి కూడా శ్రద్ధ ఉండేది కాదు. వేలల్లో సంపాదిస్తున్న రోజుల్లో కూడా ఒక్కోసారి ధరించడానికి సరైన దుస్తులు సైతం ఉండేవి కావు. ఒకసారి వేరే కేసు పరిశోధనలో హైద్రాబాద్ వెళ్తున్నపుడు బ్రతిమాలి, తాను నాలుగు జతల బట్టలు కుట్టించి ఇస్తే, వెనక్కి వచ్చేటప్పుడు ఆ నాలుగు జతలు కూడా ఎవరెవరికో 'దానం' చేసి వచ్చిన సంగతి గురించి సుశీల మాకు వివరంగా చెప్పారు.

ఇంటికి అనేక మంది ప్రముఖులు, అభిమానులు దశరథరామ్‌ను కలిసేందుకు వచ్చేవారు. ఒకసారి ఒక శ్రేయోభిలాషి డైనింగ్ టేబుల్ కొని తీసుకువస్తే "నాకు డైనింగ్ టేబుల్ లాంటి సౌకర్యాలు అఖ్ఖర్లేదు. డైనింగ్ టేబుల్ మీద మాత్రమే తినాలనుకునేవాళ్ళు, నా ఇంటికి రానక్కర్లేదు" అని చెప్పి తిరస్కరించాడు దశరథరామ్.

కుటుంబం కోసం, పిల్లల కోసం చిన్నమెత్తు ఆస్తిగానీ, డబ్బుగానీ వెనకేసిన మనిషి కాదు.

దశరథరామ్ చనిపోయే సమయానికి అతడి కుటుంబం అప్పులతో దాదాపు రోడ్డు మీద నిలబడే పరిస్థితిలో ఉంది.

## ది గుడ్, ది బ్యాడ్ అండ్ ది అగ్లీ

ఎన్‌కౌంటర్ రాతలన్నిటిపైనా ఏదో ఒక ముద్ర వేసెయ్యడం అంత సులువు కాదు.

మన సమాజంలో ఆర్థికంగా సామాజికంగా ఉన్నతస్థానాల్లో ఉన్న వ్యక్తులు, రాజకీయ నేతలు ఉన్నతాధికారులూ ఎన్నెన్ని అక్రమాలు చేసినా, చేస్తున్నా వాళ్ళకి చట్టపరంగా ఎటువంటి ఇబ్బంది కలగట్లేదు. ఒకవేళ వారిపైన కేసులు వచ్చినా అవి తేలడానికి ఏళ్ళూ పూళ్ళూ పడుతున్నాయి. చివరిగా న్యాయనిర్ణయం జరిగి ఇటువంటి వారికి శిక్షలు పడడం చాలా చాలా అరుదు. అక్రమాలు చేసే బడా బడా బాబులంతా చట్టంలోని బలహీనతల్ని ప్రజాస్వామ్యంలో వెసులుబాట్లని ఉపయోగించుకుని స్వేచ్ఛగా తిరుగుతున్నారు.

ఈ పరిస్థితి ప్రజాతంత్ర సంస్థలు, పద్ధతులు నిర్వీర్యం కావడానికీ, ప్రజల్లో నిస్పృహ, కసీ పెరగడానికి దోహదం చేస్తుంది.

ఇటువంటి పరిస్థితిలో ఆ బాపతు ఎవరైనా పెద్దమనుషుల్ని ఎవరైనా నిలదీసి సూటిగా ప్రశ్నించినపుడు, సవాల్ చేసినపుడు, కసితీరా తిట్టినపుడు, ప్రజల్లో సంభ్రమాశ్చర్యాలు, ఒక్కోసారి తృప్తి, సంతోషం వ్యక్తం కావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. సినిమాల్లో అక్రమాలు చేసే నేతల్ని హీరోలు నిలదీసి తిడుతున్నపుడు, ఒకోసారి దండిస్తున్నపుడు ప్రజల్లో స్పందన, సంతోషం రావడం వెనుక ఉన్న లాజిక్ కూడా సుమారుగా ఇలాంటిదే.

ఎన్‌కౌంటర్‌లో "ఎవడురా... అనే మంత్రి ఉన్నాడుట ఇతగాడి నాలికను నరుకుదామా, ఒకసారి", ".....! పిచ్చిపిచ్చిగా వాగకు", ".....! నోర్మూస్కో", "ఇతగాడో పందికొక్కు", ".... పళ్ళు పీకితే", "..... నీకంటూ సిగ్గుందా", ".....! దమ్ములుంటే కాస్కో - చూస్కో - మూస్కో", "......ని బొక్కలో వేయాలి" లాంటి హెడ్డింగులు, "వెధవలకు పదవులొస్తే", "వాళ్ళేం వాగారు" లాంటి శీర్షికలు వివాదాస్పదమైనా, వాటికి చాలా రెస్పాన్స్ ఉండేదని మాత్రం ఒప్పుకోవాలి.

దశరథరామ్ కాయిన్ చేసిన కొన్ని పదాలు వివాద్పదమైనా పాఠకుల్లోకి దూసుకుని వెళ్ళిపోయేవి. ఉదా: కులగజ్జి, జట్టుపోలిగాడు, ధనార్జనరెడ్డి, చండాల బాబునాయుడు, డ్రామారావు, 'కమ్మ'దనం, దానారెడ్డి, సీనారే(కు) వగైరా, వగైరా.

ఏదైనా ఒక భావం చెప్పేటప్పుడు ఒక్కోసారి సందర్భవశాత్తూ కాస్త కటువైన భాషలో చెప్పడం అంత వింతైన సంగతేమీ కాదు.

"పిండములను చేసి పితరుల తలపోసి/కాకులకును బెట్టు గాడ్దెలార!/పియ్యి దినెడి కాకి పితరుడెట్లాయెరా"
అని రాశాడు ప్రజాకవి వేమన, దానికి ఒక సామాజిక ప్రయోజనం ఉంది.

"మునిసిపల్ హల్వాలా మొహం వున్న నువ్వొకటా?" అంటూ ప్రత్యర్థుల్ని శ్రీశ్రీ తిట్టడం సిప్రాలి పుస్తకంలో కనిపిస్తుంది - కానీ ఆ తిట్లు జనామోదం పొందలేదు. దిగంబర కవిత్వం కూడా ఇదే బాపతు, ఆ కవిత్వాన్ని ప్రశంసించిన వారికంటే విమర్శించిన వారే ఎక్కువ.

రాజకీయ నాయకులు ఒకర్ని ఒకరు చట్టసభల్లోనూ, బహిరంగ వేదికలపై సైతం చెప్పరాని దూషణలు చేయడం చూస్తూనే ఉన్నాం.

ఒక దేశం మరో దేశాన్ని "Rouge State", "Evil Empire" లాంటి మాటలతో నిందించుకోవడం చూశాం.

సరే, ఈ దూషణల వరకూ పరిమితమైతే దశరథరామ్ అంత వివాదాస్పద వ్యక్తి అయ్యేవాడు కాదేమో. కేవలం అధికార దుర్వినియోగం, అవినీతి వంటి విషయాలతో ఆగకుండా దశరథరామ్ వ్యక్తుల ప్రైవేటు జీవితాలపై కూడా దాడిచేశాడు.

'మగతనం', వంటి మాటల్ని గొప్పగానూ, 'కొజ్జా' వంటి మాటల్ని 'అసమర్థుడు' అనే అర్థంలో దశరథరామ్ వాడాడు. అటువంటి పదప్రయోగాలు తప్పని ఆయన గమనించలేదు.

మహిళల స్థితిగతుల పట్ల సానుభూతిగా "విషసంస్కృతిలో స్త్రీ" వంటి పుస్తకం రాసి "చెలం" వంటి మహానుభావుడికి అంకితం ఇచ్చిన దశరథరామ్ - ఆచరణకు వచ్చేసరికి సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివక్షను అణచివేతను పరిగణనలోకి తీసుకోకుండా - స్కాండల్స్, కామెంట్స్ ప్రచురించేందుకు ఇష్టపడేవాడు.

అసలు "స్త్రీ", "మహిళ", "వనిత" అనే పదాలకంటే కూడా "ఆడకూతురు" వంటి పదాలు వాడేందుకే ఆయన ఎక్కువ ఇష్టపడేవాడు.

మహిళా రాజకీయవేత్తలను ఆయన ప్రత్యేకించి టార్గెట్ చేసినట్టుగా కనిపించేది. "రాజకీయాల్లో రంకువేషాలు" అనే కవర్‌తో ఆయన "మహిళా రాజకీయాల ప్రత్యేక సంచిక" ఒకటి రిలీజ్ చేశాడు (ఎన్‌కౌంటర్, నెం.42). ఇందిర, మేనక వంటివారి నుంచి జమున, గ్రంధి మాధవి వంటివారి వరకూ ఎన్‌కౌంటర్ స్కాండల్స్ బారిన పడని వారు లేరు. అదే సంచికలోని "తొడల పొందులో రాజకీయాలు" వంటి వ్యాసాలు, "ఆరుకోట్ల అక్కయ్య రంకువేషాలు" వంటి వ్యాసాలు అందులోనూ "....., ..... తప్ప రామారావు సినిమా రంగానికి చెందిన ప్రతి ఆడదాని చీర తడిపిన సంఘటనలను కాదనగలిగే వాడెవడు?" వంటి వ్యాఖ్యల్లో సమాజాన్ని ప్రక్షాళన చేయాలనే తపన కంటే ఎటువంటి ఆధారాలు అవసరం లేకుండానే వ్యక్తుల ప్రైవేటు జీవితాలపై చౌకబారు వ్యాఖ్యానాలు చేసే మురికి మనస్తత్వమే కనిపిస్తుంది.

ఏ ఎమ్మెల్యే క్వార్టర్ లాబీల్లోనో, లేదా ఏ మద్రాసులోని టి.నగర్ పాన్‌షాపుల దగ్గరో తన చెవినపడిన ప్రతీ చౌకబారు స్కాండల్‌నూ ప్రింటులోకి ఎక్కించే నేలబారు ధోరణిగానే దీన్ని చూడగలం కానీ ఈ రాతల్లో ఏదైనా 'పరిశోధన', 'ప్రజా ప్రయోజనం' ఉన్నదని నమ్మడం కష్టమే.

ఇటువంటి స్కాండల్ రాతలు ప్రచురించే ముందు వీటి ఫలితంగా ఆయా వ్యక్తులు ముఖ్యంగా ఆడవాళ్ళు ఎంత ఇబ్బందులను ఎదుర్కొంటారోననే బాధ్యతాయుతమైన ఆలోచన దశరథరామ్‌లో కనిపించదు.

అందువల్లే ఎన్‌కౌంటర్‌లో నేతల, అధికారుల 'రంకు పురాణాలు' చివరికి వాళ్ళ భార్యల, కూతుళ్ళ, బంధువులపైన కూడా స్కాండల్స్ దర్శనమిచ్చేవి. ఎవరో ఒక నేత కడుపు తీయించుకున్నారని, మరెవరో ఇంకేదో తప్పు చేశారని స్కాండల్స్ అచ్చయ్యేవి. కనీసం కొన్ని సందర్భాల్లో ఈ రాతల బాధితులు, ఈ ఆరోపణల్ని ఖండిస్తే, ఆ ఖండనల్ని ఎన్‌కౌంటర్‌లో ప్రచురించలేదని నమ్మడానికి సరిపడిన ఆధారాలు ఉన్నాయి. ఇటువంటి పనులు ఖచ్చితంగా తప్పే.

అయితే ఎన్‌కౌంటర్ రాతల్లో ఇంతకంటే వికృతమైన ధోరణులు ఉన్నాయి. 'ద్వంద్వార్థాల మాటలు' రాసేందుకు ఎన్‌కౌంటర్ చెప్పుకోదగ్గ ఉత్సాహం ప్రదర్శించింది. ఉదాహరణకి నెం.50/25.7.1984 నాటి ఎన్‌కౌంటర్‌లో ఒక శాసన సభ్యురాలు ఒక హోటల్ బిల్లులో పొరపాటున సర్వర్ సంతకం చేయాల్సిన చోట సంతకం చేసినట్టుగా తెలిపే వార్త ఒకటి ఉంది. దీనికి సంబంధించి కవర్‌పేజీ పైన "ఎక్కడ పెట్టాలో తెలియని ఎమ్మెల్యే", అని హెడ్డింగు పెట్టారు. ఐటమ్‌లో ఐతే మరీ పచ్చిగా "ఎక్కడ పెట్టాలో - ఎక్కడ పెట్టించుకోవలో తెలియని వాళ్ళంతా శాసన సభ్యులు. హ్హిహ్హిహ్హి" అని రాశారు. ఇలాంటి ఉదాహరణలు చాలా చాలా ఇవ్వచ్చు.

మరో సందర్భంలో ధైర్యం, తెగువ చూపించిన మహిళలని పొగిడేందుకు - మగతనం చూపించారని రాస్తూ ఆ మహిళా ఎమ్మెల్యేలని 'ఆడమగాళ్ళు' అని పొగడటం ఎన్‌కౌంటర్ పురుషాహంకార అజ్ఞానానికి నిదర్శనం అవుతుంది (చూ: ఎన్‌కౌంటర్, నెం.53/1.10.1984). మరో చోట మహిళా ఎమ్మెల్యేలు ముగ్గుర్ని సెక్స్ బాంబులనడం, ఒక ఎమ్మెల్యేను "ప్రజలకి చూపించాల్సినంత చూపించింది" అంటూ వ్యాఖ్యానించడం చౌకబారుతనానికి పరాకాష్ట (చూ: ఎన్‌కౌంటర్, నెం.47/25.5.1984).

"ఆడకూతుళ్ళ వ్యధల గురించి రాస్తా - కవర్‌పేజీపైన అమ్మాయిల తొడలు, రొమ్ముల ఫోటోలు వేయను. రాజకీయ పత్రిక అంటూ లోపల కేబ్రాడాన్సుల గురించి వేయను. అదే విధంగా సిన్మావాళ్ళ బ్రతుకులు ఇక్కడ అనవసరం" అంటూ గంభీరంగా, ఉదాత్తంగా ప్రకటనలిచ్చిన దశరథరామ్ (చూ: ఎన్‌కౌంటర్, నెం.61/25.6.1985) ఆ మాట నిలబెట్టుకోవడంలో అత్యంత దారుణంగా విఫలమయ్యాడు.

బికినీతో వున్న అమ్మాయి ఫోటోలో ఆమె తలకు బదులు యన్.టి.ఆర్. తలని అతికించి, ఒక్కోసారి అటువంటివి కవర్‌పేజీలకి ఎక్కించి - దశరథరామ్ చౌకబారు ట్రిక్కులకి దిగజారాడు (చూ: ఎన్‌కౌంటర్, నెం.48/10.6.1984). " 'దేశం'లో మగలంజలు" అంటూ కవర్‌స్టోరీలు కూడా చేశాడు (చూ: ఎన్‌కౌంటర్, నెం.45/10.3.1984).

అన్నిట్లోకీ అత్యంత ఘోరమైన, హేయమైన సంగతేమిటంటే పచ్చి అసభ్య, అశ్లీల హెడ్డింగులని (ఇక్కడ రాయడం సంగతి అటుంచి కనీసం ఉచ్ఛరించలేని బూతు హెడ్డింగులని) అది కూడా ఎటువంటి సందర్భం, కారణం లేకుండానే 'డాష్'లు పెట్టి ఎన్‌కౌంటర్ రాసిన సందర్భాలూ ఉన్నాయి. (ఉదా: నెం.49/10.7.1984, నెం.47/25.5.1984)

"విషసంస్కృతిలో స్త్రీ" పుస్తక రచయితకి ఆడవాళ్ళని కించపరిచేలా, వేధించేలా అసభ్యరాతల్ని రాయడం విషసంస్కృతిలో భాగమేనని గ్రహింపు కలగలేదు. హింసని వ్యతిరేకించి, అహింసాయుత ఉద్యమాల గురించి మాట్లాడే వ్యక్తికి వ్యక్తుల ప్రైవేటు జీవితాలపై దాడిచేయడం దారుణమైన 'హింస' అవుతుందని అర్థంకాలేదు.

దశరథరామ్ భార్య సుశీలతో మేము ఈ విషయాలని ప్రస్తావించినపుడు - స్త్రీలని కించపరిచే ఈ రాతల్ని తాను ఆమోదించలేనని, ఇవి తప్పుడు రాతలుగానే భావిస్తానని ఆమె స్పష్టంగా చెప్పారు. ఈ విషయంలో తాను, తనతోపాటు అనేకమంది అభిమానులు ఎంతగా నచ్చచెప్పినా దశరథరామ్ అర్థం చేసుకోలేదని ఆమె బాధపడ్డారు.

స్కాండల్స్, ఆరోపణల సంగతి పక్కన పెడితే, ఇటువంటి బూతుహెడ్డింగులు వ్యక్తిగతంగా దశరథరామ్ రాసి ఉండకపోవచ్చుని, ఎన్‌కౌంటర్ టీమ్ సభ్యులెవరైనా దశరథరామ్ దృష్టిలో పడకుండా ఇటువంటి రాతలు రాసి ఉండొచ్చని నాడు ఎన్‌కౌంటర్‌లో దశరథరామ్‌తో కలిసి పనిచేసిన కృష్ణప్రసాద్, గోపీకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఎన్‌కౌంటర్ పేజీలన్నిటికీ దశరథరామే బాధ్యుడనే విషయంలో ఎటువంటి సందేహం

## నా దృష్టిలో హత్యలు చేసేవాళ్ళు, చేయించేవాళ్ళే

### పింగళి దశరథరామ్ కలం చిమ్మిన



నా దృష్టిలో హత్యలు చేసేవాళ్ళు, చేయించేవాళ్ళే వీరికి వెధవలు. ఎందుకంటే శత్రువు సజీవంగా ఉంటే వారు పోరాడలేరు. అందుకనే శత్రువును అంతమొందించి సుఖంగా బ్రతకాలనుకుంటారు.
- (ఎన్‌కౌంటర్, నెం.50/25.7.1984)

తెలుగు దేశం వాళ్ళ ధనంతో, కులగజ్జితో నిర్మించుకొన్న బాస్టిల్ కోటను బ్రద్దలు చేయటానికి మాకు కొనవూపిరి ఉన్నంతవరకూ చివరికంటా ప్రయత్నిస్తూనే వుంటామ్. కాంగ్రెసు వాళ్ళలా చవటాయి ఫోజు పెట్టి - గురివింద గింజలా ప్రవర్తించటాన్కి వాళ్ళకు మల్లె ఎన్‌కౌంటర్ ఎటువంటి కుంభకోణాల్లోనూ లేదు. మిగిలిన ప్రతిపక్షాల్లా సిద్ధాంత వ్యభిచారానికో- ఆత్మవంచనకో పాల్పడదు. కనుక చివరకంటూ పోరాడుతూనే వుంటుంది.
- (ఎన్‌కౌంటర్, నెం.50/25.7.1984)

ప్రముఖ సంస్కర్త గోరా ఒకచోట 'ఒక అగ్గిపుల్ల ముందు తనను తాను త్యాగం చేసుకోగలిగితేనే భీకరారణ్యాన్ని తగలబెట్టగల్గుతుందం'టాడు. ఎన్‌కౌంటర్ కూడా ఆ స్థాయిలోనే వుంటుందని ఈ రాజకీయ అక్రమ సంతానం గుర్తుంచుకుంటే మంచిది. - (ఎన్‌కౌంటర్, నెం.50/25.7.1984)

'నిజం చెప్పటం మా ఇజం. అదే మా హజం కూడా. నిజం చెప్పటం మీ దృష్టిలో నేరమైతే చివరి వరకూ ఎన్‌కౌంటర్ నేరం చేస్తూనే వుంటుందని' కూడా తెలుగు దేశం వాళ్ళకు స్పష్టంగా చెబుతున్నాను.-(ఎన్‌కౌంటర్, నెం.50/25.7.1984)

విప్లవకారులు ఎపుడూ దేశద్రోహులు కాదు కానీ - వాళ్ళలో ఉండే తప్పుడు కొడుకులు మాత్రం దేశద్రోహులే.- (ఎన్‌కౌంటర్, నెం.61/25.6.1985)

మన దేశంలో పోలీసులు చంబల్ లోయ బందిపోటు దొంగలకంటే - ఢిల్లీలో ప్రజలను భయకంపితులను చేసిపారేసిన బిల్లా రంగాలకంటే భయంకరమైన నరరూప రాక్షసులుగాను, హత్యలుచేసే కిరాయి గూండాలకంటే కిరాతకులుగాను, పై ఆఫీసర్ల పెళ్ళాల ముట్టుగుడ్డలుతికే బానిసలుగాను. ప్రజల రక్తమాంసాలు పీల్చుకుతినే డ్రాకులాలుగాను, రక్తపింజరలులా తయారయి దేశ శాంతిభద్రతా వ్యవస్థను తలక్రిందులుగా చేసి - దేశవ్యాప్తంగా అశాంతిని సృష్టించే జాతి ద్రోహులుగాను తయారయి ప్రజలకు వీళ్ళు ఒక తీవ్ర సమస్యగా రూపొందారు.
- (ఎన్‌కౌంటర్, 1.9.1980)

"భారతదేశానికి ఇప్పట్టున రావలసిన ఉద్యమాలు 'కలిస్థాన్' ఉద్యమాలు కాదు 'ఆకలిస్థాన్' ఉద్యమాలు రావాలి. ఈ ఉద్యమాన్ని లేపగల్గే మొనగాడెవడు?"
- (ఎన్‌కౌంటర్, 10.12.1981)

నిన్నగాక మొన్న రాజకీయవాదిగా కాకపోయినా -కొన్ని ప్రత్యేక సమస్యలపట్ల పోరాటరంగంలో దిగిన శరద్‌జోషి ఉద్యమం చేపడితే ఒక్కో ప్రాంతంలో రోజుకు అయిదువేలమంది అరెస్టు అవుతుంటే అంతటి ఉద్యమాన్ని జాతీయస్థాయి రాజకీయపార్టీలు నడపలేకపోతున్నాయంటే దీనికి కారణమెవరు? ప్రతిపక్ష నీచపుటెత్తుగడలు కావా? ఏ రాజకీయపార్టీకి బానిస కాకుండ స్వతంత్రంగా వ్యక్తిగత ప్రభావాన్ని ప్రసరింపచేయగల జయప్రకాష్ నారాయణ్ లాంటి వాడు రంగంలోకి దూకాలి. అలాంటివాడు లేడు కనుక ఎక్కడికక్కడే నిప్పు కణికలు లాంటి యువకులు చెలరేగాలి. అపుడే "ఆకలిస్థాన్" ఉద్యమాలు ఉద్భవించేది. - (ఎన్‌కౌంటర్, 10.12.1981)

ఉండనక్కర్లేదు.

అయితే ఇక్కడ కొన్ని వికృతమైన రాతల విషయం ప్రస్తావిస్తున్నామంటే దాని అర్థం ఎన్‌కౌంటర్ పేజీలన్నీ ప్రధానంగా ఇదే తరహా రాతలతో నిండిపోయాయని అర్థం కాదు.

ఈ తరహా బూతు రాతలు ఎన్‌కౌంటర్‌కి కలిగించిన నష్టం మాత్రం సామాన్యం కాదు.

దశరథరామ్ తాత్విక దృక్పథంతో ఏకీభావం ఉన్న సోషలిస్టులు,హేతువాదులు చివరికి ఆయన పోరాటంపై, నిజాయితీపై గౌరవం, ఎప్రిసియేషన్ ఉన్న మేధావివర్గం సైతం ఇటువంటి తప్పుడు రాతల కారణంగానే ఆయనకు దూరంగా ఉండేందుకే ఇష్టపడ్డారు.

దశరథరామ్ రాతల్లోని ఈ లౌల్యం మొత్తంగా ఆయన పోరాటంపైనా నిజాయితీపైనా మబ్బుల్ని కమ్మేసింది.

మన లక్ష్యమే కాకుండా ఆ లక్ష్యసాధనకు మనం అనుసరించే పద్ధతులు కూడా ఉన్నతంగానూ, ఉదాత్తంగానూ ఉండాలనే - గాంధీ బోధనని దశరథరామ్ అర్థం చేసుకోగలిగితే, మంచి ఆశయం కోసం తప్పుడు పద్ధతిలో పోరాటం కూడదనే గ్రహింపు ఆయనలో ఉండి ఉంటే చరిత్ర వేరే విధంగా ఉండి ఉండేది.

దశరథరామ్ పవిత్ర ఆశయానికీ, తెగింపుకీ, సమర స్ఫూర్తికీ తోడు - పోరాట పద్ధతిలో ఎటువంటి మకిలీ అంటకుండా చూసుకోగలిగి ఉంటే ఎలాటి తప్పులూ దొర్లనివ్వకపోతే - స్వతంత్ర భారత చరిత్రలోనే 'పాత్రికేయ సత్యాగ్రహి'గా నూతన చరిత్రని సృష్టించేవాడు. తెలుగు పత్రికారంగపు పొట్టి శ్రీరాములయ్యేవాడు. బహుశా ఇప్పటికంటే ఇంకెంతో మందిని ఉత్తేజపరచగలిగి ఉండేవాడు.

దశరథరామ్ పట్ల ఆ కాలంలో మేధావులు, పత్రికలు పాటించిన 'అంటరాని తనానికి', వారికి ఉన్న సంకోచాలు బిడియాలు కొంత కారణమైతే దశరథరామ్ పద్ధతులు కూడా చాలావరకూ కారణమే.

తన జీవితకాలంలోనే తనపై ఎల్లో జర్నలిస్టు ముద్ర పడుతున్నందుకు దశరథరామ్ తీవ్రంగా నిరసించాడు. ఆంధ్రభూమి పల్లకి, ఆంధ్రజ్యోతి పత్రికల్లో ప్రచురిస్తున్న పచ్చి బూతులను ఆధారసహితంగా పేర్కొని ఎన్‌కౌంటర్ కాదని, ఈ పత్రికలే బూతు పత్రికలని ప్రత్యారోపణలు చేశాడు. (చూడండి: 'ఒరేయ్ పాఠకుల మెదళ్ళను కల్తీ చేయకండిరా?', ఎన్‌కౌంటర్, నెం.49/10.7.1984). అసలు ఎల్లో జర్నలిజం అనే మాట అగౌరవమైన మాట కాదని వివరణలు గుప్పించాడు.

కానీ ఎన్‌కౌంటర్ అశ్లీల రాతలవల్ల జరగాల్సిన నష్టం జరిగేపోయింది.

## పిరికి వెధవలు

## నిప్పులు

నేను పదమూడేళ్ళ వయసు నుంచి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను పరిశీలిస్తున్నాను. వాళ్ళుఎంత మూఢత్వంలో - అజ్ఞానంలో వుంటున్నారో అర్థమైంది. నేను ఎమర్జన్సీలో మీసా క్రింద రాజమండ్రి జైల్లో వున్నప్పుడు ఆర్.ఎస్.ఎస్. వాళ్ళని బాగా పరిశీలించాను. వీళ్ళంతా తాము హిందువుల మనుకుని విర్రవీగుతున్నారు. కాని వాస్తవానికి ఆధునిక భారత దేశానికి వాళ్ళు రాబందులన్న సంగతి మర్చిపోవద్దు. యువకులకు కూడా మతపిచ్చ పట్టిందంటే ఇక ఈ దేశం ఎంత దిగజారిపోతుందో ఒక్కసారి ఆలోచించండి.

- (జాతి విద్రోహక ఆర్ఎస్ఎస్, పే.1)

---

అమెరికా దేశస్థులు తమదేశం ఎప్పుడూ తప్పు చేయదనే తప్పుడు ఆలోచనలతోనే బ్రతుకుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక వర్ధమాన దేశాలు, ఆర్థికంగా వెనుకబడిన దేశాల బ్రతుకులతో చెలగాట మాడటం చేస్తున్నారు. - (సి.ఐ.ఏ. అంటే, పే.1)

---

ఈ దేశంలో నక్సలైట్లు తుపాకీలు మరి ఇంకెప్పటికి వదిలించలేనంతగా తుప్పుపట్టాయి. ఇహ తుప్పుపట్టిన సిద్ధాంతాన్ని విడనాడిబహిరంగంగా జన చైతన్యాన్ని ప్రోదిచేసి, వ్యవస్థను పెకలించే మార్గం ఆలోచించండోయి. జయప్రకాష్ ఈ దేశాన్ని పెకలించి, భూకంపం పుట్టించాడు. జనతా నిలుపుకోకపోయినా, ఈ పన్నెండేళ్ళలో మీరు ఆ మాత్రం కూడా ఏడవలేదుగా, అందుకే మీ తుపాకీలు తుప్పుపట్టాయంటున్నా, వాటితో ప్రయాణమా? పిచ్చోళ్ళారా? - (ఎన్‌కౌంటర్, 5.10.1981)

## దూసుకుపోయే శైలి

దూషణల సంగతి పక్కన పెడితే దశరథరామ్‌కు ఒక విలక్షణమైన రచనాశైలి ఉందని ఒప్పుకోవల్సిందే. మాట్లాడే పద్ధతిలో, సింపుల్ పదాలతో, కాస్త దూకుడుగా, పాఠకుడిని పరుగెత్తించే శైలి దశరథరామ్ స్వంతం. ఆయన రచనలో లోతైన పరిశీలన చాలా తక్కువసార్లు కనిపిస్తుంది. ఉద్రేకంగా దాడి చేస్తూ దూసుకుపోయే శైలిలోనే ఆయన రచనలు సాగాయి.

ఆయన వాక్యాల్లో సంక్లిష్టత లేదు, ఎమోషన్ ఉంటుంది. ఆయన రాతల్లో నిజాయితీ ఉట్టిపడుతూండటం వల్ల ఆయన వాక్యాలకి ఆశేషపాఠకలోకాన్ని కన్విన్స్ చేసే శక్తి వచ్చింది.

రచనలే కాక అపుడపుడు శ్రీశ్రీ, వేమన వంటి కవుల కవితలను సమకాలీన రాజకీయాలకు అన్వయిస్తూ దశరథరామ్ పేరడీ కవితలు కూడా రాసి ప్రచురించేవాడు. జర్నలిస్టుగానే కాక ఒక ఆర్టిస్టుగా దశరథరావ్ రూపొందించిన చిత్రాలు కూడా ఎన్‌కౌంటర్‌లో వచ్చాయి.

దశరథరామ్ జీవితకాలంలో ఎన్‌కౌంటర్ ప్రాచుర్యం పెరిగిపోవడం వల్ల, దాన్ని అనుకరించే డూప్లికేటు ఎన్‌కౌంటర్‌లు మార్కెట్లోకి వచ్చాయి. కానీ ఎన్‌కౌంటర్ స్థాయికి అవి ఎదగలేదు.

దశరథరావ్ మరణించాక ఎన్‌కౌంటర్‌ను ఆ స్థాయిలో నడిపించాలని ఇతరులు చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. బూతులు, కేకలు ఆ పత్రికని కాపాడలేకపోయాయి. ఎన్‌కౌంటర్‌ని అనుకరించిన పత్రికలు కేవలం బూతుపత్రికలుగానూ మర్యాదలేని పత్రికలుగానూ మిగిలాయి.

ఎన్‌కౌంటర్‌కి లక్షలాది పాఠకులని సమకూర్చింది దశరథరామ్‌లోని ఆశయదీక్షే కానీ అశ్లీల రాతలు కాదని దీన్ని బట్టి కొంతవరకూ రుజువైనట్టే.

ఇవ్వాళ ప్రజల స్మృతిపథంలో ఎన్‌కౌంటర్, ఒక దమ్మున్న పత్రికగానే గుర్తుంది కానీ బూతుపత్రికగా కాదు. దశరథరామ్ ఎన్‌కౌంటర్ రాతల్లోని మాలిన్యాన్ని దశరథరామ్ రక్తం చాలా వరకూ కడిగేసింది.

## కొన్ని సాహసాలూ, కొన్ని సంచలనాలూ

ఎన్‌కౌంటర్ సాధించిన విజయాలన్నిటికీ కారణం అశ్లీలమైన రాతలేనని కొట్టి పారేయడానికి వీలు లేదు.

అతి పిన్న వయసులోనే ఎడిటర్‌గా, ప్రింటర్‌గా, పబ్లిషర్‌గా ఎన్‌కౌంటర్ ప్రారంభించిన దశరథరామ్ జర్నలిస్టుగా సాధించిన విజయాలు చాలానే ఉన్నాయి.

ఎన్‌కౌంటర్ కెరియర్‌కే గర్వకారణమైన స్కూప్ - 'తెనాలి నరబలి' కేసు. తెనాలిలో ఒక బడా కాంగ్రెస్ నేతకి సంబంధించిన థియేటర్ నిర్మాణంలో నరబలి ఇచ్చారని ఎన్‌కౌంటర్ ఫోటోలతో సహా ప్రచురించి ప్రకంపనలు రేపింది. ఈ కేసు వివరాలు ఎన్‌కౌంటర్‌లో చాలా కాలం వచ్చాయి.

ఖమ్మంలో ఒక కానిస్టేబుల్ కట్నం కోసం భార్యని చంపేసిన కేసు - ఎన్‌కౌంటర్ బయటకు లాగింది.

మంత్రులు చేసిన అక్రమాలు ఆధారాలతో సహా ప్రచురించి ఛాలెంజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. సాక్షాత్తూ ముఖ్యమంత్రి యన్.టి. రామారావు ఆస్తుల అక్రమాల విషయాలు "ఎన్టీవోడ యిక నోర్మూస్కో" అనే కవర్‌స్టోరీతో వచ్చిన 47వ నెం. ఎన్‌కౌంటర్‌లో వివరంగా ప్రచురించాడు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు లోఫర్లూ డాఫర్లూ లుచ్ఛాలు కాంగ్రెసు పార్టీ తరపు అభ్యర్థులుగా పోటీ చేయుటకు "కావలెను" అంటూ గాంధీ భవన్ పేరిట ప్రకటనను ప్రచురించి సంచలనం రేపాడు.

ఎన్.టి.ఆర్. లక్ష రూపాయలు ఇన్‌కమ్ టాక్సు బకాయిపడ్డాడు కాబట్టి తెలుగు వాడి ఆత్మగౌరవం ఢిల్లీ వీధుల్లో పడే ప్రమాదం ఉంది కాబట్టి 3 లక్షల రూపాయల బంపర్ డ్రాతో "ఎన్టీఆర్ రాఫిల్ ఫండ్ లాటరీ" ప్రకటిస్తున్నామని - జయకృష్ణ ఉపేంద్ర చౌదరి తెలుగుదేశం కార్యాలయం, హిమాయత్ నగర్ - పేరిట నెం.43/16.1.1984 నాటి ఎన్‌కౌంటర్‌లో ప్రకటన ప్రచురించి మరోసారి దుమారం లేపాడు.

వీటన్నిటినీ మించిన సంచలనం - కేంద్ర ప్రభుత్వం సంజయ్‌గాంధీపైన స్టాంపు విడుదల చేసినందుకు నిరసనగా, పోటీగా - చిన్నపిల్లల్ని చంపేసిన బిల్లారంగాల ఫోటోలతో ఎన్‌కౌంటర్ స్టాంపును రిలీజ్ చేయడం.

(ఇంకా వుంది)

---

ఎన్‌కౌంటర్ పైన కేసులు, దాడులు, దశరథరామ్ దారుణహత్య వివరాలు, భార్య సుశీల మనోవేదనను ప్రతిఫలించే కవితలు, దశరథరామ్ కుటుంబ వివరాలు, హత్యానంతర పరిస్థితి... వచ్చే సంచికలో.

---

వయసు : 16, చదువు : లెవెంత్‌స్టాండర్డ్
విజయం : 624 పేజీల గ్రంథాన్ని 15 రోజుల్లో రాయడం,
గౌరవం : అమెరికా ఎఫ్.బి.ఐ. నుండి ఆహ్వానం

# అంకిత్ ఫాడియా



ఇన్‌క్రెడిబుల్...

ఇది నిజంగా సాధ్యమా?

జస్ట్... ఓ పదహారేళ్ల కుర్రాడు- కంప్యూటర్ ప్రపంచం యావత్తూ పాఠ్యపుస్తకంలా భావిస్తున్న-ఆరు వందలకు పైగా పేజీలున్న ఓ గ్రంథాన్ని రాయడమా?

అదీ కేవలం పదిహేను రోజుల్లోనా?

ఓ టీనేజీ కుర్రాడు రాసిన ఉద్గ్రంథాన్ని- వందేళ్ల చరిత్ర వున్న ప్రఖ్యాత పబ్లిషింగ్ సంస్థ మేక్‌మిలన్ ప్రచురిండం ఇదే మొదటి సారా?

నమ్మలేని ఈ నిజాలన్నీ -ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో లెవెన్త్ స్టాండర్డు చదువుతున్న అంకిత్ ఫాడియాకు సంబంధించినవి. ఇంటర్నెట్ హాకింగ్‌పై ఈ కుర్రాడు రాసిన గ్రంథం పేరు -ది అనెథికల్ గైడ్ టు ఎథికల్ హాకింగ్... ఇది ఇప్పుడు హాట్ కేకుల్లా అమ్ముడవుతోంది. జులై చివరి వారంలో విడుదలైన ఈ గ్రంథం వారం తిరిగేలోపే రీప్రింట్‌కు రావడం మేక్‌మిలన్ సంస్థకే తలతిరిగిపోయింది.

అంకిత్ backingtruths.box.sk పేరిట సృష్టించిన స్వంత వెబ్‌సైట్‌కి రోజా లక్ష హిట్లు వస్తాయంటే- నమ్మశక్యంగా అనిపించదు. కాని ఇది వాస్తవం. అమెరికాకు చెందిన ఎఫ్‌బిఐ అధికారి నిర్వహించే antionline.com అనే వెబ్‌సైట్‌కి మాత్రమే ఇన్ని హిట్లు వస్తాయన్న రికార్డు వుంది. అంకిత్ పుస్తకంపై ప్రశంసలు కురిపిస్తూ న్యూయార్క్ టైమ్స్ లాంటి అంతర్జాతీయ పత్రిక ప్రత్యేక వ్యాసాన్ని రాసింది. అమెరికన్ గూఢచార సంస్థ ఎఫ్‌బిఐ అక్కడి పోలీసులు, టాప్ ఇంటలిజెన్స్ ఏజెంట్లకోసం ఇంటర్నెట్ హాకింగ్‌పై ఓ వర్క్‌షాప్ నిర్వహించేందుకు అంకిత్‌ను ఆహ్వానించారంటే - అతడు సాధించిన విజయం ఏమిటో అర్థమవుతుంది.

ప్రస్తుతం ఈ కుర్రాడిని ఎగరేసుకుపోవడానికి కోట్లు కుమ్మరిస్తామని కార్పొరేట్ సంస్థలెన్నో పోటీపడుతున్నాయి. కాని అతడి వయసు అడ్డం పడుతోంది. అమెరికాకు చెందిన పలు సెక్యూరిటీ కన్సల్టెన్సీ సంస్థలు సైతం అంకిత్ కోసం చూస్తున్నాయి. కాని వీటిమీద తనకు ఏ మాత్రం దృష్టి లేదని, చదువు పూర్తి చేశాకే ఎందులో చేరాలో ఆలోచిస్తానని చెబుతున్నాడు అకిత్.

అంకిత్ సృష్టించిన తాజా సంచలనానికి బీజం కేవలం రెండేళ్ల క్రితమే పడింది. ఆయన తండ్రి ప్రకాశ్ ఫాడియా ఇంజనీర్. తల్లి మామూలు గృహిణి. సోదరి అమి చార్టెర్డ్ అకౌంటెంట్‌గా పనిచేస్తోంది. రెండేళ్ల క్రితం అంకిత్ తాను స్వంతంగా ఓ వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలనుకోవడంతో మొదలైంది అసలు కథంతా. ఇంట్లో అందరూ ఇంటర్నెట్ పిచ్చోడిగా తిట్టేవారు. మొదట్లో కంప్యూటర్ గేమ్స్ అంటే వున్న థ్రిల్ క్రమంగా తగ్గిపోయి ఇంటర్నెట్‌పై ఆసక్తి పెరిగింది. ఎవరూ చేయని పని చేయాలన్న పట్టుదలే తనను హాకింగ్‌వైపు మళ్లించిందంటాడు అంకిత్. హాకింగ్ గురించి అప్పటికి బొత్తిగా తెలియదు. దీనిపై ఎలాంటి పుస్తకాలు కూడా లేవు చదివి తెలుసుకోవడానికి. ఇంటర్నెట్‌లో వెబ్‌సైట్లని ఓపెన్ చేసి వాటిలోని సమాచారాన్ని తెలుసుకోవడాన్ని హాకింగ్ అంటారు. మంచికోసం, విజ్ఞానం కోసమే అయితే ఇది ఉత్తమమైన పద్ధతి. వెబ్‌సైట్లను ఓపెన్ చేయాలంటే పాస్‌వర్డ్ తెలియాలి. ఇది తాళపు చెవి లాంటిది. కాని ఈ పాస్‌వర్డ్‌ను ఛేదించి వెబ్‌సైట్లలోకి దొంగల్లా చొరబడి, చివరికి వాటిని నాశనం చేసే కొందరు ప్రబుద్ధులు కూడా వుంటారు. ఈ ఇంటర్నెట్ నేరగాళ్లను క్రాకర్లు అని పిలుస్తాడు అంకిత్. ఆ మధ్య థాయ్‌లాండ్‌లో ఎక్కడో ఓ క్రాకర్ విసిరిన లవ్‌బగ్ వైరస్ ధాటికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని వెబ్‌సైట్లు తుడిచిపెట్టుకుపోయాయో తెలిసిందే.

ఇలాంటి నేరాలను నిరోధించేందుకు- అసలు దొంగచాటుగా చొరబడే పద్ధతులేమిటో తెలిస్తేగాని సాధ్యం కాదు. అంకిత్ తన గ్రంథంలో క్రోడీకరించిన సమాచారం ఇదే. తన వెబ్‌సైట్ ద్వారా ప్రపంచం నలుమూలల వున్న హాకర్ల నుంచి విస్తృతమైన సమాచారాన్ని సేకరించి, దాన్ని గ్రంథస్తం చేశాడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే -ఇంటర్నెట్‌లో నేరం ఇలా జరిగేందుకు అవకాశముంది... అది జరక్కుండా ఇలా జాగ్రత్త పడండి- అని చెప్పడం అన్నమాట.

ఇంటర్నెట్‌తో పరిచయం వున్న వారికి గాని తెలియదు పదహారేళ్ల అంకిత్ సాధించిన అసాధారణమైన పని ఏమిటో...

ఇంత గొప్ప రికార్డు, రివార్డులూ సాధించిన అంకిత్‌కి ఇంకా కుర్రతనం పోలేదు. పాప్ మ్యూజిక్‌కి ఎగిరి గెంతెలేస్తాడు. క్రికెట్ అంటే చెవి కోసుకుంటాడు. త్వరలో మరో రెండు పుస్తకాలు రాసే సన్నాహాల్లో వున్నాడు.

టీనేజీ రచయితగా రికార్డు సృష్టిస్తున్న అంకిత్‌కి రియల్లీ హాట్సాఫ్...

---

దేశం : నేపాల్, వయసు : 16, రికార్డు : ఎవరెస్ట్ ఎక్కిన అతి పిన్నవయస్కుడు

# టెంబా



హిమాలయ పర్వతాల నీడలో, గౌరీశంకర్ శిఖరపు చాయలో పుట్టిపెరిగినవాడు టెంబా... పర్వతారోహ కులు తరచూ టెంబా సొంత ఊరి మీదుగా ప్రయాణించే వారు. వారి సాహసాలు, కష్టాలు అన్నీ కథలు కథలుగా వారి నోటినుంచే ఎన్నోసార్లు విని వున్నవాడు. షెర్పా కుటుంబంలో పుట్టిన టెంబా పెద్దన్నయ్య అప్పటికే నేపాల్ దేశపు మారుమూల ప్రాంతాలలో ట్రెక్కింగ్ బృందాలకు సహాయకుడిగా పనిచేస్తున్నాడు. ఈ మొత్తం వాతావరణం టెంబాను పర్వతారోహకుడిగా మార్చివేసింది. చివరికి ప్రపంచంలోనే ఎవరెస్టును జయించిన అతి పిన్నవయస్కుడైన సాహసిగానూ తీర్చిదిద్దింది. పిల్లలు చదువుకోసమని చెప్పి టెంబా కుటుంబం ఖాట్మండుకి తరలివెళ్లింది. పదమూడేళ్ల టెంబా, మౌంటెనీరింగ్ కోర్స్‌లో (పర్వతారోహణ) చేరాడు. అదే ఏడాది పదిహేనేళ్ల వయసున్న అర్బిన్ అనే మరో నేపాలీ బాలుడు ఎవరెస్టును ఎక్కే ప్రయత్నంలో విఫలమయ్యాడు. శిఖరం 98 మీటర్ల దూరం వుందనగా తిరిగివచ్చాడు. అప్పుడు టెంబా ఎవరెస్టును ఎక్కాలన్న కాంక్షను తండ్రి దగ్గర వ్యక్తం చేశాడు. తండ్రి పెద్దగా పట్టించుకోలేదు. సీరియస్‌గా తీసుకోలేదు. చివరికి పోయినేడాది ఎవరెస్టును జయించాలని బయలుదేరాడు. నేపాల్ వైపు నుంచి శిఖరాన్ని ఎక్కే ప్రయత్నం చేశాడు గానీ, వాతావరణం అనుకూలించలేదు. శిఖరం ఇంకా యాభై మీటర్ల దూరం వుందనగా వెనుతిరిగాడు. తీవ్రమైన మంచుగాలులకి అతడి వేళ్లు కొంగర్లు పోయాయి. ఆ తర్వాత ఖాట్మండులోని ఒక ఆసుపత్రిలో వాటికి ఆపరేషన్ జరిగింది. ఆ ఆపరేషన్‌లో ఐదు వేళ్లను తొలగించవలసి వచ్చింది. పట్టువదలని విక్రమార్కుడిలాగా, మళ్లీ ఈ ఏడాది మేలో తండ్రి అండతో ఎవరెస్ట్ పైకి బయలుదేరాడు. ఎనిమిదో తరగతి పరీక్షలు రాసిన టెంబా, స్కూలు బ్యాగు వదిలి ఆక్సిజన్ సిలిండర్ తగిలించుకున్నాడు. అయితే వాతావరణం అనుకూలించక బేస్ క్యాంప్ దగ్గరే కొన్ని రోజులపాటు ఆగిపోవలసి వచ్చింది. గత అనుభవం కూడా అతడిని వెన్నాడింది. చివరికి అతడు మే 23న ఉదయం 7 గంటలకి తన కలను నిజం చేసుకున్నాడు. ఎవరెస్ట్ శిఖరం మీద పాదం మోపాడు. ప్రపంచం మొత్తమ్మీద ఎవరెస్ట్ అధిరోహించిన అతి పిన్నవయస్కుడిగా రికార్డు సృష్టించాడు.

1990లో బెర్ట్రాండ్ రోచె అనే పదిహేడేళ్ల యువకుడు ఎవరెస్టును ఎక్కిన అతి పిన్న వయస్కుడిగా స్థాపించిన రికార్డును బద్దలుకొట్టాడు. (మరో రెండు రోజుల తర్వాత షెర్మన్ బుచ్ అనే 64 ఏళ్ల అమెరికన్ మరో రికార్డు సృష్టించాడు. ఎవరెస్ట్ ఎక్కినవారిలో అతిపెద్ద వయస్కుడిగా షెర్మన్ కూడా అదే సమయంలో రికార్డు నమోదు చేయడం మరో విశేషం.) ఇప్పుడు నేపాల్ యువతరానికి టెంబా ఒక ఇన్‌స్పిరేషన్. టెంబా చదువుతున్న స్కూలు ఒక పెద్ద హాలుకి అతడి పేరు పెట్టింది. ఒక నేపాలీ పాప్ గ్రూపు టెంబా మీద పాటకట్టింది. తన బిడ్డ ఇక చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని కోరుకుంటోంది టెంబా తల్లి ●



ఎంత కష్టం అమెరికా!

# దెయ్యానికీ, మాయల ఫకీరుకీ మధ్య యుద్ధం!!

ప్రస్తుతం ప్రపంచం నెత్తిమీద వేలాడుతున్న యుద్ధఖడ్గం ఏ క్షణాన తెగిపడనున్నదో.

దశాబ్దాలుగా అమెరికా న్యాయన్యాయాల విచక్షణ విస్మరించి, తన ప్రయోజనాలే పరమావధిగా చెప్పలేనన్ని ఘాతుకాలు చేసింది. హిరోషిమాలో ఒక్కలిప్తలో నింగికెగసిన మాంసధూమం.... వియత్నాం లోయల్లో ఇంకిన నెత్తురు, పొలాల్లో, బావుల్లో కలిసిన విషరసాయనాలు,........ ఇరాక్‌లో క్లస్టర్ బాంబుల వర్షానికి ఉడికి టి.వి.తెరల్లోకి ప్రవహించిన మూలుగ.... పాలపొడి, మందులు అందక ఇవ్వాళ్టికీ ప్రతిరోజూ ఆవిరౌతున్న పాలబుగ్గలు.... ఇలాంటివెన్నో అమెరికా విలువల గురించి చాలా సాక్ష్యాలు చెపుతాయి. ప్రపంచంపైన తన ప్రేత శాసనాన్ని రుద్దేందుకు ఎక్కడికక్కడ దెయ్యాల్ని, భూతాల్ని సృష్టించిన, ఆవాహన చేసిన మాయల ఫకీరు అమెరికా.

అమెరికా సృష్టించిన పిశాచమే పనితీరాక సీసాలోకి వెళ్ళడానికి నిరాకరించి, అమెరికా నేర్పిన పిశాచ న్యాయాన్ని అమెరికా మీదే అమలు జరిపింది ఇవ్వాళ.

ఉక్కు స్థంభాలే కరిగి ప్రవహించే విస్ఫోటంలో వేలాది మానవ ప్రాణాలకి మిగిలిన వ్యవధి ఒకానొక ఆక్రందనా క్షణం కన్నా తక్కువేమో. హిట్లర్ సైతం భయపడే పిశాచరాజ్యం తాలిబానిస్తాన్. మృత్యువు కంటే జీవితమే భయానకం అక్కడ. దెయ్యానికీ, సృష్టించిన మాయల ఫకీర్‌కీ యుద్ధం ఇది -

మనిషి తరఫున మాట్లాడదాం. వేసే ప్రతి అడుగూ మన 'సారే జహాసే అచ్ఛా' దీప్తిని ఇనుమడింపచేసేదిగా ఉండాలని మన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేద్దాం.



తాలిబన్లు





డబ్ల్యుటీసి టవర్‌పై చివరి చిరునవ్వు వెనకే దూసుకొస్తున్న మృత్యువు ఇతడి చిరునామా చెప్పగలదా శిధిలాల దిబ్బలో దొరికిన కెమెరా





ఆఫ్ఘన్ శరణార్థుల ఆవేదన



అమెరికా యుద్ధానికి రెడీ



డబ్ల్యుటీసీకి మృత్యువాదులు చుట్టిన నిప్పుల తలపాగా!



దగ్ధమైన పెంటగాన్



# అక్కడ... బహిస్టు అయినా బాలింతలయినా... గ్రామ బహిష్కారమే !

**అక్కడ... శరీర ధర్మం ప్రకారంగా బహిస్టు అయ్యే మహిళలను 3 రోజులు... పసిపిల్లలకు జన్మనిచ్చిన బాలింతలను నెలరోజులు ఇళ్ళు వాకిళ్ళకు దూరంగా గ్రామాల నుండి బహిష్కరిస్తారు...**

నిర్జన ప్రదేశంలో ప్రత్యేకంగా నిర్మించిన బొమ్మరిల్లులాంటి చిన్న గుడిసెల్లో ఎండలకు ఎండిపోతూ, వానల్లో తడిసిపోతూ చలిగాలికి వణికిపోతూ, చిక్కటి చీకట్లో చెదిరిపోతున్న గుండెల్ని చిక్కబట్టుకొంటూ, చీమచిటుక్కు మన్నా ఉలికిపడుతూ కనిపించని దేవుడిపై భారం వేసి బహిస్టు అయిన స్త్రీలతో పాటు, బొడ్డూడని పసికందుల్ని పక్కనేసుకొన్న పచ్చిబాలింతలు కూడా ఒంటరిగా వనవాసం చేస్తారు...

పరిస్థితులు అనుకూలిస్తే, బహిష్కార గడువు ముగిసాక బహిష్కృతలందరూ మళ్ళీ శుచిగా తయారై తమవాళ్ళ మధ్యకు అడుగుపెడతారు. విధివక్రిస్తే చీకట్లో తారాడే విషకీటకాల కాటుకో, ప్రాణాలు పిండేసే రోగాల తాకిడికో బలైపోయి స్మశానానికి చేరిపోతారు. ఎందరో తల్లులు, పిల్లలు అలా అంతమైపోయినా బహిష్కారాల ఆచారాన్ని మాత్రం నిరాఘాటంగా పాటిస్తూనే వున్నారు.

ఇది ఎక్కడో మారుమూల అరణ్య ప్రాంతంలోని ఆటవికులు అజ్ఞానంతో అనుసరిస్తున్న ఆచారం కాదు. ఆంధ్రరాష్ట్రంలో అక్షర క్రమంలో మొదటిదైన అనంతపురం జిల్లాలో ఆధునికతను సంతరించుకొన్న నవనాగరిక జనారణ్యం మధ్య కులాచారం పేరిట శతాబ్దాల కాలంగా జరుగుతున్న దారుణం.

అనంతపురం జిల్లాలోని మడకశిర అసెంబ్లీ నియోజకవర్గం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులు ఆనుకొని వుంది. మడకశిర ప్రాంతంలో గొల్ల కులస్తులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. జనాభాపరంగా చూస్తే ఆ కులస్తులది మూడవ స్థానమైనా, అభివృద్ధిపరంగా చూస్తే వారిది అధోస్థానమే. కరిడి గొల్లలు, ఊరి గొల్లలు, మారి గొల్లలు అనే మూడు తెగలుగా కన్పించే ఆ కులస్తులలో ఊరిగొల్లలు మూఢాచారాలను వదులుకొని అందరితోపాటు నాగరిక జీవనానికి అలవాటుపడి ఎంతోకొంత అభివృద్ధి చెందుతుండగా ఈ తెగవారితో ఎలాంటి సంబంధ బాంధవ్యాలు నిర్వహించకూడదని గిరి గీసుకున్న కరిడిగొల్లలు, మారిగొల్లలు మాత్రం ఇప్పటికీ ఎన్నో మూఢాచారాలను పాటిస్తూనే వున్నారు. వారు అనుసరిస్తున్న దురాచారాలలో బహిస్టు, బాలింతల బహిష్కార దురాచారం ప్రముఖంగా కనిపిస్తుంది.



### అపవిత్రత పేరుతో...

గొల్లకులస్తులు తాము నివసించే గ్రామాలలో తమకులానికి చెందినవారి ఇళ్ళన్నీ ఒకేచోట వుండేలా కట్టుకుంటారు. తమ నివాసిత ప్రాంతం చుట్టూ సరిహద్దులాగా చుట్టూ ముళ్ళతో కంచెవేసుకుంటారు. తాము నివసించే ఇళ్ళచుట్టూనే కాకుండా తమ గ్రామాలచుట్టూ సరిహద్దులాగా చుట్టూ తాము పూజించే దేవుళ్ళ ఆలయాల చుట్టూ కూడా ముళ్లకంచెలు ఏర్పాటు చేసుకుంటారు. ఈ విధంగా ఆ కులస్తులు మాత్రమే నివసించే ప్రాంతాలను స్థానికంగా 'గొల్లహట్టి' అని వ్యవహరిస్తారు. తాము నివసించే ప్రాంతాలు పవిత్రంగా వుంటేనే తమకు మేలు జరుగు తుందని భావించే ఆ కులస్తులు బహిస్టు అయిన వారిని, బాలింతలను 'అపవిత్రులు'గా భావిస్తారు. ఎవరింట్లో అయితే మహిళలు బహిస్టు అవుతారో ఆ ఇంటికి చెందిన మగవారు గొల్లహట్టికి అవతల, నివాసిత గృహాలు లేని నిర్జన ప్రదేశాలలో ప్రత్యేకంగా గుడిసెను వేస్తారు. బహిష్కారానికి గురైన వారికి వండుకోవడానికి బియ్యం, ఉప్పు, పప్పులని వంట చేసుకోవడానికి, ఎండవానల నుండి తలదాచుకోవడానికి ఏ మాత్రం అవకాశం లేని అతిచిన్న గుడిసెలలో బహిస్టు అయిన మహిళలు ఆ మూడు రోజులు గడపాల్సిందే. తమవంట తాము వండుకు తింటూ, ఒంటరిగా కాలం గడిపే ఆ మహిళలకు ఏమి జరిగినా ఎవరూ పట్టించుకోరు. బయట గడిపే ఆ మూడు రోజుల కాలంలో ప్రాణాంతకమైన అవసరం ఏర్పడిన తమ ఇంటికి వెళ్ళడం కాదుకదా, తమవాళ్ళు నివసించే ప్రాంతపు సరిహద్దు దాటడానికి కూడా వీలులేదు. ఒకవేళ పొరపాటునో, గ్రహపాటునో ఎవరైనా సరిహద్దు దాటివస్తే ఆ తప్పుకు విధించే పరిహారం కూడా భారీగా వుంటుంది. ఆడపిల్లలు తొలిసారిగా రజస్వల అయినప్పుడు మాత్రము బహిష్కరణ శిక్ష వుండదు. అలాంటి వారిని ఇంటిబయట కానుగాకుతో వేసిన పందిరి కింద 8 రోజులు వుంచుతారు. అయితే రెండవ సారి బహిస్టు అయినప్పటి నుండి వారికి కూడా బహిష్కారం తప్పదు.

అదేవిధంగా ఆ ఊళ్ళోనే వుంటూ పురుడుపోసుకునే వాళ్ళు, కాన్పు కోసం మెట్టింటినుండి పుట్టింటికి వచ్చిన వాళ్ళు ప్రసవించిన తరువాత పురుడుపోసుకున్న ఆసుపత్రి నుండి నేరుగా తమకోసం ఊరుబయట ప్రత్యేకంగా వేసిన గుడిసెలలోకి బహిష్కృతలుగా వెళతారు. అప్పుడే పుట్టిన పసిబిడ్డతో సహా బాలింతరాలిని బహిష్కరించే వారు. ఆ అభాగినులకు వండుకోవడానికి వంట సామాగ్రి కట్టుకోవడానికి బట్టలు ఇస్తారు. అయ్యో.... పాపమనే కనికరం కలిగి, కాస్త ఆర్థిక స్థోమత వున్నవారు ఇంట్లోనే ఏదైనా వండి బాలింతలు తినడానికి పంపిస్తారు. ఆ అవకాశం లేనివారు నెలరోజులపాటు ఆ వైపు కన్నెత్తి కూడా చూడరు. అందుకే నూటికి 90% మంది బాలింతలు తమ వంట తామె వండు కుంటారు. పిల్లాడ్ని నిద్రపుచ్చాక కట్టెపుల్లల్ని ఏరుకొచ్చి, గుడిసెముందు చిన్నగా త్రవ్విన గుంతలో మంట రగిలించి, దానిపైనే కుండ పెట్టి అన్నం వండుకుంటారు. అన్నం తప్ప సరైన పోషకాహారం కూడా వారికి ఆ పరిస్థితులలో దొరకదు.

పగలంతా ఎండ వేడిమిని భరిస్తూ, ఎలాగొలా ప్రొద్దు గడిపేసినా రాత్రివేళల్లో మాత్రం వారికి క్షణమొక యుగంలా గడుస్తుంది. చలిగాలిని ఆపలేని గుడిసెలో చలికి వణికిపోతూ, ఏ మాత్రం వెలుతురు కనిపించని కటిక చీకటిలో నిశాచర జీవులు, విషకీటకాల భయంతో దరిచేరని నిద్రకోసం ఎదురుచూస్తూ, విశ్రాంతిగా పడుకోవడానికి వీలులేని ఆ ఇరుకు ప్రదేశంలో ఒడిలో పసికందుల్ని పెట్టుకొని భయాందోళనలతోనే వారి రాత్రి తెల్లారుతుంది. చలిగాలులు, ఎండలమాట ఎలావున్నా వర్షం కురిసినపుడు మాత్రం వారి పరిస్థితి మరింత దయనీయంగా తయారవుతుంది. కుంభవృష్టి కురుస్తున్నా, బాలింతలు ఎట్టిపరిస్థితులలోను 'గొల్లహట్టి'లోకి అడుగుపెట్టరు.


తాము నివసించే ప్రాంతాలు పవిత్రంగా వుంటేనే తమకు మేలు జరుగు తుందని భావించే గొల్ల కులస్తులు బహిస్టు అయిన వారిని, బాలింతలను 'అపవిత్రులు'గా భావిస్తారు. ఎవరింట్లో అయితే మహిళలు బహిస్టు అవుతారో ఆ ఇంటికి చెందిన మగవారు గొల్లహట్టికి అవతల, నివాసిత గృహాలు లేని నిర్జన ప్రదేశాలలో ప్రత్యేకంగా గుడిసెను వేస్తారు. బహిష్కారానికి గురైన వారికి వండుకోవడానికి బియ్యం, ఉప్పు, పప్పులని వంట చేసుకోవడానికి, ఎండవానల నుండి తలదాచుకోవడానికి ఏ మాత్రం అవకాశం లేని అతిచిన్న గుడిసెలలో బహిస్టు అయిన మహిళలు ఆ మూడు రోజులు గడపాల్సిందే.


అలాంటి సమయంలో ఇతర కులస్తులు ఎవరైనా దయతలచి వారిని తమ ఇళ్ళలోకి రానిచ్చుకోవాల్సిందేకాని గొల్లకులస్తులు మాత్రం వారిని దగ్గరకు రానివ్వరు. కేవలం ఆ కులస్తులు మాత్రమే నివసించే పల్లెల్లో అయితే పాఠశాల భవనాల్లో, పాడుబడిన మంటపాలలోను బాలింతలు తలదాచుకోవాలి. ఆ అవకాశం లేనపుడు మాత్రం తల్లీ బిడ్డలు అలా వర్షంలో తడిసిపోవాల్సిందే. పగటిపూట ఎంతసేపైనా తమకు ప్రత్యేకించిన గుడిసెలలోనే కూర్చొని అలాగే తడిసి ముద్దైపోతారు. అలాగే పసిపిల్లలకు స్నానం కూడా వారే చేయిస్తారు. పిల్లలకు స్నానం చేయించే సమయంలో వారుపడే ఇబ్బందులు వర్ణనాతీతంగా వుంటాయి. అలాంటపుడు ఆ బాలింతల బంధువులు ఎవరైనా సాయానికి వస్తారు కాని, తల్లిని, పిల్లను ఏ మాత్రం తాకకుండా దూరంగా నిలబడి పైనుండి పిల్లలపై నీళ్ళు మాత్రం పోసివెళతారు.

మామూలుగా బాలింతలకు కావలసిన విశ్రాంతి ఈ బహిష్కృతులలో లోపించడం, సరైన పోషణ, రక్షణ లేకపోవడంతో పాటు చలిగాలులు, వానలు ఎండవేడిమిల తాకిడికి అనేక రోగాలు వారిని అంటుకుంటాయి. ఈ కారణంగా బహిష్కృతులైన బాలింతల పిల్లలు తరచుగా మృతి చెందడం ఒక్కొక్కసారి బాలింతలు కూడా కనుమూయడం జరుగుతూనే వుంది. దీనికి తోడు కొండప్రాంతమైన మడకశిరలో ఆరుబయటు ప్రాంతాల్లో పాములు, తేళ్ళబెడద కూడా అధికంగా వుంటుంది. ఈ విషకీటకాల బారిన పడి ఎంతోమంది మృతిచెందారు. ఈ బహిష్కరణల కారణంగా ఎన్ని అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్న ఈ దురాచారం మాత్రం ఆగిపోవడం లేదు. తల్లి తండ్రి కాదు, కట్టుకొన్న భర్త, కడుపున పుట్టిన పిల్లలు కూడా ఈ విషయంలో మహిళలపట్ల దయతలచడం లేదు. పేదలు, ధనవంతులనే తేడాలు లేకుండా అందరూ ఈ దురాచారాన్ని పాటిస్తుండగా నిరుపేద కుటుంబాల వారికి బహిస్టు సమయంలో గుడిసెలు వేయించే ఆర్థిక స్థోమత కూడా లేకపోవడంతో అలాంటి కుటుంబీకులైన మహిళలు గ్రామాలలో చెట్లక్రింద, కాస్త చాటువున్న ప్రాంతాలలో ఆ మూడు రోజులు గడుపుకుంటున్నారు. అలాంటి మహిళల పరిస్థితి మరీ దుర్భరం.

### బహిష్కృతుల కోసం భవనాలు :

కాగా గొల్లకులస్తులైన నీలకంఠాపురం రఘువీరారెడ్డి 1989లో మడకశిర నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా నెగ్గి రాష్ట్రపాడి, పశుసంవర్థక శాఖామంత్రిగా గత ప్రభుత్వంలో పనిచేసారు. ఆయన హయాంలోనే బహిస్టు బహిష్కృతులు 3 రోజులపాటు నివసించడానికి అనువుగా దాదాపు 50 గ్రామాలలో కమ్యూనిటీహాల్ పేరిట భవనాలు నిర్మించారు. ప్రభుత్వ నిధులతోను, జవహర్‌రోజ్‌గారు యోజన నిధులతోను ఈ భవనాలు నిర్మించారు. ఈ విధంగా భవనాలు నిర్మించి ఇవ్వటం ఆ దురాచారంను ప్రోత్సహించటం కాదా? అని రఘువీరారెడ్డిని 'విజయవిహారం ప్రతినిధి' ప్రశ్నించినప్పుడు 'ఈ దురాచారాన్ని మానుకొమ్మని, బయటున్న స్త్రీలను ఇంట్లోనో వుండనివ్వాలని నేను వారికి చెప్పి చూసినప్పుడు వారు నాపై తిరగబడ్డారు. అది చూశాక అర్థమైపోయింది నాకు ఒక్కసారిగా వారిలో మార్పుతేవడం సాధ్యం కాదని! అందుకే వారి మూఢ విశ్వాసాలకు కారణమైన నిరక్షరాస్యతను నిర్మూలించడానికి ప్రయత్నాలు ప్రారంభించాను. అదేవిధంగా బహిస్టు అయిన వారు ఊరిబయట రక్షణ లేనిచోట వుండడం మంచిదికాదని ఉద్దేశ్యంతో వారికి కొంత రక్షణనైనా కల్పించాలనే 50 గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ళు నిర్మింపచేశాను...." అని ఆయన వివరించారు.



రఘువీరారెడ్డి
మడకశిర ఎమ్మెల్యే, మాజీమంత్రి.

ఈ దురాచారం గురించి వివరాలు సేకరించడానికి మడకశిర, అమరాపురం ప్రాంతాల్లో తిరిగినప్పుడు కొందరు గొల్లకులస్తులు బహిస్టు అయిన వారికోసం భవనాలు నిర్మించిన విధంగానే బాలింతల కోసం వాటిని నిర్మించాలని కోరారు. అసలు బహిష్కారం ఎందుకు చేస్తారని హేమావతి గ్రామానికి చెందిన సన్నరంగప్ప అనే గొల్లకుల పెద్దను ప్రశ్నించినపుడు "బహిస్టు అయిన వారిని ఇంట్లో పెట్టుకొంటే తప్పకుండా ఏదో కీడుజరుగుతుంది" అని చెప్పారు. కాస్త విద్యావంతుడైన ఒక గొల్లకుల యువకుడు దీనిపై వ్యాఖ్యానిస్తూ "మా కులంలో ఆడ,మగ అందరూ కష్టపడి పనిచేస్తారు. అందుకే ఈ నెపంతోనైనా నెలంతా రెక్కలు ముక్కలు చేసుకొనే ఆడవాళ్ళకు విశ్రాంతి కల్గించాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఆచారాన్ని ప్రవేశ పెట్టి వుంటారని" విశ్లేషించాడు. కాస్త ఆలోచన జ్ఞానం కల్గినవారు కూడా ఈ విధమైన ధోరణితో ఆలోచిస్తుంటే బహిస్టు బహిష్కారంతో అవమానాల పాలవుతూ, పసి బిడ్డలతో కలసి వనవాసం చేస్తున్న తల్లిని, చెల్లిని, ఇల్లాలిని కాపాడేది ఎవరు? ప్రతినెలా అవమానాల పాలవుతూ చచ్చిబ్రతుకుతున్న వారికి, మృత్యువు అంచులదాకా వెళ్లి వస్తున్న అభాగినులకు ఊరట కల్గించేదెవరు? ఇది ఓ కులం సమస్యకాదు. ప్రకృతికి ప్రతిరూపమైన స్త్రీ సమస్య. నిరక్షరాస్యత నిండిన అజ్ఞానాంధాకారపు చీకట్లో కొట్టుమిట్టాడుతున్న మనిషి సమస్య. అందుకే ఈ విషయంలో ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో ఆలోచించి ఈ దురాచారాన్ని రూపుమాపేందుకు ప్రయత్నించాలి.

### ఈ దురాచారాన్ని రూపుమాపలేమా?

మడకశిర నియోజకవర్గంలో ఇతర నియోజకవర్గాల లోలాగే ప్రతి గ్రామానికి ఒక ప్రభుత్వ ఉద్యోగి వున్నాడు. అంగన్‌వాడి, డ్వాక్రా విభాగాలున్నాయి. సమాజంలో చైతన్యం తేవడమే తమ లక్ష్యమంటూ దశాబ్దాల తరబడి నిర్విరామంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థలు, ఆడవారిని ఆదుకోవడానికి, వారికి చేయూత అందించ డానికే ఉద్భవించాయని చెప్పుకొనే మహిళా సంఘాలు ఉన్నాయి. అన్నిటికి మించి సమాజ ఉద్ధరణకే రాజకీయం రంగప్రవేశం చెప్పుకొంటున్న రాజకీయనాయకులు కూడా ఎంతోమంది వున్నారు. ఇంతమంది వున్నప్పటికీ బహిస్టు అయిన వారిని, బాలింతలను బహిష్కరించే దురాచారం మాసిపోలేదని చెప్పడంకన్నా దీనిని రూపుమాపడానికి ఎవరూ ప్రయత్నించడం లేదని చెప్పడం సమంజసంగా వుంటుంది. మాజీమంత్రి రఘువీరారెడ్డి కొంతవరకు ఆ ప్రయత్నం చేసిన ఆయన చేసిన ప్రయత్నానికి ఎవరిచేయూత లభించలేదు.

గొల్ల కులస్తులలో ఈ దురాచారం నేటికి కూడా కొనసాగడానికి కారణం వారిలోనున్న నిరక్షరాస్యతే అనిపిస్తుంది. మడకశిర నియోజకవర్గం మొత్తం మీద అక్షరాస్యత 25 శాతం మించకపోగా గొల్లల్లో 95 శాతం నిరక్షరాస్యులే వున్నారు. ఆ కులానికి చెందిన మహిళల్లో నూటికి నూరుశాతం నిరక్ష్యరాస్యులే వున్నారు. ఈ విషయాన్ని గుర్తించి గత ప్రభుత్వ హయాంలో 30 గొల్లహట్టిలలో కొత్తగా పాఠశాలలను ప్రారంభింపచేశారు. అలాగే పాఠశాలలు వుండి, భవనాలు లేనిచోట భవనాలను నిర్మించారు. అయితే ఈ విద్యాభివృద్ధి కార్యక్రమం మరింత విస్తృతంగా చెయ్యాల్సిన అవసరం వుంది. అక్షరజ్ఞానం కల్గించడం వల్లనే ఈ నియోజకవర్గంలోని గోవిందాపురం, ఎగువగొల్లహట్టిలాంటి ప్రాంతాల్లో నివసించే గొల్లల్లో కొంతమార్పు వచ్చి "బహిష్కరణ" చేయడం కొందరు మానుకొన్నారు. గొల్లకులస్తులలో మార్పు తేవడానికి మహిళాసంఘాలో, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులో లేక ప్రభుత్వమో ప్రయత్నించి వుంటే ఈ పాటికి ఈ దురాచారం ఎప్పుడో రూపుమాసిపోయేది. కాని దురదృష్ట వశాత్తు అలాంటి కార్యక్రమాలేవి చేపట్టడంలేదు.

గొల్లకులస్తులలో కొందరు విద్యావంతులు వున్నారు. అలాంటి వారు 'బహిస్టు బహిష్కరణ' దురాచారానికి విముఖంగా వున్నప్పటికీ కులకట్టును ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలకు భయపడి వారుకూడా దీనిని పాటిస్తున్నారు. బాధ్యతగల అధికారులు నుండి వారికి ఏ మాత్రం చేయూత లభించినా ధైర్యంగా ఆ దురాచారానికి స్వస్తి చెప్పే అవకాశం కూడా వుంది. ఈ నాటికి కూడా గొల్లహట్టిలోని దేవాలయాల్లో కాదుకదా, గొల్లహట్టి సరిహద్దుల్లోకి కూడా దళితులకు ప్రవేశం లేదు. అంటరానితనం అంత బహిరంగంగా అమలులోవున్నా ఈ విషయంగా ఎవరూ పెదవి విప్పడం లేదు. గొల్లకులస్తులు పాటిస్తున్న దురాచారాన్ని నిర్మూలించి మహిళలకు రక్షణ కల్పించడానికి ఒక్కసారిగా కాకపోయినా దశలవారిగానైనా వారిలో మార్పుతెచ్చే కార్యక్రమాన్ని చేపట్టాల్సివుంది.

- గుత్తాహరిసర్వోత్తమనాయుడు
(అనంతపురం నుంచి)



# వైతాళికుడు అంబేద్కర్

సాంఘిక విప్లవ సూర్యుడి శిఖరాయమాన వ్యక్తిత్వంపై నిబద్ధతగల సోషలిస్టు మేధావి నిష్పాక్షిక విశ్లేషణ

17

కులనిర్మూలన కాంక్షించే ప్రతి ఒక్కరూ చదివితీరాల్సిన రచన!

ధారావాహిక ♦ రచన : కీ.శే. మధులిమాయె ♦ అనువాదం : కీ.శే.సురమౌళి

(గత సంచిక తరువాయి)

డాక్టర్ అంబేద్కర్ :

మేము శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నామని, మేము మా కార్యక్రమాలను మానుకొనకపోయినట్లయితే జైలులో ఉండాలని మేజిస్ట్రేటు ఉత్తరువు చేస్తారనుకుందాం. మేం, ఏ అధికార పరిధి అయితే ఫెడరల్ న్యాయస్థానానికి ఉండాలని నేనిప్పుడు అంటున్నానో ఆ అధికారపరిధి క్రింద మేం ఫెడరల్ కోర్టుకు వెళ్ళిన్యాయాన్ని అర్థిస్తామను కొందాం. మేజిస్ట్రేటు ఉత్తరువును ఫెడరల్ కోర్టు కొట్టివేస్తుందనుకోండి అప్పుడు మేం మళ్ళి మా చోటికి వచ్చి ఫెడరల్ కోర్టు ఉత్తరువును అమలు చేయించ వలసిందిగా స్థానికాధికారులు మాకు సాధ్యం కాదు అన్నారనుకోండి. ఇటువంటి పరిస్థితులలో తమ చట్టాలను సమర్థవంతంగా అమలు జరిపించడానికే కేంద్ర ప్రభుత్వానికి ఏదో అధికార యంత్రాంగం ఉండాలని నేను కోరుతున్నాను.

జిన్నా :

మీరు అంటున్న మాటలన్నీ ముఖ్యమైనవని నాకనిపిస్తున్నది. ఏదన్నా ఆదేశాన్ని అమలు చేయించడానికి, మొదట పోలీసు శక్తిదానికుండాలి. ఆ తర్వాత, అంతిమ శక్తిగా సైనికశక్తి వుండాలి. అవసరమైనప్పుడు సైనిక శక్తిని ఉపయోగించుకునే అధికారం లేకపోయినట్లయితే, ఫెడరల్ ప్రభుత్వ సభ్యుడెవరైనా తన ఆదేశాన్ని ఎలా అమలు చేయించగలుగుతాడు?

డాక్టర్ అంబేద్కర్ :

కేంద్రం ఈ పనిని కూడా చేయవలసి ఉంటుంది. ఈ ప్రయోజనాన్ని సాధించడానికి అవసరమైన ఈ అధికారాన్ని నేను కేంద్రానికి ఇవ్వదలచుకున్నాను. ఆ పరిస్థితి కూడా రావచ్చు. నేను కాదనడం లేదు. ప్రజలకు మనం భద్రత కల్పించాలనుకునేట్టయితే, ప్రాథమిక హక్కులను గురించి అవి ఎలాంటివైనా సరే, ఫెడరల్ న్యాయస్థానం ఇచ్చే తీర్పులను అమలు జరిపించే అధికారాలు ఫెడరల్ ప్రభుత్వానికి ఉండి తీరాలని నేను నొక్కి చెపుతున్నాను.

జిన్నా :

కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు కలిగించడంతో సరిపోదు, ఆ అధికారాలను అమలు చెయ్యడానికి కావలసిన యంత్రాంగం, సాధన సంపత్తులు కూడా ఫెడరల్ ప్రభుత్వానికుండాలి.

డాక్టర్ అంబేద్కర్ :

ఈ పథకం క్రింద కేంద్రానికి యంత్రాంగమూ, సాధన సంపత్తీ ఉంటాయి.

జిన్నా :

కేంద్ర ప్రభుత్వానికి శక్తిని ఇవ్వడంతో బాటు ఆ శక్తిని వినియోగించే యంత్రాంగాన్ని కూడా సమకూర్చాలి.

డాక్టర్ అంబేద్కర్ : సైన్యం

జిన్నా :

సరిగ్గా అదే.

రాజ్యాంగాన్ని మనం జాగ్రత్తగా పరిశీలించి నట్లయితే, రాజ్యాంగపు కొన్ని నిబంధనల్లో డాక్టర్ అంబేద్కర్‌కు కలిగిన భయసందేహాలకు ఆస్కారం ఉన్నట్లు అనిపిస్తుంది. ఉదాహరణకు ఏ పౌరుడైనా సరే నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లి తన బాధను గురించి ఫిర్యాదు చేసుకోవడానికి మన రాజ్యాంగంలో ఏర్పాటు ఉన్నది.

1. ఈ పరిచ్ఛేదం ద్వారా ఇచ్చిన అధికారాలను అమలు జరిపించుకోవడానికి ఉచిత ప్రక్రియ ద్వారా సుప్రీంకోర్టుకు వెళ్లే హక్కును ఇవ్వడమైనది.

2. ఈ పరిచ్ఛేదం ద్వారా ఇచ్చిన అధికారాలను అమలు జరిపించుకోవడానికి సుప్రీం కోర్టువారు, హెబియస్ కార్పస్, మండమస్, ప్రొహిబిషన్, కోవారంటో, సర్షోరారీ, వంటి రిట్‌లను (ఆదేశాలను) జారీ చేసే అధికారాన్ని కలిగి వుంటారు. రాజ్యాంగపు 32వ అనుచ్ఛేదం గురించి రాజ్యాంగ రచనా సభలో మాట్లాడుతూ అంబేద్కర్, సభ్యులు ఈ అనుచ్ఛేదపు ప్రాముఖ్యతను గ్రహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. "ఏ అనుచ్ఛేదం లేక పోయినట్లయితే రాజ్యాంగం ఎందుకూ కొరగానిదైపోతుందో, అటువంటి ప్రధానమైన అనుచ్ఛేదం మన రాజ్యాంగంలో ఏది? అని ఎవ్వరైనా ప్రశ్నిస్తే నేను చటుక్కున ఈ అనుచ్ఛేదాన్ని ఎత్తి చూపించగలను. ఇది మన రాజ్యాంగానికి హృదయం లాంటిది, ఆత్మ వంటిది".

ఈ అనుచ్ఛేదంలో ఏవో కొత్త ఆదేశాలున్నందున దీని ప్రాధాన్యం పెరిగిందని కాదు. ఇటువంటి ఆదేశాలు అంతకు ముందు నుంచే ఉన్నాయి. అయితే వాటి ఆధారం చట్టసభలుగా ఉండేది. సోవియట్ రాజ్యాంగంలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక అధికారాలకు సంబంధించిన నిబంధనలను ప్రశంసిస్తూ కొందరు సభ్యులు మాట్లాడినప్పుడు డాక్టర్ అంబేద్కర్, "అధికారాలకు వాస్తవికత్వాన్ని ప్రసాదించేవి వాటి అమలుకోసం ఉండే ఏర్పాట్లే. ఏర్పాట్లు లేకపోతే అధికారాలు కూడా లేనట్లే. పౌరుని భద్రత కోసం 32వ అనుచ్ఛేదంలో అత్యంత మహోత్తమమైన ఏర్పాట్లున్నాయని డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయం.

సుప్రీంకోర్టు తీర్పులు అమలు జరగకపోవచ్చునన్న సందేహాన్ని తొలగించడానికి, సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఇచ్చిన ఆదేశాలు దేశంలోని మిగతా న్యాయస్థానాలన్నింటికి శిరోధార్యం అని కూడా స్పష్టం చేశారు.

తాము విచారించే అధికారం ఉన్నటువంటి వ్యవహారాల్లో సంపూర్ణ న్యాయం సాధించడానికి అవసరమైనటువంటి ఆదేశాలను, ఉత్తరువులనూ జారీ చేయడానికి రాజ్యాంగం 142 (1)వ అనుచ్ఛేదం క్రింద సుప్రీంకోర్టుకు అధికారం ఇచ్చారు. ఇలా జారీ అయిన ఆదేశాలకూ, ఉత్తరువులకూ, పార్లమెంటు లేదా విధానసభలు ఆమోదించిన చట్టాలకున్నంత విలువ ఉండి, యావత్ భారతదేశంలో అవి అమలు అయ్యేట్లు కూడా ఏర్పాట్లు చేశారు.

## పంచాయితి రాజ్ పట్ల వ్యతిరేకత

భారతదేశపు గ్రామాల్లోనూ, బస్తీలలోనూ సాంఘిక స్వరూపం ఎలా వున్నదో అంబేద్కర్‌కు తెలుసు. ఏవో కొన్ని సవర్ణ కులాలవారో, ఇతరులో బలంగా వుంటారు. స్థానిక కులాలలో కూడా కొన్ని ప్రబలమైన శక్తిగా ఉండవచ్చు. పంచాయితీలలోనూ, స్థానిక సంస్థలలోనూ



హర్యానాలో జాట్‌కులస్థులు బలమైన వారు, గుజరాత్ గ్రామీణ ప్రాంతాలలో పటీదార్లు బలమైన కులాలవారు. మహారాష్ట్రలో మరాఠీలు బలమైన కులాలు. కర్నాటకలోని విశాల ప్రాంతాలలో లింగాయత్‌లు శక్తివంతమైన వారు. ఆంధ్రదేశంలో తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల మీద రెడ్ల అధిపత్యం వున్నది. ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మాత్రమే. ఈ వివాదాలకు అతీతంగా ఉండి, దళితులకు న్యాయం చేకూర్చే అవకాశం వుండగలదని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

వారే ప్రబల ప్రభావం కలిగి వుంటారు. వీటిలో కొన్ని కులాల వారు, రాష్ట్ర ప్రభుత్వాలపైన కూడా ప్రభావం వేయగలిగినంత బలం కలిగి వుంటారు. షెడ్యూలు కులాలపై అత్యాచారాలు జరిపే వారూ, జరిపించేవారూ ఈ బలమైన కులాలవారే అయినప్పుడు, దిగువన స్థానిక స్థాయిలో తమకు న్యాయం లభించగలదని షెడ్యూల్డు కులాలవారు ఎలా నమ్మగలరు? హర్యానాలో జాట్‌కులస్థులు బలమైన వారు, గుజరాత్ గ్రామీణప్రాంతాలలో పటీదార్లు బలమైన కులాలవారు. మహారాష్ట్రలో మరాఠీలు బలమైన కులాలు. కర్నాటకలోని విశాల ప్రాంతాలలో లింగాయత్‌లు శక్తివంతమైన వారు. ఆంధ్రదేశంలోని తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల మీద రెడ్ల అధిపత్యం వున్నది. ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మాత్రమే. ఈ వివాదాలకు అతీతంగా ఉండి, దళితులకు న్యాయం చేకూర్చే అవకాశం వుండగలదని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. ఈ దేశంలో కేంద్రీకృత ధోరణులు బలపడటానికి, ప్రధానకారణాలలో, దళితులకు రక్షణ ఉండదేమోనన్న భయం ప్రధానమైనది.

అమెరికాలోని నల్ల వాళ్లు కూడా జాతి వివక్షతను, అన్యాయాన్ని వ్యతిరేకించడానికి వాషింగ్టన్‌కు - సుప్రీంకోర్టుకు, కాంగ్రెసుకు, వైట్ హౌసులో రాష్ట్రపతికి మొరపెట్టుకునే వారు. థియోడోర్ వైట్ ముందుచూపుతో ఇలా వ్యాఖ్యానించారు.

దక్షిణాదిలో నల్లవారి రిజిస్ట్రేషనుకు, ఓటింగు హక్కులకు హామీగల అవకాశం కల్పించేట్లు ఫెడరల్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఒక బిల్లును వారు (నల్లవారు) ఇటీవలనే కాంగ్రెసులో ప్రతిపాదించారు. ఆ బిల్లు పాసు కావడానికి దశాబ్దం పట్టింది. అయితే అధికారం ఎక్కడ కేంద్రీకృతం అయివున్నదో వారికి తెలుసు. వాషింగ్టన్‌లో అధికారం అంతా కేంద్రీకృతమై వున్నది. వాషింగ్టన్ అధికారాన్ని మరింత, మరింత మరింతగా వృద్ధిచెయ్యాలన్నది వారి అభిమతం. వాషింగ్టన్‌కు మరింత అధికారం కావాలని కోరే అన్ని రకాల శక్తుల్లోనూ నల్లవారి పోరాట శక్తి కన్నా బలమైనది. నిరంతరమైనది. సుదీర్ఘకాలం సాగినదీ మరొకటి లేదు.

రాజకీయ వికేంద్రీకరణ జరగాలంటే సాంఘిక సమానత్వం ఉండితీరాలి. మానవ సంబంధాలు న్యాయమైన హృదయ పూర్వకమైన విలువల ఆధారం మీద ఏర్పడి వుండాలి. న్యాయ

## బలమైన కేంద్రం-2

బద్ధత పట్ల అవగాహన కాని సమాజంలో కులనీతి, వర్గనీతికి భిన్నమైన మానవనీతి లేని సమాజంలో, స్థానికసంస్థలకు, చిన్న చిన్న ప్రాంతాలకు అధికారాలను హస్తగతం చేయడం లేదా వికేంద్రీకరించడం అంటే బలహీనుల పట్ల, నిస్సహాయులపట్ల, అన్యాయాలనూ అత్యాచారాలనూ ప్రోత్సహించినట్లే.

మనదేశంలో గాంధీజీ, ఇంకా అనేకమంది ప్రాతినిధ్యం వహించే ఆలోచనా సరళి మరొకటి వుండేది. పురాతనమైన గ్రామ పంచాయితీలను కేంద్రంగా చేసుకుని స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రచించాలన్నది ఆ ఆలోచనా సరళి ప్రధానాంశం. వారు వెస్టిమినిస్టర్ పద్ధతి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అంగీకరించేవారు కాదు. భారతదేశానికి అది నరిపోదని వారి అభిప్రాయం. రాజ్యాంగ భవనానికి గ్రామ పంచాయితీని ప్రాథమిక పునాదిగా చేసి, దానిపై పరోక్ష ఎన్నికల ద్వారా మొత్తం పరిపాలనా విభాగ అంతస్థులను రూపొందించే ఒక పథకాన్ని వారు ప్రతిపాదించారు. అయితే కాంగ్రెసు ఉద్యమాన్ని నడిపించిన మేధావులకు మాత్రం పురాతన పంచాయిత్ వ్యవస్థ పట్ల ఆసక్తిగాని, అనురాగంగానీ వుండేవి కావు. ఆంగ్లేయ రాజకీయ సిద్ధాంతాలతో వారి మెదళ్లు క్రిక్కిరిసిపోయి వుండేవి. ఆధునిక రాజ్యాంగ ప్రగతి యావత్తూ బాధ్యతాయుతమైన, ప్రాతినిధ్య ప్రధానమైన ప్రభుత్వ వ్యవస్థలకు అనుకూలంగానే సాగింది.

తాను ఊహిస్తున్న స్వరాజ్‌ను సాధించడానికి, క్యాబినెట్ మిషన్ పథకం క్రింద ఏర్పాటైన రాజ్యాంగ రచనా సభను వాడుకోవచ్చా? అని గాంధీజీని 1946 జూన్ 21వ తేదీన అడిగారు. రాజ్యాంగాన్ని రూపొందించే సభకు సర్వ అవకాశాలూ ఉంటాయని, అయితే తనకు ఆశ పెద్దగా లేదని జవాబు చెప్పారు. ఇతర పార్టీలను కూడా ఒప్పించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అంతేగాక -

స్వయంగా కాంగ్రెసువారే స్వతంత్రం గురించిన మౌలికాంశాల విషయంలో సైతం ఏకాభిప్రాయంతో లేరు. ఎంతమంది అహింసపట్ల చరఖా పట్ల అంకితభావం కలిగి వున్నారో, వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని, గ్రామాన్ని పునాదిగా చేయాలన్న సిద్ధాంతాన్ని ఎంతమంది విశ్వసిస్తున్నారో నాకే తెలియదు. అందుకు భిన్నంగా భారతదేశం ప్రథమ శ్రేణి సైనిక శక్తిగా ఎదగాలని చాలామంది కోరుతున్నారని నాకు తెలుసు. భారతదేశానికి బలమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలని, యంత్రాంగమంతా దాని చుట్టూ నిర్మించాలని కోరేవారు చాలా మంది ఉన్నారు.

రామ మనోహర లోహియా వంటి వికేంద్రీకరణ వాది కూడా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాదనలేదు. రెండంతస్థుల రాజ్యాంగ వ్యవస్థకు బదులు నాలుగు అంతస్థుల వ్యవస్థ కావాలని మాత్రమే ఆయన సూచించారు. నాలుగు స్తంభాల రాజ్యం పథకం క్రింద, జిల్లా పంచాయితీలకు, మునిసిపాలిటీలకు, గ్రామ పంచాయితీలకు కూడా రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలని ఆయన కోరారు. సాంఘిక అసమానతలను రూపు మాపడానికి ఆయన సూచించిన మార్గం హరిజనులు, ఆదివాసులు, స్త్రీలతో సహా వెనుకబడిన కులాలవారందరికీ ప్రాతినిధ్య సంస్థలలో ప్రత్యేక స్థానాలు, అత్యధిక స్థానాలు కల్పించాలని. స్థానిక సంస్థల పట్ల అంబేద్కర్‌కు విశ్వాసం ఉండేది కాదు. రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుని హోదాలో మాట్లాడుతూ, షెడ్యూల్డు కులాలవారికి చెందిన ప్రాథమిక హక్కులను అమలు జరిపించే బాధ్యతను హోం మంత్రి స్వయంగా చేపట్టాలని కోరారు. ఈ పని రాష్ట్ర ప్రభుత్వాలు చేయజాలవు. చేయాలన్న సంకల్ప బలం లేని పోలీసులూ చెయ్యరు. సాధనాలు లేని, నిస్సహాయులుగా ఉన్న షెడ్యూల్డు కులాలవారూ చెయ్యరు. రాజకీయ దురంధరునివలె, హోంమంత్రి ఈ బాధ్యతను తన పైనే వేసుకోవాలని కోరుతున్నాను. పరిపాలనా యంత్రాంగంగానీ, మంత్రాలయంగానీ, అందులో భాగంగా ఉన్న ఏదైనా ప్రత్యేక విభాగంగానీ, ఈ పని చెయ్యపోయి నట్లయితే, మన పరిపాలనా విధానాలేవీ ఫలితాలనివ్వవని అంబేద్కర్ ప్రతిపక్షస్థానంలో వుండి, చివరి రోజుల్లో హెచ్చరించారు.

భారత దేశంలోని జాతీయ వాదులు ఎంత విమర్శించినప్పటికీ, భారత ప్రభుత్వచట్టం, ఒక నమూనాను అందుబాటులో ఉంచింది. అంబేద్కర్ అధ్యక్షతన ఉన్న ముసాయిదా రచన సమితి, దాన్నే తీసుకొని మార్పులు చేర్పులూ, చేసి రాజ్యాంగ రచనా సభ ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా దాన్ని సర్దుబాటు చేసింది. పాశ్చాత్య ప్రజాస్వామ్య సిద్ధాంతాలను అంబేద్కర్ సంపూర్ణంగా విశ్వసించినవాడు. గ్రామపంచాయితీ అనే సంస్థ అవశ్యకతను ఆయన గుర్తించనేలేదు. తన ముసాయిదాకు దాన్నాయన పునాదిగా తీసుకోలేదు సరికదా, రాజ్యాంగసభలో ముసాయిదా రాజ్యాంగాన్ని ప్రతిపాదిస్తూ గ్రామపంచాయితీ సిద్ధాంతాన్నంతటిని, బహిరంగంగా దుయ్యబట్టారు. గ్రామ పంచాయితీల పట్ల భారతీయ మేధావుల ఆసక్తి అంతా విషాదంలో నుంచి ఉత్పన్నమైనదని అంబేద్కర్ అభిప్రాయం. 19వ శతాబ్దపు ప్రథమార్థంలో ఇంగ్లీషు సివిలియన్ అధికారి మెట్‌కాఫ్ ప్రభావం, బహుశా భారతీయ మేధావుల ఆసక్తికి కారణమై ఉంటుంది. పంచాయితీ రాజ్ వ్యవస్థలో గర్వపడదగినదంటూ ఏమీలేదని ఆయన అభిప్రాయం.

"అనేకమైన ఆటుపోటులకు తట్టుకొని అవి నిలిచాయనడం నిజమే కావచ్చు. అయితే నిలదొక్కుకోగలగడం దానికదే గుణం కాబోదు. ఏ స్థితిలో అవి నిలదొక్కుకోగలిగాయన్నది ప్రశ్న. చాలా దిగువస్థాయిలో, స్వార్థస్థాయిలో నిలదొక్కుకున్నాయనేది యదార్థం. ఈ గ్రామ రిపబ్లిక్కులు భారత దేశపు పతనానికి కారణమయ్యాయని నా నమ్మకం. ప్రాంతీయతత్వాన్ని, కులతత్వాన్ని, ఇతర సంకుచితత్వాలనూ ఖండించేవారు గ్రామ రాజ్యాన్ని ఎలా సమర్థిస్తున్నారో నాకు ఆశ్చర్యకరంగా వున్నది. స్థానికావేశపు మురికిగుంట, అజ్ఞానపు చీకటిగది, సంకుచితత్వం, కులభేదాలు తప్ప ఏమున్నది గ్రామాల్లో? రాజ్యాంగం ముసాయిదా గ్రామాన్ని కాదని, వ్యక్తిని మూలంగా స్వీకరించినందుకు నేను సంతోషిస్తున్నాను."

గ్రామ పంచాయితీ వ్యవస్థను అంబేద్కర్ వ్యతిరేకించడానికి కారణం, అవి కులవ్యవస్థకు, అణచివేతకూ దోపిడీకీ నిలయాలని ఆయన భావించినందువల్లనే, కులం, మతం, లింగం వంటి వానితో దేనితోనూ నిమిత్తం లేకుండా, అందరు మనుషులూ సమాన హోదా, సమాన విలువా కలిగివుండే నూతన సమాజాన్ని నిర్మించడానికి పురాతన సామాజిక వ్యవస్థను సమూలంగా నాశనం చెయ్యాలని ఆయన ఆకాంక్ష. అందుకని ఆయన పంచాయితీలను 9వ షెడ్యూలుకు తోసిపారేసి, రాష్ట్ర విధాన సభల దయాదాక్షిణ్యాలకు వాటిని వదిలేశారు.

(ఇంకావుంది)



మీతోపాటు మీ ప్రియ నేస్తాల పేరిట విజయవిహారం చందా చెల్లించండి, మైత్రీ కానుకగా విజయవిహారాన్ని అందించండి!

ప్రపంచంలో ఆరు రకాలైన వ్యక్తులు ఉంటారు.

1. అవకాశాలు తమజీవితంలో ఎప్పుడూ రాలేదని నిరాశ చెందేవారు.
2. అవకాశాలని కాలదన్నుకునేవారు.
3. అవకాశాలను వక్రమార్గంలోకి మళ్ళించి, బాధలు పడేవారు.
4. అవకాశం కోసం ఎదురుచూసేవారు.
5. అవకాశాలు వచ్చిన వెంటనే ఉపయోగించుకునేవారు.
6. అవకాశాలను సృష్టించుకునేవారు.

వీరిలో మొదటి ముగ్గుర్ని వదిలేద్దాం. మిగతా ముగ్గురి కోసమే... ఈ ధారావాహికం. ఒక స్థిరమైన నిర్ణయం తీసుకుంటే సగం విజయం సాధించినట్టే. ఎంచుకున్న లక్ష్యం ఏదైనా సరే! ఆరునూరైనా దాన్ని సాధించి తీరాలనే పట్టుదలతో ముందుకు దూకితే అడ్డంకులన్నీ వాటికవే దూరమౌతాయి. విజయం వరించితీరుతుంది. కావలసింది ఆత్మ విశ్వాసమే. చేసేపని చిన్నదా, పెద్దదా అనవసరం. ఆ పని మీద గౌరవం వుండాలి. చేతలో నిజాయితీ, అంకిత భావం వుండాలి. ఆత్మన్యూనతా భావం ఏమూల వున్నా తుడిచేయాలి. లేకుంటే అది మన విజయేచ్ఛను తొలిచేస్తుంది.

"అవకాశాలనేవి తేరగారావు. మనం సృష్టించుకోవాలి. ముందు బద్ధకాన్ని వదలాలి. ఫలానా పని నా స్థాయికి తగింది కాదనో, నేను చేయలేననో - అన్న నెగిటీవ్ ఫీలింగ్‌ను తుడిచేస్తే ప్రపంచంలోని ప్రతిమూలా మనల్ని ఆహ్వానించినట్లే కనిపిస్తుంది. ఎదుటివారికి మనం చేసే పనిని ఒక ముఖ్యమైన అవసరంగా మార్చాలి. అదే మనకో ప్రపంచాన్ని సృష్టిస్తుంది" అని అంటారు ఓ మామూలు ఉద్యోగిగా మొదలుపెట్టి ఇవాళ విప్రోలాంటి గ్లోబల్‌జెయంట్‌ని నిర్మించిన అజీజ్ ప్రేమ్‌జీ.

అందుకని ముందుకుదూకండి. ఎదుటివారితో పోల్చుకుని మిమ్మల్ని మీరుకించపరచుకోవడం మానండి. నాకు ఫలానా ఉద్యోగం రాలేదే, ఫలానా లగ్జరీలేదే అన్న దుగ్ధని తుడిచిపారేయండి.

మీకుమీరు అవకాశాలు సృష్టించుకోండి. ఆకాశమే హద్దు.....

ఒక్కసారి నిదానంగా ఆలోచిస్తే మనం ఎన్నిరకాల సేవలు అందించగలమో మీకే తెలుస్తుంది. ఒక్కోమెట్టే అధిగమిస్తూ ఎలా పైకి చేరుకోగలమో మీకే అనుభవంలోకి వస్తుంది.

పెట్టుబడి పెద్దగా అవసరం లేని ఉపాధి మార్గాలు లెక్కలేనన్ని కనిపిస్తాయి.

పని రుచికి ఒక్కసారి అలవాటు పడితే లైఫ్ ఎంత పాజిటీవ్‌గా అనిపిస్తుందో మీకే తెలుస్తుంది.

జీవితాన్ని నెల జీతపు చట్రంలో బంధించుకోవడం కంటే - మీకుమీరే బాస్‌గా వుండే ఏ చిన్న ఉపాధి మార్గాన్నో ఎంచుకోండి.

మొహమాటాన్నీ, న్యూనతాభావన్నీ వదిలేసి కార్యరంగంలోకి దూకండి.

చేయాలనుకుంటే నూటొక్కమార్గాలు....

ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనను మీలో రగిలిస్తుందన్న అభిప్రాయంతోనే కొన్ని ఉపాధి మార్గాలను ఇక్కడ ఇస్తున్నాం.

ఒక్క విషయం గుర్తుంచుకోండి....

విన్నర్ నెవర్ క్విట్స్..... క్విట్టర్ నెవర్ విన్స్........

బెస్టాఫ్‌లక్.......

## నిరుద్యోగులకోసం 'విజయవిహారం' ప్రత్యేకంగా సమర్పిస్తున్న వినూత్న ధారావాహిక

# నూటొక్క ఉపాధి అవకాశాలు



### 1 ఫ్రెష్ వెజిటబుల్స్ - డోర్ డెలివరీ

**పెట్టుబడి** : సుమారు రు.500
**సరుకు** : తాజా కూరగాయలు
**సమయం** : ఉదయం 2 గం॥, సాయంత్రం ఒక గంట
**వ్యాపార స్థలం** : అపార్ట్‌మెంట్లు, కాలనీలు
**ఆదాయం** : రోజుకి కనీసం రు.100

కూరగాయల వ్యాపారం అనగానే ప్ఛ్..... అని పెదవి విరవకండి. కొద్దిసేపు దీని గురించి నిదానంగా ఆలోచించండి. అంతే... మీ మనసులో ఒక అద్భుతమైన పథకం సిద్ధమవుతుంది.

నగరాల్లోనే కాదు పట్టణాల్లోనూ ఇవాళ అడుగడుక్కీ ఎన్నో అపార్ట్‌మెంట్లు వెలుస్తున్నాయి. శివార్లలో అనేక కాలనీలు పుట్టుకొస్తున్నాయి. రోజు మార్కెట్‌కు వచ్చి కూరగాయలు తీసుకువెళ్ళాలంటే అపార్ట్‌మెంట్, కాలనీ వాసులకు చాలా ఇబ్బందే. ఈ ఇబ్బందిని దూరం చేయడమే ఈ వ్యాపారంలోని మర్మం. ముందుగా అపార్టుమెంట్లు/ కాలనీల్లోని ఇళ్ళకు వెళ్ళండి. తాజా కూరగాయల్ని రోజూ పొద్దున్నే ఇంటి ముంగటికి చేరుస్తామని చెప్పి వారి సహకారాన్ని కోరండి. తప్పకుండా ఒప్పుకుంటారు.



అపార్ట్‌మెంట్‌లోని ప్రతి ఫ్లాట్‌కి వెళ్ళి మరుసటి రోజు ఉదయం కావాల్సిన కాయగూరలు ఏవేవి, ఎంతెంత కావాలో వివరాలు అడిగి రాసుకోండి. మొత్తం ఆర్డర్లు చేతికి అందిన తరువాత ఏ రకం ఆకుకూరలు, కూరగాయలు, ఎన్ని కేజీలు కావాలో ఒక లిస్ట్ తయారు చేసుకోండి. కూరగాయలు చౌకగా లభించే ఏ మార్కెట్‌కో వెళ్ళి వాటిని కొనుగోలు చేయండి. వాటిని శుభ్రం చేసి, ఆర్డర్ల వారీగా ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయండి. వాటిని 6 గంటల లోపు డోర్ డెలివరీ చేయండి. మీరు మార్కెట్లో కొనుగోలు చేసిన దానికి కేజీకి రూపాయి చొప్పున లాభం వేసుకుని అమ్మకాలుచేయండి. ఇల్లు కదలాల్సిన అవసరం లేనందున ఆమాత్రం అదనంగా ఇవ్వడానికి వినియోగ దారులు ఇబ్బంది పడరు. మరుసటి రోజు కావల్సిన కూరగాయల కోసం సాయంత్రం వేళ ఆర్డర్ తీసుకోవడానికి వెళతారు కదా అప్పుడు ఆ రోజు బిల్లు వసూలు చేసుకోండి.

ఈ చిన్న బిజినెస్‌లో ఏడాది పొడవునా ఏ ఒక్కరోజు 'ఖాళీ' ఉండదు. అంటే మీకు రోజూ ఆదాయం ఉన్నట్టే! ఇలా కూరగాయలతో ప్రారంభమయిన డోర్ డెలీవరీని ఇతర వస్తువులకు కూడా మీ ఓపికను బట్టి విస్తరించండి. రోజూ పొద్దున రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు కేటాయిస్తే చాలు. మిగతా సమయంలో మీ ఇతర పనులను కూడా చూసుకోవచ్చు. అయితే మీరు ఏ రోజైనా వెళ్ళలేని పరిస్థితి ఉంటే ముందు రోజే ఆ విషయం చెప్పాలి. ఇది చాలా ముఖ్యం.

### 2 హోమ్ నీడ్స్

**పెట్టుబడి** : కనీసం రూ. 1,000
**మెటీరియల్**: అలారంక్లాక్స్, కుకరీలాంటి గృహోపకరణాలు.
**సమయం** : మీరు కేటాయించగలిగినంత.
**వ్యాపారం ఎక్కడ** : అపార్టుమెంట్లు, కాలనీలు, ఆఫీసులు ఏదైనా చిన్నపట్టణం, కార్యాలయాలు.
**ఆదాయం** : మీ అమ్మకం సామర్ధ్యాన్ని బట్టి ఎంత లేదన్నా రోజుకు రెండు మూడు వందల వరకు.

హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ల నుంచి వివిధ రకాల గృహోపకరణాలను నేరుగా కొనుగోలు చేయండి. ఉదాహరణకు: అలారం క్లాక్స్, వాల్‌క్లాక్స్, వివిధ రకాల ఆటవస్తువులు, ఎలక్ట్రానిక్ గూడ్స్ లాంటి... ఒక్కో ఉపకరణం ధర 50-100రూపాయలలోపు వుండేట్టు చూసుకుంటే అమ్మకాలు సులువు.

డిస్ట్రిబ్యూటర్ నుంచి వినియోగదారుడికి చేరేసరికి ఒక వస్తువు ధర కనీసం రెండు రెట్లు పెరుగుతుంది. డిస్ట్రిబ్యూటర్, డీలర్, రిటెయిలర్ లాభం చేరడంతో ధర ఇలా పెరుగుతుంది. డిస్ట్రిబ్యూటర్ నుంచి నేరుగా కొనుగోలు చేస్తాం కాబట్టి మన లాభాన్ని కలుపుకున్నా వస్తువు ధర మార్కెట్ రేట్ కంటే తక్కువగానే వుంటుంది. ఉదాహరణకు ఓ అలారం క్లాక్ డిస్ట్రిబ్యూటర్‌నించి నేరుగా కొంటే 20-30 రూపాయలవుతుంది. దానికి కనీసం 10-20 రూపాయలు లాభం వేసుకొని అమ్మినా షాపుల్లో అమ్మే ధరకంటే చాలా తక్కువగానే వుంటుంది. అంతేగాకుండా మనం వినియోగదారుడి దగ్గరకు వెళ్ళేటప్పుడు వాళ్ళింట్లో జరిగే



శుభదినాల గురించి, వారి స్నేహితుల ఇళ్ళల్లో శుభదినాల గురించి తెలుసుకొని గిఫ్ట్ ప్యాక్ రూపంలో కూడా అందిస్తామని వివరించగలిగితే వ్యాపార విస్తరణకు అవకాశం కలుగుతుంది. గలగలా మాట్లాడడమే ఈ వ్యాపార విజయానికి నిజమైన పెట్టుబడి.

### 3 టైలరింగ్

**పెట్టుబడి** : 2000-5000 రూపాయలు
**మెటీరియల్** : కుట్టుమిషన్, టైలరింగ్ సామాగ్రి
**సమయం** : మీరు కేటాయించగలిగినంత
**ఆదాయం** : రోజుకి కనీసం 100-200ల వరకు

వస్త్రధారణ అనేది అందరికీ ఓ నిత్యావసరం కాబట్టి టైలరింగ్ వృత్తిలో పని ఉండదన్న ప్రసక్తే లేదు. ఏడాది పొడుగునా ఒక్క రోజు కూడా ఖాళీ ఉండని వృత్తుల్లో ఇదొకటి. మొదట ఓ అనుభవజ్ఞుడైన టైలర్ దగ్గర శిక్షణ పొందడం అవసరం. ఇది అంత పెద్ద సమస్య కాదు. కనీసం మూడు నాలుగు నెలలు కాస్త కష్టపడితే చాలు. ఈ వృత్తిలో స్థిరపడడానికి పెద్దగా పెట్టుబడి కూడా అవసరం ఉండదు. అనుభవం సాధించే కొద్దీ మీతోపాటు మరో నలుగురికి ఉపాధి కల్పించవచ్చు. మొదట్లో వంశపారంపర్య వృత్తిగా మాత్రమే ఉన్న టైలరింగ్‌లోకి ఇప్పుడు చాలా మంది చేరుతున్నారు.

మార్కెట్లో ప్రధానంగా సీజన్‌ల వారీగా వ్యాపారంలో కూడా మార్పులు చేసేవారికి ఆదాయం ఉంటుంది. ఉదాహరణకు స్కూళ్ళ ప్రారంభంలో స్కూల్ యూని ఫాంలు, వేసవి కాలంలో కాటన్ షర్టులను కుట్టి రెడీమేడ్ షాపులకు సప్లై చేయవచ్చును.



స్కూల్ యాజమాన్యాలను నేరుగా కలిసి, ఆయా స్కూల్ యూనిఫాంల ఆర్డర్‌లు పెద్ద ఎత్తున పొందవచ్చును. కాలేజీ విద్యార్థినులు ధరించే పంజాబీ, చుడీదార్‌లపై కొత్త రకాలైన డిజైన్లు కుట్టడం వల్ల కూడా మార్కెట్లో పట్టు సాధించవచ్చును.

**ఆర్థిక సహాయం** : జవహర్ రోజ్‌గార్ యోజన లాంటి పథకాలు ఎన్నో ఉన్నాయి. అలాగే ఎస్.సి. కార్పోరేషన్, ఉషా కంపెనీ, సింగర్ కంపెనీలు నెలవారీగా కొంత మొత్తంలో చెల్లించే ప్రాతిపదికన మిషన్లు లోను మీద ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. స్థానిక డ్వాక్రా, మహిళా సంస్థల సహకారంతో మహిళలు కుట్టు మిషన్లకు లోన్లు తీసుకోవచ్చును.

### 4 బైండింగ్ వర్క్స్

**పెట్టుబడి** : రూ. 100 నుంచి రూ. 1,000 వరకు.
**కావల్సినవి** : బాట్కిన్ (పేజీలకు రంధ్రాలు చేసేది), బైండింగ్ బోర్డు (32 లేదా 34 షీట్స్) విలువ 400 రూ.లు, కాలికో క్లాత్ రోల్ విలువ 350 రు.లు

బైండింగ్ వర్క్స్‌కు పెట్టుబడి తక్కువే అయినప్పటికి కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టగలిగితే మంచి ఫలితాలు రాబట్టవచ్చు. ఒక చిన్న సైజు బుక్‌ను బైండింగ్‌కు మనకు అయ్యే ఖర్చు 6 రూపాయలైతే 20 రూపాయల వరకు చార్జి చేయవచ్చు. ఎ4, ఫుల్‌స్కేప్ బైండింగ్ చేయాలంటే 35 రూపాయలు, ఫుల్ డీమ్ సైజ్‌కి 50 రూపాయలు వసూలు చేయవచ్చు.

అయితే మనం కూర్చున్న చోటకు పని మొదట్లో రాదు. అందుకే కొత్త పద్ధతుల ద్వారా మార్కెట్లోకి వెళ్ళాలి. స్కూల్ పిల్లల్లో చాలా మంది తమ బుక్స్‌ను బైండింగ్ చేయించుకుంటే ఎక్కువకాలం బుక్స్ మంచిగా ఉంటాయని వివరించ గలిగితే చాలు స్కూల్లో పిల్లలు చాలా వరకు బైండింగ్ అంటే ఆసక్తి చూపుతారు. బైండింగ్ పైన ఉపయోగించే పేపరు ఆకర్షణీయమైన బొమ్మలు ఉంటే బాగుంటుంది. అలాగే లైబ్రరీ, చిట్‌ఫండ్, కళాశాలలు, స్కూళ్ళు ఇలాంటి చోట్లకు వెళితే పనికి కొదవలేదు. అవకాశాలు దొరికే చోటుకి వెళ్ళి ప్రతిభ చూపితే చాలు.



**ఆదాయం**: నెలకు 4 వేల నుంచి 6 వేల వరకు ఉంటుంది. పెద్ద మొత్తంలో ఆర్డర్లు తీసుకున్నప్పుడు అదనపు ఆదాయం వస్తుంది.

### 5 వెల్డింగ్ వర్క్స్

**పెట్టుబడి** : రూ. 10,000 నుంచి రూ. 50,000 వరకు.
**అర్హత** : వెల్డింగ్ వర్క్స్‌లో కనీస పరిజ్ఞానం.
**కావల్సినవి** : వెల్డింగ్ మిషన్, డ్రిల్లింగ్ మిషన్, గ్రైండింగ్ మిషన్ పట్టీ, Z యాంగ్లర్, ఫ్యాబ్రికేషన్ మెటీరియల్, ఇతర 'రా' మెటీరియల్‌లకు తోడుగా వెల్డింగ్ వర్క్స్ పరికరాలు

శారీరక శ్రమ ఎక్కువే అయినా లాభదాయకమైన వృత్తి ఇది. మరో ఐదారుగురికి మనవే ఉపాధి కల్పించవచ్చు. వెల్డింగ్ వర్క్స్‌లో ప్రావీణ్యం సంపాదించడానికి కనీసం 5 నెలల నుంచి ఒక ఏడాది వరకు పడుతుంది. హెల్పర్‌గా శిక్షణ పొందే సమయంలో కూడా నెలకు కనీనం 15 వందల వరకు సంపాదించవచ్చును. ఇది అంచెలంచెలుగా ఆపరేటర్ స్థాయికి చేరుకునేసరికి నెలకు కనీసం 4,500 సంపాదించవచ్చు.

పరిజ్ఞానం వచ్చిన తరువాత స్వంతంగా మీరు ప్రారంభించడానికి ముందు మీకు పనిలో సహాయకులుగా కనీసం నలుగురు చాకు లాంటి కుర్రాళ్ళను ఎంపిక చేసుకోవాలి. దానికి తోడు ఇతర సంబంధమైన పెద్ద ఆర్డర్లు చేతిలో ఉండటం అవసరం. ఈ ఆర్డర్లు కనీసం రెండు నుంచి 10 లక్షల వరకు ఉంటుంది. ఎంతో ఏకాగ్రతతో చేస్తే ఒక్కో ఆర్డర్‌ను నెల నుంచి రెండు నెలల్లో పూర్తి చేయవచ్చును. మీరు ఆర్డర్‌ను పూర్తి చేయలేకపోతే కె.జీ.లు లేదా స్క్వేర్‌ఫీట్‌ల చొప్పున మీకు కొంత లాభం చూసుకుని ఇతర షాపుల వారికి సబ్-ఆర్డర్ ఇచ్చి సకాలంలో పని పూర్తి చేయవచ్చును. కిటికీ గ్రిల్స్, ప్రధాన గేట్లకు ఒక ప్రత్యేక డిజైనింగ్ చేయడంలో మీకు మరికొన్ని ఆర్డర్లు వచ్చే అవకాశాలు ఎక్కువ.

**బ్యాంకు లోను**: అపార్ట్‌మెంట్లు, ఇతర ప్రముఖ కంపెనీలు మీకు వర్క్ ఆర్డర్ ఇస్తే దానిపైన, మీ విద్యార్హత గల సర్టిఫికెట్లు తీసుకొని, తగిన సెక్యూరిటీ చూపించగలిగితే బ్యాంకులు 10 నుంచి 15 రోజుల లోపు లోను ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాయి. (ఇంకావుంది)

- విజయవిహారం రిసెర్చి గ్రూప్

ప్రొఫెషనల్స్‌నీ, లెర్నర్స్‌నీ
సమానంగా ఆకర్షిస్తూ,
సంచలనం సృష్టిస్తున్న
తొలి తెలుగు
కంప్యూటర్‌ఎడ్యుకేషన్ సీరియల్ !!

# కంప్యూటర్ క్లాస్‌రూమ్
## (పద్దెనిమిదవ భాగం)





సి.యస్. సలీం బాషా

విండోస్'95 ద్వారా ఏదైనా అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ రన్ చెయ్యటానికి అవకాశం వుంది. విండోస్ పాత వెర్షన్‌ల కోసం రాసిన అప్లికేషన్‌లు, డాస్ ఆధారిత అప్లికేషన్‌లు కూడా విండోస్'95 మీద రన్ చెయ్యవచ్చు. అయితే పాతబడిన అప్లికేషన్‌లను తాజాగా ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకోవటం మంచిది.

Add/Remove utility :

ఏదైనా ప్రోగ్రాం ఇన్‌స్టాల్ చేసుకోవటానికి లేదా uninstall చేసుకోవటానికి ఉపయోగపడే utility ఇది. దీని ద్వారా విండోస్ '95 ప్రోగ్రాములు ఏవైనా install చేసుకోవచ్చు. ఉదాహరణకు మొదటిసారి విండోస్ 95 ఆపరేటింగ్ సిస్టమ్ install చేసినపుడు backup లాంటి utilityని install చేయకపోయి వుంటే Add/Remove ద్వారా దాన్ని ఎప్పుడు కావాలంటే అపుడు install చేసి ఉపయోగించుకోవచ్చు. Add/Remove ద్వారా మనకు అవసరం లేని ఏ ప్రోగ్రామునైనా సరే తొలగించుకోవచ్చు. దీనివల్ల డిస్క్ స్పేస్ కలిసి వస్తుంది. Add/Remove ప్రోగ్రామును ప్రారంభించటానికి Control Panelకు వెళ్ళి అక్కడ Add/Remove ఆబ్జెక్ట్‌ను డబుల్‌క్లిక్ చేయాలి. తర్వాత Window Setup tabను క్లిక్ చేస్తే ఇలాంటి డైలాగ్ బాక్స్ రావచ్చు.




ఇందులో మొత్తం dark గా వున్నవి మొత్తం ఇన్‌స్టాల్ కాలేదని అర్థం. మిగతావి అన్నీ మొత్తంగా ఇన్‌స్టాల్ చెయ్యబడ్డవని అర్థం. మనకు అవసరం అనిపిస్తే ఆ గ్రూపుకు సంబంధించిన details చూడవచ్చు. ఒకవేళ విండోస్ '95 మొదటిసారి CD-ROM నుంచి కాకుండా Floppy disk నుంచి ఇన్‌స్టాల్ చేసివుంటే ఇలా చెయ్యాలి.

* విండోస్ ఫ్లాపీ డిస్క్ 1 ను ఫ్లాపీ డ్రైవ్‌లో వుంచి - ఇదివరకటి డైలాగ్ బాక్స్‌లో Have Disk బటన్‌ను క్లిక్ చెయ్యాలి. అపుడు ఇలాంటి డైలాగ్ బాక్స్ వస్తుంది.




* Copy... from అని వున్న ఫీల్డ్‌లో A: కాని B: కాని type చెయ్యాలి.

* మనకు కావాల్సిన వాటిని Mark చేసిన తర్వాత Install బటన్ క్లిక్ చేయటం వల్ల అవి install అవుతాయి.

### అప్లికేషన్‌లు Install/Remove చేయటం

విండోస్ 95 ఆధారిత అప్లికేషన్‌లు, విండోస్ పాత వెర్షన్‌ల కోసం రాయబడిన అప్లికేషన్‌లు, డాస్ ఆధారిత అప్లికేషన్‌లు ఇలా ఏవైనా సరే install చేయటం కాని Remove (తొలగించటం) కాని చేయటానికి కంట్రోల్ ప్యానెల్‌లోని Add/Remove అనే యుటిలిటీ ప్రోగ్రాంను ఉపయోగించుకోవచ్చు. ఇలా చేయటం వల్ల విండోస్ 95కు Installation మీద కమాండ్ వుంటుంది. అది Registry (దీని గురించి తర్వాత...)లో ఎంటర్ చేయటం వంటివి చూసుకుంటుంది. అంతే కాకుండా పాత అప్లికేషన్‌లు, కొత్తవి తమ స్థానాలను కోల్పోకుండా చేస్తుంది.

### Installation Wizard

ఏదైనా అప్లికేషన్ ఇన్‌స్టాల్ చెయ్యటానికి కంట్రోల్ ప్యానెల్‌లో నుంచి Add/Remove ప్రోగ్రామును Start చేసి అందులో నుంచి (మొదటి డైలాగ్ బాక్స్) Install/Uninstall బటన్ క్లిక్ చేయాలి. తర్వాత CD-Rom లేదా ఫ్లాపీ ఏదైనా సరే దాని నుంచి మనకు కావాల్సిన ప్రోగ్రామ్ / అప్లికేషన్‌ను Install చేసుకోవచ్చు. Installation పూర్తయిన తర్వాత Programs లోకి వెళ్ళి ఫోల్డర్ వుందో లేదో చూసుకోవచ్చు. ఆ ఫోల్డర్‌ని క్లిక్ చేసి అందులో ఏమున్నాయో కూడా మనం చూసుకోవచ్చు.

అలాగే మనకు అవసరం లేని ప్రోగ్రాములు uninstall చేసుకోవటానికి కూడా ఇదే పద్ధతి పాటించాలి. అయితే ఇది కొన్ని విండోస్ అప్లికేషన్‌లకు మాత్రమే వర్తిస్తుంది. Add/Remove డైలాగ్ బాక్స్‌లో Install/Uninstall బటన్ క్లిక్ చేస్తే ఒక list వస్తుంది. అది అంతకు ముందు install చెయ్యబడిన ప్రోగ్రాముల list. Add/Remove ప్రోగ్రామ్ ద్వారా కాకుండా ఇతర పద్ధతుల్లో install చెయ్యబడిన ప్రోగ్రాములు అందులో వుండవు.

### Dos ప్రోగ్రాములు

డాస్ ఆధారిత ప్రోగ్రాములు విండోస్ 95లో రన్ చెయ్యటం వల్ల అనేక ఉపయోగాలున్నాయి. ఎందుకంటే డాస్ ఆధారిత ప్రోగ్రాములు మల్టీమీడియాను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా విండోస్ చేస్తుంది. మెమరీని కూడా సమర్థవంతంగా వాడుకునే అవకాశం వుంది. ఒకవేళ డాస్ ప్రోగ్రాములకు గ్రాఫిక్స్ అవసరమైతే విండోస్ ఆ అవకాశం కల్పిస్తుంది. బ్యాచ్‌ఫైల్స్‌ను మరింత వేగంగా సమర్థవంతంగా రన్ చెయ్యవచ్చు..

### Registry అంటే ఏమిటి?

విండోస్‌లో రిజిస్ట్రీ దాదాపు డాస్‌లో FAT లాంటిదే. విండోస్ తనకు అవసరమైన ప్రోగ్రాములు, యూజర్స్‌కు అవసరమైన అప్లికేషన్‌లు (విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్స్ కూడా!) ఒక చోట స్టోర్ చేసుకుంటుంది. దాన్నే Registry అంటారు. సాధారణంగా రిజిస్ట్రీ మనకు కనపడదు. అది వివిధ .Dat ఫైల్స్ రూపంలో వుంటుంది. ఉదాహరణకు సిస్టమ్‌కు సంబంధించిన సమాచారం SYSTEM.DATలో వుంటుంది. అలాగే USER.DATలో యూజర్‌కు అవసరమైన సమాచారం వుంటుంది. అయితే మనం ఆ ఫైల్స్‌ని తెరిచి ఏవైనా మార్పులు చేస్తే మాత్రం కొంచెం ప్రమాదకరంగా పరిణమించవచ్చు. నిపుణులు మాత్రం Registry Editor ద్వారా కావాల్సిన మార్పులు చేసుకుంటారు. రిజిస్ట్రీ ఒక డైరెక్టరీ లాంటిదే!

విండోస్ పనిచేయటానికి రిజిస్ట్రీలో ఎర్రర్స్ రాకుండా వుండాలి. నిజానికి రిజిస్ట్రీలో వున్న లోపాలు దానంతట అదే సరిచేసుకునే సామర్థ్యం విండోస్‌కు వుంది. దానికి విండోస్‌లో Registry Checker అనే యుటిలిటీ వుంది.

** కాని సాధారణ యూజర్‌లు రిజిస్ట్రీ జోలికి వెళ్ళకుండా వుంటేనే మంచింది.



మీతోపాటు మీ ప్రియ నేస్తాల పేరిట విజయవిహారం చందా చెల్లించండి, మైత్రీ కానుకగా విజయవిహారాన్ని అందించండి!

# ఇంటర్‌నెట్ సమాచారం

ఇపుడు ఇంటర్‌నెట్ గురించి తెలియనివారు లేరు అంటే అతిశయోక్తి కాదు. అంతగా అల్లుకు పోయింది. దాన్ని వాడక పోయినా ఎప్పుడో ఒకసారి దాని గురించిన ప్రస్తావనరాక తప్పటం లేదు. చాలామంది 'ఇంటర్‌నెట్' ఉపయోగించాలంటే కంప్యూటర్‌ల గురించి సరైన అవగాహన వుండాలన్న అపోహలో వున్నారు. తమాషా ఏమిటంటే ఇంటర్‌నెట్‌లో విహరించటానికి కంప్యూటర్ గురించి అస్సలు తెలియాల్సిన అవసరం లేదు. వెబ్‌సైట్లు, పోర్టల్స్, వోర్టల్స్, బ్రౌజింగ్, ఇ-మెయిల్ ఇలాంటివి చూడటానికి, వాడటానికి ఏవిధమైన ప్రాథమిక పరిజ్ఞానం అవసరం లేదు. (ఒక వేళ అవసరమైనా - ఆ పద్ధతులు అత్యంత సరళంగా, సులభంగా వివరించబడ్డాయి. కంగారు పడనవసరం లేదు). ఇంటర్‌నెట్‌లో తరచూ వినబడుతూ - అవసరమయ్యే ప్రాథమిక విషయాలు కొన్ని చూద్దాం....

## BROWSING అంటే ఏమిటి

ఇంటర్‌నెట్‌లోని వివిధ వెబ్‌సైట్లను వెతకటమే బ్రౌజింగ్. మనకు కావాల్సిన వెబ్‌సైట్‌ను Browser సహాయంతో సందర్శించటం. మనకు ప్రధానంగా రెండు రకాల Browser లు లభిస్తున్నాయి. ఒకటి Internet Explorer, రెండు Netscape Navigator. ఇంటర్‌నెట్‌లో విహరించటానికి ఈ Browser లు ఉపయోగపడతాయి. మనం ఏదైనా వెబ్‌సైట్‌లో సమాచారం చూడాలనుకుంటే ఈ Browser మన కోసం ఆ వెబ్‌సైట్‌తో సంబంధం ఏర్పరుస్తుంది. అంతేకాకుండా Offline Browsing, Saving వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. వెబ్ బ్రౌజర్ లేకుండా ఇంటర్‌నెట్‌లో విహరించడం సాధ్యం కాదు. మహా అయితే ఇంటర్‌నెట్‌కు కనెక్ట్ కావచ్చు. ఎందుకంటే ఇంటర్‌నెట్‌కు కనెక్ట్ కావటానికి బ్రౌజర్ అవసరం లేదు.

## WWW అంటే ఏమిటి :

వరల్డ్ వైడ్ వెబ్‌కు సంక్షిప్త రూపమే www. మనం వెతుకుతున్న వెబ్‌సైట్ ముందు www వుంటుంది. అంటే అది వరల్డ్‌వైడ్‌వెబ్‌లో భాగం అన్నమాట. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని మిలియన్‌ల వెబ్‌సైట్లు వుంటాయి. అవి ఒక ప్రపంచ సమాచార వ్యవస్థలో భాగమైనపుడు www అని చెప్తారు. ఇంటర్‌నెట్‌లో www ఒక భాగం.

## Web Site అంటే ఏమిటి :

వెబ్‌సైట్ అనేది ఒక లైబ్రరీలో పుస్తకంలాంటిది. ఇంతకు ముందే వివరించినట్లు - ఇంటర్‌నెట్ అన్నది ఒక గ్రంథాలయం అనుకుంటే అందులోవున్న పుస్తకాలు - వెబ్‌సైట్లు!

అంటే ఇంటర్‌నెట్‌లో విహరించటం - గ్రంథాలయంలో మనకు కావాల్సిన పుస్తకం కోసం వెతకటం - (ఇక్కడ INDEX లేదా లైబ్రేరియన్ సహాయపడితే - ఇంటర్‌నెట్‌లో Search Engines సాయం చేస్తాయి. వాటి గురించి తర్వాత).

వెబ్‌సైట్ అన్నది ఒక పుస్తకంలాంటిది. అందులో ఇన్ని పేజీలు (Web Page) వుండాలన్న నియమం లేదు. అవసరాన్ని బట్టి ఎన్నయినా వుండవచ్చు. ఒకే వెబ్‌సైట్‌ను ఎవరన్నా వుంచవచ్చు. (పుస్తకాలు ఎవరైనా రాయవచ్చు కదా?) అందులో సమాచారం ఇతరులకు అందుబాటులో రావాలంటే దాన్ని Register చేసుకోవాలి. తర్వాత దాన్ని Web Server లో వుంచి Search Engine లో నమోదు చేసుకుంటే. అది అందరికి అందుబాటులోకి వస్తుంది. సాధారణంగా సంస్థలు, కంపెనీలు తమ వెబ్‌సైట్లను ప్రజలకోసం తయారుచేసివుంచుతాయి. ఇపుడు దేశాలు, వ్యక్తులు కూడా తమ తమ వెబ్‌సైట్లను ఇంటర్‌నెట్‌లో వుంచటం జరుగుతోంది. వెబ్‌సైట్ ఎవరన్నా తయారుచేసుకోవచ్చు. (నిపుణులు సాయంతో) www లో భాగంగా వుంచవచ్చు.

ఒక వెబ్‌సైట్‌ని ఎవరన్నా ఓపెన్ చేస్తే మొదటి వచ్చే పేజీనే HOME PAGE (పుస్తకంలో ఇండెక్స్ లాంటిది). ఇందులో అనేక లింక్స్ వుంటాయి.




ఒక్కో లింక్ మళ్ళీ కొన్ని పేజీలను ఓపెన్ చేస్తుంది. వెబ్‌పేజీలలో వీడియో, గ్రాఫిక్స్, ఇమేజస్ ఏవైనా వుంచుకోవచ్చు. ఏదైనా లింక్‌ని క్లిక్ చేయగానే సంబంధిత పేజీలు వస్తాయి. మనం స్క్రీన్ మీద చూసుకోవచ్చు. కావాలంటే Download చేసుకుని స్టోర్ చేసుకోవచ్చు. (పుస్తకంలో కొన్ని పేజీలు Xerox తీసుకున్నట్లు).

## Portal అంటే ఏమిటి :

ఇది కూడా ఒక వెబ్‌సైట్. అయితే ఇది కేవలం సమాచారం అందివ్వటమే కాకుండా ఛాటింగ్, సెర్చింగ్, ఇ-మెయిల్, న్యూస్, ఇ-కామర్స్‌లాంటి అదనపు సౌకర్యాలను కలగచేస్తుంది. ఇంకా ఉదా: rediff.com, yahoo.com వంటివి కొన్ని విద్యా సంస్థలు తమతమ స్థాయిలో Portals ను తయారు చేసి ఇంటర్‌నెట్‌లో పెడుతున్నాయి. ఒక అంశం గురించి మాత్రమే సమాచారాన్ని అందించే వెబ్‌సైట్‌లను Vortals అంటారు.

## కొన్ని ముఖ్యమైన పోర్టల్స్

| | |
|---|---|
| www.123india.com | www.assureindia.com |
| www.indiainfo.com | www geocities.com |
| aol.com | excite.com |

| | |
|---|---|
| infoseck.com | altavista.com |

## Search Engine అంటే :

మనకు కావాల్సిన సమాచారం ఎక్కడ వుందో (అంటే ఏ వెబ్‌సైట్‌లో వుందో) తెలియనపుడు - మనకి ఉపయోగపడే వాటినే Search Engines అంటారు. వాటి పని సమాచారాన్ని వెతికి తీసుకురావటమే. Search Engines లు కూడా మళ్ళీ వెబ్‌సైట్‌లే! Search Engines ల ద్వారా సమాచారాన్ని వెతకటం సులభం. ఉదాహరణకు మనకు ఫేమస్ పొయెట్స్ లేదా రైటర్స్ గురించిన సమాచారం కావాలంటే సెర్చ్ ఇంజన్‌కు వెళ్ళి అక్కడ సంబంధించిన బాక్స్‌లో ఫేమస్ పొయెట్స్ అని టైప్ చేయాలి. సెర్చ్ ఇంజన్ ఆ సమాచారం ఏఏ సైట్లలో వుందో చూపిస్తుంది.




కొన్ని ప్రముఖ సెర్చ్ ఇంజనులు

| | | |
|---|---|---|
| yahoo.com | lycos.com | altvista.com |
| rediff.com | searchindia.com | search.com |

## Chatting అంటే :

కంప్యూటర్ ద్వారా ప్రపంచంలోని ఏ ప్రదేశంలో వున్న వ్యక్తితోనైనా సరే మాట్లాడటం. ఇక్కడ మనం టైప్ చేస్తే అవతల వ్యక్తి Answer మనకు ఇవ్వటం. అది మన స్క్రీన్ మీద కనపడటం జరుగుతూ వుంటుంది.

ఉదా: "What is your name?" (మీరు)

"My name is uday" (అవతలివ్యక్తి)

ఇలా ఒకే సమయంలో ఒకరికన్నా ఎక్కువమందితో కూడా మాట్లాడవచ్చు. ఛాట్‌రూమ్స్ కూడా వుంటాయి. అంటే ఒక గదిలో క్రికెట్ లేదా సాహిత్యం మీద చర్చ ఇది వరకే జరుగుతూవుంటే మీరు కూడా అందులో పాల్గొనవచ్చు. ఛాటింగ్ జరపటానికి వివిధ వెబ్‌సైట్‌లు వున్నాయి. వాటిలో yahoo.com ప్రధానమైనది. అత్యంత ఆసక్తికరమైన విధానం ఇది. ఇందులో IRC(Internet relay chat) ఒక ముఖ్యమైన ప్రోగ్రాం. (అమీర్‌ఖాన్, ఐశ్వర్యారాయ్, కోక్ యాడ్‌లో ఛాటింగ్ ద్వారానే కలుసుకుంటారు. గమనించారా?) మీరు ఛాటింగ్‌లో పాల్గొనటానికి ఎటువంటి అడ్డంకులు లేవు. ఛాటింగ్ మధ్యలోనే వదిలేయవచ్చు. అయితే మనకు అవసరమైన లేదా సమాచారాన్ని అందించే రంగాల్లో నిష్ణాతులైన వారితో ఛాటింగ్ చేయటం వల్ల ఊరికే ఉబుసుపోని కబుర్లు చెప్పకోవటం కన్నా ఉపయోగకరంగా వుంటుంది.

## Netizens ఎవరు :

ఇంటర్‌నెట్‌ను వాడే వాళ్ళని Netizens అంటారు. అలాగే ఇంటర్‌నెట్ ప్రవర్తనా పద్ధతులను Netiquette (etiquette లాగ) అంటారు.

Online Browsing : ఇంటర్‌నెట్ కనెక్ట్ అయిన తర్వాత మనం బ్రౌజింగ్ చేయటం.

Off-line Browsing : ఇంటర్‌నెట్‌కు కనెక్ట్ కాకుండానే చేసే బ్రౌజింగ్ (దీని గురించి వివరంగా తర్వాత...)

URL : యూనిఫాం రిసోర్స్‌లొకేటర్ వెబ్‌సైట్ల అడ్రస్ కోసం వాడేది.

FTP : ఫైల్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్. ఒకసారి ఫైల్స్‌ని పంపించటం- లేదా తీసుకోవటం కోసం తయారు చేయబడిన నియమావళి.

Uploading / Downloading : అప్‌లోడింగ్ అంటే ఫైల్స్‌ను మన కంప్యూటర్ ద్వారా వేరే కంప్యూటర్‌కి పంపించటం - డౌన్‌లోడింగ్ అంటే వేరే కంప్యూటర్‌నుండి మన కంప్యూటర్‌కు ఫైళ్ళ దిగుమతి చేసుకోవటం. ఇది FTP ప్రక్రియ.'

## E-MAIL

ఇపుడు సాధారణంగా వినబడే మాట 'మీ మెయిల్-అడ్రస్ ఏమిటి?' ఇపుడు వేగంగా విస్తరిస్తున్న కంప్యూటర్ రంగంలో - ఇ-మెయిల్‌కున్న ప్రాధాన్యత సామాన్యమైంది కాదు. గతంలో రోజులు పట్టే సమాచార మార్పిడి ఇపుడు నిముషాల్లోకి దిగిపోయింది. ఇపుడు ప్రపంచంలో ఇంటర్‌నెట్ ఉపయోగించే వారి సంఖ్య సలబై కోట్లదాకా వుండవచ్చు. అసలు ఇంటర్‌నెట్‌లో ఇ-మెయిల్ ఒక ప్రధానాంశం. తర్వాత వెబ్‌సైట్లు, ఇతర సౌకర్యాలు (ఛాటింగ్ వంటివి..).

ఇ-మెయిల్ అంటే ఎలక్ట్రానిక్ మెయిల్‌కు సంక్షిప్త రూపం. ఇంటర్‌నెట్ ద్వారా ఉత్తరాలు, మెసేజ్‌లు, గ్రీటింగ్స్, ఫైళ్ళు.. ఇలా ఎలాంటి సమాచారం అయినా ఒకచోటి నుంచి మరో చోటికి పంపించవచ్చు. మనం రాసే వుత్తరాలకు అడ్రస్ వుంటుంది కదా? అంటే To-address, From-address అన్నమాట. అలాగే ఇ-మెయిల్ అడ్రస్‌లు వుంటాయి. (గతంలో PostBox నంబర్ల మాదిరి).

సాధారణంగా ఇంటర్‌నెట్‌ను అందించేవారిని ISPలు అంటారు. అంటే ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ వీళ్ళు కూడా ఇతర సంస్థలు కూడా ఇ-మెయిల్ సౌకర్యాన్ని అందిస్తాయి. (అదీ ఉచితంగా!). ఇ-మెయిల్‌కున్న సౌకర్యం ఏమిటంటే మనం ఏదైనా సెంటర్‌కు లేదా ఫ్రెండ్ దగ్గరికి వెళ్ళి నిముషాల్లో ఇ-మెయిల్ అడ్రస్ సృష్టించుకోవచ్చు. దానికి పైసా ఖర్చులేదు. ఇ-మెయిల్ కోసం మనదగ్గర కంప్యూటర్ వుంచాల్సిన అవసరంలేదు. టెలిఫోన్ అవసరం అంతకన్నా లేదు. మామూలుగా పోస్టాఫీసు. (ఐఎస్‌పీలు, సంస్థలు) రాత్రి పనిచేయదు. కానీ ఇ-మెయిల్ ఇచ్చే సంస్థలు 24 గంటలు పనిచేస్తాయి.

(తరువాయి 26వ పేజీలో)

# వ్యక్తిత్వ వికాసం 2

# జీవితంలో భయపడొచ్చు - కానీ భయమే జీవితం కాకూడదు

భయం...భయం... ఇది హారర్ ఫీలింగ్. భయం అన్నది సహజం. జీవితంలో ఏదైనా సాధించలేకపోవడానికి లేదా సాధించడానికి భయమే కారణం.

జయమువ్వు విజయమువ్వురా... భయమువ్వు లేదురా... జంకు గొంకు లేక ముందుకు పోరా పోయ్యురా! అన్నది ... ఒక్క క్షణం భయపడి వుండినా ... కాదు. చాలామంది ఇతరులకన్నా భిన్నంగా వుండటానికి కారణం భయమే. నిజానికి జీవితంలో ప్రతి మనిషి ఎప్పుడో ఓసారి భయపడ్డం సహజం. అయితే చాలామంది ఆ భయం వల్ల ... కొంతమంది మాత్రం దాన్ని జయించి లేదా ...

మనసు భయమేసినప్పుడు కొంత వివరంగా ఆలోచించగలిగితే అది ఎంత అర్థరహితమో అర్థమవుతుంది. భయం ఒక్కసారిగా వచ్చే భావం - అది శాశ్వతంగా వుండిపోతే కలిగే నష్టం ఎక్కువ. చాలామంది భయాన్ని మోస్తూ చివరకు తాము ఏవి చేయలేకపోవటానికి అదే కారణంగా చూపిస్తారు. భయాన్ని అలాగే మోస్తే అది ... ఫోబియాగా మారుతుంది.















# బాడీ లాంగ్వేజ్ మేడీజీ 8











# మాటల్లో మాయ ఉన్నా హావభావాలు నిజం చెబుతాయి

- సలీం బాషా

# వర్తమానకాలం
# The Present Continuous Tense



ఇలా ఈజీగా నేర్చుకుందాం **18**

## ఆర్వీయార్ మాష్టారి ఇంగ్లీషు పాఠాలు

Present Tenseలు విదేశీ విద్యార్థులకు యిబ్బందులు కలిగిస్తాయని కదా చెప్పుకున్నాం. కిందటిసారి Present Perfect Continuous Tense గురించి తెలుసుకునేటప్పుడు యీ విషయం కొంత తెలుసుకున్నాం. అక్కడ Present Continuousకీ, Present Perfect Continuousకీ మధ్య తేడా యేమిటైందో మాత్రమే చూశాం. యిప్పుడు Present Perfect Tense యేమిటో, దాన్ని యెలా వాడాలో చూద్దాం.

ఈ Tense ఒక రకంగా Present/Pastల action పూర్తయినట్టు వెల్లడవుతున్న ఆ actionకి Presentతో చిక్కని సంబంధం వుందన్నమాట. సంభాషణల్లో, ఉత్తరాలలో, సమాచార ప్రసార మాధ్యమాల్లో యెక్కువగా వాడుతూ వుంటారు. భారతీయ భాషల నేపధ్యం వాళ్ళ Pastకీ, దీనికీ తేడా తెలియకుండా వాడుతూ వుంటారు. Indian English రూపు తీసుకోవడంలో యీ Tenseని తోచినట్టు వాడేస్తూ వుండడం ఒక భాగం అయిందని చెప్పవచ్చు.

I have met the President last week.

He has gone there last year లాంటి వాక్యాలు యెక్కువగా వినిపిస్తూ వుంటాయి. యీ రెండూ తప్పే. ఏమంటే last week, last year లాంటి కాలనిర్దేశక పదాలు గతాన్ని తెలియచేస్తూ వుంటాయి. "గడిచిపోయిన" అని అర్థం వచ్చే కాలనిర్దేశక పదాల్ని వేటినీ Present Perfectలో వాడకూడదు. యిది మొదటి నియమం. అంటే యేమిటన్నమాట? Past actions whose time is not given or definite వున్న సందర్భాల్లోనే యీ Tenseని వాడాలి. I have seen the instructions, but I don't understand them. యిక్కడ instructionsని చూశేం కాని ఖచ్చితంగా ఫలానా అప్పుడు అని లేదు. Present Perfectలో action పూర్తయి వుంటుంది. Past tenseలో కూడా అంతే కదా. మరి తేడా యేమిటట? తేడా యేమిటీ అంటే ఆ action complete అయిన timeకి Pastలో ప్రాముఖ్యం వుంటే Present perfectలో action జరగడమే కాని ఆ time ముఖ్యం కాదు. Time గురించి గడిచిపోయినట్టు గతంలో ఫలానా అప్పుడు జరిగినట్టు, తెలియ చెప్పడమే వస్తే Past tense వాడాలి.

I saw the instructions last night.

Present Perfectలోనూ Pastలోనూ కూడా action పూర్తి కావడమే వున్నా Present మీద దానికి వున్న ప్రభావాన్ని బట్టి Present Perfect వాడడం వుంటుంది. Action పూర్తయినట్టు ఆ సమయాన్ని తెలియచెయ్యడమే ఉద్దేశిస్తే Past tense వాడాలి.

'Come on, have breakfast with me' అని ఒకళ్లని పిలిచామనుకోండి. "No, thank you, I have taken (or had) my breakfast" అని సమాధానం చెపితే అర్థం యేమిటంటే: నాస్తా తీసుకోవడం జరిగింది, (ఆ పని పూర్తయింది) కాని మళ్ళీ వెంటనే తీసుకునే అవకాశం లేదు అని. ఆ పని పూర్తయినా Present మీద దాని ప్రభావం వున్నట్టు యిది తెలియచేస్తుంది.




అదే రకంగా "it can be used for actions which occur further back in the past, provided the connection with the present is still maintained, that is the action could be repeated in the present".

Rahul has written a number of short stories.

Sudhir has seen rare birds in the Zoo.

ఈ రెండు వాక్యాల్లోనూ action యెప్పుడు జరిగిందో వివరం లేదు. action జరిగిన సమాచారమే వుంది. అయితే ఆ పనులు మళ్లీ జరిగే అవకాశం వుంది.

అయితే యీ సందర్భాల్లో ఆ చూడ్డం, రాయడం ప్రత్యేకం. ఒకసారి జరిగిన సంఘటనగా కాక, కొన్నిసార్లు ఆ పనులు జరిగిన సూచన వుంది. ఒక particular action నే ఉద్దేశించేటట్టయితే Simple Past వాడాలి.

ఇక Present Perfect వాడే యితర సందర్భాలు చూద్దాం. Lately, recently, never, ever లాంటి మాటలతో, now, already, just లాంటి మాటలతో Present Perfect Tense వాడచ్చు.

The Prime Minister has made changes in this cabinet recently.

My boy has done his work lately.

Have you ever gone there?

No, I have never seen him.

యిదే మాదిరీ this morning, afternoon, week, month, year, today అని 'this' తో సంబంధం వుంచి యీ Present Perfect Tense వాడచ్చు.

అయితే ఓ విషయం గుర్తుంచుకోండి: this morning అని వాడేటప్పుడు అప్పటికి యింకా ఆ సమయసూచన వుండాలి. అంటే సాధారణంగా మధ్యాహ్నం అయేటప్పటికి ఆ morning అర్థం మారిపోతుంది కదా. ఏ మధ్యాహ్నం రెండింటికో ఆ జరిగిన పని గురించి చెపుతున్నామనుకోండి. అప్పుడు this morning అని కాకుండా Simple past వాడాలి.

I have seen her this morning అని ఆ పూట పన్నెండు, ఒంటిగంట దాకా యీ Present Perfect tense వాడచ్చు. అదే మధ్యాహ్నం ఆ చూడ్డం విషయం చెబుతున్నామనుకోండి. అప్పుడు 'I saw her this morning' అని శుభ్రంగా Past tenseలో చెప్పెయ్యండి. యిదే విధంగా this afternoon వగైరాలతో.

ఇక this week, this day / today వగైరాలతో ఫలానా వేళప్పుడు అని నిర్దిష్టంగా, లేనప్పుడు Present Perfect tense వాడచ్చు.

Have you met the teacher today? అంటే "యే సమయంలోనైనా గాని ఆ వేళ అని.

Yes, I have., No, I haven't అంటూ జవాబు చెప్పవచ్చు. యిదే విధంగా 'yet' తో కూడా interrogative లో (అంటే ప్రశ్నలు అడిగే సందర్భంలోనన్నమాట) negative వాడచ్చు.

Have they come yet?

No, they haven't come yet.

ఇప్పుడు మరో విషయం చూడండి: గతంలో ఒక పని మొదలైంది, అది యింకా కొనసాగుతోంది అనుకోండి. అప్పుడు యీ tense వాడచ్చు. అంటే కిందటిసారి చూపిన Present Perfect Continuousకీ దీనికీ కొంత పోలిక వున్నట్టు.

He has worked in the army for two years.

He has lived here all his life.

యీ రెండు వాక్యాల్లోనూ ఆ పని చెయ్యడం, కాపురం వుండడం యింకా కొనసాగుతూ వున్నట్టు అర్థం వస్తుంది.

He worked in the army for two years.

He lived here all his life అని Past tense formలో చెపితే యిప్పుడా పనులు జరగకపోతూ వుండచ్చన్నమాట.

ఇక since, for వాడే సందర్భాలకు సంబంధించి Present Perfect Continuous tense సందర్భంలో చెప్పుకున్న విషయాన్ని గుర్తు చేసుకోండి.

Present perfect tense రూపం:

Subject + has / have + past participle of the verb.

Verb past participle form రూపాలు జాగ్రత్తగా గమనించండి. ఏమంటే కొన్ని verbs - ed తో past participle అవుతాయి. కొన్ని మరోలా. Verbs configuration నిఘంటువుల్లో verb పక్కనే యిస్తారు. P (అంటే Past tense) PP (అంటే Past Participle) అని యిస్తారు.

దీనికి question form Has/have + subject + P.P.

Negative form sub + has / have + not + P.P.

Has / Have not contract అయితే hasn't, haven't. యిదీ Present perfect tense పద్ధతి. జాగ్రత్తగా గమనించవలసిన అంశం Past tenseకీ దీనికీ తేడా యేమిటనేదే. (ఇంకావుంది)

(24వ పేజీ తరువాయి)

మనం ప్రపంచంలో ఎక్కడనుంచైనా ఇ-మెయిల్ ఎక్కడికైనా పంపించవచ్చు.

ఇ-మెయిల్ ఏ కంప్యూటర్ ద్వారానైనా క్రియేట్ చేసుకోవచ్చు. అయితే మళ్ళీ అదే కంప్యూటర్ నుంచి ఇ-మెయిల్ పంపించాలన్న రూలు ఏమీలేదు. ఎక్కడ్నుంచైనా పంపించవచ్చు.

### ఇ-మెయిల్ ఎలా పనిచేస్తుంది?

ఇ-మెయిల్ మామూలుగా పోస్టాఫీసు పద్ధతిలోనే పనిచేస్తుంది. ఉదాహరణకు మనం బొంబేలో వున్న ఫ్రెండ్‌కు ఉత్తరం రాసి ఒక పోస్టాఫీసు (ఏ పోస్టాఫీసు? అన్నది అనవసరం) కు వెళ్ళి అక్కడ పోస్ట్ చేస్తాము. దానిపైనున్న To Address ను బట్టి అది అంచెలంచెలుగా ఆ వ్యక్తిని చేరుతుంది. మనం పంపించిన ఇ-మెయిల్ కూడా అంతే.




1. ఇ-మెయిల్ మొదట ఇంటర్‌నెట్ ద్వారా మీరు ఇ-మెయిల్ తీసుకున్న సంస్థ లేదా వెబ్‌సైట్‌కి వెళుతుంది.

2. మీ ఫ్రెండు కూడా అదే సంస్థ ద్వారా ఇ-మెయిల్ అడ్రస్ పొంది వుంటే నేరుగా మీ ఫ్రెండ్ Inbox కు వెళుతుంది. లేదా మీ ఫ్రెండ్ ఇ-మెయిల్ తీసుకున్న సంస్థకు లేదా వెబ్‌సైట్‌కు వెళుతుంది. అక్కడ్నుంచి మీ ఫ్రెండ్ Inbox కు వెళుతుంది. మీ ఫ్రెండ్ అవసరమైనపుడు తన Inbox తెరిచి మెయిల్ చదువుకుంటాడు. ఇలా ఒక సర్వర్ నుంచి మరో సర్వర్‌కు లేదా (సర్వర్‌లకు) మారుతూ ఇ-మెయిల్ వెళుతుంది. అలా ఉత్తరాలు, ఇతరా సమాచారం ఇచ్చి పుచ్చుకోవచ్చు.

### E-Mail అడ్రస్ ఏమిటి?

ఒక ఇ-మెయిల్ అడ్రస్ చూడండి

vijayavihaaram@rediffmail.com

. ఇక్కడ vijayavihaaram అన్నది యూజర్ పేరు. (మనం ఇష్టం వచ్చిన పేరు ఎన్నుకోవచ్చు. అయితే అది అంతకుముందే ఎవరన్నా రిజిస్టర్ చేసుకుని వుండకూడదు).

. '@' ఇది 'అక్కడ' (at) అని అర్థం. అంటే hotmail.com అనే సంస్థ/వెబ్‌సైట్‌లో మన అడ్రస్ వుందని అర్థం.

. hotmail.com - పోస్టాఫీసు లేదా వెబ్‌సైట్. ఆ అడ్రస్ ఈ వెబ్‌సైట్‌లో సృష్టించబడిందని అర్థం.

### E-Mail అడ్రస్ పొందటం ఎలా?

ఇపుడు ఇది చాలా సులువు. ఎందుకంటే ఉచితంగా ఇ-మెయిల్ సౌకర్యం అందించే సంస్థలు అనేకం వున్నాయి.

| | |
|---|---|
| www.yahoo.com | www.hotmail.com |
| www.rediff.com | www.india.com |
| www.email.com | www.aol.com |
| www.vsnl.com | www.satyamonline.com |

పైన చెప్పిన వెబ్‌సైట్‌లో ఏదో ఒక దాన్ని ఎన్నుకోవాలి. అక్కడ New User అయితే ఎలా రిజిస్టర్ చేసుకోవాలి? అని వివరంగా వుంటుంది. చాలా సులువైన ప్రశ్నలు వుంటాయి. రిజిస్టర్ చేసుకోవటం సులువు. Explanation సరళంగా వుంటుంది. కంప్యూటర్ గురించి ABCD లు తెలీని వారు కూడా (ఒకరి సాయంతో) అడ్రస్ సృష్టించుకోవచ్చు. మొదట యూజర్ నేమ్‌ను సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత password. ఇది మీకు మాత్రమే తెలుస్తుంది. దీని ద్వారానే ఎక్కడ్నుంచైనా మీ ఇన్‌బాక్స్‌ను ఓపెన్ చెయ్యవచ్చు. లెటర్ చదువుకోవచ్చు. పంపించవచ్చు.

ఇ-మెయిల్‌తో పాటు ఆ సంస్థలు అనేక సౌకర్యాలు ఉచితంగానే అందచేస్తున్నాయి.

### E-Mail పంపించటం ?

చాలా సింపుల్. మొదట మీరు ఇ-మెయిల్ తీసుకున్న వెబ్‌సైట్ (ఉదా : yahoo.com)కు వెళ్ళి అక్కడ Sign in కావాలి. అంటే మీ యూజర్ నేమ్, పాస్‌వర్డ్ టైప్ చేయాలి. అది కరెక్ట్‌గా వుంటే మీరు మీ ఇన్‌బాక్స్‌లోకి ఎంటర్ అవుతారు. అక్కడ మీకు వచ్చిన ఉత్తరాలు చదువుకోవచ్చు. అవసరం తీరినవి తొలగించవచ్చు (చించేయటం లాంటిది). ఎవరికన్నా ఉత్తరాలు పంపించవచ్చు. దీని గురించి చాలా వివరంగా, సరళంగా అక్కడ వుంటుంది. కంగారు పడనవసరం లేదు.

ఇ-మెయిల్ ద్వారా టెక్స్ట్, గ్రాఫిక్స్, ఫైల్సు ఏదైనా పంపవచ్చు. (కొరియర్ ద్వారా పంపినట్లే). ఇ-మెయిల్ దాదాపు పది సెకన్ల లోపే అవతలి అడ్రస్‌కు చేరుతుంది.

### E-Mail లో తరచూ వినిపించే పదాలు

Log in : అంటే మీ ఇ-మెయిల్‌కు కనెక్ట్ కావటం.

Log out : అంటే బయటికి వచ్చేయటం.

Mail Box : మనకు వచ్చిన ఇ-మెయిల్ ముందు దీంట్లోనే వుంటుంది. అంటే ఆ సంస్థ వెబ్‌సైట్‌లోనే. మనం డౌన్‌లోడ్ చేసుకుంటే మన ఇన్‌బాక్స్‌లోకి వస్తుంది.

Download : మనకు వచ్చిన ఇ-మెయిల్‌ను వెబ్‌సైట్‌లోంచి మన ఇన్‌బాక్స్‌లోకి తెచ్చుకోవటం.

Mail Server : దీని ద్వారా ఇ-మెయిల్ సరఫరా జరుగుతుంది.

Spam : అనవసర మెయిల్‌ను (జంక్) ఇలా పిలుస్తారు.

Bounced E-Mail : మనం పంపిన ఇ-మెయిల్ అవతలి అడ్రస్‌కు చేరకుండానే తిరిగి రావటం - (చెక్ బౌన్సింగ్ మాదిరి)

ఇలా ఎన్నో పదాలు వున్నాయి. అవి ఇ-మెయిల్ వాడే క్రమంలో తెలుసుకోవచ్చు.

(ఇంకావుంది)

 విజయవిహారం పాతకాపీలు కావాలంటే, మొదటి సంపుటి (ఫిబ్రవరి-డిసెంబర్ 2000) కాపీ ఒక్కటి రూ. 10/-, రెండవ సంపుటి (మార్చి 2001 తర్వాత) కాపీ ఒక్కటి రూ. 15/-

# రక్తసారం



సీరియల్ 12

నవీన్

(గతసంచిక తరువాయి)

త్వరలోనే మారుతీరావు కూడా "ఖతమై"పోతాడని, అతడు పోలీసులిస్తానన్న సెక్యూరిటీని అంగీకరించి ఉండాల్సిందని హకీంపేట నియోజకవర్గ ప్రజలు చెప్పుకోవడం మొదలెట్టారు.

మారుతీరావు శ్రేయోభిలాషులు చాలామంది పోలీసు ప్రొటెక్షన్ తీసుకొమ్మని మారుతిరావును బతిమాలారు. ఆ నియోజకవర్గంలోని ఎంతోమంది ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చి మారుతీరావును కొన్ని రోజులు మీరెక్కడకైనా వెళ్ళిపొండని లేదా పోలీసు ప్రొటెక్షనన్నా తీసుకోండ్రని అనేక విధాలుగా ప్రాధేయపడ్డారు.

"పోలీసుప్రొటెక్షన్ తీసుకున్న రోజు నేను నైతికంగా చచ్చిపోయినట్టేనని అనుకోండ్రి... నేను సమాజానికి నాకు చేతనైన సహాయం చేశానే తప్ప ఎట్లాటి హాని చెయ్యలేదు. అటువంటప్పుడు నేనెవరికీ భయపడాల్సిన అవసరం లేదు. మీరంతా నా ప్రజలు. నేనేం చేశానో మీకు తెలుసు... ఏదన్నా తప్పు చేస్తే మీరే నన్ను శిక్షించుండ్రి... మీరు విధించే ఎలాంటి శిక్షకైనా నేను సిద్ధమే... నన్ను శిక్షించటానికైనా, రక్షించటానికైనా మీరే అర్హులు... మిమ్మల్ని విడిచిపెట్టి నేనెక్కడికీ వెళ్ళను... ఈ మట్టిలో పుట్టినోన్ని... ఈ మట్టిల్నే కలిసిపోతగని ఎక్కడికీ పోను... మీరు నా మీది అభిమానంతోటి నాల్గుసార్లు నన్ను గెలిపించిండ్రు... మీ ప్రేమాభిమానాలే నాకు శ్రీరామరక్ష" అన్నాడు మారుతీరావు. ఆయన అంత ఆవేశంతో అంత గట్టిగా మాట్లాడటంతో అతని దగ్గరకొచ్చిన వాళ్ళంతా మరోమాట మాట్లాడకుండా వెళ్ళిపోయారు.

మారుతీరావు పోలీసులిస్తానన్న సెక్యూరిటీని వద్దన్నాడన్న విషయం తెలియగానే సుఖేందర్‌రెడ్డి ఆగ్రహోదగ్రుడయ్యాడు. వెంటనే మారుతీరావును తన దగ్గరకు రప్పించుకున్నాడు.

"నీకేమన్న పిచ్చిగిన పట్టిందా? వాళ్ళంత బాజాప్త నిన్ను ఖతంజేస్తమని చెప్తుంటే నువ్వు సెక్యూరిటీ వద్దనుడేంది? నువ్వేమన్న గాంధీననుకుంటున్నవా? అట్లనుకున్నా గాంధీని కూడ కాల్చి చంపేసిండ్రన్న సంగతి మరచిపోయినవా? చచ్చేం సాధిస్తననుకుంటున్నవు? నువ్వేమన్న సాధిస్తే అది ప్రాణంతోటి ఉన్నప్పుడే సాధిస్తవు... నీతోటి ప్రజలకు అవసరం ఉన్నది... నీ అసుంటి ప్రజాసేవకుడు వాళ్ళకెవడు దొరుకుతడు? ఎందుకిట్ల జేస్తున్నవు? వాళ్ళ చేతులల్ల చావడం గొప్పనుకుంటున్నవా? త్యాగం అనుకుంటున్నవా? వాళ్ళేమన్న నీ మీద జాలిపడి వదిలిపెడ్తరనుకుంటున్నవా? జాలి, దయ, మెహర్బానీ అనేవి వాళ్ళ డిక్షనరీల్ల లేవని నీకెరుకలేదా? వాళ్ళ దృష్టి మన మీద పడనే వద్దు... పడ్డదో వదిలిపెట్టరు? నా మీద పగబట్టినప్పుడే వాళ్ళు నీ మీద కూడ పగబట్టిండ్రు. మనిద్దరం చిన్నప్పట్నించి దోస్తులమని వాళ్ళకెరుకలేదనుకున్నవా? చప్పుడుజేక పోలీసు ప్రొటెక్షన్ తీసుకో... కనీసం నీ భార్యా, పిల్లలకోసమన్నా నువ్వు బతికుండాలెగద..." అన్నాడు సుఖేందర్‌రెడ్డి.

"నేను బతుకత... నన్ను వాళ్ళేం జెయ్యరు..." అన్నాడు మారుతీరావు.

"గట్లెట్ల చెప్పగల్గుతున్నవ్... నిన్ను ఖతం జేస్తమని వాళ్ళు చెప్పినంకగూడ వాళ్ళు నన్నేంజెయ్యరని నువ్వెట్లంటున్నవు?" అన్నాడు సుఖేందర్‌రెడ్డి.

"నన్ను చంపితె వాళ్ళు చాల బదనామ్ అయితరు. ప్రజలల్ల వాళ్ళకిప్పుడున్న సానుభూతి పోతది... నేనేం తప్పు చెయ్యలేదని వాళ్ళకెరికె... మీతోటి నాకు దోస్తి చిన్నప్పట్నించే ఉన్నదని కూడ వాళ్ళకెరికె... నా అటువంటి కొంచెం మంచోడు రాజకీయాలల్లుంటె ఈ దేశంల రాజకీయాలు భ్రష్టుపట్టిపోయినయని, ఇది బూటకపు ప్రజాస్వామ్యమని వాళ్ళు ప్రచారం చేసుకోలేరు. ప్రజాస్వామ్యంల కూడ కొన్ని మంచిపనులు జరుగుతయని, ఈ సిస్టంల కూడ పేదోళ్ళను బాగుచెయ్యొచ్చునని నా అటువంటి రాజకీయ నాయకులు రుజువు చేసుడు వాళ్ళకిష్టంలేదు. అందుకని నన్ను రాజకీయాల్లోంచి పంపించెయ్యాల్నని వాళ్ళు నన్ను చంపుతమని బెదిరిస్తున్నరు... కని నన్ను చంపితె - చాలా బదనామ్ అయిపోతమని వాళ్ళకెరుకే... నన్ను మోరల్‌గా దెబ్బతీయడం కోసమే నాకీ హెచ్చరికలు చేస్తున్నరు. కని నేను రాజకీయాలను వదిలిపెట్టి పోయే ప్రసక్తే లేదు. నా కంఠంల ప్రాణమున్నంతవరకు నేను రాజకీయాలల్లనే ఉండి ప్రజలకు నాకు చేతనైన సేవ చేస్తనే ఉంట..." అన్నాడు మారుతీరావు.

"నిన్ను నేను రాజకీయాల్నించి పొమ్మంటలేను. ప్రజలకు సేవ చెయ్యొద్దంటలేను... పోలీసు ప్రొటెక్షన్ తీసుకొమ్మంటున్న... నేను తీసుకోలేదా? నేను రాజకీయాలల్లలేనా? బదనామ్ అయిపోతమని వాళ్ళు నిన్ను చంపకుంట వదిలిపెడ్తరనుకుంటే మాత్రం నువ్వు చాలా దెబ్బతింటవు. నువ్వట్ల అనుకుడు అమాయకత్వం అనుకోవాల్నో, అతి తెలివి అనుకోవాల్నో నాకు సమజయితలేదు" అన్నాడు సుఖేందర్‌రెడ్డి.

"పోలీసు ప్రొటెక్షన్ తీసుకోని, చుట్టూ ఇద్దరు ముగ్గురు గన్‌మెన్లను పెట్టుకొని తిరుగుడు నాకిష్టంలేదు... మన మీద ఎటెంప్ట్ జరిగినప్పుడు మొదలు చచ్చేది గన్‌మెన్లే... అట్లెన్నిసార్లు జరిగిందో చూసినం గదా... వాళ్ళదీ ప్రాణమే... మనదీ ప్రాణమే... మన ప్రాణంకోసం వాళ్ళ ప్రాణాల్ని రిస్కుల బెట్టుడు నాకిష్టంలేదు... వాళ్ళు చంపదల్చుకున్నప్పుడు మనల్ని యే గన్‌మెన్ కూడా కాపాడలేడు" అన్నాడు మారుతీరావు.

వాళ్ళిద్దరలా చాలా సేపు వాదించు కున్నారు... సుఖేందర్‌రెడ్డి ఎన్ని విధాలుగా చెప్పినా మారుతీరావు పోలీసు ప్రొటెక్షన్ తీసుకోవడానికంగీకరించలేదు.



మారుతీరావు భార్య సుజాత కూడా పోలీసు ప్రొటెక్షన్ తీసుకొమ్మని, లేదా రాజకీయాల్నైనా వదిలెయ్యమని భర్తతో అనేక విధాలుగా పోరాడింది. అతన్ని ఒప్పించడానికి ఆమె దగ్గరున్న అన్ని ఆయుధాల్ని ఉపయోగించింది. ఏడ్చింది. ఉపవాసాలుంది. కాళ్ళు పట్టుకుంది. మాట్లాడటం మానేసింది. వాళ్ళిద్దరి పిల్లలకు విషమిచ్చి, తాను కూడా విషం తీసుకొని చచ్చిపోతామంది. అయినా మారుతీరావు మారలేదు. ఈ మొండివాడితో లాభం లేదని సుజాత అతని మానాన అతన్ని వదిలేసింది. వాళ్ళ పిల్లలతో చెప్పించినా, అల్లుడితో చెప్పించినా ఫలితం శూన్యమని ఆమెకర్థమైపోయింది.

మారుతీరావు తన నియోజకవర్గంలో ఎప్పటిలాగే తిరుగుతూ అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు... ప్రతి గ్రామానికి ఏదో ఒక మేలు చేసి చూపెట్టాలన్న అతని తాపత్రయంలో మార్పేమీ లేదు.. అతని కారణంగానే ఎన్నో గ్రామాలకు రక్షిత నీటి పథకాలు మంజూరయ్యాయి.. ఎన్నో గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలకు శాశ్వత భవనాల నిర్మాణం జరిగింది. ఎన్నో గ్రామాలకు రోడ్లు వేశారు.. ఎన్నో గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యాలేర్పడ్డాయి.. మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్‌సెంటర్ ఏర్పడింది.. జూనియర్ కాలేజి ఏర్పడింది.. సహకార బ్యాంకులేర్పడ్డాయి.. సమాజంలోని బలహీనవర్గాల వారికి రుణ సౌకర్యాలు మెరుగయ్యాయి.. స్త్రీలకోసం కొన్ని ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన జరిగింది. ఇలా మారుతీరావు కారణంగా ఆ నియోజకవర్గం ఎంతో బాగుపడిందని అక్కడి ప్రజలు చెప్పుకోవడం.. అందరు ఎం.ఎల్.ఏ.లు మారుతీరావు లాంటి వాళ్ళైతే ఈ దేశం ఎంతో బాగుపడేదనడం సర్వసాధారణమైపోయింది.

మారుతీరావు దగ్గరకు ఎవ్వరు యే పని మీద వెళ్ళినా వొట్టి చేతులతో తిరిగొచ్చేవారు కారని కూడా అక్కడి ప్రజలు చెప్పుకుంటారు.. ఇంత చేస్తున్నా మారుతీరావు తన స్వంతానికి సంపాదించుకున్న పెద్ద ఆస్తిపాస్తులేమీ లేవని కూడా అక్కడి ప్రజలు చెప్పుకునేవాళ్ళు.

మరో సంవత్సరం గడిచిపోయింది.

ఈ సంవత్సరకాలంలో చాలామంది క్రాంతికారులు లొంగిపోయారనీ, క్రాంతికారుల ఉద్యమం చాలా బలహీనపడిందని కొందరు రాజకీయ పరిశీలకులు భావించారు... లొంగిపోయేవాళ్ళు లొంగిపోతున్నా కొత్తగా చేరేవాళ్ళు చేరుతూనే ఉన్నారని, పేదరికం, దోపిడి, అన్యాయం, అక్రమం లాంటి జాడ్యాలున్నంతకాలం క్రాంతికారుల ఉద్యమం బలహీనపడే సమస్యే లేదనీ, ఆ ఉద్యమం బలహీనపడిందన్నది పోలీసుల ప్రచారం మాత్రమేనని మరికొందరు రాజకీయ పరిశీలకులు పత్రికల్లో వ్యాసాలు రాశారు.

ఇదివరకు ఈ ఉద్యమానికి మేధావుల సపోర్టు ఉండేదని, ఇప్పుడు మేధావులెవరూ ఈ ఉద్యమంలో చేరడం లేదని, భానుమూర్తి లాంటి అత్యంత ప్రతిభావంతుడైన మేధావి లొంగిపోయినప్పుడే ఈ ఉద్యమానికి మేధావుల మద్దత్తు సన్నగిల్లిందని, ఇప్పుడే ఉద్యమంలో చేరుతున్నవాళ్ళంతా లంపెన్ వర్గీయులేనని మరికొందరు పరిశీలకులు విశ్లేషించడం మొదలెట్టారు.

మేధావులనేవాళ్ళు ఎప్పుడూ గోడమీది పిల్లుల్లా ఉంటారని, ఏసి. రూముల్లో కూర్చొని పేదవాళ్ళను గురించి వ్యాసాలు రాస్తారని, వాళ్ళను నమ్ముకున్న ఏ ఉద్యమమూ విజయవంతమైన దాఖలాలు లేవని, కాబట్టి క్రాంతికారుల ఉద్యమానికిప్పుడు మేధావుల మద్దత్తు లేదని ఎవ్వరూ గుండెలు బాదుకోవలసిన అవసరం లేదని, శ్రామిక జనులే ఆ ఉద్యమాన్ని ముందుకు తీసికెళ్తారనీ, ఆ ఉద్యమం ఏనాటికైనా విజయవంతమయి తీరుతుందని ఇంకా కొందరు పరిశీలకులు ఘోషించారు.

ఇలా ఉండగా ఓ రోజు తెల్లవారేసరికి కొత్తకొండ గుట్టల్లో క్రాంతికారులకు, పోలీసులకు మధ్య జరిగిన భీషణ పోరాటంలో పన్నెండు మంది క్రాంతికారులు నేలకొరిగారన్న వార్త బోఫోర్స్ శతఘ్నిలా పేలింది.

కొత్తకొండ గుట్టల్లో క్రాంతికారులు పెద్ద ఎత్తున సమావేశం జరుపుతున్నారని పోలీసులకు కచ్చితమైన సమాచారం అందటంతో కొత్తకొండ గుట్టల చుట్టూ పోలీసులు చాలా పెద్ద ఎత్తున తమ బలగాల్ని మోహరించారు. ఇరువర్గాల మధ్య పన్నెండు గంటల వరకు చాలా భీషణపోరాటం జరిగింది. చివరకు పోలీసులదే పైచేయి కావడంతో చాలామంది క్రాంతికారులు ఆ స్థావరాన్ని వదిలేసి ప్రాణాలతో బయటపడగల్గారు.. తర్వాత పోలీసులు వెళ్ళిచూస్తే పన్నెండు మంది క్రాంతికారుల శవాలు కనిపించాయి.. వాళ్ళందరూ ఆలివ్‌గ్రీన్ యూనిఫామ్ ధరించి ఉన్నారు.. వాళ్ళల్లో ముగ్గురు స్త్రీలు కూడా ఉన్నారనీ, చనిపోయిన వాళ్ళందరూ ఇరవై ఇరవైఐదు యేళ్ళమధ్యలో ఉన్నవాళ్ళేననీ పోలీసులు ప్రకటించారు. సంఘటనా స్థలంలో రెండు ఎకె47 గన్స్, ఒక ఎస్.ఎల్.ఆర్., అనేక రౌండ్ల మందుగుండు సామగ్రి, ఎనిమిది కిట్‌బ్యాగులు, ఓ డైరీ, మూడు నాల్గు రోజులకు సరిపోయే రేషన్, వంటపాత్రలు, పార్టీ సాహిత్యం మొదలైనవి లభించాయని కూడా పోలీసులు తెలియజేశారు. ఈ వార్తను పత్రికలన్నీ పెద్దపెద్ద ఎర్రక్షరాల్తో ప్రచురించాయి. చనిపోయిన వాళ్ళందరి ఫోటోలను, వారి సంగ్రహ జీవితచరిత్రల్ని ప్రచురించాయి.

ఇలాంటి వార్తల్ని చదివి దిగ్భ్రాంతి చెందేవాళ్ళ సంఖ్య రోజు రోజుకూ తగ్గిపోతున్నదని పత్రికల వాళ్ళక్కూడా అర్థమైపోతున్నది. ఈ సమస్యిలా రావణాసురుడి కాష్ఠలా అనంతంగా కాలిపోతూనే ఉంటుందని అనుకొని జనం

జరిగినకథ : పోలీస్ అధికారి జితేందర్‌రెడ్డిని రైల్వే స్టేషన్లో ఓ అజ్ఞాత వ్యక్తి కాల్చి చంపుతాడు. ఓ వైపు శవయాత్ర జరుగుతుండగా మరోవైపు ప్రజాబంధుగా పేరుబడ్డ డాక్టర్ రఘువీర్ క్లినిక్‌లోకి ఇద్దరు అఘంతకులు చొరబడి ఆయనపై గుళ్ళు కురిపిస్తారు. రఘువీర్ మరణిస్తాడు. ఈ హత్యపై యూనివర్శిటీలో పెద్ద చర్చ జరుగుతుంది. మరోవైపు రావులపల్లి అనే గ్రామంలో పంచాయితీ బోర్డుకు ఎన్నికలు దగ్గరపడతాయి. వీరస్వామి, మురహరిరావుల మధ్య పోటీ తీవ్రంగా వుంటుంది. వీరస్వామి అంచనాలను తలకిందలు చేస్తూ మురహరిరావు ఎన్నికల్లో గెలిచి సర్పంచ్ అవుతాడు. వీరస్వామి వెళ్లి క్రాంతికారుల్లో కలుస్తాడు. దళనాయకుడై వచ్చి మురహరిరావుని ప్రజాద్రోహిగా ప్రకటించి బెదిరిస్తాడు. కొన్నాళ్ళకు మురహరిరావు హత్య జరుగుతుంది. అనంతారం గ్రామ సర్పంచ్ ముత్యంరావును కూడా క్రాంతికారులు హత మారుస్తారు.

సీతంపేట దేశ్‌ముఖ్ కరుణాకరరావు దగ్గర శేర్‌దార్‌గా పనిచేసే వెంకటాద్రి, దేశ్‌ముఖ్ పొలంలో పిడకలు దొంగిలించిందని లచ్చయ్య భార్య ముత్తమ్మకి 50 దెబ్బల శిక్ష విధించాడు. తల్లికి జరిగిన అవమానం చూసి యాదయ్య లోలోపల రగిలిపోతాడు. యాదయ్య తమ్ముడితోసహా క్రాంతికారులలో కలిసిపోయాడు. వెంకటాద్రిని ఎవరో హత్య చేశారు. బెదిరింపులు కారణంగా కరుణాకరరావు పట్టణానికి మకాం మార్చాడు. వీరాస్వామి ఎన్‌కౌంటర్ తరువాత ఊరికి తరచుగా వచ్చి పోతున్నాడు. కరుణాకరరావు దారుణంగా హతుడవుతాడు. ఆ తర్వాత ఇద్దరు యువకుల ఎన్‌కౌంటర్లు జరుగుతాయి. సుఖేందర్‌రెడ్డి కారుగా పొరబడి నలుగురు యువకులు ఒక అంబాసిడర్ కారుపై కాల్పులు జరుపుతారు. ఆ కారులోని నలుగురు వ్యక్తులు చనిపోతారు.

తిమ్మాపురం భూస్వామి శేషయ్య, ఆయన కొడుకులు రవీందర్, నరేందర్, మరో ఇద్దరు ఎమ్మెల్యే మారుతీరావు కూతురి పెళ్ళి కోసం ఆ కారులో వస్తుంటారు. కారు పేలిపోయి మరణిస్తారు. పొరపాటున కారును పేల్చామని క్రాంతికారులు ప్రకటిస్తారు. రాజకీయ కురువృద్ధుడు రామకృష్ణారావును, నాయకుడు రాఘవరెడ్డిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. బాలూనాయక్‌ను కాల్చిచంపుతారు. భానుమూర్తి పోలీసులకు లొంగిపోయి డాక్టర్‌గా స్థిరపడతాడు. మారుతీరావును క్రాంతికారులు తీవ్రంగా హెచ్చరిస్తారు

ఎవరి పనుల్లో వాళ్ళు మునిగిపోయారు.

చనిపోయిన వాళ్ళల్లో ఓ ఇద్దరు టాప్‌లెవెల్ లీడర్లనీ, వాళ్ళ తలలమీద రెండు లక్షల రూపాయల బహుమానాల్ని ప్రభుత్వం పెట్టిందనీ, మిగతా వాళ్ళందరి మీద పదివేల రూపాయలుంచారనీ పోలీసులు తెలియజేశారు.

నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాల్ని త్యాగం చెయ్యడం మహత్తరమైన త్యాగమనీ, పోరాటంలో ప్రాణాల్ని కోల్పోయిన ఈ తొమ్మండుగురు అమరులనీ, వాళ్ళ త్యాగాల్ని ప్రజలెప్పుడూ మరచిపోరనీ, విప్లవసానుభూతి పరులు స్టేట్‌మెంట్లిచ్చారు. చనిపోయిన వాళ్ళ దహనక్రియలు వాళ్ళ స్వగ్రామాల్లో జరిగాయి. కొన్ని వేలమంది ప్రజలు హాజరై వాళ్ళకు నివాళులర్పించారు.

కొత్తగట్టు కొండల్లో షెల్టర్ తీసుకుంటున్న మా కాడర్‌ని ఓ ద్రోహి యిచ్చిన సమాచారం కారణంగా పోలీసులు దొంగచాటుగా దెబ్బతీశారనీ, ఎలాంటి హెచ్చరికలు లేకుండా నిరాయుధులుగా ఉన్న మావాళ్ళ మీద కాల్పులు జరిపారనీ, ఇది అత్యంత హేయమైన చర్య అనీ, ఇందుకు పోలీసులు, ప్రజాప్రతినిధులు భారీ మూల్యం చెల్లించవలసి ఉంటుందని క్రాంతికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సంఘటన మారుతీరావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో జరిగింది కాబట్టి ఇందుకు అతడే ప్రత్యక్ష బాధ్యుడని కూడా క్రాంతికారులన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా హకీంపేట మండలంలో మరోసారి విధ్వంసకాండ జరిగింది.

ఈమధ్యనే కొత్తగా నిర్మించబడిన మండలాఫీసును పేల్చేశారు. ఎన్నో బస్సుల్ని తగులబెట్టారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజీని పేల్చేశారు. కొన్ని గ్రామాల్లో భూస్వాముల ఇళ్ళను పేల్చేశారు... జరిగిన నష్టం రెండుమూడు కోట్ల మేరకుంటుందని ప్రభుత్వం వారు ప్రకటించారు.

మరో రెండు నెలలు గడిచాయి.

పోతారం అనే గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా ఆ గ్రామ ప్రజలు మారుతీరావును ఆహ్వానించారు. ఆ గ్రామానికి దగ్గర్లోనే పెద్ద అడవి ఉంది కాబట్టి అక్కడ క్రాంతికారులుండే అవకాశం ఉంటుందనీ, కాబట్టి ఆ గ్రామానికెళ్ళడం మానుకోవాలని మారుతీరావుకు వాళ్ళ పార్టీనాయకులు చెప్పారు. కానీ పోతారం గ్రామానికి చెందిన ప్రజలందరూ మారుతీరావు దగ్గరకొచ్చి మా ఏరియాలో ఉన్న క్రాంతికారులందరూ మాకు తెలిసిన వాళ్ళేనని, వాళ్ళవల్ల మీకెలాంటి హాని కల్గదనీ, మా అందరి ప్రాణాలు తీశాకే మీ ప్రాణం తీయమని చెబుతామనీ, మీరు తప్పకుండా రావాలని పట్టుబట్టారు.

ఇంతమంది ప్రజలు నన్ను రమ్మని అడుగుతున్నప్పుడు నేనెలా కాదంటానని మారుతీరావు పోతారం బయిల్దేరాడు. ఉదయం పదింటికే కార్యక్రమం ప్రారంభమయ్యింది. పన్నెండింటికి పూర్తయ్యింది. ఆ ఊరి వాళ్ళందరూ అనుక్షణం మారుతీరావు చుట్టూ ఓ రక్షణ కవచంగా ఏర్పడి అతన్ని కాపాడటానికి ప్రయత్నించారు. ఆ రోజు ఆ సభలో మారుతీరావు చాలా ఆవేశంగా ఉపన్యసించాడు.

"ఈ దేశంలో ప్రాథమిక విద్య చాలా నిర్లక్ష్యం చెయ్యబడింది. యూనివర్సిటీల మీద, కాలేజీల మీద ప్రభుత్వం కోట్ల రూపాయల్ని తగలేస్తున్నది. అదే పల్లెటూళ్ళల్లోని స్కూళ్ళ మీద చాలా తక్కువ ఖర్చు చేస్తున్నది. ఇక్కడి స్కూళ్ళల్లో కనీసం బ్లాక్‌బోర్డులు కూడా లేవు.. టీచర్లు లేరు.. బెంచీలు లేవు.. డబ్బున్నవాళ్ళు తమ పిల్లల్ని సిటీకి పంపించుకొని ప్రైవేట్ స్కూల్స్‌లో చదివించుకుంటున్నారు. పేదవాళ్ళకలాంటి అవకాశం లేదు. వాళ్ళు తప్పనిసరిగా తమ పిల్లల్ని గవర్నమెంట్ స్కూళ్ళల్లోనే చదివించుకోవాలి.. కాబట్టి గవర్నమెంట్ స్కూల్స్‌లో కనీస సౌకర్యాల్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదుంది.. ఆ ఉద్దేశ్యంతోనే మీ గ్రామంలో ఈ స్కూలు బిల్డింగ్‌ను నిర్మించడం కోసం ప్రభుత్వం మీద వొత్తిడి తీసుకురావడం జరిగింది. ఐదారేళ్ళుగా మనం చేస్తున్న ప్రయత్నాలు ఈనాటికి సఫలమయినందుకు నేను చాలా సంతోషిస్తున్న. మీ స్కూలుకు ఇంకో మూడు టీచర్ పోస్టుల్ని సాంక్షన్ చేయించడానికి నేను ప్రయత్నిస్తాను".

సభలో ఉన్నవాళ్ళంతా పెద్దపెట్టున చప్పట్లు కొట్టి "మారుతీరావు - జిందాబాద్!" అని అరిచారు.

"నన్నీ సమావేశానికి వెళ్ళొద్దని చాలామంది చెప్పారు. మా ఆవిడైతే నా కాళ్ళు పట్టుకొని చాలాసేపటి దాకా వదల్లేదు. ఆ గ్రామ ప్రజలందరూ నా ఒక్కని ప్రాణం కోసం తమందరి ప్రాణాలిస్తామన్నారని చెప్పాను.. మీరందరి ఆదరాభిమానాల్ని చూస్తోంటే నాకెంత ఆనందంగా ఉందో చెప్పలేను.. ఇంతమంది ప్రేమాభిమానాల్ని పొందినందుకు నా జన్మ ధన్యమైందనే నేననుకుంటున్నాను.. నేను సేవాభావంతోటే రాజకీయాల్లోకొచ్చాను.. నాల్గుసార్లు నన్ను మీరు మీ ఎం.ఎల్.ఏ.గా ఎన్నుకున్నారు.. నేను యే కర్తవ్యంతో మీ ముందుకొచ్చానో ఆ కర్తవ్యాన్ని చాలావరకు నెరవేర్చాననే నేననుకుంటున్నాను... అయితే నేను చెయ్యవలసిన పనులు ఇంకా చాలా మిగిలే ఉన్నాయి. వాటిని పూర్తి చేసేంతవరకు ఆ భగవంతుడు నాకు అవకాశం ఇస్తాడో లేదో చెప్పలేనుగానీ నా కంఠంలో ప్రాణమున్నంత వరకు నా జీవితం మీ సేవకే అంకితమని మాత్రం మీకు వాగ్దానం చేస్తున్నా..."

మరోసారి సభలో పెద్దపెట్టున చప్పట్లు మోగాయి... ఎం.ఎల్.ఏ. మారుతీరావు జిందాబాద్ అన్న కేకలు మిన్నుముట్టాయి.

"మనం ప్రజాస్వామ్య మార్గాన్ని ఎన్నుకున్నాం.. ప్రజాస్వామ్యంలో హింసకుగానీ, ప్రతిహింసకుగానీ తావులేదు... యే సమస్యనైనా మనం చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చు.. శాంతియుతంగా ఎన్ని ఉద్యమాలనైనా చేపట్టవచ్చు.. ప్రజల సమస్యల్ని తీర్చలేని ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించవచ్చు.. పోయినసారి ఎన్నికల్లో ప్రజలు ఆ పనే చేశారు.. అధికారంలో ఉన్న మా పార్టీని ఓడించి ప్రతిపక్షంలో ఉన్న పార్టీని గెలిపించిండ్రు... కాబట్టి ప్రజాస్వామ్యం ద్వారా శాంతియుతంగా అధికారమార్పిడి జరుగుతుంది. ఎవ్వడూ ఇక్కడ శాశ్వతంగా రాజ్యమేలుతానని విర్రవీగే అవకాశం లేదు. ప్రజలకిచ్చిన వాగ్దానాల్ని నెరవేర్చకపోతే ప్రజలు మనకు బుద్ధిచెబుతారని ఈనాటి రాజకీయనాయకులందరికీ తెలుసు. ప్రజాస్వామ్యంలో ఎన్నో లోపాలుండొచ్చు.. ఆ లోపాల్ని తొలగించుకోవాలె తప్ప అసలు ప్రజాస్వామ్యాన్నే తొలగించుకోవాలని ఆలోచించకూడదు.. తలనొప్పి వేస్తున్నదని తలను నరుక్కోకూడదు కదా..." ఈ ధోరణిలో మారుతీరావు చాలాసేపు మాట్లాడాడు.

అతని తర్వాత ఆ ఊరి సర్పంచ్ మాట్లాడాడు. తర్వాత ఆ స్కూలు హెడ్‌మాస్టర్ మాట్లాడాడు. తర్వాత ఇంకా కొందరు ఆ ఊరి పెద్దలు మాట్లాడారు.. అందరూ మారుతీరావు చేసిన నిరంతర ప్రయత్నం కారణంగానే ఆ స్కూలు భవన నిర్మాణం పూర్తయిందని ఆయనకు కృతజ్ఞతలర్పించారు.

సభ పూర్తయ్యాక మారుతీరావు తన జీపు దగ్గరకొచ్చి జీపెక్కాడు.. అతనితో పాటే ఆ ఊరి నాయకులు చాలా మంది జీపెక్కారు.. అక్కడున్న ప్రజలంతా మారుతీరావుకు వీడ్కోలు చెప్పారు.. జీపు కదిలి ఓ ఫర్లాంగ్ దూరం వెళ్ళిందో... లేదో.. ఆరుగురు సాయుధులైన యువకులు జీపుకడ్డంగా వచ్చి నిల్చున్నారు. జీపు డ్రైవర్ వెంటనే జీపు ఆపాడు.

జీపులో ఉన్నవాళ్ళంతా "మా ఎం.ఎల్.ఏ.గారినేం చెయ్యొద్దు..." అంటూ అరిచారు.

వాళ్ళు జీపు దగ్గరకొచ్చారు.

"ఎవర్నీ ఏం చెయ్యం... ఎం.ఎల్.ఏ. గారితో మా నాయకులు మాట్లాడ్తరట.. ఆయన్ను మాతో తీసుకపోవాలె..." అన్నాడు వాళ్ళ నాయకుడు... ఆ నాయకుడెవరో కాదు... సుఖేందర్‌రెడ్డి కుటుంబాన్ని మొత్తం సర్వనాశనం చేస్తానని ప్రతిజ్ఞ బూనిన యాదయ్య. పొలంలో పిడకలేరినందుకు తన తల్లిని సుఖేందర్‌రెడ్డి అన్న, అతని షేర్‌దారుడు ఎంత అవమానానికి గురిచేశారో యాదయ్య ఎప్పటికీ మరచిపోడు...

"మా ఎం.ఎల్.ఏ. గారినేం చెయ్యొద్దు.. మా ఎం.ఎల్.ఏ. గారినేం చెయ్యొద్దు... మమ్మల్ని చంపినంకనే ఆయన్ను చంపుండ్రి" అన్నారు జీపులో కూర్చున్న పోతారం గ్రామ నాయకులు.

"యేం చెయ్యం... కాస్సేపు మాట్లాడి పంపిస్తం. అంతే... ఎక్కువసేపు వాదించొద్దు. వెంటనే అతన్ని మాకప్పగించండి" అన్నాడు యాదయ్య.

"ఆయనతో పాటు మేం కూడ వస్తం.. మమ్ముల కూడ తీసుకపోండ్రి..." అన్నాడు పోతారం గ్రామ సర్పంచ్ యెల్లయ్య.

"ఆయనతో మీరెవరూ రావొద్దు.. ఆయన ఒక్కడుతోటే మాట్లాడాలె.. మారుతీరావు.. జీపుదిగు.. మాతోరా.. నిన్నేం చెయ్యం.. మాట్లాడి పంపిస్తం..." అన్నాడు యాదయ్య.

"మాట్లాడటానికి నేనెప్పుడు రెడీ... నన్ను వెళ్ళనివ్వండ్రి" అంటూ మారుతీరావు జీపు దిగడానికి సిద్ధమయ్యాడు.

"వొద్దు... మీరు జీపు దిగొద్దు. అయ్యా... మీకు దండం బెడ్త... కాల్మొక్త.. మా ఎం.ఎల్.ఏ.గార్ని వదిలిపెట్టుండ్రి... ఆయన ఎవ్వరికీ ఏం అపకారం చెయ్యలేదు.." అన్నాడు యెల్లయ్య.

"ఆయనకు మేం కూడ ఏం అపకారం చెయ్యం. వెంటనే అతన్ని మాతో పంపిస్తార... లేక..." యాదయ్య తన చేతిలో ఉన్న రైఫిల్ వాళ్ళ మీదికి గురిపెట్టాడు.

"చంపుండ్రి... మమ్మల్నందర్నీ చంపి ఆయన్ను తీసుకపోండ్రి" అన్నాడు యెల్లయ్య.

కొంచెం దూరం వెళ్ళగానే జీపు ఆగిపోవడం స్కూలు దగ్గర గుమిగూడిన ఆ గ్రామ ప్రజలకు కనిపిస్తానే ఉంది. మారుతీరావుకేదో ప్రమాదం జరగబోతోందని వాళ్ళకర్థమైంది. వాళ్ళందరూ వెంటనే జీపు ఆగి ఉన్న చోటికి పెద్దపెట్టున అరుస్తూ పరిగెత్తారు.

జనం పరిగెత్తుకురావడాన్ని యాదయ్య గమనించాడు... వెంటనే గాల్లోకి కాల్పులు జరుపుతూ మారుతీరావును జీపులోంచి బయటకు లాగబోయాడు.

"అవసరం లేదు.. నేను వస్తున్నా.." అంటూ మారుతీరావు జీపు దిగాడు.

"మాట్లాడి పంపిస్తం.. మీరెవరూ మాతో రావొద్దు.. ఎవరన్నా వచ్చిండ్రో మారుతీరావును చంపేస్తం.. మారుతీరావు ప్రాణాలు దక్కాలంటే మీరెవరూ మాతో రావొద్దు" అన్నాడు యాదయ్య గాల్లోకి కాల్పులు జరుపుతూ...

మారుతీరావును నడిపించుకుంటూ వాళ్ళు కొంచెం దూరం వెళ్ళారు.. వాళ్ళను అనుసరించడానికి ఎవరూ సాహసం చెయ్యలేకపోయారు.. స్కూలు దగ్గర్నుండి అటువైపుగా పరిగెత్తుకొని వస్తున్న ప్రజల గుంపు జీపుని సమీపిస్తోంది..

మారుతీరావును వేగంగా నడవమని చెబుతూ వాళ్ళు కొంచెం దూరం నడిచి రోడ్డు పక్కనే ఉన్న గుబురైన చెట్ల పొదల్లోకి వెళ్ళారు.. అంతే... ఢాం.. ఢాం.. ఢాం.. అన్న రైఫిల్ పేలిన శబ్దం మూడుసార్లు వినిపించింది.. జీపులోంచి దిగిన వాళ్ళు, ఊళ్లోంచి పరిగెత్తుకుంటూ వచ్చినవాళ్ళు ఆ పొదల మధ్యలోకెళ్ళారు.. నెత్తురు మడుగులో పడికొట్టుకుంటున్న మారుతీరావును చూశారు.. కొంచెం దూరంలోంచి నడిచివెళ్తున్న యాదయ్యనూ, అతని అనుచరులను చూశారు.. కొందరు యువకులు వాళ్ళను అనుసరించబోయారు.. వాళ్ళు మరోసారి గాల్లోకి కాల్పులు జరపడంతో ఎక్కడివాళ్ళక్కడే ఆగిపోయారు.. ఆ ఆర్గురు అక్కడికి దగ్గర్లోనే ఉన్న గుట్టల్లోకి వెళ్ళిపోయారు.

పోతారం గ్రామస్తులంతా దిగ్భ్రాంతి చెంది పోయి ఎక్కడివాళ్ళక్కడే కుప్పకూలిపోయారు. జరిగిందేమిటో పూర్తిగా తెలియడానికి వాళ్ళకు చాలా టైమ్ పట్టింది. వాళ్ళల్లో చాలామంది మారుతీరావు శవం మీద పడి యేడ్చారు. "మీ చావుకు మేమే కారణ"మంటూ దిక్కులు పిక్కటిల్లేలా రోదించారు. "మీ ప్రాణానికి మా ప్రాణమని చెప్పి నిన్ను తీసుకొచ్చినం.. మా అందరి ప్రాణాలు బాగనే ఉన్నయి. నీ ప్రాణమే పోయింది. మీరెన్నోసార్లు మాకిచ్చిన మాట నిలుపుకున్నరు. మేము మా మాట నిలుపుకోలేకపోయినం.. మీకోసం మాలోంచి ఒక్కడైనా ప్రాణం యివ్వలేకపోయిండు.." అంటూ ఆ ఊరి పెద్దలంతా నెత్తీనోరూ బాదుకున్నారు.

తర్వాత జరగవలసిన తతంగమంతా జరిగింది.

పోలీసులొచ్చారు.. శవాన్ని పోస్టుమార్టం చేశారు.. హకీంపేటకు తీసుకొచ్చారు.

ఆ నియోజకవర్గ ప్రజలంతా తండ్రిని కోల్పోయిన పిల్లల్లా అతని శవాన్ని చూసి విలవిల్లాడారు. ఈ వార్త తెలియగానే మారుతీరావు భార్య సుజాత స్పృహతప్పి పడిపోయింది.

సుఖేందర్‌రెడ్డికి వార్త అందగానే అతడొచ్చి మారుతీరావు శవం మీద పడి హృదయవిదారకంగా యేడ్చాడు.

"ఎంతపని చేసినవు మారుతీ! ఎంత పని చేసిను మారుతీ! బతికినా ఇద్దరం... చచ్చినా ఇద్దరం అనుకుంటు బతికినోళ్ళం.. నన్నొక్కడ్నే వదిలిపెట్టి నువ్వెట్లబోతివి మారుతీ.. ఎంత చెప్పినా వినవైతివి మారుతీ!" అంటూ సుఖేందర్‌రెడ్డి కుప్పకూలిపోయాడు.

"నువ్వు లేకుంట నేను ఈ పాడు రాజకీయాలల్ల ఎందుకుండాలె... ప్రతివాడు మనల్ని విమర్శించేవాడేగని మన సేవల్ని గుర్తించేటోడెవ్వడు? కాబట్టి నేను నా ఎం.ఎల్.ఏ. పదవికి రాజీనామా చేస్తున్నా" అన్నాడు సుఖేందర్‌రెడ్డి.

మారుతీరావు అంతిమయాత్రలో ఆ నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొన్నారు. మారుతీరావు శవయాత్ర స్మశానాన్ని చేరడానికి ఎనిమిది గంటలు పట్టింది.. మారుతీరావు చనిపోయిన తెల్లారి సాయంత్రం ఏడుగంటలకు అతని అంత్యక్రియలు పూర్తయ్యాయి.. అనేక మంది ఎం.ఎల్.ఏ.లు, అధికారులూ, అనధికారులు హాజరయ్యారు.. ముఖ్యమంత్రి తరపున హాజరైన హోంమంత్రి మారుతీరావు శవం మీద పుష్పగుచ్ఛాన్నుంచాడు. ఆ రోజు ఎంతో మంది హృదయాల్ని కలచివేసే ఎన్నో దృశ్యాల్ని అక్కడ గుమిగూడిన ప్రజలు, పత్రికా విలేఖరులు చూశారు.

అంత్యక్రియలు పూర్తయ్యాక స్మశానం నుండి తిరిగొస్తున్న సుఖేందర్‌రెడ్డిని ఓ పాత్రికేయుడు "మీరింతకు ముందు మీ ఎం.ఎల్.ఏ. పదవికి రాజీనామా చేస్తానన్నారు గదా.. నిజంగా చేస్తారా?" అని ప్రశ్నించాడు..

"చేస్త... నిజంగనే చేస్త... ఇప్పుడే రాజీనామా లెటర్ రాసిస్తా.. నువ్వే తీస్కపోయి స్పీకర్‌కిచ్చెయ్... మీ పత్రికలోల్ల పనే ఇది కదా... రాజకీయ నాయకులు వట్టిగనే మాట్లాడుతరుగని వాళ్ళ మాటల్ని నిలబెట్టుకోరని రాస్తరుగదా... మీ దృష్టిల మేం ఆడితప్పెటోళ్ళం... మీ దృష్టిల మేం లంగాలం... లుచ్చాలం... వాళ్ళేమో గొప్ప త్యాగమూర్తులు... మారుతీరావు యేం తప్పు జేసిండు.. యేం దౌర్జన్యాలు చేసిండు... ఎవన్ని దోచుకున్నడు. ఆయనకెంత భూమున్నది? రాజకీయాలకొచ్చి ఎంత ఆస్తి సంపాయించుకున్నడు? ఎన్ని బంగ్లాలు కట్టిండు? ఆయన భార్య మీద ఎంత బంగారం పెట్టిండు... గివ్వన్ని మీకెరుకేనా? అటువంటి మారుతీరావును చంపేసినంక ఈ సమాజంల మీరు బతకనిచ్చేదెవన్ని? నేనంటే దొరను... భూస్వాముల కుటుంబంల పుట్టిన.. మా షేర్‌దార్‌గాడో దళిత స్త్రీని అవమానం చేసిండు... అందుకని మా అన్నను చంపిండ్రు.. నన్ను చంపేటందుకు ప్రయత్నం చేసిండ్రు.. నాకింకా దేవుడు కొంచెం ఆయుష్షు పెట్టిండు కాబట్టి బతికున్న. నన్ను చంపబోయి ఎందర్నో చంపిండ్రు... ఎప్పుడో అప్పుడు నన్ను కూడ చంపుతరు.. ఓ కరుడుగట్టిన భూస్వామినో, దొరనో చంపేసినమని ప్రకటిస్తరు... కని మారుతీరావు దొరల కుటుంబంల పుట్టిండా? తిండికి లేనోళ్ళ యింట్ల పుట్టిండు.. బట్టలు నేసి బతికే



పద్మశాలీల కుటుంబంల పుట్టిండు.. చిన్నప్పట్నించి నాకు దోస్త్ అయినందుకు మా కుటుంబమే అతన్ని చదివించింది.. ఆయనకు రాజకీయాలల్ల ఇంటరెస్ట్ ఉందని తెలిసి నేనే అతన్ని రాజకీయాలల్ల దింపిన... అయితె మాత్రం అందరి తీర్గ ఆయన రాజకీయాలల్లకు బొయి చెడిపోయిండా? మంచే చేసిండుగని చెడేమన్న చేసిండా? అటువంటోన్ని మీవోళ్ళెందుకు చంపిండ్రు? మీవోళ్ళసలు మనుషులేనా? లేక నరరూప రాక్షసులా? వాళ్ళనెప్పుడన్న పోలీసులు ఎన్‌కౌంటర్ల చంపితే మీ పేపర్లోర్లందరు పెద్ద లొల్లి చేస్తరు. పౌరహక్కులోళ్ళు బూటకపు ఎన్‌కౌంటర్ అని స్టేట్‌మెంట్లిస్తరు... అదే మారుతీరావును. చీమకుట్టాడ హాని తలపెట్టని మారుతీరావును, అజాతశత్రువని పేరుపొందిన మారుతీరావును ఇంత దారుణంగా చంపితే ఎవరూ మాట్లాడరెందుకు? ఈ దేశంలో మరోసారి గాంధీ హత్య జరిగింది... మరోసారి మానవత్వం మంటగలిసింది... మరోసారి మానవుడు దానవుడయ్యిండు. ఈ దారుణానికి వొడిగట్టిన వాళ్ళను ప్రజలు

మనస్తత్వ విశ్లేషణలో ట్రెండ్‌కి నాంది పలికిన సుప్రసిద్ధకలం - మూడు దశాబ్దాల కల్లోల



విజయవిహారం పాతకాపీలు కావాలంటే, మొదటి సంపుటి (ఫిబ్రవరి-డిసెంబర్ 2000) కాపీ ఒక్కటి రూ.10/-, రెండవ సంపుటి (మార్చి 2001 తర్వాత) కాపీ ఒక్కటి రూ.15/-

క్షమించరు... చరిత్ర క్షమించదు... వాళ్ళను వాళ్ళే క్షమించుకోలేరు... మారుతీరావు ఉసురు వాళ్ళకు తప్పక తగుల్తది... ఔను.. నీకు నా రాజీనామ కావాలెగద... ఇప్పుడే రాసిస్త.. నువ్వే తీసుకపోయి దీన్ని స్పీకర్‌కిచ్చెయ్యి... నా ఆత్మీయుడు... నా ప్రాణంలో ప్రాణం.. నా కుడిభుజం నా గుండెకాయ పోయినంక నాకెందుకీ పదవులు.. నేనసలు బతికుండుడే వృధా... నీ దగ్గరింత విషముంటే ఇస్తవా? ఇప్పుడే మింగి చస్త..."

"సుఖేందర్... యేం మాట్లాడుతున్నవు? ఊరుకో... జరా సబర్‌కరో... నువ్వు మాట్లాడినదాన్నంత ఆయన పేపర్‌కెక్కిస్తడు... ఊరుకో..." అన్నాడు కోదండరామరెడ్డి.

"గింత జరిగినంక ఎట్లూరుకోమంటవు... కడుపు మనలిపోతాంది'' అన్నాడు సుఖేందర్‌రెడ్డి.

"ఊరుకోకేం జేస్తవు? పోయినోనితోటి నువ్వు బోతవా? బాబూ! నువ్వు ఆయన్ను నిజంగనే రాజీనామా జేస్తరా అని ఎందుకడిగినవు? దోస్త్ పోయిండన్న బాధల ఎన్నో అంటడు... ఆయన మొదలే బీ.పి. పేషెంట్! ఆయన్ను రెచ్చగొడ్తె ఇంకా రెచ్చిపోతడు.. మీరు కూడ కొంచెం సమయమూ, సందర్భమూ చూడాలెగద..." అన్నాడు కోదండరామరెడ్డి పత్రికా విలేకర్ని ఉద్దేశించి.

''ఇంతకూ ఆయన రాజీనామా చేస్తున్నట్టా? లేదా?" అన్నాడా విలేకరి.

"చేస్తడు... చెయ్యడు... నీకెందుకు? రాజీనామా అంటే ఆయన ఒక్కడి నిర్ణయమే అనుకుంటున్నవా? పార్టీ ఒప్పుకోవాలె... కాడర్ ఒప్పుకోవాలె... దయచేసి మరోసారి ఆ ప్రశ్న అడక్కుండా ఇక్కడ్నించి వెళ్ళిపో" అన్నాడు కోదండరామరెడ్డి.

ఆ పత్రికా విలేకరి అక్కన్నించి వెళ్ళిపోయాడు.

ఆ మర్నాడు అన్ని పత్రికల్లోనూ మారుతీరావు అంత్యక్రియల వార్తలతోబాటు సుఖేందర్‌రెడ్డి, అతని అనుచరుడు కోదండరామరెడ్డి జర్నలిస్టులతో చాలా దురుసుగా ప్రవర్తించారన్న వార్తను ప్రచురించాయి. తన సహచరున్ని అంతం చేసిన వాళ్ళ అంతు చూస్తానన్నాడనీ, మిత్రున్ని కోల్పోయిన బాధలో ఏదేదో మాట్లాడేశాడనీ, ఒకసారి ఎం.ఎల్.ఏ. పదవికి రాజీనామా చేస్తానన్నాడనీ, మరోసారి అలా అనలేదన్నానని అన్నాడని కూడా ఓ ప్రముఖ పత్రికా విలేకరి రాశాడు.

కానీ ఆ మర్నాడు రాజధాని నగరానికెళ్ళగానే సుఖేందర్‌రెడ్డి ఆయన అనుచరులెంతమంది వద్దని చెబుతున్నా వినకుండా స్పీకర్‌కు తన రాజీనామా లేఖను పంపించేశాడు.

రెండ్రోజుల తర్వాత క్రాంతికారులో ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన అన్ని పత్రికల్లోను వెలువడింది.



"ఎం.ఎల్.ఏ. మారుతీరావు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నట్టుగా నిస్వార్థపరుడు, త్యాగధనుడేం కాడు. చాలా మంచివాడిననే భ్రమను అతడ చాలా తెలివిగా అమాయక ప్రజల్లో కల్పించాడు. ఎవరికీ తెలియకుండా ఆయన ఎంత ఆస్తి సంపాదించాడో మాకు తెలుసు. అతడు వేయించిన రోడ్లవల్ల, కరెంట్‌వల్ల, టెలిఫోన్ ఎక్స్ఛేంజీల వల్ల బడాభూస్వాములే లాభపడ్డారు గానీ పేదప్రజలకు ఒరిగిందేమీ లేదు. అతడు చాలా మంచివాడని భ్రమించి మావాళ్ళు కూడా కొందరు అతని మాట విని పోలీసులకు లొంగిపోయారు. పోలీసులతనికి పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పారన్న సంగతి ప్రజలకు తెలీదు. ఈ మధ్య అతని నియోజకవర్గంలో జరిగిన నాల్గు బూటకపు ఎన్‌కౌంటర్లలో మావాళ్ళు చాలామంది నేలకొరిగారు... అన్నింటికంటె ముఖ్యంగా అతడు ప్రజాద్రోహి సుఖేందర్‌రెడ్డికి నమ్మిన బంటు.. అతన్ని తన పద్ధతుల్ని మార్చుకొమ్మని చాలాసార్లు హెచ్చరించాం. తన పలుకుబడిని ఉపయోగించి బూటకపు ఎన్‌కౌంటర్లు జరక్కుండా చూడమని చెప్పాం. అయినా అతడు మా మాటల్ని బేఖాతరు చేశాడు. చెడ్డవాళ్ళని ముద్రపడ్డవాళ్ళకంటె ఇట్లా మంచివాడు కాకపోయినా మంచివాడని ముద్రపడ్డవాళ్ళవల్ల సమాజానికెక్కువ నష్టం జరుగుతుంది. ఈ కారణాల వల్లనే మేం మారుతీరావును అంతం చెయ్యాల్సి వచ్చిందని ప్రజలు గమనించాలి".

చాలామంది ఈ ప్రకటన చదివి "దీంట్లో కూడా నిజముందేమో... యేపుట్టలో యేం పాముందో ఎవరికి తెలును...'' అనుకున్నారు.

అసెంబ్లీలో మారుతీరావుకు పార్టీ బేధాలన్నీ మరచిపోయి అందరూ ఘనంగా నివాళులర్పించారు. ఆయన తన జీవితాన్నంతా ప్రజాసేవకే అంకితం చేశాడని కొనియాడారు. మారుతీరావు లాంటి త్యాగధనులు, నిస్వార్థ సేవాపరాయణులు చాలా తక్కువ మందుంటారనీ ఆయన కారణంగా ఆయన నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని శ్లాఘించారు. పోలీసు రక్షణను ఆయన నిరాకరించినా ప్రభుత్వం ఆయనకు ఏదోరూపంలో రక్షణను ఏర్పాటు చేసి ఉండవలసిందని కొందరు ప్రతిపక్ష నాయకులన్నారు. పోలీసులు ఏర్పాటు చేస్తానన్న రక్షణను వద్దని ప్రజల మధ్యలోకెళ్ళిన ఓ నిరాయుధున్ని చంపెయ్యడం ఏం న్యాయం అన్నారు. క్రాంతికారులు ఇప్పటికైనా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని హితవు చెప్పారు. సభ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాక ఆ రోజుకు వాయిదా పడింది.

సుఖేందర్‌రెడ్డి పంపించిన రాజీనామాను స్పీకర్ వెంటనే ఆమోదించలేదు. సుఖేందర్ రెడ్డిని తన చాంబర్‌కు పిలిపించి చాలాసేపు మాట్లాడాడు. ఆ తర్వాత సుఖేందర్‌రెడ్డి రాజీనామాను గురించి ఎవ్వరూ మాట్లాడలేదు.

కొంతకాలం తర్వాత హకీంపేట నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరిగింది. మారుతీరావు పార్టీ వాళ్ళు ఆయన భార్య సుజాతకు టికెట్ యిచ్చారు. అధికార పార్టీ వాళ్ళు తమ అభ్యర్థిని పోటీలో ఉంచినప్పటికీ సుజాత సులభంగా గెలుస్తుందని వాళ్ళు మొదలే అంగీకరించారు. భారీ మెజారిటీతో సుజాత ఎన్నికైంది. మారుతీరావు ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలనన్నింటిని తను పూర్తి చేస్తాననీ, హకీంపేట నియోజకవర్గ సర్వతోముఖ అభివృద్ధికి తను అహర్నిశలు కృషి చేస్తానని సుజాత ప్రజలకు హామీ ఇచ్చింది. మారుతీరావు చేసిన సేవలకు ఆయన భార్య సుజాతను గెలిపించడం ద్వారా కృతజ్ఞతలు తెలియజేసినట్టయిందని ప్రజలు సంతోషించారు.

ఆ నియోజకవర్గంలో రాజకీయాలు యథావిధిగా కొనసాగాయి. త్వరలోనే సుజాత కూడా రాజకీయాల్లోని కిటుకులన్నీ తెలుసుకుంది. భర్త పేరు నిలబెడ్తోందని ఆ ఏరియా ప్రజలు చెప్పుకోవడం మొదలెట్టారు.

## 17

హకీంపేటకు దగ్గర్లోనే తిప్పర్తి అనే ఓ పల్లెటూరుంది. ఆ ఊర్లోని ఓ టీచర్ యింట్లో యాదయ్య దళం షెల్టర్ తీసుకుంటోందని పోలీసులకు సమాచారం అందింది. ఇటీవలికాలంలో పోలీసు ఇంటలిజెన్స్ వ్యవస్థ బాగా మెరుగుపడిందని, ప్రతి గ్రామంలోనూ పోలీసు ఇంటలిజెన్స్ వర్గాలున్నాయని, జంబూ ద్వీపంలోని పంచనదుల రాష్ట్రంలో అప్పట్లో చెలరేగిన తీవ్రవాదుల ఉద్యమాన్ని అణిచెయ్యడానికి అక్కడి రక్షకభటులు అనుసరించిన వ్యూహాన్నే ఇక్కడి త్రిలింగద్వీప రక్షకభటులు కూడా అనుసరిస్తున్నారని ప్రజలు చెప్పుకోవడం మొదలెట్టారు.

తిప్పర్తిలోని టీచర్ ఇంటి మీద ఆ అర్థరాత్రి పోలీసులు దాడిచేశారు.. రాత్రంతా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. ఆ ఇల్లు ఊరి బయట ఉండటం వల్ల పోలీసులు ఆ ఇంటి చుట్టుముట్టి పూర్తిగా దిగ్బంధం చెయ్యగల్గారు.. తెల్లారేటప్పటికి కాల్పులు ఆగిపోయాయి. ఇంట్లో ఉన్నవాళ్ళంతా చనిపోయారనే అందరూ అనుకున్నారు. ఆ ఇంటి యజమాని, అతని భార్య, మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మరణించారని, యాదయ్య, మరో దళసభ్యుడు చీకటిని ఆసరా చేసుకొని తప్పించుకోగల్గారని పోలీసులు ప్రకటించారు.

ఇది కూడా బూటకపు ఎన్‌కౌంటరేననీ, అమాయకులైన ఆ ఊరి స్కూలు టీచర్‌నూ, అతని భార్యనూ నిష్కారణంగా చంపేశారనీ, గుర్తుతెలియని వ్యక్తులని చెప్పబడిన వాళ్ళిద్దరు కూడా అమాయకులేననీ, దూరప్రాంతం నుండి వాళ్ళ వ్యక్తిగత పనుల మీద ఆ టీచర్ ఇంటికొచ్చారనీ, కేవలం అనుమానంతోటే పోలీసులా ఇంటిమీద దాడిచేసి నల్గురి నిండుప్రాణాలు తీశారని క్రాంతికారులొక ప్రకటనలో తెలియజేశారు.

ఆ ఇద్దరి శవాల కోసం వారి బంధువులెవరూ రాకపోవడం వల్ల పోలీసులే వాళ్ళకు అంత్యక్రియలు జరిపించారు. చనిపోయిన టీచర్‌ను, అతని భార్యనూ తిప్పర్తికి దగ్గర్లోని వాళ్ళూరికి తీసికెళ్ళి ఒకే చితి మీద పడుకోబెట్టి దహనం చేశారు.

పోలీసులు చెప్పింది నిజమో లేక క్రాంతికారులు చెప్పింది నిజమో తేల్చుకోలేక ప్రజలు తొందర్లోనే ఈ విషయాన్ని మరచిపోయారు.

* * *

సుఖేందర్‌రెడ్డి తమ్ముడు నరేందర్ రెడ్డికి రాజకీయాల్తో ఎలాంటి సంబంధం లేదని ఆ ఏరియా ప్రజలు చెప్పుకుంటారు. అతడు కొంతకాలం తహసిల్దార్‌గా పనిచేసి తర్వాత ఆర్డీవోగా ప్రమోషన్ తెచ్చుకున్నాడు. అతని కొడుకు వివేక్‌రెడ్డి ఢిల్లీలోని ఐఐటీలో ఎం.టెక్. చదువుతున్నాడు. అతనికొకకడే కొడుకు. ఇద్దరు కూతుళ్ళు. ఇద్దరు కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేసేశాడు. అమెరికాలో ఇంజనీర్లుగా పనిచేస్తున్న వాళ్ళు అతనికి అల్లుళ్ళుగా దొరకడం వల్ల పెళ్ళిళ్ళు కాగానే అతని ఇద్దరు కూతుళ్ళు కూడా అమెరికాకెళ్ళిపోయారు. ఇంజనీరింగ్ పూర్తికాగానే కొడుకును కూడా అమెరికాకే పంపించాలని నరేందర్‌రెడ్డి నిర్ణయించుకున్నాడు.

ఢిల్లీలో ఎం.టెక్. చేస్తున్న వివేక్‌రెడ్డికి సెకండ్ సెమిస్టర్ పరీక్షలు అయిపోగానే నెలరోజులు సెలవులిచ్చారు. సెలవుల్ని హాయిగా తన ఫ్యామిలీతో గడుపుదామని వివేక్‌రెడ్డి వాళ్ళ నాన్నను కూడా ఓ పదిరోజులు సెలవుపెట్టి వంగాలటౌన్‌కొచ్చెయ్యమని ఫోన్ చేసి చెప్పాడు.

"ఈసారి సెలవుల్లో మీతో గడపాలనుంది డాడ్! మీరు సెలవుపెట్టి వచ్చెయ్యండి" అన్నాడు వివేక్ వాళ్ళ నాన్నతో.

"మాకు సెలవు దొరకడం చాలా కష్టం. అయినా ట్రై చేస్తాను. ఇంత కాలానికి నువ్వు మాతో ఓ పదిరోజులుంటానంటే ఎలా వద్దంటాను. రేపే మా కలెక్టర్‌తో మాట్లాడతాను" అన్నాడు నరేందర్‌రెడ్డి.

"థాంక్యూ డాడ్! ఈ విషయం వెంటనే మమ్మీకి చెప్పేయండి... వచ్చే నెల ఐదో తేదికల్లా మీరు వంగాలకొచ్చెయ్యండి... గ్రాండ్‌పాను, గ్రాండ్‌మాను కూడా రమ్మనండి" అన్నాడు వివేక్.

"అలాగేలేరా... మనవాళ్ళందర్నీ రమ్మంటాను... సరేనా" అన్నాడు నరేందర్‌రెడ్డి.

"అందరూ వద్దు డాడ్! మన పెదనాయనల్ని, చిన్నాయనల్ని నేనిప్పుడు చూడదల్చుకోలేదు... పెద్ద నాయనొస్తే ఆయనతోపాటు మీ దేశ రాజకీయాలన్నీ వచ్చేస్తాయి... మీకు తెలుసుకదా... నాకు రాజకీయాలంటే చాలా అలర్జీ..." అన్నాడు వివేక్.

"నాకు తెలుసురా వివేక్..."

మనం ఐదుగురమే కలుసుకుంటే... మీరు, నేను, మమ్మీ, గ్రాండ్‌మా, గ్రాండ్‌పా... ఓ.కె. డాడ్..."

"ఓ.కె..." అంటూ ఫోన్ పెట్టేశాడు.

నరేందర్‌రెడ్డికి వంగాల టౌన్లో స్వంత బిల్డింగ్ ఉంది. ఉద్యోగరీత్యా ఆయన అనేక చోట్లకు ట్రాన్స్‌ఫర్ అవుతుంటాడు కాబట్టి వంగాలటౌన్లో ఉన్న వాళ్ళ రెండంతస్తుల మీద ఎక్కువకాలం ఖాళీగా ఉంటుంది. ఎప్పుడో సెలవులకొచ్చినప్పుడు మాత్రమే నరేందర్‌రెడ్డి వాళ్ళ కుటుంబం ఆ యింట్లో గడుపుతుంటారు.

వివేక్ వస్తున్నాడని తెలిసి తిప్పర్తి గ్రామంలో ఉండే వాళ్ళ అమ్మమ్మ, తాతయ్యలిద్దరూ వంగాలటౌన్‌కొచ్చేశారు. అంతకు ముందురోజే నరేందర్‌రెడ్డి, అతని భార్య లలితమ్మ వచ్చేశారు. వాళ్ళ అమ్మా, నాన్నలను చూసి లలితమ్మ చాలా సంతోషించింది.

ఆ నెల ఐదో తేది నాడు ఢిల్లీ నుండి వివేక్ వచ్చేశాడు. కొడుకును చూడగానే లలితమ్మ ఉప్పొంగిపోయింది. నరేందర్‌రెడ్డి కొడుకును కళ్ళనిండా చూసుకున్నాడు. మనవన్ని చూసిన వృద్ధదంపతులు చాలా సంతోషించారు.

"హాయ్ తాతగారూ! హాయ్ అమ్మమ్మా!" అంటూ వివేక్ వాళ్ళిద్దర్నీ గట్టిగా కౌగలించుకున్నాడు.

"ఎన్ని దినాలకు కనిపించినవురా! మెరా దిల్ భర్‌గయారే..." అన్నాడు వివేక్ వాళ్ళ తాత నారాయణరెడ్డి.

"మెరా దిల్ భీ భర్‌గయా తాతాజీ" అన్నాడు వివేక్.

నారాయణరెడ్డి మాటల్లో ఉర్దూమాటలు బాగా దొర్లుతాయి. నైజాం రాజు పాలిస్తున్న కాలంలో నారాయణ రెడ్డి ఇంటి భూస్వాములంతా ఉర్దూలో గొప్ప పాండిత్యం సంపాదించేవాళ్ళు. నారాయణరెడ్డి కూడా ఉర్దూలో గొప్ప పండితుడని పేరు తెచ్చుకున్నాడు. నారాయణరెడ్డికి కొడుకులు లేరు... ఇద్దరూ కూతుర్లే... లలితమ్మే పెద్దది. అతని ఆస్తిని ఇద్దరి కూతుళ్ళకూ సమంగా పంచేసి తనకోసం కొంచెం ఉంచుకున్నాడు.

వాళ్ళు ఐదుగురూ ఓ వారం రోజులు ఆ యింట్లో చాలా సరదాగా గడిపారు. ఇంకో రెండ్రోజుల తర్వాత వివేక్ మళ్ళీ ఢిల్లీ వెళ్ళిపోతాడన్న దిగులు వాళ్ళల్లో ప్రారంభమైంది.

"వరేయ్ వివేక్... నువ్వు ఢిల్లీ వెళ్ళే ముందు... బోలెతో కల్... హమారా గావూ తక్ జాకే ఆయేంగే..." అన్నాడు నారాయణ రెడ్డి.

"ఇప్పుడు పల్లెటూరుకెందుకు తాతాజీ!" అన్నాడు వివేక్.

"పల్లెటూర్లే బెహతరీన్‌గుంటయిరా... ఎప్పుడు చూసిన బస్తీలేగద... కొంచెం వెరైటిగుంటది... తిప్పర్తిల మనకు పెద్ద మామిడితోటున్నది.. బత్తాయి తోటున్నది.. ఆ తోటలకు బోతె భలే ఖూబ్‌సూరత్‌గుంటది.. కల్ సుబహ జాకే షామ్‌తక్ ఆజాయింగే..." అన్నాడు నారాయణరెడ్డి.

"ఇప్పుడు ఆ పల్లెటూరుకెందుకు మామగారూ! ఇప్పటి పల్లెటూర్లు ఇదివరకటి పల్లెటూర్లోలెగె ఉన్నయా? పల్లెటూర్లు బాగా చెడిపోయినయి... యే ఊర్లె చూసినా దరిద్రపు రాజకీయాలే..." అన్నాడు నరేందర్‌రెడ్డి.

"రాజకీయాలతోటి మనకేం పని... సీదా మనింటికి పోదాం. లంచ్ చేద్దాం.. మా మనవనికి లేత మేకపోతు మాంసం రుచి చూపిస్త... దోపహర్‌కా ఖానా ఖానేకే బాద్ మామిడితోటకు పోదాం.. షామ్‌తక్ వహా టహరేంగే... తర్వాత కారెక్కి ఇక్కడికొచ్చేద్దాం.." అన్నాడు నారాయణరెడ్డి.

"చప్పుడుజేక ఇక్కన్నే ఉండక ఇప్పుడు గా తిప్పర్తికెందుకు నాయనా!" అంది లలితమ్మ.

"మా మనవుడు వాళ్ళ అమ్మగారిల్లు జూసి ఎన్ని రోజులైందో... ఏక్ జమానా గుజర్‌గయా... సరదాగ జర్రసేపు పొయొస్తం... యేమైతదంటవు?" అన్నాడు నారాయణరెడ్డి.

"ఓ.కె. తాతగారు... ఓ.కె. వెళ్ళొద్దాం..." అన్నాడు వివేక్.

"మేమైతే రావడం లేదు'' అంది లలితమ్మ.

"మేమంటే ఎవరెవరు?" అన్నాడు నారాయణరెడ్డి.

"నేనూ... మా అమ్మ. రేపు వివేక్ ఢిల్లీ తీసుకుపోవడం కోసం లడ్డూలు, చకినాలు చేద్దామనుకుంటున్నం" అంది లలితమ్మ.

"కోయీ బాత్‌నహీ. మీరుండిపోండ్రి... నేను, మా మనవడు, మా అల్లుడు పొయొస్తం" అన్నాడు నారాయణరెడ్డి.

"రేపు కారు నేనే డ్రైవ్ చేస్తానోచ్!" అన్నాడు వివేక్.

రేపు మేం తిప్పర్తికొస్తున్నామని, ఇల్లంతా శుభ్రంగా కడిగిపెట్టాలనీ, వంట మనిషితో వంట చేయించాలని నారాయణరెడ్డి వాళ్ళ డ్రైవర్ని తిప్పర్తికి పంపించి వాళ్ళింట్లో ఉండే వాళ్ళ జీతగాడు అయిలయ్యకు కబురు చేశాడు.

ఆ మర్నాడు ఉదయం తొమ్మిది గంటలకు వాళ్ళ ముగ్గురు - మామ, అల్లుడు, మనవడు... వాళ్ళ కార్లో తిప్పర్తికి బయిల్దేరారు. తిప్పర్తి వంగాలటౌన్‌కు నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ మధ్యనే ఆ ఊరి దాకా తారు రోడ్డు వేశారు.

"తొందరగ వచ్చెయ్యండ్రి... చీకటి పడేదాక ఉండకుండ్రి..." అంది లలితమ్మ.

"ఊర్లె వాళ్ళతోటి వీళ్ళతోటి మాట్లాడుకుంట కూర్చోకు... చీకటి పడేటోలకు ఇక్కడుండేటట్టు రాండ్రి" అంది వివేక్ వాళ్ళ అమ్మమ్మ - ఆమె పేరు పార్వతమ్మ.

వివేక్ స్టీరింగ్ దగ్గర కూర్చొని కారు స్టార్ట్ చేశాడు. గ్రే కలర్ మారుతి ఎస్టీమ్ కారు తిప్పర్తి వైపు సాగిపోయింది.

పదింటికల్లా వాళ్ళు తిప్పర్తి చేరుకున్నారు.

**తెలంగాణా జీవితంపై - వెలువరిస్తున్న ఆలోచనాత్మక సీరియల్**

(ముగింపు వచ్చే సంచికలో)

అడ్రసు :12-5-33/2, విజయపురి కాలనీ, తార్నాక, సికింద్రాబాద్-17. ☎ 7007053, సెల్ నెం.9848019076




## ట్టి కథ — ముళ్ళపంది - గుంటనక్కా

ముళ్ళపంది బద్ధకంగా జీవితం గడిపేసే ఒక శాంతి కాముక జంతువు. అది తన ముళ్ళనే యుధాలుగా ఉపయోగించి శత్రువుల బారినుండి తనని తాను రక్షించుకుంటుంది. గుంటనక్క కాదు. అది చాలా తెలివైనదీ, చురుకైనదీ కూడా. అది తక్కిన జంతువులు వదిలేసిన ఆహారాన్ని కీగా పట్టుకుని తినేస్తూ వుంటుంది. తన తెలివి తేటలని తలచుకుని మహా గర్వపడుతూ టుంది. ఒక రోజున అది ముళ్ళపందితో ఒక పందెం కాసింది.

"తమ్ముడూ! కొండ కొమ్మున కొంత మాంసం వుంది. ఇద్దరం పరిగెత్తి ఎవరు ముందు ండకొమ్ముచేరుకుంటారో వాళ్ళదే ఆ మాంసం! రెడీనా?" అంది కులాసాగా.

అందుకు ముళ్ళపంది దిగులుగా మొహం పెట్టి, "ఇదేం న్యాయంగా లేదు. నేను తొందరగా రిగెత్తలేనని నీకు తెలుసుకదా. ఓ పనిచేద్దాం. మనిద్దరిలో ఎవరు వయసులో పెద్ద అయితే ళ్ళకే ఆ మాంసం అంతా దక్కాలి" అంది.

గుంటనక్క నవ్వి, "అట్లా అయినా నేనే గెలుస్తా! నీకు తెలుసోలేదో! ఈ ప్రపంచం పుట్టడానికి లక్షై శతాబ్దాల ముందే మా నక్కజాతి పుట్టింది. అంచాత నేనే నీకంటే పెద్ద" అంది గడుసుగా.

అది అలా అనగానే ముళ్ళపంది భోరున ఏడవడం మొదలెట్టింది.

"ఏమీయిందీ?" అంది నక్క ఆశ్చర్యంగా.

"అయ్యో! నాదెంత మతిమరపూ? నేను ఈ నెల వృద్ధాప్యపు పెన్షను తెచ్చుకోవడం మర్చిపోతినే - ఇంత లేటయితే ఇంక ఇస్తారో ఇవ్వరో!" అంది ముళ్ళపంది దుఃఖం అభినయిస్తూ.

అది వినగానే గుంటనక్కకి నోట మాటరాలేదు. అవును మరి. పెన్షను అనగానే వృద్ధాప్యానికి హ్నాం కదా - ముళ్ళపందేమో పెన్షను వస్తోందని చెబుతోంది. తనకేమో పెన్షను లేదు. అంటే నకంటే ముళ్ళపంది పెద్ద అయినట్లే లెక్క కదా! వయసు ప్రస్తావన తెచ్చి బుకాయించబోయిన క్కకి తన త్రవ్వుకున్న గోతిలో తనే పడ్డట్లుగా అయింది.






## టాంజానియా






రాజధాని : దోడోమా
భాష : ఇంగ్లీష్, కిష్ వాహిలీ
మతం : ఇస్లాం, క్రిస్టియానిటీ
కరెన్సీ : టాంజానియా షిల్లింగ్

జాంజిబార్ ద్వీపాలు 1964లో మెయిన్‌లాండ్ టాంగనీయికాతో కలిసిపోయాక, టాంజానియా దేశం ఏర్పడింది. ఈ దేశంలో సగభాగం ప్రాంతాన్ని అడవులే ఆవరించుకుని వుంటాయి. టాంజానియా తాలూకు హిందూమహాసముద్ర కోస్తా తీరం చాలా పొడుగున వ్యాపించి ఉంటుంది. కొద్దికాలం క్రితం దాకా ఆ దేశంలోని అతిపెద్దరేవూ, అతిపెద్ద పట్టణమూ కూడా అయిన దార్-ఎస్-సలామ్ టాంజానియాకి రాజధానిగా వుండేది. ముఖ్యమైన వ్యాపకం వ్యవసాయమే అయినా వజ్రాల గనులూ, నూనే, సహజ వాయి నిక్షేపాలు దొరకడంతో వ్యాపారం దిశ మారింది. దేశ ప్రజలలో దాదాపుగా 120 తెగలు ఉన్నాసరే, ఎవరూ ఎవరిపైనా ఆధిక్యత ప్రదర్శించే ప్రయత్నాలు చేయకుండా అందరూ కలిసికట్టుగా ఉంటారు. దేశ జనాభాలో నూటికి డెబ్బయ్ ఏడు శాతం మంది దూరదూరంగా ఉండే చిన్నచిన్న పల్లెల్లో నివసిస్తూ ఉంటారు. అయితే, ఎక్కువమంది ఒకేచోట నివసించేలా ఉండడానికి వారి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూ వుంది. అలా వుంటే ఇంకా ఎక్కువ మందికి ఎక్కువ సౌకర్యాలు కల్పించడం వీలవుతుంది. తేయాకూ, పొగాకూ, పత్తీ టాంజానియా ఎగుమతులలో మూడింట రెండువంతుల స్థానాన్ని ఆక్రమిస్తాయి. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఉత్తర ప్రాంతపు పొలాలలోనూ, దక్షణాన పర్వతప్రాంతాలలోనూ, విక్టోరియా సరస్సు దగ్గరా పత్తి ఎక్కువగా పండుతుంది.

## జాన్‌లోగీబర్డ్



1922 సంవత్సరంలో టెలివిజన్ మీద రీసెర్చి మొదలెట్టాడు జాన్ లోగీబైర్డ్. వాళ్ళ ఇంట్లోని అటక అంతా వైర్లూ, డబ్బాలూ, పాతచెక్క ముక్కలతో చిందరవందరగా ఉండేది. వాటికి తోడుగా, లైటుకి ఎదురుగా దారానికి కట్టిన ఒక అట్ట ముక్క తిరుగుతూ ఉండేది. అది అట్లా ఉండగా, ఈ చెత్తా చెదారం లాంటి వాటి ద్వారా కాంతి కిరణాలు ఒక విధంగా రూపుదిద్దుకోవడం ఆయన గమనించాడు. ఒక రోజున బైర్డ్‌కి మాల్టేస్ క్రాస్ తాలుకు రేఖా చిత్రం లాంటిది కనబడింది. 1926లో ఈ పరిశోధనా ఫలితాన్ని ఆయన రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ వారికి ప్రదర్శించాడు. ఈ విధానాన్ని బిబిసి ప్రసార సంస్థ 1929లో ఆచరణలోకి తీసుకువచ్చింది.









చిన్నపాప ఐస్‌క్రీం కొనుక్కుని త్వరగా ఇంటికెళ్ళాలి. దారి చూపించగలరా?

యర్రంశెట్టి సాయి

# వ్యామరాజీ

మొర వినిపించుకోవటం లేదు"

"ఎందుకని? మీ అందర్నీ అరెస్ట్ చేయమని నేనే ఆర్డర్స్ ఇచ్చాను కదా!"

చిలక పగలబడి నవ్వింది.

"ఈ గవర్నమెంట్ ఆర్డర్లివ్వటం - అది అధికారులు అమలు పరచటం" అంటూ మళ్ళీ నవ్వింది.

"ఎవరు సార్ ఆ మాటంది" ఆశ్చర్యంగా అడిగారు డైరక్టర్లు.

గంగారామ్‌కి చెప్పటం ఇష్టం లేకపోయింది.

"ఎవరైతే మీకెందుకులే. ముందు మిమ్మల్ని పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయటం లేదో చెప్పండి"

"మీకు తెలీందేముంది సార్. కనీసం ఒకో డైరక్టరూ పది లక్షలు లంచం ఇస్తేనేగానీ అరెస్ట్ చేయవద్దని మీరే చెప్పారంట"

గంగారామ్‌కి మతిపోయినట్లయింది.

"మిమ్మల్ని అరెస్ట్ చేసినందుకు మీరు ఎదురు పదిలక్షలివ్వాలా? మీకేం ఖర్మ ఇవ్వడానికి?"

"పాయింట్ అది కాద్సార్! మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేసి జైల్లో పెడితేనే మా ప్రాణాలకు రక్షణ ఉంటుంది సార్! లేకపోతే మేమెక్కడున్నా డిపాజిటర్లు మమ్మల్ని వెతికి పట్టుకుని చంపేస్తారు సార్"

గంగారామ్‌కి అప్పుడర్థమయింది.

"వెంటనే కమిషనర్‌కి కనెక్షన్ ఇవ్వు పాపారావ్"

పాపారావ్ కనెక్షన్ ఇచ్చాడు.

"ఏమిటి కమిషనర్‌గారూ? 'మసి' బాంక్ డైరక్టర్లను అరెస్ట్ చేయమంటే లంచం అడుగుతున్నారంట"

"అడక్కుండా ఎలా వుంటాం సార్! ప్రజల డబ్బు 50 కోట్లు వాళ్ళు మింగేసినప్పుడు అందులో మనకి వాటా ఎందుకివ్వరు. అక్కడికీ వేము పోన్లేగదాని కేవలం తలో పది లక్షలే ఇమ్మన్నాం సార్! దొంగనా కొడుకులు - డబ్బు లేదంటున్నారు"

"కమిషనర్‌గారూ! నా హయాంలో అవినీతి అనేది ఉంటానికి వీల్లేదని నేను ఛార్జ్ తీసుకున్న రోజునే మీ అందరికీ చెప్పాను! గుర్తులేదా?"

"మామూలుగా కొత్తగా పదవిలోకొచ్చిన మినిస్టరెవడయినా అదే చెప్తాడు సార్! అలా చెప్పక లంచాలు తీసుకోండి అంటారా?"

గంగారామ్‌కి కోపం వచ్చింది.

"కమిషనర్ గారూ! నేను టైమ్‌పాస్ కోసం కబుర్లు చెప్పే మినిస్టర్ని కాదు. అవినీతి ఉంటానికి వీల్లేదు అంటే వీల్లేదు. అంతే! ఎవరయినా అవినీతికి పాల్పడ్డారని తెలుస్తే ఎంత పెద్ద పదవిలో ఉన్న వారయినా సరే నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకుంటాను"

"ఇలా కొత్తగా వచ్చిన ప్రతి మినిష్టరూ ఇష్టమొచ్చినట్లు 'నీతి' గురించి మాట్లాడితే మేము పని చేయటం కష్టం సార్! సారీ! మీ మాట వినటం నాకు కుదరదు. నేను ఎంత డబ్బు ఖర్చుపెడితే నాకీ కమిషనర్ పోస్ట్ వచ్చిందో మీకు తెలీదు. ఇంతకు ముందున్న హోమ్ మినిష్టరుగారినడగండి! అరవై లక్షలకు ఓపెన్ ఆక్షన్‌లో కొనుక్కున్నానీ పోస్ట్! మరి ఆ డబ్బంతా సంపాదించుకోనవసరం లేదా?"

గంగారామ్‌కి మండిపోయింది.

"అదంతా నాకనవసరం! నా హయాంలో మాత్రం అవినీతి జరగడానికి వీల్లేదు! ముందా నలుగురు డైరెక్టర్లనూ మీ దగ్గరకు పంపుతున్నాను. ఒక్క పైసా తీసుకోకుండా అరెస్ట్ చేయాల్సిందే"

"నేను చెయ్యను సార్. ఏం చేసుకుంటారో చేసుకోండి" అనేసి ఫోన్ పెట్టేశాడతను.

గంగారామ్ ఆవేశంతో ఊగిపోయాడు.

"పాపారావ్. మనం ప్రిన్సిపల్ శెక్రెటరీ దగ్గరకెళ్దాం పద! ముందా కమిషనర్‌ని డిస్మిస్ చేయాలి"

"ఐఏఎస్‌లనూ ఐపిఎస్‌లనూ ఏమీ పీకలేర్రా హౌలే" అంది చిలక.

గంగారామ్‌కి అనుమానం వచ్చింది.

"ఏమిటిలా అంటుందది?"

"ఏమో సార్. నాకూ అదే అర్థం కావటం లేదు"

"మీరు వెళ్ళండి. మిమ్మల్ని అరెస్ట్ చేసే విషయం నేను చూస్తాను" అన్నాడు గంగారామ్.

"థాంక్యూసార్" అనేసి వెళ్ళిపోయారు వాళ్ళు.

ఇద్దరూ ఆఫీస్‌కి చేరుకున్నారు మర్నాడు పొద్దున్నే.

ప్రిన్సిపల్ శెక్రటరీ గంగారామ్ మాటలు విని చిరునవ్వు నవ్వాడు.

"కమిషనర్‌ని మీరు డిస్మిస్ చేయలేరు సార్! ఇంకేమయినా విషయాలు మాట్లాడాలా సార్?"

"నేనిదే మాట్లాడాలి! నేనెందుకు డిస్మిస్ చేయకూడదు"

"మీకు అధికారం లేదు కాబట్టి! ఇంకేమయినా విషయాలు మాట్లాడాలా సార్?"

"మరెవరికి అధికారం ఉంది?"

"కేంద్రానికి! అది కూడా అతను అవినీతిపరుడు అని రుజువయితేనే! అది కూడా అతను ఆ నేరం అంగీకరిస్తేనే! ఇంకేమయినా మాట్లాడాలా సార్?"

"అంటే అలాంటి అవినీతిపరులను ప్రభుత్వంలో ప్రోత్సహించాలా నేను?"

"వాళ్ళకి ప్రోత్సాహం ఏమీ ఇవ్వక్కర్లేదు సార్. వాళ్ళ డ్యూటీ వాళ్ళు చేసుకోగలరు"

"నాకు మొత్తం పోలీసుల మీదే నమ్మకం పోయింది"

"ఎవడికుందని సార్! అయినా గానీ అందరం హాపీగా పని చేసుకోవటం లేదూ?"

"నేను అందరిలాగా చూస్తూ ఊరుకునే రకాన్ని కాదు"

"అలాగా సార్"

"అవును! ఏదీ ఆ డిజిపిని రమ్మనండి"

అరగంటలో డిజిపి అతని ముందు కూర్చున్నాడు.

"ఆ నలుగురు డైరక్టర్లనూ అరెస్ట్ చేసే సంగతి గురించి ఏం డిసైడ్ చేశారు" కోపంగా అడిగాడు.

"వాళ్ళను తలో పదిలక్షలు కట్టమనండి సార్. వెంటనే అరెస్ట్ చేయిస్తాను"

"లంచం సంగతి మాట్లాడితే మీ మీదే చర్య తీసుకుంటాను"

"సరే. తీసుకోండి సార్. నేను వెళ్తున్నాను"

"ఆగండి! 'మసి' బాంక్ చైర్మన్ వెంకటేశ్వర్రావ్‌ని ఎక్కడ దాచారు?"

"నేను చెప్పను సార్! చాలా పెద్ద సీక్రెట్ అది"



"హోమ్ మినిష్టర్‌నయినా నాకు తెలీకుండా సీక్రెట్ మెయింటెయిన్ చేస్తారా?"

"రాష్ట్రంలో శాంతి భద్రతల దృష్ట్యా ఒకోసారి తప్పదు సార్"

"సరే. నేనే టాస్క్ ఫోర్స్‌తో వెళ్ళి అందరినీ అరెస్ట్ చేయిస్తాను!" అంటూ అప్పటికప్పుడే టాస్క్‌ఫోర్స్‌ని తీసుకుని తిన్నగా డిజిపి ఇంటికి చేరుకున్నాడు గంగారామ్. బయట లాన్స్‌లోనే కూర్చుని 'టీ' తాగుతూ కంప్యూటర్ గేమ్స్ ఆడుకుంటున్నాడు మసి బాంక్ చైర్మన్.

"పాపారావ్ ప్రెస్‌వాళ్ళను సెల్‌ఫోన్లో పిలిచి అర్జంటుగా ఇక్కడికి రమ్మని చెప్పు" చెప్పాడు గంగారామ్.

పాపారావ్ సెల్‌ఫోన్లో మాట్లాడాడు.

"You are under arrest" అన్నాడు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బేడీలు తీస్తూ. మరుక్షణంలో ఓ జీప్ వచ్చి ఆగిందక్కడ.

ఛీఫ్ శెక్రటరీ జీప్ దిగాడు.

"సార్. ఛీఫ్ మినిష్టర్‌గారు అర్జంటుగా మాట్లాడాలంటున్నారు"

గంగారామ్ ఆశ్చర్యపోయాడు. "నేనా?"

"అవున్సార్"

"ఇప్పుడే?"

"అవున్సార్"

"ఇతనిని అరెస్ట్ చేయించి జైల్లో వేయించి అప్పుడు వచ్చి మాట్లాడతాను లెండి"

"కాదుసార్. ఇవన్నీ జరగక ముందే మాట్లాడాలన్నారు"

సరిగ్గా అప్పుడే గంగారామ్ సెల్‌ఫోన్ మోగింది.

"హలో" అన్నాడు గంగారామ్.

"గంగారామ్‌గారూ నమస్కారం. నేను ఛీఫ్ మినిష్టర్‌గారి పి.ఏ.ని మాట్లాడుతున్నాను. సి.ఎం.గారు మీతో మాట్లాడతారంట సార్. వెయిట్ చేయండి"

మామూలుగానే అయిదు నిమిషాల తర్వాత సిఎం ఫోన్లోకొచ్చాడు.

"హలో - గంగారామ్ గారూ"

"నమస్కారం సార్"

"నమస్తే! రేపట్నుంచీ రామరాజ్యం ప్రోగ్రాం ఉంది తెలుసుకదా?"

"రామరాజ్యమా! అంటే ఏంటి సార్"

"ఓహో మొన్న కాబినెట్ సమావేశంలో మీరు లేరు కదా! అందుకని మీకు తెలీదు. రామరాజ్యం అంటే కొత్తగా ప్రవేశపెట్టిన ప్రోగ్రాం! జన్మభూమి లాంటిదే. ఇంకో పేరన్నమాట. దీని ప్రకారం అవినీతికి వ్యతిరేకంగా పోరాటం జరపాలి మనం"

"చాలా అద్భుతంగా ఉంది సార్!"

"రామరాజ్యం ప్రోగ్రాం జరిపిన వారం రోజులూ పెండింగ్‌లో ఉన్న అవినీతి కేసులన్నీ క్లియర్ చేయాలి మనం! ఈ రోజున ప్రజల్ని మోసగించే సంస్థలు ఎక్కువయిపోయాయ్. అలాంటి వాటి గురించి పూర్తిస్థాయిలో యాక్షన్ తీసుకుని అవినీతికి పాల్పడిన వారందరినీ అరెస్ట్ చేయించి, ప్రజలకు న్యాయం చేకూర్చాలి. ఆ మోసగాళ్ళందరి ఆస్తిపాస్తులూ జప్తు చేసి ఆ డబ్బు బాధితులకు పంచాలి!"

"ఆహా! నిజంగా రామరాజ్యం అనిపించేలా ఉంది సార్ ఈ కొత్త స్కీమ్"

"వెంటనే మీ డిపార్ట్‌మెంట్‌లో రిజిష్టరయిన అవినీతి, మోసం, కేసులనీ వార్‌ఫుటింగ్‌లో పరిష్కారం చేయాలి!"

"అలాగే సార్"

"ఈ విషయంలో మీరు అవినీతిపరులయిన ప్రభుత్వాధికారులనూ, సిబ్బందినీ ఎవర్నయినా సస్పెండ్ చేయవచ్చు. ట్రాన్స్‌ఫర్లు చేసేయవచ్చు. ఫుల్ పవర్స్ మీకుంటాయ్"

"థాంక్యూ సర్"

"ఇంకో విషయం"

"చెప్పండి సార్"

"మీరు సిన్సియర్‌గా, పక్షపాతం అనేది లేకుండా మసిబాంక్ వ్యవహారం తేల్చి డిపాజిట్స్ చేసిన ప్రజలకు న్యాయం చేయాలి"

"తప్పకుండా చేస్తాను సార్"

"ఇది సక్రమంగా చేయగలిగితే మిమ్మల్ని శాశ్వతంగా హోమ్ మినిష్టర్‌గా ఉంచే విషయం ఆలోచిస్తాను"

"అలాగే సార్. ఇప్పుడే ఆ మసి బాంక్ చైర్మన్‌ని అరెస్ట్ చేయిస్తున్నాను. అతను మన డి.జి.పి. గారింట్లోనే దాక్కున్నాడు సార్. అతనికి ఆశ్రయం ఇచ్చి ప్రభుత్వాన్నీ ప్రజలనూ తప్పుదోవ పట్టిస్తున్నందుకు గాను డి.జి.పి.నీ, కమిషనర్‌నీ బలవంతపు లీవ్‌లో పంపిస్తున్నాను"

"గుడ్! చాలా ఫాస్ట్‌గా ఉన్నారు మీరు. మీ లాంటి వాళ్ళే మన పార్టీకి కావాలి".

"థాంక్యూ సార్"

"కానీ ఒక్క విషయం గుర్తుంచుకోండి"

"ఏమిటి సార్ అది?"

"డి.జి.పి. మన మనిషి! నేను ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారమే అతను వర్క్ చేస్తున్నాడు. కనుక అతనితో మీరు కోపరేట్ చేయాలి. అతనికి కావలసిన సాయం పొలిటికల్ లెవల్లో మీరందించాలి!"

గంగారామ్ స్టన్ అయాడు.

"అంటే...."

"ఆ 'మసి' బాంక్ చైర్మన్‌ని డి.జి.పి. ఇంట్లో దాయమని మన పార్టీ ఎంపీలే కోరారు. మన పార్టీ వాళ్ళను గౌరవించటం మన విధి!"

"అంటే మరి.... ఆ మసి బాంక్ చైర్మన్‌ని అరెస్ట్ చేయటం...."

"మనిషి కన్నా, పార్టీ ఎక్కువ! పార్టీ కన్నా పార్టీ తాలూకు ప్రజాప్రతినిధులు ఎక్కువ! ఈ సూత్రాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోండి! మీకు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. మిగతా వివరాలన్నీ డి.జి.పి. గారు మాట్లాడతారు"

"అలాగే సార్... కానీ మరి పాపం ఆ డిపాజిటర్లు"

"అలాంటి చెత్త బాంక్‌లో డిపాజిట్స్ చేసే వాళ్ళు ఎవరయి ఉంటారో ఒక్కసారి ఆలోచించు! వాళ్ళందరూ బ్లాక్ మనీ దాచుకున్న బాపతు! అలాగేకొంత డిపాజిట్ మన పోలీస్ డిపార్ట్‌మెంట్‌ది! ఆ డబ్బు పోయినా అడిగేవాడు లేడు. సెంట్రల్ గవర్నమెంట్‌ది న..నం మన స్టేట్ గవర్నమెంటే వదులుకోడానికి రెడీగా ఉన్నప్పుడు సెంట్రల్‌దేముంది? అందులో ఉన్నదంతా తుగ్లక్ నాయాళ్ళే! దేశంలో ఎక్కడేం జరుగుతుందో ఒక్క వెధవక్కూడా తెలీదు. వాళ్ళ ఫండ్స్‌తో అధికారులంతా ఫుట్‌బాల్ ఆడుకుంటూంటారు. డిఫెన్స్‌లోనూ, రైల్వేలోనూ, సెంట్రల్ ఎక్సైజ్‌లోనూ, ఇన్‌కమ్ టాక్స్‌లోనూ ఎన్ని దారుణాలు జరుగుతున్నాయో అందరికీ తెలిసిందే కదా!"

"సరే సార్. అలాగే"

"గుర్తుంచుకోండి. మనిషి కంటే పార్టీ ముఖ్యం"

"తెలుస్సార్. పార్టీకంటే పార్టీ తాలూకు ప్రజా ప్రతినిధులు ముఖ్యం! ప్రజాప్రతినిధుల కంటే వారు ఎన్నుకున్న నాయకుడు ముఖ్యం"

"గుడ్! మంచి గ్రాస్పింగ్ పవర్ ఉంది మీకు! Wish you all the Best."

"థాంక్యూసర్"

ఫోన్ కట్ అయింది.

గంగారామ్ మొఖానికి పట్టిన చెమటలు తుడుచుకున్నాడు.

అప్పుడే టాస్క్‌ఫోర్స్ వాళ్ళు డి.జి..ఇ. చేతికీ, మసిబాంక్ చైర్మన్ చేతికీ బేడీలు వేయబోతున్నారు. కంగారు పడిపోయాడతను.

"ఆవండి!" అంటూ అరచాడు కంగారుగా.

డి.జి.పి. చిరునవ్వు నవ్వాడు.

"రండి సార్. మనందరం లోపల కూర్చుని అన్ని విషయాలూ మాట్లాడుకుందాం" అన్నాడు గంగారామ్‌తో.

"పదండి" అన్నాడు గంగారామ్.

డి.జి.పి., మసి బాంక్ చైర్మన్, గంగారామ్ డి.జి.పి. ఇంట్లో సీక్రెట్ రూమ్‌లో సమావేశమయ్యారు.

మీ ఇంటి వద్దే విజయవిహారం చందా చెల్లించవచ్చు!, పాత కాపీలను పొందవచ్చు- ఫోన్ చేయాల్సిన నంబర్ : 7007053, సెల్ నెం.9848019076

# ఆరోపణల దుమారం సంగతి మరోసారి

**(గత సంచిక తరువాయి)**

గత సంచికలో అనుకున్న విధంగా, ఇప్పుడు "ది టైమ్స్" పత్రిక కథనాల సంగతి చూద్దాం.

లండన్ నుంచి వెలువడే "ది టైమ్స్" పత్రిక ఆగస్ట్ 27న "సూయిసైడ్, సెక్స్ అండ్ ది గురు", "త్రీ డై ఆఫ్టర్ పుటింగ్ ఫెయిత్ ఇన్ గురు" అనే కథనాలను ప్రచురించడంతో మరోసారి బురిడీ క్యాంప్ పెద్ద కుదుపుకి లోనైంది.

విజయవిహారం నిరుటి డిశంబర్ నెల సంచికలో "ఇంట్లో జన్మదినోత్సవ సంరంభం, వీధిలో సెక్స్ ఆరోపణల దుమారం" పేరిట ఈ ధారావాహికలో ప్రచురించిన సంగతులు ఎంత కల్లోలాన్ని రేపాయో గుర్తుంది కదా -

ఇప్పుడు 'టైమ్స్' పత్రిక కథనం గురించి ప్రస్తావించబోయే ముందు, ఒకసారి నాటి మన డిశంబర్ సంచికలోని విశేషాలు గుర్తుకు తెచ్చుకుందాం. నిరుటి అక్టోబర్ 28న లండన్ "డైలీ టెలిగ్రాఫ్" పత్రిక బాబాపై "డివైన్ డౌన్‌ఫాల్" ప్రచురించిన కథనం మన విజయవిహారంలో ప్రస్తావించిన "సెక్స్ ఆరోపణల దుమారం"కి నేపధ్యం. బాబా పైన ఉన్న లైంగిక అకృత్యాల ఆరోపణల కారణంగా పుట్టపర్తిలో తలపెట్టిన కాన్ఫరెన్సు నుంచి యునెస్కో ఉపసంహరణ, బ్రిటన్ పార్లమెంటులో బాబాపైన ఆరోపణల గురించి ప్రస్తావన, బి.బి.సి.లో ఇదే అంశంపైన చర్చ, బాబా మాజీ భక్త దంపతులు డేవిడ్ బెయిలీ, ఫాయే బెయిలీ, బాబా లైంగిక బాధితుల కథనాలతో కూర్చిన "ది ఫైండింగ్స్" డాక్యుమెంట్ ఇంటర్నెట్‌లో సృష్టిస్తున్న దుమారం - ఇవన్నీ "సెక్స్ ఆరోపణల దుమారం"లో ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు. 23 సంవత్సరాలు బాబా భక్తిలో మునిగిన జెఫ్‌యంగ్, తన కుమారుడు శామ్, బాబా చేతిలో అత్యాచారానికి గురైనాడని తెలిసినపుడు పడ్డ ఆవేదన, బాబాతో తనకి సెక్స్ సంబంధాలు ఉన్నాయని ఒప్పుకున్న డా.భాటియా కథనం, స్వీడిష్ నటుడు కోనీ లార్సన్ అనుభవం, బాబా ఆస్పత్రికి 400 కోట్లు విరాళమిచ్చిన ఇసాక్ టైగ్రెట్ సెక్స్ ఆరోపణలు నిజమేనని చెప్పడం, మాజీ విద్యార్థి మీనాక్షి శ్రీకాంత్ అనుభవం, డేవిడ్, ఫాయే తెలుసుకున్న దారుణాలు, ఆస్ట్రేలియాకి చెందిన టెర్రీగాల్బర్, అమెరికా భక్తుడు జెడ్ గెయర్‌హాన్, ఇరాన్ భక్తుడు అఫ్షిన్ ఖొర్రంషాగోల్, జర్మనీ భక్తుడు జెన్స్ సేథీ, సిడ్నీ నివాసి హాన్స్ డిక్రాకర్... ఇంకా అనేక మంది భక్తులు అనుభవించిన, తెలుసుకున్న అకృత్యాలు, 26 ఏళ్ళు భక్తిలో మునిగిన గ్లెన్ మెలోయ్ చేస్తున్న పోరాటం... ఇంకా ఇటువంటివెన్నో "సెక్స్ ఆరోపణల దుమారం"లో విస్తృతంగా తెలిపాము.



## "ది టైమ్స్" పత్రిక ఏం చెపుతోంది?

"సూయిసైడ్, సెక్స్ అండ్ ది గురు", "త్రీ డై ఆఫ్టర్ పుటింగ్ ఫెయిత్ ఇన్ గురు" అనే శీర్షికలతో డొమినిక్ కెన్నెడీ "ది టైమ్స్" పత్రికలో సమర్పించిన కథనాలు బాబా క్యాంప్ పైన తీవ్రమైన ఆరోపణలు చేశాయి.

ముగ్గురు బ్రిటన్ పౌరులు బాబా భక్తులైనాక అర్థంతరంగా ప్రాణాలు తీసుకున్నారని అందులో ఒకరు బాబా వలన పదేపదే లైంగిక అత్యాచారానికి గురయ్యారని "టైమ్స్" చెపుతోంది.

హెచ్.ఐ.వి. పాజిటివ్ బాధితుడు, విద్యార్థి మైకేల్ పెండెర్, లండన్ హాస్టల్‌లో ఆల్కహాల్, పెయిన్ కిల్లర్స్ మితిమీరి సేవించి ప్రాణాలు వదిలారు. ఆయన అంతకు ముందే పుట్టపర్తిని సందర్శించినపుడే ఆత్మహత్యకు ప్రయత్నించారు.

బాబా భక్త బృందంలో చేరి, ఆయన భక్తులు ప్రోత్సహించిన మీదట సమస్యల పరిష్కారం కోసం బాబాకు పదేపదే లేఖలు రాసి వాటికి ఎటువంటి సమాధానంరాక వేసారిపోయారు - అరన్ ఎడ్వర్డ్స్. బాబా తన లేఖలు చదవరని తెలిసి నిస్పృహ చెందారాయన.

దక్షిణాఫ్రికాలో జన్మించిన బ్రిటిష్ పౌరుడు అంద్రూరిచర్డ్‌సన్ బాబా ఆశ్రమాన్ని సందర్శించాక బిల్డింగ్ పైనుంచి దూకి చచ్చిపోయారు.

బ్రిటన్ హోంశాఖ మాజీమంత్రి టామ్‌శాక్ విల్లె బాబాకు దగ్గరగా మెలిగితే ఎదురౌతున్న ప్రమాదాల గురించి సందర్శకులను హెచ్చరించే విషయంలో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని, క్రితం రాత్రే ప్రభుత్వాన్ని కోరారని, విన్నపాన్ని బ్రిటన్ ప్రభుత్వం పరిశీలిస్తోందని, "టైమ్స్" తెలిపింది. ఐక్యరాజ్య సమితి ఉపాంగమైన యునెస్కో పుట్టపర్తిలో సాయిసంస్థలు తలపెట్టిన కాన్ఫరెన్సు నుంచి ఉపసంహరించుకున్న ఉదంతాన్ని "టైమ్స్" ప్రస్తావించింది. బాబాపైన ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన సెక్స్ ఆరోపణల కారణంగానే యునెస్కో పుట్టపర్తి కాన్ఫరెన్సు నుంచి వైదొలగింది.

తనపైన అబద్ధపు ఆరోపణలు చేయించేందుకు లంచాలు గుప్పిస్తున్నారని - బాబా చెప్పుకుంటున్న సంగతిని కూడా "టైమ్స్" ప్రస్తావించింది.

టైమ్స్ ప్రస్తావించిన మరో ఉదంతం - దివంగత బ్రిటిష్ నటుడు జేమ్స్‌మేసన్ తాలూకు 13 మిలియన్‌పౌండ్ల ఆస్తిపైన బాబా భక్తులకు సంబంధించిన వివాదం. దివంగత జేమ్స్ మేసన్, రెండవ భార్య క్లారిస్సా మేసన్ బాబా భక్తురాలయ్యారు. ఆమె 1994లో క్యాన్సర్‌తో మరణించారు. భర్త తాలూకు 3 మిలియన్ పౌండ్ల ఎస్టేట్‌ను బాబా సంస్థలకు ఆమె విల్లు ద్వారా రాసిచ్చారు. ఈ ఆస్తికి సంబంధించి జేమ్స్ మేసన్ పిల్లలు పోర్ట్‌లాండ్, మోర్గాన్‌లతో ఆమెకి అప్పటికే వివాదం ఉంది. విల్లు ద్వారా రాసిచ్చేందుక ఆ ఆస్తి ఆమెది కాదని వారు వాదిస్తున్నారు.

బాబాపైన వెల్లువెత్తిన సెక్స్ ఆరోపణలను "టైమ్స్" సమగ్రంగా ప్రచురించింది.

అవి లైంగిక అకృత్యాల ఆరోపణలను ఖండిస్తూ బాబా భక్తుడు స్టువర్ట్ జోన్స్ బాబా కేవలం భక్తు










**అంకితం:** సత్యమేదైవమని, ఆ సత్యం కోసం ఒక్కళ్ళూ నిలబడాల్సి వచ్చినా నిలబడాలని, అవసరమైతే అందుకు యావత్ ప్రపంచాన్నీ ఒంటరిగా ఎదిరించాలనీ చెప్పిన గాంధీ ఆదర్శం,-కర్మలపైనే కానీ ఫలితంపై ఆసక్తి వలదని, సిద్ధి, అసిద్ధులపైన సమభావంతో యోగివై కర్తవ్యాన్ని నిర్వహించమనే భగవద్గీతలోని శ్రీకృష్ణుడి ఆదేశం,-వెర్రి నమ్మకాలు, మూఢ విశ్వాసాలతో సత్కార్యాలు సాధ్యం కావనీ, బురదతో బురదను కడగలేమని, ప్రజల్ని స్వతంత్రులని చేయమని, వాళ్ళ సంకెళ్ళను ఛేదించమనే వివేకానందుడి ఉపదేశం,-ఈ ప్రయత్నానికి ప్రేరణ, స్ఫూర్తి. ఈ మహనీయులు ముగ్గురికీ ఈ ధారావాహికని అంకితం చేస్తున్నాను. - రచయిత


విజయవిహారం పాతకాపీలు కావాలంటే, మొదటి సంపుటి (ఫిబ్రవరి-డిసెంబర్ 2000) కాపీ ఒక్కటి రూ.10/-,రెండవ సంపుటి (మార్చి2001 తర్వాత) కాపీ ఒక్కటి రూ.15/-

యావరేజ్ స్టూడెంట్. యింటర్‌లో ఆమె కాలేజి ఫస్ట్ వచ్చింది. అదంతా ప్రేమ మహిమే అనుకుంటా.

ఇలాంటి అనుభవం దాదాపు ప్రతి ఒక్కరికి ఉంటుంది. ఈ స్థితిలో అనుభూతి మాత్రమే ప్రధానంగా వుంటుంది. అక్కడ మాష్టారు ఒక సాకు మాత్రమే అనుకుంటా. మాష్టారూ, బావా, మామ, సినిమా హీరో, స్నేహితుడో,పక్కింటి అమ్మాయో, వదినా, మరదలో, టీచరో, స్నేహితురాలు, హీరోయిన్... ఇలా ఎవరైనా వారి అనుభూతికి కేంద్రం కావచ్చు. అదేంటో కూడా తెలియని అమాయకత్వం పసితనపు మాయ అది. అంత మాత్రం చేత నైతికత, వావివరసలని రాద్ధాంతం చేసి చిన్నబుచ్చనవసరం లేదు. అర్థం చేసుకోవడం, సరియైన అవగాహనను ఇవ్వడమే ప్రధానంగా చేయవలసిన పని. దీనికి సమాజం శాస్త్రీయ దృక్పధాన్ని కలిగి వుండాలి.

అడాలసెంట్ అంటే యవ్వనపు తొలి దశ అతి సన్నితమైన దశ. అప్పుడు ప్రతివారిలో వురకలేసే వుత్సాహంతో పాటు, అమాయ కత్వం, సున్నితత్వం, దేన్నయినా స్వీకరించే గుణం వుంటాయి. బాగా కరిగిన మైనపు ముద్దలా, ఏ పోత పోస్తే ఆ విగ్రహంలా తయారు కాగల vulnarability వుంటుంది.

ఈ దశలో, సరి అయిన, ఆరోగ్యకరమైన వాతావరణం లేకపోతే చాలా సందర్భాలలో పిల్లలు చితికిపోతారు. హైస్కూలు, కాలేజీ విద్యార్థినుల లేలేత అనుభూతులు, కాముకులయిన మాష్టర్ల క్రూరత్వానికి బలి అయ్యే అవకాశాలూ లేకపోలేదు. అలాంటి వార్తలు కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినవస్తున్నాయి. అలాగే యువకులూ బలి అవ్వడం కద్దే.

ప్రేమ, లైంగికత, సెక్స్ పట్ల విపరీతమైన అపరాధ భావం, అణచివేత వున్న మన సమాజంలో ముఖ్యంగా యిలాంటి నేరాలు జరగడం సర్వసాధారణమే. అందుకని రక్షణ, జాగ్రత్త పేరుతో యువతీ యువకుల స్వేచ్ఛను, హరించివేయడం అంతకంటే నేరంగా గుర్తించాలి. జాగ్రత్త అవసరమే. అవగాహనతో జాగ్రత్త పడాలి. అలాగే యువ హృదయాల భావనా స్వేచ్ఛను అనుమతించాలి.

అప్పుడే ఆరోగ్యకరమైన మానవాళి సాధ్యమవుతుంది.

---

దీపావళి అయిన కొన్నాళ్లకి వాళ్ల ఇంట్లో మా ప్రేమ విషయం తెలిసిపోయింది. అప్పటినుండీ ఆ అమ్మాయిని నానా రకాలుగా హింసించేవారు. వాళ్ల అమ్మాయే కాబట్టి మందలించి వదిలేశారు. నన్ను మాత్రం నిద్ర పోనివ్వలేదు. నా చేత క్షమాపణ పత్రాలు అనీ, సస్పెన్షన్ అనీ... ఇలా ఎన్నో కారణాలు చెప్పి నా మనసు మార్చాలని ప్రయత్నించారు. కాని నా మనసు మాత్రం ఆమె కోసమే ఆలోచించేది. ఆమెకు, నాకు ఓ షరతు విధించారు. ఇకనుండి మాట్లాడుకున్నా, కలుసుకున్నా చంపేస్తామని బెదిరించారు. అయినా భయపడలేదు. కాని ఆమె మాత్రం తల్లిదండ్రులకి భయపడి నన్ను మరచిపోవడానికి ప్రయత్నించింది. ఇంక అప్పటినుంచి నాకు జీవితం పైనే విరక్తి కలిగింది. చచ్చిపోదామని ఎన్నో సార్లు ప్రయత్నించాను. కాని నా తల్లితండ్రులు గుర్తుకు వచ్చేవారు. 17 ఏళ్లు నన్ను పెంచి, పోషించి చదివించారు. అలాంటిది ప్రేమ ఫలించలేదని, నా మీద ఆశలు పెట్టుకున్న వారు ఏమై పోతారనే ఆలోచన కలిచివేసింది. నేను కూడా బలవంతంగా ఆమెను మరచిపోవడానికి ప్రయత్నించాను. అప్పటికే నైన్త్ క్లాస్ పూర్తయింది. ఇక నా బ్రతుకు ఒంటరైపోయింది. ఎంత చదువుదామన్నా ఆమె జ్ఞాపకాలు నన్ను వెంటాడాయి. ఓ పక్క షరతులు, మరో వైపు తలితండ్రులు... అన్నీ ఒక్కసారే కుంగదీశాయి. చదువుమీద కాన్‌సెంట్రేషన్ పోయింది. అలాంటి సమయంలో గుప్తా మాష్టారు గారు ధైర్యం చెప్పి నాకు మళ్లీ చదువు మీద ఆసక్తిని పెంచారు. మళ్లీ నేనేమిటో నాకు తెలిసివచ్చింది. చదవడం మొదలు పెట్టాను. కాని అప్పుడప్పుడూ ఆమె గుర్తుకు వస్తే ఎంతో ఏడ్చేవాడిని. ఇంతలో వాళ్ల ఇంట్లో ఏదో పని వుందని పిలిస్తే ఓ స్టూడెంట్‌గా వెళ్లాను. అంతే... కథ మళ్లీ మొదటికొచ్చింది. ఆమె నన్ను చూసి ఏడవటం చూసి నేనెంతో బాధ పడ్డాను. నా హృదయం ద్రవించిపోయింది. మళ్లీ ప్రేమ మొదలైంది. వాళ్ల నాన్నగారు ఇక లాభం లేదనుకొని నా మీద పంచాయితీ పెట్టారు. మీరిద్దరూ ఎక్కడికైనా వెళ్లి బతకగలరా అని ఊరివారు ప్రశ్నించారు. నాకేదైనా జాబ్ వస్తే తప్పకుండా ఆమెను చేసుకుంటానని చెప్పాను. కాని ఆమె నాన్నగారు ఒప్పుకోలేదు. తన బిడ్డను చంపుకుంటానని బెదిరించారు. దాంతో నేను దూరంగా వేరే హాస్టల్‌కి వెళ్లిపోయాను. వెళుతూ... వెళుతూ... అదే ఆమెను చివరి సారి చూడ్డం... మళ్లీ చూడలేదు. ఓ సారి టెన్త్ క్లాస్ చివరలో ఆమెకు లెటర్ రాశాను. కాని అది వాళ్ల నాన్నగారికి చేరింది. అంతే నా మీద వివిధ విద్యార్థి సంస్థలకి, పోలీస్‌కి కంప్లెయింట్ ఇచ్చారు. అంతే కాదు పి.ఒ., డి.టి.డబ్ల్యూ జిల్లా కలెక్టరు ఇలా అందరికీ నా మీద వార్నింగ్ తీసుకోవల్సిందిగా ఆదేశించారు. అప్పటికి ఒక విద్యార్థి సంఘం తరపున ఒకతను వచ్చి దీనివల్ల వచ్చే సమస్యను వివరించారు. నీవు ఒక క్షమాపణ పత్రం రాయి. లేకపోతే పోలీసులు నిన్ను అరెస్టు చేస్తారు అని హితం చెప్పాడు. అది విని భయపడి వెంటనే క్షమాపణ పత్రం రాశాను. అప్పటినుండి నా మీద ఎటువంటి దాడులు జరగలేదు. కాని ఆ అమ్మాయిని ఎప్పటికీ మరచిపోలేదు. ఆమెకు నేను గుర్తున్నానో లేదో తెలియదు కానీ నేను మాత్రం ఇప్పటికీ ఆ అమ్మాయినే ప్రేమిస్తున్నాను. ఎప్పటికైనా ఆమె కోసం నిరీక్షిస్తుంటాను. ఆమె రాకకోసం ఎదురుచూస్తూ వుంటాను. ఇంతకీ ఆ అమ్మాయి పేరు రాధిక. నా పేరు ప్రసాద్.

- ప్రసాద్, రాజమండ్రి

---

## పుట్టింది : దళితవాడలో, చేస్తున్నది : సారాపై సమరం
## పోగొట్టుకున్నది : కూతుర్ని, చెల్లెల్ని
## గెలుచుకున్నది : నీరజాభానోత్ అవార్డు

# యశోద




కూలీనాలీ చేసుకుని పొట్టపోసుకునే యశోద అనే ఈ దళిత మహిళ - కుటుంబాలను, స్త్రీలనూ వ్యధలపాలు చేస్తున్న సారాపై సమరాన్ని ప్రకటించింది. ఆ సమరంలో కూతురునీ, చెల్లెల్నీ పోగొట్టుకుని కూడా వెనుకంజ వేయని ధీరవనిత యశోద. ఆమె చేసిన పోరాటానికీ, త్యాగానికీ గుర్తింపుగా ఇటీవలే ప్రతిష్టాత్మక 'నీరజా భానోత్ అవార్డు - 2001' లభించింది.

తమిళనాడు, తిరువళ్లువార్ జిల్లాలోని 'బీమన్ తోపె' యశోద ఊరు. గ్రామీణ మహిళలలో చైతన్యం నింపుతున్న 'సెంటర్ ఫర్ రూరల్ వుమెన్స్ ఎడ్యుకేషన్ ఫర్ లిబరేషన్' ప్రభావం యశోదపైన కూడా ప్రసరించింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పడిన 'గ్రామం పెంగల్ సంగమమ్' (రూరల్ వుమెన్స్ ఫ్రంట్) గ్రామశాఖకి నాయకురాలైంది. "సంగమం నాలో ఆత్మగౌరవాన్ని పెంచింది. ఆత్మవిశ్వాసాన్నిచ్చింది. నా జీవితానికి ఒక కొత్త దిశను కల్పించింది" అని చెబుతుంది యశోద. ప్రధాన సంస్థ ఆధ్వర్యంలో మహిళల హక్కుల గురించి, పంచాయితీరాజ్ వ్యవస్థ పనితీరు గురించి, చట్టాల గురించి పరిజ్ఞానం పెంచుకున్న మహిళలు తమ తమ గ్రామాలలో కనీస సౌకర్యాల కోసం డిమాండ్ చేశారు. అధికారులతోనే కాకుండా, ఊళ్ళలో తమ మగవారి పైన కూడా వత్తిడి తీసుకు వచ్చారు. ఈ వాతావరణంలో చైతన్యవంతులైన మహిళలు 32 మంది పంచాయితీ ఎన్నికల్లో నిలబడ్డారు. వీరిలో 8 మంది వార్డు మెంబర్లుగా ఎన్నికయ్యారు. యశోద నాయకత్వంలోని మహిళల బృందం రేషన్‌కార్డులు, భూమికి సంబంధించిన రికార్డులు, పింఛన్లు, వంటి అనేక అంశాల్లో గ్రామస్తులకు సహాయం అందించటం ప్రారంభించారు. వీరంతా కలిసి నిర్మించిన ఒక బస్ షెల్టర్ కారణంగా, గ్రామంలో ఒకసారి కులపరమైన ఉద్రిక్తత కూడా చెలరేగింది. యశోద బృందం, మహిళల హక్కులపై చైతన్యం కలిగించటంతో పాటు, వరకట్న వేధింపులు, బహుభార్యాత్వం వంటి సమస్యల్లోనూ జోక్యం చేసుకుని సాటి స్త్రీలకు న్యాయం చేసే కృషి కూడా చేసింది.

ఇవన్నీ ఒకెత్తు, గ్రామాల్లో తయారవుతున్న అక్రమ సారావల్ల తలెత్తుతున్న సమస్యలు ఒకెత్తు. కూలీ చేసుకుంటే గానీ పొట్టగడవని పేదలు, 200 మిల్లీలీటర్ల సారామీద రోజుకి పదిరూపాయలు ఖర్చుపెట్టడం యశోదను బాధకు గురిచేసింది. అక్రమ సారా తయారీ గురించి పోలీసులకు చెప్పినా ఉపయోగం లేకుండా పోయింది. కొన్ని గ్రామాల్లో రోజుకి ఐదువందల లీటర్ల సారాను కూడా తయారు చేస్తుండటం, అది చాలదన్నట్టు పొరుగునే వున్న ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా ప్రవహిస్తున్న మద్యం, పోలీసుల సహాయ నిరాకరణ - చూసి చూసి విసిగిన యశోద బృందం నేరుగా రంగంలోకి దిగింది. సారా తయారు చేస్తున్న బట్టీల మీదపడి వాటిని ధ్వంసం చేసేపనికి పూనుకుంది.

గత ఏడాది డిసెంబర్ 6న ఒక సారా బట్టీ మీద దాడి చేసినప్పుడు, బట్టీ యజమానులు చేసిన ప్రతిదాడిలో యశోద తీవ్రంగా గాయపడింది. కొద్దిరోజుల్లో పెళ్లి కాబోతున్న ఆమె ఇరవై ఏళ్ల కూతురు ఇంద్ర తల్లికి అడ్డురాగా ఆమెను చంపివేశారు. ఇంద్రను రక్షించటానికి అడ్డంపడిన యశోద చెల్లెలు రత్నను కూడా బలితీసుకున్నారు. అపుడు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించటానికి అవసరమై ట్రాక్టర్‌ను అడిగితే ఆ గ్రామంలోని అగ్రవర్ణాలవారు నిరాకరించారని గ్రామస్తులు చెబుతున్నారు. ఏమైతేనేం చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకుని విధవగా మారిన యశోద, ఈ గొడవలలో చెల్లెలుతో పాటు ఒకే ఒక్క బిడ్డను కూడా పోగొట్టుకుంది. ఈ హత్యలను ఏ ఒక్క రాజకీయ పార్టీ, చివరికి దళిత పార్టీలు కూడా ఖండించిన పాపాన పోలేదు. యశోదకి మాటమాత్రంగానైనా బాసటనివ్వలేదు. యశోద మాత్రం ఒంటరిగానే న్యాయం కోసం పోరాటం మొదలుపెట్టింది. "వారిద్దరి త్యాగం వృధా కాదు. సంగమం ఆధ్వర్యంలో నేను పోరాటాన్ని కొనసాగిస్తాను" అని గట్టిగా చెప్పింది. కేసును ఉపసంహరించుకోవలసిందిగా ఆమె మీద ఒత్తిళ్ళ వచ్చాయి. అలా చేస్తే లక్ష రూపాయలు ముట్టచెపుతామన్న ప్రతిపాదనలు వచ్చాయి. దేనికీ లొంగకుండా, భయపడకుండా నిలిచింది యశోద. ఇప్పుడు నిందితులు జైలు పాలయ్యారు.

యశోద చేసిన పోరాటానికీ, చేసిన గుర్తింపుగా నీరజా భానోత్ అవార్డు లభించింది. ఈ ఏడాది అవార్డుకి 88 మంది పేర్లు పరిశీలనలోకి వచ్చినా, వారందరిలోనూ యశోదకే ఆ గౌరవం దక్కింది. యశోద ఇప్పుడు, అవార్డు ద్వారా వచ్చిన నగదు లక్షన్నర రూపాయలతోనూ, ఎక్స్‌గ్రేషియా ద్వారా వచ్చిన నగదుతో 'ఇంద్ర రత్న అవార్డు'ను నెలకొల్పింది. తన సోదరి లాగా, తన కుమార్తెలాగా అహింసాయుత పోరాటం చేసే సాధారణ మహిళలకు ఈ అవార్డును ఇవ్వాలనేది ఆమె ఆలోచన. మరోవైపు అక్రమ సారా తయారీని వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తూనే వుంది. "నేను కూడా ఇంద్రలాగా రత్నలాగా ఏదో ఒక రోజు చనిపోవచ్చు. కానీ మనకోసం మనమే పోరాడుకోవాలి, ఎవరూ రారు. ఇక చావు గురించి అంటారా... ఎవరైనా బతికేది ఒక్కసారే!" అని అంటున్న యశోద మాటలు గ్రామీణ స్త్రీలలో ధైర్యాన్ని నింపుతున్నాయి. తెగువను పెంచుతున్నాయి.

---

## గంగానది ప్రక్షాళనకు నడుంకట్టిన పర్యావరణ ఉద్యమకారుడు

# రాకేష్ జైస్వాల్




ఎక్కడో హిమాలయాల్లో పుట్టి, స్వచ్ఛంగా పరుగులు తీస్తూ వచ్చే గంగమ్మ తల్లి - పుణ్యం పేరిట మనం చేసే కర్మకాండలకు, పరిశ్రమల ధాటికి ఎలా మురికి కూపంలా మారుతోందో - ఒక్కసారి కాన్పూర్, కాశి... లాంటి చోట్ల చూస్తే భయం గొలుపుతుంది. అలా కల్మషాకీర్ణమవుతున్న గంగను రక్షించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన పర్యావరణ ఉద్యమకారుడు రాకేష్ జైస్వాల్.

'విన్నర్ నెవర్ క్విట్స్' అన్న మాట రాకేష్ విషయంలో అక్షరాలా సత్యం. ఆయనది ఒంటరి పోరాటం. గంగానది స్వచ్ఛతను కాపాడాలని గత 20 ఏళ్ళనించి ఉద్యమిస్తున్న ఈ యోధుడు ఎన్ని ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు లెక్కలేదు.

ఒకవైపు మూఢనమ్మకాలు, ఆచారాలు పాటించే ప్రజలతోనూ, మరోవైపు తామర తంపరగా పుట్టుకొచ్చిన తోళ్లపరిశ్రమల యజమానులతోనూ - ఆయన గట్టి పోరాటం చేయాల్సి వచ్చింది. ఎన్ని వైపులనుంచో బెదిరింపులు, ఒత్తిళ్ళు వచ్చాయి. కాని ఈ రెండు వైపులా ఆయన విజయం సాధించాడు.

పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయనే మూఢ నమ్మకంతో శవాలను గంగ ఒడిలోకి వదిలే సంప్రదాయం అనేక చోట్ల వుంది. దీన్ని మాన్పించేందుకు ఆయన చేసిన కృషి అంతా ఇంతా కాదు. కొంతమంది మిత్రులను వెంట తీసుకొని ఉధృతంగా ప్రచార యాత్రలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాడు. ప్రజలని కూడగట్టి నీటిపై తేలే వందల శవాలను ఒడ్డుకు చేర్చి దహన సంస్కారాలు చేయించాడు. వందలాది 'జనసభ'లు ఏర్పాటు చేసి ప్రజాచైతన్యం కోసం కృషి చేశాడు.

మత విశ్వాసాల వరంగా ప్రజల మద్దతు పొందేందుకు ఎందరో మత నాయకులు, గురువులను కూడా ఆశ్రయించి - వారి జోక్యాన్ని కోరాడు.

ఇదంతా ఒక ఎత్తైతే - తోళ్ల పరిశ్రమల నుంచి ఎదురైన ముప్పు మరో ఎత్తు. కాన్పూర్, సమీప గ్రామాల్లో గంగానది ఒడ్డున కొన్ని వందలతోళ్ల పరిశ్రమలు పుట్టుకొచ్చాయి. వాటి తాలూకు కాలుష్యం అక్కడి భూముల్ని, పంటల్ని, గంగజలాన్ని దారుణంగా కలుషితం చేసింది. వందలాది రైతు కుటుంబాలవారు రోగాల బారిన పడ్డారు. ఇది చూసి రాకేష్ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపట్టాడు. నిర్విరామంగా ఊళ్ళన్నీ తిరిగాడు. కాలుష్యంపై ఆయన చేసిన సర్వేలు అధికార యంత్రాంగం మొద్దు నిద్రని వదిలించాయి. న్యాయ వ్యవస్థ కూడా రాకేష్ ఉద్యమానికి స్పందించింది. కోర్టులో ఆయన వేసిన ఒక పిటిషన్ ఫలితంగా ఒకటీ రెండూ కాదు దాదాపు 150 తోళ్ల పరిశ్రమలు బిచాణా ఎత్తేశాయి. ఐదువేల లారీలనిండా ఆ పరిశ్రమల విషవ్యర్థాలను ప్రమాదంలేని చోటికి దూరంగా తరలించారు. రాకేష్ వేసిన ఆ పిటిషన్ పైనే అలాహాబాద్ హైకోర్టు ప్రభుత్వానికి చురక అంటించింది. 'గంగా యాక్షన్ ప్లాన్' కింద ప్రభుత్వం చేస్తున్న ఖర్చుపై ఆరా తీసేందుకు ఓ ఆడిటర్ల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇది రాకేష్ ఒంటరిగా సాధించిన విజయం.



అయినా గంగానది పొడవునా తోళ్ల, ఇతర రసాయనాల పరిశ్రమలో ఇంకా లెక్కలేనన్ని వున్నాయి. వీటిని మొత్తంగా ఎత్తివేయాలని నిర్విరామంగా పట్టువదలకుండా రాజేష్ చేస్తున్న ఉద్యమం ఇక్కడి పరిశ్రమల యజమానులకి దడపుట్టించింది. చివరికి మానవ హక్కుల కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేశాడు. ఎన్ని బెదిరింపులు వచ్చినా ప్రజల అండతో ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా కృషిని కొనసాగిస్తున్న రాజేష్‌ని 'అన్‌సంగ్ హీరోస్ ఆఫ్ కంపాషన్' అవార్డు వెతుక్కుంటూ వచ్చింది. రాజేష్ చలవవల్లే ఇప్పుడు ప్రభుత్వం కూడా గంగా ప్రక్షాళనకు సంబంధించిన కార్యక్రమాలని చురుగ్గా చేపడుతోంది. రాజేష్ కొంతమంది మిత్రులతో కలిసి ఏర్పాటు చేసిన 'ఎకోఫ్రెండ్స్' అనే సంస్థ ఇప్పుడు కాన్పూర్ చుట్టు పక్కల వందల గ్రామాలకి రక్షాకవచంగా నిలిచింది.




# తండ్రి పాకిస్తాన్ సైనికుడు కొడుకు భారత్ సైనికుడు



సముద్రమట్టానికి పన్నెండు వేల అడుగుల ఎత్తులో వున్న ప్రాంతం తుర్తుక్. అది 1971 వరకూ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో భాగం. ఆ ఏడాది జరిగిన ఇండో పాకిస్తాన్ యుద్ధంలో తుర్తుక్ ప్రాంతంలోని ఐదు గ్రామాలు. భారత్ ఆధీనంలోకి వచ్చాయి. ఫొటోలో కనిపిస్తున్న అలీ హసన్ గతంలో పాకిస్తాన్ సైన్యంలో పని చేసి 1972లో రిటైరయ్యాడు. ఇప్పుడు అలీ హసన్ కొడుకు భారత సైన్యంలో చేరాడు. అతడొక్కడే కాదు, తుర్తుక్ ప్రాంతానికి చెందిన అనేక మంది యువకులు భారత సైన్యంలో పనిచేస్తున్నారు. తుర్తుక్ చాలా సున్నితమైన ప్రాంతంలో వుంది. కాశ్మీర్‌లోని లడక్ ప్రాంతానికీ, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కీ సరిహద్దుగా వున్న 'లైన్ ఆఫ్ కంట్రోల్'ను అనుకుని వుంది. భారత సైన్యం 'సద్భావన పథకం' పేరుతో అక్కడ విద్య, వైద్య, ఉపాధి సౌకర్యాలు కల్పిస్తున్నది. "కార్గిల్ యుద్ధం జరిగినకాలంలో మేం భారత సైనికులకు పూర్తి సహాయ సహకారాలు అందించాం. మా స్త్రీలు సైనికులకు వంటలు కూడా చేసిపెట్టారు. మేము చావనైనా చస్తాం కానీ, పాకిస్తాన్ మాత్రం వెళ్లం" అని తుర్తుక్ సర్పంచ్ గులామ్ హుస్సేన్ చెబుతున్నాడు. ఆ మధ్య హోంమంత్రి అద్వానీ తుర్తుక్ ప్రాంతాన్ని సందర్శించారు. మాజీ సైనికుడైన అలీ హసన్ "నాకు పెన్షన్ ఇప్పించండి" అని అద్వానీని అడిగాడు. 'నువ్వు పాకిస్తాన్ సైన్యంలో పనిచేశావు కాబట్టి, ఆ దేశం నుంచి పెన్షన్ వచ్చే ఏర్పాటు చేస్తా' అని హామీ ఇచ్చారు. 'ఎవరో ఒకరు, నాకు పెన్షనయితే ఇవ్వండి' అని అలీ హసన్ మొరపెట్టుకుంటున్నాడు.

## మెగాచెప్పు



ఇంత పెద్ద చెప్పు ఇంకెక్కడా లేదంటున్నారు దీని తయారీదారులు. పన్నెండు అడుగుల 12 అంగుళాల పొడవు, 200 కిలోల బరువూ వున్న ఈ లేడీస్ చెప్పుని - పాకిస్తాన్‌లోని లాహోర్ నగరానికి చెందిన ఒక కంపెనీ తయారుచేసింది. ఎప్పుడూ కాలికింద వుండే చెప్పు జాతిలో ఒక మెగా చెప్పుకి మనుషుల భుజాల మీదకెక్కి ఊరేగే అవకాశం వచ్చింది. ఒక బహిరంగప్రదర్శన కోసం ఎంతో మంది భుజం భుజం కలిపి ఆ చెప్పును మోస్తుండగా తీసిన చిత్రమిది.

## గిన్నిస్ రికార్డు డాన్స్



ప్రతి వంటగత్తె రాజకీయవేత్త కావాలని చెప్పిన లెనిన్ దేశం. స్త్రీలకు సమానత్వం, గౌరవం ఇచ్చిన రష్యా దేశం ఇప్పుడు ఎలా వుందో చూపే చిత్రం ఇది. ఇటీవల మాస్కోలోని ఒక నైట్‌క్లబ్‌లో రష్యన్ స్ట్రిప్ డ్యాన్సర్లు ఒళ్లు దాచు కోకుండా గంటల తరబడి రెచ్చగొట్టే డ్యాన్సులు చేశారు. శ్రీలంకకి చెందిన 26 ఏళ్ల భూన్‌హాతి రాయ్ గతంలో 19 గంటల 12 నిమిషాలపాటు ఏకబిగిన 'ఎరోటిక్ డ్యాన్స్' చేసి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించిందట. ఆ రికార్డును బద్దలు కొట్టే ప్రయత్నంలో రష్యన్ స్ట్రిప్ డ్యాన్సర్లు గంటల తరబడి డ్యాన్స్ చేశారు.

## ఆవిడ... మరియు ఆవిడ భార్య

ఇదేవిటీ ఖంగాళీ... అనుకోవద్దు. తనూజా చౌహాన్ అనే ఆవిడ జయావర్మ అనే అమ్మాయి మెళ్లో - ఈ మధ్యే హిందూ సంప్రదాయ బద్ధంగా మూడు ముళ్లు వేసింది. వీళ్ల సహజీవన కాపురం ఇప్పుడు ఎంతో అన్యోన్యంగా సాగిపోతోంది.

అంబికాపూర్(చత్తీస్‌ఘడ్)లోని ఓ ప్రభుత్వాసుపత్రిలో 32 ఏళ్ళ తనూజ చౌహాన్ నర్సుగా పనిచేస్తోంది(?) ఆమె పదిహేనో ఏటనే తల్లిదండ్రి విడిపోవడం ఆమెని కలిచివేసింది. తండ్రిపై కోపం కాస్త పురుషద్వేషంగా మారింది. అందుకే ఆడవాళ్లతోనే స్నేహం, సాన్నిహిత్యం ఎక్కువ. జయావర్మ కుటుంబ నేపథ్యం కూడా అలాంటిదే. తండ్రి అస్తమానం తల్లిని హింసించడం, ఓ యువకుడు తన అక్కని చంపేయడం చూసి ఆమెకీ మగవాళ్ల పట్ల ద్వేషం పెరిగింది. అలా... ఒకే పరిస్థితిలో వున్న తనూజ, జయలు అనుకోకుండా ఓ ఆస్పత్రిలో కలుసుకున్నారు. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటారే-అదిగో అదే జరిగింది. ఇద్దరూ ఇష్టపడ్డారు. ఓ మంచిరోజు చూసుకొని జయ ఇంట్లో 'పెళ్లి' చేసుకున్నారు. పెళ్లి రిజిస్ట్రేషన్‌కి కూడా



అప్లై చేశారు. ఇద్దరు ఆడవాళ్ల 'పెళ్లి'ని గుర్తించే చట్టాలు ఏవీ లేక కలెక్టరుకు ఏం చేయాలో అర్థం కాలేదు. ఇప్పుడు తనూజ సెక్స్ మార్పిడి ఆపరేషన్ చేయించుకునే ప్రయత్నంలో వుంది. పేరు కూడా సమీర్ సింగ్ చౌహాన్‌గా మార్చుకుంది. సంపాదన బాధ్యత తనూజ తీసుకుంటే - ఓ సంప్రదాయ గృహిణిలా ఇంటి బాధ్యతంతా జయ నిర్వర్తిస్తోంది. ఈ 'పెళ్ళి' వార్త బయటికి పొక్కిన తక్షణం - ఇంటి యజమానుల ఒత్తిడికి కొత్త జంట బలవంతంగా ఇల్లు ఖాళీ చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం జయ తల్లిదండ్రుల ఇంట్లో వుంటున్న ఈ జంట త్వరలో స్వంత ఇల్లు కట్టే ప్లాన్‌లో వున్నారు. తనూజకి మరో చిక్కు వచ్చిపడింది. 'పెళ్లి' కమామీషేమిటో వివరంగా చెప్పమని ఆస్పత్రి వర్గాలు నోటీసు పంపాయి. దీంతో తనూజ మానవహక్కుల కమీషన్‌కు సైతం వెళ్లింది. ఈ ఇద్దరూ ఆత్మరక్షణకోసం కరాటే, జూడో లాంటివి నేర్చుకుంటున్నారు. 'మేమేదో కానిపని చేసినట్టు, కొంపలంటుకు పోయినట్టు చూస్తారెందుకో ఈ జనం' అంటూ తమని విచిత్రంగా చూసే జనాన్ని చూసి నవ్వుకుంటోంది ఆ జంట.

## రంగుల్లో గాజుకళ్ళు



"చావు తప్పి కన్ను లొట్టపోయింది" సామెత ఎలా వచ్చినప్పటికి నిజంగా కన్ను లొట్టపోయిన వారి పరిస్థితి బాధాకరం. అయితే అలాంటి వారికోసం జర్మనీ దేశం వివిధ రంగుల్లో గాజుకళ్ళను తయారు చేస్తుంది. త్వరలో మార్కెట్‌లోకి రాబోయే ఈ గాజు కళ్ళు అంధులకు వరప్రసాదం వంటివి. అంతే కాకుండ ఆర్డరుపై ఎవరికి నచ్చిన లేత, ముదురు రంగుల్లో కూడ ఈ గాజుకళ్ళను తయారు చేయడానికి జర్మనీ సిద్ధంగా ఉంది.

## టొమాటోత్సవ్



తూర్పు స్పెయిన్‌లోని బున్సోల్ నగరంలో 'టొమాటీనా' పేరుతో 1940 నుంచి ప్రతిఏటా ఒక పండుగ జరుగుతుంది. టొమాటోలు ఒకరి మీద మరొకరు విసురుకుంటూ రోజంతా టొమాటో రసానందంలో మునిగి పోతారు జనం. ఇటీవల జరిగిన ఈ ఏడాది ఉత్సవంలో 30 వేల మంది పాల్గొన్నారు. అంత పెద్ద సంఖ్యలో హాజరైన జనం ఆనందంతో చిందులేయడానికి, వంద టన్నుల టొమాటోలు చితికాయి.



## సెకనులో వెయ్యో వంతు...

తుపాకిని ఓ యాపిల్‌పండుకి గురిపెట్టి షూట్ చేస్తే నుజ్జు నుజ్జైపోయిన ముద్ద మాత్రమే మన కంటికి కనిపిస్తుంది కదా. కానీ ఆ బుల్లెట్ యాపిల్ పండులోకి ఎంటర్ అయ్యేప్పుడు, దాన్నుంచి సర్రున బయటికి దూసుకొచ్చేప్పుడు - పండు పొరలు ఎలా చిరిగిపోతాయో ఆ వైనాన్ని ఈ ఫోటోలో చూడవచ్చు. ఒక సెకను టైమ్‌లో సుమారు 3000 అడుగుల దూరం దూసుకుపోయే ఓ బుల్లెట్ - ఒక యాపిల్‌లోంచి ఎం...త తక్కువ సేపట్లో వెళుతుందో ఇక మీరే ఊహించుకోండి.



విజయవిహారం ప్రతినెలా మొదటివారం మిమ్మల్ని నమ్మకంగా చేరే ఒక మార్గం - మీరు పత్రిక చందాదారులుగా చేరడమే!

ఇరవై ఏళ్ల తేజస్విని నాయుడు సాధించింది మామూలు విజయం కాదు. భారత కీర్తి పతాకను రెపరెపలాడించిన విజయం. ఆ మధ్య ఒలింపిక్‌లో కాంస్య పతకాన్ని సాధించి కొంతైనా పరువు నిలబెట్టిన కరణం మల్లీశ్వరి తరహాలోనే తేజస్విని కూడా దేశం పరువు కాపాడింది. కాని ఆమె విజయం చాలా మంది దృష్టికి రాలేదు. పత్రికలు ఆమెకు బ్రహ్మరథం పట్టలేదు. గతనెలలో బల్గేరియాలోని వరల్డ్ జూనియర్ పవర్‌లిఫ్టింగ్ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్న తేజస్విని స్వర్ణపతకాన్ని సాధించింది. మహిళల 52 కిలోల విభాగంలో ఆమెను ఈ విజయం వరించింది. పసిడి సాధించిన తేజస్వినిది చాలా పేద కుటుంబం. తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. విశాఖపట్టణంకు చెందిన తేజస్విని ఇంటర్ ఎలాగో కష్టపడి పూర్తి చేసింది. ఆర్థిక ఇబ్బందులతో




ఎఐఎంఇ మధ్యలోనే ఆపేసింది. కరాటేలో బ్లాక్‌బెల్ట్ సాధించిన తేజస్విని మిత్రుల సలహాలు, కోచ్ సంజీవ్ ప్రోత్సాహంతో పవర్‌లిఫ్టింగ్ వైపు మళ్లింది. జాతీయ స్థాయిలో నాలుగు స్వర్ణ పతకాలు సాధించి పవర్‌లిఫ్టింగ్ సమాఖ్య దృష్టిని ఆకర్షించింది. కాని ఆమెను ఆర్థిక ఇబ్బందులు మాత్రం వదలలేదు. ఈ క్రీడలో ఫిట్‌నెస్‌తో వుండాలంటే స్పెషల్‌డైట్ అవసరం. దీనికి కనీసం రోజుకి వంద రూపాయలైనా అవుతుంది. రోజు గడవడమే కష్టంగా వుంది. ఇలాంటి



ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాన్ని ఎగరేసిన పవర్‌లిఫ్టర్లు

# తేజస్విని, ప్రవీణ్

పరిస్థితిలో బల్గేరియాలో వరల్డ్ జూనియర్ పోటీలకు పంపేందుకు పవర్ లిఫ్టింగ్ సమాఖ్య తేజస్వినిని ఎంపిక చేసింది. కాని ఖర్చులు మాత్రం ఆమే భరించాలని చెప్పేసరికి తేజస్విని నీరు గారిపోయింది. చివరికి రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ (శాప్) సహకారంతో ఆమెవెళ్లి స్వర్ణం సాధించుకొచ్చింది. ముఖ్యమంత్రి ఆమెకు 2లక్షల చెక్కును అందజేశారు. అయితే తనకు తక్షణం చిన్నదో, పెద్దదో... ఓ ఉద్యోగం కావాలని అంటోంది తేజస్విని...




పవర్‌లిఫ్టింగ్‌లో తన పవర్ చూపిస్తున్న మరో తెలుగుతేజం హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ కుమార్... ఈ ఏడాది మేలో జరిగిన ఆసియా జూనియర్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్ షి ప్ పోటీలలో స్వర్ణం సాధించిన ప్రవీణ్‌ది కూడా సాధారణ కుటుంబమే. తేజస్వినితో పాటు బల్గేరియాలో వరల్డ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొన్న ప్రవీణ్ రజతపతకాన్ని సాధించి మన దేశం ప్రతిష్ఠను కాపాడాడు.

ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమించి, విజయాన్ని సాధించి తీరాలన్న కిల్లర్ ఇన్‌స్టింక్ట్‌తో వున్న ఈ తెలుగు తేజాలు భవిష్యత్తులో ప్రపంచంలోనే నంబర్‌వన్ పవర్‌లిఫ్టర్లుగా ఎదుగుతారని ఆశిద్దాం.




కథ

# గోస

పెద్దింటి అశోక్ కుమార్.....



"నాయినా... ఇక నడుసుడు నాసుంచి గాదు. కాళ్లు గుంజుతున్నయి. ఈ పూట ఇక్కడనే ఏదన్న చెట్టుకింద పండుకుందాం. పొద్దుగల్ల లేచినంక పోదాం. ఇప్పటికే పొద్దుగూకింది". ఆయాసంతో నడుసత్తున్నదల్లా ఆగి ఒగరుసత్తా తండ్రితో అన్నది శోభ.

కూతురు మాటలకు వెనక్కు తిరిగాడు భూమలింగం. బక్కవ్వ కూడా వెనక్కి తిరిగి కూతురును చూసింది. చెమటతో తడిసి నీరసంగా దిగులుగా చూస్తున్న కూతురును చూస్తుంటే బాధవేసింది. దారివైపు ఓసారి తేరిపార జూసి భర్తవైపు తిరిగి విసుగ్గా అంది.

"ఏందయ్యా! ఎన్నడు నూడని తొవ్వ పట్టిత్తివి. అంబటాల్లనంగ బయిలెల్లితిమి. పొద్దుగూకింది. ఊరులేదు వాడలేదు. అటే బొప్పారంలనో, గొల్లపెల్లిలనో ఉందామంటే నిలువ నీడలేదు. తాగ నీళ్లు లేవు అంటివి. సలువగల్ల ఊరికి తోలుకపోతనని ఈ తొవ్వ పట్టిత్తివి. ఊరు సల్లగుండ. ఇగరాదు అగరాదు. బిడ్డ వట్టి మనిషన్నగాదు. బరువు మనిషి. ఇంకెంత దూరముంది."

భూమలింగం ఒకసారి నెత్తిమీది ముల్లెను కింధికి దించిండు. వెనక్కి ముందటికి తేరిపారజూసిండు. మళ్లీ ముల్లెను నెత్తినెత్తుకుంటూ "దగ్గరికచ్చినం. ఈ నర్రెంగలు దాటితే బోడబండ. అది దాటినంక బుడ్డమామిండ్లు. మామిండ్ల గడ్డకిందనే వాగు. వాగు దాటినమంటే ఊరేనాయె. దొడ్లగడ్డకు పెద్ద చింతచెట్టు ఉంటది. దాని కింద దిగుదాం. నేను చిన్నగున్నప్పుడు మా నాయనతోని వత్తుంటి. మోతకోలువడ్లు దొరుకుతుండె. ఇక్కడనే అమ్ముకపోయే వాళ్లం. ఇప్పుడు కల్లాలదినం. వడ్లు మస్తుదొరుకుతయి. ఇక్కడ రెండు చెరువులున్నయి. చిన్న చెరువు పెద్ద చెరువు. మనుసులు మంచోళ్లు......" గతాన్ని కథగా చెబుతూ ముందుకు కదిలాడు భూమలింగం. శోభ, బక్కవ్వలో ఆశపుట్టింది. పిడికెడు మెతుకులకు మొహం వాచి పొట్ట చేతబట్టుకుని కదులుతున్నవారికి బుక్కెడన్నం గుక్కెడు గంజికి కరువుండదన్న మాటలు వినసొంపుగా ఉన్నాయి. లేని శక్తిని కూడదీసుకుని అడుగులు వేస్తున్నారు.

భూమలింగంకు కూడా ఆయాసం వస్తుంది. కడుపులో ఆకలి అడుగడుక్కీ ఎక్కువవుతుంది. నలభై యేళ్లకు పైబడిన వయసు అయినా అనుదినం ఆకలితో చేసే పోరాటం అతడి వయసును మరో పదేళ్లు ముందుకు నెట్టింది. మనిషి బక్కపలచగా, వంగిపోయినట్టుగా ఉంటాడు. తలకు రుమాలు, మొలకు గోచీ మొహం నిండా నల్లటి గడ్డం తప్ప ఏ ఆచ్ఛాదనా లేదు.

నడవడమే కష్టమనుకుంటే భుజాన చంటిపిల్లవాడు, నెత్తిన బట్టలు బోల్లు ముల్లెగట్టిన సంచి. అప్పుడప్పుడూ పిల్లవాడిని భుజం మార్చుకుంటూ నడుస్తున్నవాడు ఇప్పుడు ముచ్చట పెట్టుకుంటూ నడవాలి. అందుకే మరింత బరువుగా ఉంది. అయినా వాళ్లను నడిపించక తప్పదు. 'నేను ఆయాసంతో అడుగు వెనక్కి వేస్తే వీళ్లు ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యరు. ఈ అవు గూడా ముసలిదైపోయింది. నడువలేక ఎనుక తొక్కులు తొక్కుతుంది. అయినా దానిదేం తప్పు. వీపు మీద మంచముండె. జోలెలుండె. ఇద్దరు పిల్లలుండిరి ఇగెట్ల నడుత్తది. ఇప్పటికే పొదుగూకింది. చీకటి పడేవరకైనా ఊరివక్కకు చేరుకుంటే నాలుగిండ్లు తిరిగి బువ్వ అడుక్కోవచ్చు. పొద్దటి నుండి తిండిగూడా లేదు.......' ఆలోచనల్లో పడ్డాడు భూమలింగం. ముచ్చట ఆగిపోయింది.

"ఏంది నాయినా... ఉన్నట్టుండి మాటలు ఆపేత్తివి. ఏం యాదికచ్చింది" అడుగు తీసి అడుగు వేనుడుకు ఆయాసపడుతూ అడిగింది శోభ.

కూతురును, భార్యను ఒకసారి తేరిపార జూసి చేతికర్రతో అవును అదిలిస్తూ "ఏం లేదు బిడ్డా! అవు ముసలిదైపోయిందనుకుంటున్న. ఈంత అవుగిట్ల సచ్చిపోతే మనకు రెక్కలిరిగినట్టయితది, అగో... చింత చెట్టు కనపడుతుంది సూడు. అదే వాగు. అది దాటితే ఊరు! గండగరువుల గూడా వాగు ఎండిపోదట" అన్నాడు భూమలింగం.

తల్లీకూతుళ్లకు ఉత్సాహం వచ్చింది. వడివడిగా అడుగులు వేస్తున్నారు. వారి వెంట వస్తున్న రెండు కుక్కలు ఊరివాసన తగలగానే వారిని దాటేసుకుని ముందుకు పరుగుతీసాయి. వాగులో దాహం తీర్చుకోవాలనుకున్నారు. ఇసుక తప్ప ఎక్కడా నీటి చుక్క కనిపించలేదు. అప్పటికే పిడుచగట్టుకుపోయిన నాలుక మరింత పీక్కుపోయింది. ఉన్న కొద్దిపాటి తడితో పెదవుల్ని తడుపుకుంటూ ఊరు అంచుకు చేరుకున్నారు.

దొడ్లగడ్డకు వచ్చాక చింత చెట్టు కొరకు చూసాడు భూమలింగం. మసక చీకట్లో అది కనిపించలేదు కానీ దాని అడుగునే గుడి, పక్కనే కొత్తగా కట్టిన బడి కనిపించింది. వేసవి కాలం కాబట్టి ఎవరూ అడ్డుచెప్పరని ఒక గది వరండాలోకి నడిచాడు.

ఆవు ఆగిపోగానే వీపు మీదున్న మంచంలో కూకున్న ముసలికోతి చటుక్కున కిందికి దుంకింది. కుక్కలు రెండూ వరండా ఎక్కి మూలమూలా తిరుగుతున్నాయి. పిల్లలిద్దరినీ కిందికి దింపి సత్తుగిన్నెలు, పాతబట్టలూ, మరికొంత సామాను కిందికి దించాడు భూమలింగం. నులకమంచాన్ని కిందికి దించడానికి కనకవ్వ సహాయపడింది. శోభ నీరసంగా కూలబడిపోయింది. పిల్లలిద్దరూ బోరింగ్ దగ్గరికెళ్లి నీళ్లు తాగుతున్నారు. చిన్న పిల్లవాడు ఏడుస్తూ తల్లిని చేరుకున్నాడు. అప్పటికే చీకట్లు ముసురుకున్నాయి. వీధి లైట్లు వెలిగాయి.

సామానులు సదిరాక జోలెలోంచి రెండు సత్తుగిన్నెల్ని బయటకు తీసింది బక్కవ్వ. ఒకటి తను తీసుకుని మరొకటి పెద్ద మనవడికిచ్చింది. ఇద్దరూ ఊరివైపు సాగిపోయారు. వారు కొద్ది దూరం వెళ్లాక రెండవ వాడు కూడా వారి వెంట పరిగెత్తాడు. 'ఒరే కిషనూ... వద్దురా... కుక్కలుంటయి' అంటూ కేక వేసాడు భూమలింగం. వాడు విని కూడా విననట్టే పరుగు అందుకున్నాడు.

బయట ఇసుకలో గోనెసంచి పరుచుకుని నడుము వాల్చాడు భూమలింగం. కాళ్లవద్ద రెండు కుక్కలు ముడుచుకుని పడుకున్నాయి. తలాపున కోతి నక్కి కూర్చుంది. నెమరు వేయడానిక్కూడా కడుపులో ఏమీ మిగలనట్టు ఆవు డొక్కలో తలపెట్టుకుని ముడుచుకుంది. ఈగల్లా ముసురుకున్న ఆలోచనల్ని పక్కకు నెట్టాలని ప్రయత్నం చేస్తూ మసక వెలుతురులో కూతురు కొరకై వెదికాడు భూమలింగం.

అప్పటికే శోభ సత్తుగిన్నెను అందుకుంది. కొడుకును చంకనేసుకుంది. ఆమె ఎక్కడికి వెళ్తుందో అర్థమయింది. అటువైపు తిరిగి 'నువ్వెందుకు బిడ్డా అవ్వ అడుక్కత్తది తియ్యి. చాతగాకుంట ఉన్నవు పండుకో!' అన్నాడు.

"అవ్వ ఒక్కటి ఎంతసేపని తిరుగుతది. పోరగాండ్లు ఆకలితో ఉన్నరు. చెరింత అడుక్కత్తే తింటరు." ముందుకు నడుస్తూ అన్నది శోభ.

"ఎల్తే ఒక్కదానివి ఎల్లు. పొల్లగాన్ని ఎందుకు ఎత్తుకపోతున్నవే! గుర్రమెక్కి గడ్డిమోపు ఎత్తుకున్నట్టు జేత్తవు" మందలిస్తున్నట్టుగా అన్నాడు భూమలింగం.

అతడి మాటలు వినిపించి కూడా విననట్టే వెళ్లిపోయింది శోభ. ఒక్కతి వెళ్లినప్పటికంటే కొడుకును ఎత్తుకుని వెళ్తే అన్నం ఎక్కువ దొరుకుతుందని ఆమెకు తెలుసు. చంటిపిల్లాడిని చూపిస్తూ 'పిల్లగాడు ఆకలని ఏడుత్తున్నాడమ్మా' అంటే ఏ తల్లి హృదయమైనా కరుగుతుందని ఆమె నమ్మకం.

'ఎర్రిమొఖంది. దానికి తోచిందే తప్ప ఒకరు చెప్పింది వినదు. ఎట్ల బతుకుతదో ఏమో! పాడు దేవుడు దానికి పాడు రాతరాసే! దాని మొగడే బతికుంటే ఇన్ని కట్టాలు రాకపోవును. దాన్ని పువ్వులెక్క చూసుకుంటుండె. నేను కలోగంజో తాగి నా జాగల నేనుందును. అది జెయ్యనట్టి సంచారమెల్లుడాయె. బిడ్డ ఓ ఇంటిదైనదను కుంటె బతుకే అగమైపాయె. ఇంకా దాని గతి ఎంతకుందో' గొణుక్కుంటూ కళ్లు మూసుకున్నాడు భూమలింగం.

కళ్లు మూసుకున్నా కరిగిపోయిన కాలం పీడకలలా వెంటాడుతూనే ఉంది. అల్లుడు గంగయ్య ఉషారైన పిల్లవాడు. తాతల తండ్రుల గారడీ ఆటను వృత్తిగా చేపట్టకుండా పైసపైసా కూడబెట్టుకుని చిన్న హోటల్ పెట్టుకున్నాడు. నడి ఊర్లో ఉండడంతో బాగానే నడిచేది. కొన్ని రోజులయ్యాక పొద్దున పూరీ, సాయంత్రం మిరపకాయ బజ్జీలు చేసి అమ్మేవాడు.

భూమలింగం ఒకసారి కుటుంబంతో ఆ ఊరు వెళ్లాడు. అప్పుడే శోభను చూసాడు గంగయ్య. పెళ్లి చేసుకుంటే శోభనే చేసుకుంటానని పట్టుబట్టాడు. ఎవరూ అడ్డు చెప్పలేదు. పెళ్లి ఖర్చు, కులభోజనం ఖర్చు కల్లు ఖర్చు అన్నీ గంగయ్యనే భరించాడు. చేతిలో డబ్బు ఉంది కాబట్టి దేనికీ వెనకాడలేదు.

శోభ పెళ్లయ్యాక భూమలింగంకు పొట్టగడవడం కష్టమయింది. కొడుకులు లేకపోవడంతో కూతురుకే అన్ని విద్యలు నేర్పించాడు. సాధనా శూరుల వృత్తిలోని అన్ని మెలకువలను నేర్చుకుంది శోభ. పళ్లతో కర్రను అదిమిపట్టి నాగలిని పైకెత్తేది. బలమైన ఇనుప సలాకను గొంతు వద్ద ఆనించుకుని వంచేది. చిన్న ఇనుపరింగులోంచి ముందుగా తల, తర్వాత చేతులు పెట్టి ఈగేది. తాడుపై నడిచేది నిండు బిందెను పళ్లతో ఎత్తేది.

పెళ్లయ్యాక ఆట వస్తువులన్నీ మూలకు పడ్డాయి. బతుకుదెరువు కోసం కోతిపిల్లను పెంచాడు భూమలింగం. రింగ్ లోంచి అటూ ఇటూ దూకడం, పల్టీలు వేయడం, దండం పెట్టడం, రాయిని నెత్తిమీద ఎత్తుకుని నడవడం, డ్యాన్స్ చేయడం లాంటి చిన్న చిన్న ఆటలు నేర్పించాడు. ఆనాటి నుంచి అదే అతడికి జీవనోపాధి అయింది. ఊర్లల్లో, బళ్లల్లో కోతిని ఆటలు ఆడిస్తూ పూట గడుపుకునేవాడు. అత్తను మామను తమవద్దే ఉండుమనేవాడు గంగయ్య. ఒప్పుకునేవాడు కాదు భూమలింగం. 'కాళ్లు రెక్కలు ఆడే దాకా ఇట్లనే చేసుక బతుకుతం. ఇరుగవడ్డంక నువ్వు రమ్మన్నా వద్దన్నా నీ దగ్గరికే వత్తం.' అనేవాడు నవ్వుతూ. పొట్టకు తుట్టిలేకుండా బతికే అల్లుడు దొరికినందుకు సంతోషంగా ఉండేది. అల్లుడి గురించి చెప్పుకుని మురిసిపోయేవాడు.

శోభ ముగ్గురు పిల్లల తల్లయింది. ఆపరేషన్ చేయించుకొమ్మని పట్టుబట్టాడు గంగయ్య. శోభ ఒప్పుకున్నా బక్కవ్వ ఒప్పుకోలేదు. నాలుగవ కాన్పు తప్పక ఆడపిల్ల పుడుతుందని తర్వాత చేయిద్దామని అల్లునికి నచ్చజెప్పింది. అప్పటికే ఊరు రూపం మారిపోయింది. ఊరు మీదుగా తారురోడ్డు వెలిసింది. ఊరంతా తారు రోడ్డు చుట్టూ పెరిగింది. గ్రాండ్ హోటల్, ఉడిపీ హోటల్‌లు వెలిసాయి. గంగయ్య చాయ్ హోటల్ గిరాకీ పూర్తిగా తగ్గిపోయింది. ఎప్పటికప్పుడు పొట్ట మందమే తప్ప వెనక్కు వేసుకునే డబ్బు ఎప్పుడూ మిగల్లేదు. అందుకే పెద్ద పెట్టుబడి పెట్టి పెద్ద హోటల్ తెరిసే తాఖతు లేక గిరాకి రాక హోటల్ మూసేసాడు.

అక్కడా ఇక్కడా అప్పుతెచ్చి సెకండ్ హాండ్ ఆటో ఒకటి కొనుక్కున్నాడు. డాంబర్ రోడ్డు మీద బస్సుచార్జి మాత్రమే తీసుకుని పక్క ఊళ్లకు మందిని జారేసేవాడు. బస్సుకంటే పావుగంట ముందు బస్టాండ్‌లో ఆటోను ఉంచేవాడు. బస్సు అక్కడికి వచ్చేలోపే నిండా మందిని ఎక్కించుకుని బయల్దేరేవాడు. గిరాకీ బాగానే ఉండేది ఒక్కొక్కనాడు. ఆయిల్ ఖర్చులు పోను మూడు వందల వరకూ మిగిలేవి. హోటల్ మీదికంటే ఎక్కువ ఆదాయం రావడం మొదలెట్టింది. జీవితం ఎట్ల గడుస్తదో అన్న బెంగ మాయమైపోయింది గంగయ్యకు. అతడి ఆదాయం చూసాక మరో ఇద్దరు ఆటోలు కొన్నారు. ఎవరు ముందు, ఎవరు వెనుక అన్న ఆరాటం మొదలయింది. నలుగురు కూర్చుండే ఆటోలో ఎనిమిది మందిని ఎక్కించుకునే వారు. ఒకరికంటే ఒకరు ముందుగా చేరుకోవాలనే ఆరాటంతో ఎక్కువ వేగంతో వెళ్లేవారు. ఆ ఆగమాగమే గంగయ్య ప్రాణాలను బలితీసుకుంది.

పొద్దుగూకినాక ప్యాసింజర్లు ఉంటే ఎక్కించుకుని పక్క ఊరికి బయల్దేరాడు. ఆటోలో నిండగా ఇంకా నలుగురైదుగురున్నారు. వీళ్లను అక్కడ చేర్చి వచ్చి మిగిలినవారిని తీసుకుపోవాలన్న ఆరాటంతో వేగంగా నడుపుతున్నాడు. చీకట్లో రోడ్డు మీద వస్తున్న లారీ దగ్గరికి వచ్చే వరకూ సైడ్ ఇవ్వలేదు. ఆటోను పక్కకు తిప్పబోతూ అదుపు తప్పి చెట్టుకు గుద్దాడు గంగయ్య. వెనుక కూర్చున్నవారికి దెబ్బలు తలిగాయి కానీ గంగయ్య ఎగిరి పక్కకు పడ్డాడు. మెడకు దెబ్బ తగిలింది. హాస్పిటల్‌కు చేర్చేలోపే చనిపోయాడు.

ముగ్గురు పిల్లలతో తల్లిగారింటికి చేరింది శోభ. అప్పటికే ఆమె బరువు మనిషి. కాళ్లు రెక్కలు ఆడని వయసులో భూమలింగంపై మరింత భారం పడింది. అంత వరకు ఉన్న ఊరిలోనే పొట్టగడిచేది. కూతురు వచ్చాక సంచారం బయిలెల్లక తప్పలేదు భూమలింగంకు.

"ఎంటిదయ్యో! గట్ల సప్పుడు జేక పన్నవు. ఇప్పుడే నిద్రపట్టిందా! మన ఒకటి రెండు ఊర్లకనుకున్నము. ఇప్పుడు అన్ని ఊర్లకు శని చుట్టుకున్నట్టుంది. ఇక్కడ రెండు పనల్లాయెనట పంటలు పండక". బక్కవ్వ మాటలతో తేరుకున్నాడు భూమలింగం.

"యాడనే! నిద్రవట్టెటట్టున్నాది. సావుదాలకు లేనిరంది మొదలాయె. పొల్ల ఇప్పుడు వట్టి మనిషన్న కాదు. అప్పుడు కాన్పు వద్దు వద్దంటే వినకపోతివి." లేచి కూర్చుంటూ ఆమె చేతిలోని సత్తుగిన్నెను చూసి ఉల్కిపడ్డాడు.

బక్కవ్వ గుడ్ల నీరు గుడ్లల్లనే కుక్కుకుంది. అంత వరకు అణిచిపెట్టుకున్న ఆకలి ఇప్పుడు మరింత ఎక్కువయింది. ఎప్పుడో పొద్దునపూట నాలుగు మెతుకులు తిని బయల్దేరారు. భూమలింగం మౌనంగా బోరింగ్ వద్దకు వెళ్లి కడుపు నిండా నీళ్లు తాగివచ్చాడు. అతడిని వద్దనలేకపోయింది బక్కవ్వ. సత్తు గిన్నెలో ఉన్న పిడికెడు మెతుకుల్ని కోతి ముందుంచి గిన్నె కడిగి బోర్లించి ముడుచుకుని పడుకుంది.

ఇద్దరు మనుమలు వచ్చారు. అడుక్కచ్చుకున్న అన్నం కొరకు కొట్లాడుకోవడం మొదలెట్టారు. వారిని దగ్గరికి పిలిచి రెండు గిన్నెల్లో చెరిసగం పంచాడు. ఆవురావురుమంటూ బుక్కలు పెట్టి తల్లి కొరకు ఆకలి కడుపుతో ఎదురు చూడడం మొదలెట్టారు. బక్కవ్వ నిద్రపోయింది. ఆకలి చంపుకోవడం ఎలాగో తెలియని పిల్లలను చూస్తుంటే భూమలింగంకు నిద్రరావడం లేదు. పిల్లలను పిలిచి కథలు చెప్పి నిద్రపుచ్చడానికి ప్రయత్నించాడు. వాళ్లు విసురుగా వెళ్లి దూరంగా కూర్చున్నారు. అప్పుడప్పుడూ 'అవ్వే' అంటూ కేకలు వేయడం మొదలెట్టారు.

భూమలింగం ఆలోచనల్లో ఉండగానే 'వత్తున్న... వత్తున్న' అన్నమాటలు వినిపించాయి. శోభ వస్తుందని గ్రహించాడు భూమలింగం. అడుగుల చప్పుడు దగ్గరవుతున్న కొద్దీ గుండెలో దడపుడుతుంది. ఆకలితో అలమటిస్తున్న పిల్లలకు ఆ తల్లి ఏమని చెబుతుంది?.. ఎలా నిద్రపుచ్చుతుంది?... అన్న భయం ఎక్కువవుతుంది.

'అవ్వ గిన్నె నిండా బువ్వ తెచ్చింది' పెద్దోడు ఎగిరి గెంతేసాడు. చిన్నోడు వంతపాడాడు. ఆశగా అపనమ్మకంగా భూమలింగం లేచికూర్చున్నాడు. కూతురు చేతిలోని గిన్నెను చూసాక బయం పోయింది. తెచ్చిన అన్నాన్ని కుక్కలతో పాటు అందరికీ పంచింది శోభ. ఈ పూట గడిచిందిలే అనుకున్నాడు భూమలింగం.

తెల్లవారు జామున్నే నిద్రలేచాడు. చిరుగులు పడ్డ పాతకోటును వేసుకున్నాడు. తలకు రుమాలును చుట్టాడు. కోతికి ఎర్ర గౌను తొడిగాడు. తలకు కుచ్చుటోపీ పెట్టాడు. కోతి నుదుటన ఎర్రటి కుంకుమ దిద్ది మెడకు గొలుసును తగిలించాడు.

"తొమ్మక్కా! దొరకు దండం పెట్టు, దొరసానికి దండం పెట్టు. పెద్దలకు సలాంగొట్టు" అంటూ ఇల్లిల్లూ తిరగడం మొదలెట్టాడు. విసుక్కునే వారు విసుక్కుంటున్నారు. కొందరు తిడుతున్నారు. జాలిగా చూస్తున్నారు. పిల్లలు వెంటబడి కోతి చేష్టలకు నవ్వుకుంటున్నారు. పొద్దు పైకెక్కాక తిరుగు ముఖం పట్టాడు భూమలింగం. అతడు వడ్లను అడుక్కునే జోలె భుజానికి వేళాడుతూ గాలికి అటూ ఇటూ కదులుతుంది.

బడివద్దకు చేరుకున్నాడు భూమలింగం. అతడి రాక కొరకే చూస్తున్నట్టుగా కూర్చున్నారు బక్కవ్వ శోభలు. పిల్లలు మట్టిలో ఆడుకుంటున్నారు. భార్యవైపు, కూతురు వైపు చూసే ధైర్యం చేయలేదు భూమలింగం. ఏమైనా వడ్లగింజలు దొరికితే అమ్మి నూకలు తెచ్చుకుంటే ఈ పూట గడుస్తుందనుకున్నాడు. ఇప్పుడు భార్య కళ్లల్లో కనిపించే భయాన్ని చూసి తట్టుకునే శక్తి లేదనిపిస్తుంది. జోలెను కిందికి జార్చి నీరసంగా కూలబడిపోయాడు. ఏమనుకున్నారో కానీ తల్లీకూతుల్లిద్దరూ కూడబలుక్కున్నట్టు సత్తుగిన్నెలతో బయల్దేరారు. ముగ్గురు పిల్లలు పాముపిల్లల్లా తలోదిక్కు గిన్నెలతో పరిగెత్తారు.

అరగంట తర్వాత ఆగమాగాన తిరిగి వచ్చింది శోభ. వస్తూనే గడగొయ్యను తాళ్లను చేతబట్టుకుంది. ఇనుప రింగ్‌ను మెడకు వేసుకుంది. ఇనుప సలాకను ఇతర వస్తువులను వెదకడం మొదలెట్టింది. అది గమనించిన భూమలింగంకు భయమేసింది. ఇంటి నుండి ఆ వస్తువులు తెద్దామన్నప్పుడే భయమేసిందతనికి. బలవంతాన కట్టగట్టింది శోభ. ఇప్పుడు ఆ వస్తువులను సదురుతుంటే ఆమె ఏం చేయబోతుందో అర్థమయింది.

"ఏంది బిడ్డా! అవ్వి సదురుతున్నవు. ఏం చేత్తవు...?" ఆందోళనగా అడిగాడు భూమలింగం.

"మనం ఊర్లెకచ్చిన గడియ మంచిది నాయినా! ఎవలో పెద్ద దొరనట. పట్నంల ఉంటడట. నిన్న వచ్చిండట. నన్ను చూడంగనే పైడిబామనోల్లా! అన్నడు. అవును దొరా అన్న. 'అబ్బ! పైడి బామనోల్ల ఆట చూడక ఎన్ని రోజులాయె. అయినా అంతమంచి సర్కస్ ఫీట్లు ఇప్పుడు ఎవలు జేత్తున్నరు. నా చిన్నప్పుడు ఒక ఆట జూసిన' అంటూ మన తాత పేరు జెప్పిండు. అదే దొరా! నేను ఆడి మనుమరాలినే! మీరు ఆడిపియ్యండ్రి. ఎంత మంచిగాడుతమో చూడుండ్రి అన్న. కాళ్లు కడుపులు పట్టుకుని బతిలాడిన. మూడు తొవ్వలకాడ ఆడుమన్నడు. మూడు నూర్లు ఇత్తనన్నడు. బతిలాడితే ఇంకో వంద ఎక్కువిత్తనన్నడు. ఆట ఆడితే యాభయో నూరో చిల్లర దొరుకుతయి." చెప్పుకుంటూనే వస్తువుల్ని సర్దుతుంది శోభ.

మొదట ఒప్పుకోలేదు భూమలింగం. భార్యా మనువలు ఖాళీగిన్నెలతో కాలే కడుపులతో తిరిగి వచ్చారు. ఐదు వందలు వస్తే కొన్ని రోజులు గడుస్తాయి. పిల్లల ఆకలి తీరుతుంది. లేదంటే మాడి చచ్చిపోతారు. అందుకే సరే అన్నాడు. అతడు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఆడాలనే నిర్ణయించుకున్న శోభకు ఇప్పుడు పూర్తి ధైర్యం వచ్చింది. చాలా రోజుల తర్వాత ఆట వస్తువులను తాకుతున్నందుకు గతమంతా మనసులో మెదులుతుంది.

"పైలంగ చెయ్యాలె బిడ్డా. వట్టి మనిషివన్నా కాదు. బరువు మనిషివి. ఏమన్నైతే నోట్లే మన్నే. నచ్చిన కాడికాయె, మెచ్చిన కాడికాయె. ఈ ఊరు కాకపోతే ఇంకో ఊరు. నీకు చాతనైన ఆటలే ఆడు. ఎగిరేటియి దుంకేటియి ఆడకు..." వస్తువులు సర్దుతున్నంతసేపూ చెబుతూనే ఉంది బక్కవ్వ. శోభ ఊ కొడుతూనే ఉంది. దిగులుతో మౌనంగా వారివెంట బయల్దేరాడు భూమలింగం.



మూడు తొవ్వలు, గాంధి గద్దె దగ్గర వేపచెట్టు కింద ఆగారు అందరు.

(తరువాయి 48వ పేజీలో)



జనహర్ష గ్రూప్ - ఒక విభిన్న తరహాకి చెందిన నైతిక కార్పొరేట్ ఉద్యమం



# ప్రేమకథతో సరికొత్త ప్రయోగం

## ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం



కొత్త తరహా పేరు - కొత్త తరహా కథ - కొత్త తరహా పబ్లిసిటీ, కొత్త తరహాలో ప్రేక్షకులను కొంత ఇబ్బంది పెట్టిన సినిమా ఇది. నిజానికి సినిమా ప్రారంభం రొటీన్‌కి భిన్నంగా వుంది - ముగింపు అంతే. రెండింటి మధ్యలో సినిమాతోనే అసలు సమస్యంతా. ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తుంది. ఈ సినిమా దర్శకుడు పూరీ జగన్నాధ్. కొన్ని సన్నివేశాలు సరదాగా, కొన్ని టచింగ్‌గా వుండటం అన్నది సినిమా బావుండటానికి కారణం కావు అని తెలుసుకోవాలి. అయితే ఈ సినిమా అసభ్యంగా లేదు. ఒక్క కామెడీ ట్రా(ష్)క్ తప్ప. దీని గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఎల్బీ శ్రీరాంను ప్రేక్షకులు భరించలేని స్థితికి తీసుకొచ్చారు సిన్మావాళ్ళు. కల్పనా రాయ్‌తో ఎల్బీశ్రీరాం ప్రేమ ప్రహసనం (కామెడీ అట! వాక్! వాక్!) ఏ మాత్రం భరించలేరు ప్రేక్షకులు. అది క్షమిస్తే సినిమాను కొంతవరకు భరించవచ్చు. లేకపోతే ప్రేక్షకుల ఖర్మ! కథ గురించి చెప్పే ముందు ఏ మాటకామాటే చెప్పుకుంటే - నిజానికి ఇది రొటీన్‌కు భిన్నంగా తీయాలని ప్రయత్నించిన సినిమానే. అయితే సరిగ్గా హ్యాండిల్ చెయ్యలేకపోవటం, లాగబడిన సన్నివేశాలు, రోతపుట్టించే కామెడీ ట్రాక్ - చాలా వరకు సినిమాను రొటీన్‌గా మార్చేశాయి. దాంతో ఓ ప్రయత్నం దెబ్బతింది. ప్రేక్షకులకు కొంత నిరాశను కలిగించింది.

కథ... శ్రావణి (తనూరాయ్) అనబడే ఒకమ్మాయి, సుబ్రహ్మణ్యం (రవితేజ) చచ్చిపోవాలని నిర్ణయించుకుని (కొండమీద నుంచి దూకి) విశాఖ బీచ్‌కు వస్తారు. ఒకరినొకరు పలకరించుకుని చివరికి సుఖంగా చావాలని (నిద్రమాత్రలు మింగి) సుబ్రహ్మణ్యం రూంకి వెళతారు. (ఇంతవరకు బాగానే వుంది సినిమా. కొంతవరకు టచింగ్‌గా కూడా వుంది). అసలు వాళ్ళు ఎందుకు చావాలనుకున్నారో చెప్పలేదు కదూ! సుబ్రహ్మణ్యం ఉద్యోగం లేదని - శ్రావణి మేనమామ తమ్ముడిని పెళ్ళి చేసుకోవటం ఇష్టంలేక. సరే రూంలో నిద్రమాత్రలు మింగుతారు. మింగిన తర్వాత సుబ్రహ్మణ్యంకు పోస్ట్ వస్తుంది. అందులో ఉద్యోగంలో జాయినవ్వమని వుంటుంది. సుబ్రహ్మణ్యం బతకాలనుకుంటాడు. సరే! ఇంటి యజమాని ఎల్బీ ఇద్దర్నీ కాపాడతాడు. హాస్పిటల్‌లో కోమాలో నుంచి బయటపడిన సుబ్రహ్మణ్యంకు శ్రావణి కనపడదు. సరే ఉద్యోగంలో చేరి 'నాకు ఉద్యోగం వచ్చింది. నిన్ను పెళ్ళి చేసుకుంటాను' అని ప్రకటన ఇస్తాడు. కాని శ్రావణి రాదు - కనపడదు. ఇక ఇక్కడ బాస్ కూతురు సంజన (షీన్) సుబ్రహ్మణ్యంను ప్రేమించటం మొదలు పెడుతుంది. అంతలో సుబ్రహ్మణ్యం తల్లి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి పెళ్ళికి అతన్ని ఒప్పిస్తుంది. అక్కడే పక్కన శ్రావణి పెళ్ళి కూడా జరుగుతూ వుంటుంది. పేపర్‌లో ప్రకటన యాదృచ్ఛికంగా చూసిన శ్రావణి పారిపోతుంది. మిత్రుల ప్లాన్ వల్ల సుబ్రహ్మణ్యం పెళ్ళి ఆగిపోతుంది. శ్రావణి సంజన వాళ్ళ ఆఫీస్ (మరో బ్రాంచి)లో ఉద్యోగంలో చేరుతుంది. సంజనకు సుబ్బు వెతుకుతున్న శ్రావణి ఈమేనని తెలిసి మరో ఊరు భోపాల్ ట్రాన్స్‌ఫర్ చేస్తుంది. వెళ్ళటానికి తయారవుతుంది. (ఎందుకంటే అంతకు ముందే సుబ్రహ్మణ్యంను మరో ఆమెతో చూసి పెళ్ళయ్యిందని భ్రమపడినందువల్ల) క్లైమాక్స్‌లో ఊహించినట్లే శ్రావణి సుబ్రహ్మణ్యం ఒకటవుతారు.

అయితే ఇక్కడ రొటీన్‌కి భిన్నంగా వుంది క్లైమాక్స్. శ్రావణి మెడలో మేనమామ తమ్ముడు తాళి కట్టేస్తాడు! శ్రావణి చచ్చిపోవాలని మళ్ళీ విశాఖ(!) బీచ్ కొండ మీదికి వెళితే - సుబ్రహ్మణ్యం వచ్చి కాపాడతాడు. అది పెళ్ళికాదని కన్విన్స్ చేస్తాడు. ఇది బావుంది!

సినిమాలో కొన్ని మంచి అంశాలు వున్నాయి. ఫొటోగ్రఫీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. కొన్ని దృశ్యాలు ఫొటోఫ్రేముల్లాగా వున్నాయి. సినిమాలో ఒకటి రెండు సన్నివేశాలు చిత్రీకరించిన తీరు బావుంది. 'చచ్చిపోవాలని నిర్ణయించుకుని ఇద్దరూ బీచ్‌లో నడిచే దృశ్యాలు, డైలాగులు, హీరో శ్రావణికి పీచు మిఠాయి కొనివ్వటం వంటివి. శ్రావణి సుబ్రహ్మణ్యంకు పెళ్ళయ్యిందని భ్రమపడే సన్నివేశం కూడా బావుంది. (అయితే ఆమె మళ్ళీ పెళ్ళి కాలేదని ఎవరో చెపితే నమ్మటం బాలేదు). ఈ సిన్మా మరీ బాలేదని చెప్పటం న్యాయం కాదు. కానీ కామెడీ ట్రాక్ తీసేసి మరింత శ్రద్ధ వహించి వుండి వుంటే ఇంకా బావుండేది. దర్శకుడు ప్రతిభావంతుడే కానీ మధ్యలో భయపడ్డాడని రెండు మూడు చిత్రీకరణల్లో తెలుస్తుంది. పాత్రల విషయంలో మరింత శ్రద్ధ చూపించాల్సింది. హీరోయిన్‌లు ఇద్దరూ నిరాశ పరుస్తారు. మరో పాత్రలో రవితేజ కొంతవరకు ఈజ్ వున్న నటుడిగా కన్పించాడు. మంచి పాత్ర దొరికితే బాగా నటించే అవకాశం వుంది. మిగతా పాత్రల్లో తనికెళ్ళ పర్వాలేదు. అయితే మరో పాత్రలో (సుబ్రహ్మణ్యం బాస్) ధర్మవరపు సుబ్రహ్మణ్యం సీరియస్ కామెడీ కొంతవరకు నవ్వించింది. అతన్ని సరైన పాత్రల్లో, సరైన పద్ధతిలో సినిమాపరిశ్రమ ఉపయోగించుకోవటం లేదేమోఅనిపిస్తుంది.

ఈమధ్యవస్తున్న (వచ్చిన) చాలా తెలుగు సినిమాల కంటే ఈ సినిమా బెటర్. కొంతవరకు సిన్సియర్‌గా ప్రయత్నం చేసి ఓ క్లీన్ సినిమా తీయాలన్న దర్శక నిర్మాతల ఉద్దేశ్యం అభినందించదగ్గది. అయితే సినిమా మొత్తం కళాత్మకంగా (వ్యాపార విలువలతో పాటు) తీయాలంటే మరింత శ్రద్ధ, సన్నివేశాల కల్పనలో సృజనాత్మ కత అవసరమని దర్శకుడు గ్రహించాలి. అయితే ఓ ప్రయత్నంగా దీన్ని భావించి-చూడగలిగే సినిమా ఇది. (గందరగోళంతో కూడిన చాలా తెలుగు చిత్రాల కన్నా మేలు)●

- ఫిలాసి

# సరదాగా, క్రియేటివ్‌గా, కామెడీగా

## డుం డుం డుం



"ఒక దొంగ ఎలాగైనా సరే జైలుకి వెళ్ళాలనుకుంటాడు. ఎన్నో ప్రయత్నాలు చేస్తాడు. ఏమీ అచ్చిరావు. చివరకు మంచివాడు గానే వుండాలని మార్పు కోసం ప్రయత్ని స్తుంటే పోలీసులు చిన్న కారణం మీద అరెస్టు చేసి తీసుకెళ్తారు"- ఇది డుం డుం డుం సినిమా కథ కాదు. ఓ హెన్రీ రాసిన ఒకానొక కథ. అయితే డుం డుం డుం సినిమా కూడా ఇదే పాయింటు మీద ఆధారపడింది. ఒకమ్మాయికి (జ్యోతిక) ఒకబ్బాయికి (మాధవన్) తల్లిదండ్రులు పెళ్ళి కుదురుస్తారు. అయితే ఇద్దరూ కలిసి పెళ్ళి చెడగొట్టటానికి ఎన్నో ప్లాన్లు వేస్తారు. ఫలించవు. చివరకు చిన్న కారణం మీద పెళ్ళి చెడిపోతుంది - వారి ప్రమేయం లేకుండా. మళ్ళీ ఇద్దరు పెళ్ళి చేసుకోవాలనుకుంటారు - చివరి దాకా కుదరదు. ఈ రెండింటి మధ్య అల్లబడిన కథ డుం డుం డుం...

అయితే కామెడీతో తేలికగా, హుషారుగా నడవ్వలసిన సినిమా సెంటిమెంటు, మెలోడ్రామా ఎక్కువై బరువైంది. సరదాగా సాగే సన్నివేశాలతో చకచకా నడిచిన కథ (మొదటి సగం) మిగతా సగాని కొచ్చేసరికి బరువుగా నడుస్తుంది. చివరికి ఏం జరగాలో అదే జరుగు తుంది. అయితే మధ్యలో వేగం తగ్గటం వల్ల ప్రయాణీకులకు అలసట కలుగు తుంది. రిలీఫ్‌గా మధ్యలో కామెడీ వుంది... కాని సినిమా అనుకున్న రీతిలో మలచబడ లేక పోయింది. మణిరత్నం సినిమా అంటే జనానికి కొంత ఎక్స్‌పెక్టేషన్ వుంటుంది. ఈ సినిమా అదే తరహాలో వున్నా కొంతవరకు నిరాశ పరిచింది. అయితే ఈ మధ్య వస్తున్న మూస సినిమాలకు భిన్నమైన కథనం వుండటం ఓ ప్లస్ పాయింటుగా వుంది.

కథాపరంగా సాధారణమైన కథే అయినా నడిపిన పద్ధతి మాత్రం సరదాగానే వుంది. పెళ్ళంటే ఇష్టం లేని అబ్బాయికి, అంతగా అయిష్టం లేని అమ్మాయికి పెళ్ళి కుదురుతుంది. (మాధవన్, జ్యోతిక). ఇద్దరూ పెళ్ళి చెడగొట్టే ప్రయత్నాలు చేస్తారు (ముఖ్యంగా మాధవన్). అన్నీ బెడిసికొడతాయి. ఇక పెళ్ళవుతుందనగా పేకాట దగ్గర వియ్యంకు లిద్దరికీ చిన్న గొడవ వచ్చి - ఓ కత్తిపోటు సంఘటన జరిగి- పెళ్ళి చెడుతుంది. అమ్మాయి కూడా ఇంజనీరింగ్ కోసం చెన్నై వస్తుంది. మళ్ళీ అమ్మాయి, అబ్బాయి కలుసుకుంటారు. సహజంగానే ప్రేమ పుడుతుంది. అయితే అప్పటికే ఊర్లో ఇద్దరు తండ్రుల మధ్య శత్రుత్వం పెరిగిపోయి వుంటుంది. (అసాధారణ రీతిలో). కోర్టులు, తగాదాలు మధ్యలో వస్తాయి. తర్వాత అనేక నాటకీయ సంఘటనలతో మలుపులు తిరక్కుండానే ముగుస్తుంది.

సినిమా కొంతవరకు బాగానే వుంది అంటే దానికి కారణం మొదటి సగం - రెండోది కామెడీ. (తెలుగు వాళ్ళు చాలా నేర్చుకోవాలి దీన్ని చూసి) లాయర్ పాత్రలో మణివణ్ణన్ తనదైన శైలిలో సీరియస్ కామెడీని పండించాడు. ఇక మాధవన్ స్నేహితుడి పాత్రధారి కూడా కామెడీని బాగానే పలికించాడు. డబ్బింగ్ సినిమాకు సరైన డైలాగులు రాయటం అంత సులువు కాదు. అయితే శ్రీ రామకృష్ణ మాటలు చాలావరకు సినిమాలో పాత్రలకు ప్రాణం పోశాయి. మొదటి సగంలో కొన్ని సన్నివేశాలు క్రియేటివ్‌గా వున్నాయి. పెళ్ళి నిశ్చితార్థం జరుగుతున్నపుడు ఎలా చెడగొట్టాలి అన్న అంశం మీద పెళ్ళికూతురి చెల్లెలు పదేపదే మాధవన్‌తో మాట్లాడటం - మళ్ళీ అక్కకి ఆ మాటలు చేర్చటం బావుంది. అలాగే మాధవన్ తన అక్కతో లేనిపోని మాటలు చెప్పి పెళ్ళికూతురి ఇంటికి తీసుకురావటం - వంటివి బావున్నాయి. అయితే పేకాటదగ్గర పెళ్ళికూతురి తండ్రి మోసం చేశాడన్న చిన్న కారణంతో పెళ్ళికొడుకు తండ్రి రెచ్చిపోయి నానా మాటలు అనటం - ఒకరు కత్తిపోటుకు గురికావటం సమంజసంగా లేదు.

సంగీతపరంగా (ఇళయరాజ కుమారుడే కార్తీక్ రాజా) ఒకటి రెండు పాటలు బాగున్నాయి. మిగతావి గొడవగా గందరగోళంగా వున్నాయి. నటనాపరంగా మాధవన్ మంచి నటుడినేవనిపించాడు. జ్యోతిక పర్వాలేదు. ఇతర పాత్రల్లో పెళ్ళికొడుకు తండ్రి - తర్వాత తల్లి సహజంగానే వున్నారు. ఇక కామెడీ ట్రాక్ - కొంచెం ఎక్కువగా వున్నప్పటికీ నవ్వించింది. దానికి డైలాగులు తోడయ్యాయి. తెలుగు సిన్మాలో ఇలాంటి కామెడీ మనకి కనిపించదు. ఈ మధ్య కొంచెం రోత కూడా పుట్టిస్తోంది.

సినిమాకు ఫొటోగ్రఫీ కూడా కొంచెం సాయపడింది. కొన్ని ఫ్రేములు అందంగాను సహజంగాను వున్నాయి. ఈ సినిమాకు మణి రత్నం దర్శకత్వం వహించలేదు. నిర్మాతగా వున్నాడు. అయినా టేస్ట్ అక్కడక్కడా ప్రస్ఫుటంగా కనిపించింది. కథ పెద్దగాలేని సినిమాను నడపటం కత్తి మీద సాము. అయినా దర్శకుడు శక్తి మేరకు కృషి చేసినట్లే. అయితే సన్నివేశాలు మరీ కథనం కోసమే అల్లబడినట్లు ప్రేక్షకులకు చాలాసార్లు అనిపించటం సినిమాకు మైనస్ పాయింటు.

చివరగా క్లైమాక్స్ గురించి చెప్పుకోవాలి. సాధారణంగా ఇలాంటి సినిమాల్లో (తెలుగు అయితే మరీ) క్లైమాక్స్ త్యాగాలు, ఫైట్లు లేదా ఓ రకమైన టెన్షన్ వంటి బిల్డప్‌లతో ముగుస్తుంది. ఈ సినిమాలో అలాంటివేవీ లేవు. పెళ్ళి కొడుకు తండ్రికి నిజం తెలిసి పెళ్ళికూతురి తండ్రిని సిన్సియర్‌గా క్షమాపణ అడగటం. అక్కడ ఆ విషయం నేరుగా ఫోన్ ద్వారా తెలుసుకున్న హీరో మామూలుగా వెళ్ళి హీరోయిన్‌ని కలుసుకుని ఐ లవ్ యూ అనటం - ఆమె ఒప్పుకోవటంతో ముగుస్తుంది. అంత సింపుల్‌గా వుంది. ఎందుకలా చెప్పవలసి వచ్చిందంటే ఒక ఉదాహరణ చెప్పాలి. క్లైమాక్స్‌కు ముందు హీరోయిన్ తండ్రి తన కూతురికి తన అల్లుడితో పెళ్ళి చేస్తానని చెపుతాడు. అదీ హీరో ఎదురుగానే. అయితే ఆ ప్రయత్నం చెయ్యడు. ఎందుకంటే అల్లుడికి ఇష్టం లేదు. అదే తెలుగు సినిమా అయితే అక్కడే పెళ్ళి హడావుడి హీరో పరుగులు - అంతా గందర గోళంగా వుండేది. పైగా పెళ్ళికొడుకు తండ్రి సిన్సియర్‌గా క్షమాపణ అడిగితే పెళ్ళికూతురి తండ్రి ఒప్పుకోవటం-అయితే పెళ్ళి విషయం కూతురికే వదిలేస్తున్నానని చెప్పటం- సహజంగావుంది. ఇది గొడవల్లేని క్లైమాక్స్.

పోతే పేకాటలో ముక్కలు దాచి మోసం చేసిన డాక్టర్ (ఇది సినిమాకు కీలకం!) మధ్యలోనే ఆ పని తానే చేశానని చెప్పకపోవటం - చివర్లో చెప్పటం-కేవలం సినిమా నడవటానికే కదా అని ప్రేక్షకులు అనుకునేలా వుండటం - ఒక మైనస్ పాయింటు. అయితే అసభ్యతకు తావు లేకుండా - సరదాగా, క్రియేటివ్‌గా, సరైన కామెడీతో చేసిన (తీసిన) ప్రయత్నం ఇది. కొంచెం జాగ్రత్త వహించి వుంటే ఇంకా బావుండేది. సినిమా మరింత ఆకట్టుకునే అవకాశం వుండేది●

- సి.యస్.

# రొమాన్స్ ఎక్కువ థ్రిల్స్ తక్కువ




ఒక రొమాంటిక్ - సస్పెన్స్ - థ్రిల్లర్ తీయాలనుకుని రొమాన్స్ ఎక్కువ చే(తీ)సి సస్పెన్స్ - థ్రిల్ మర్చిపోతే ఏం జరుగుతుంది? 'అజ్నబీ' (అనామకుడు(లు)) తయారవుతుంది. 'బాజీగర్' లాంటి హిట్ సినిమా తీసిన అబ్బాస్ - మస్తాన్ మరో థ్రిల్లర్‌ను తీయబోయి 'ఖరీదైన' (అవును ఇది చాలా ఖర్చు పెట్టించిన సినిమా!) తప్పు చేశారు. మామూలుగా భారతీయ సినిమాలు (ముఖ్యంగా తెలుగు - హిందీ) ఏదైనా ఆంగ్ల సిన్మా కాపీ చేసే తీస్తున్నారు కనుక, ఇది కూడా కొంతమేరకు 'కాన్సెంటింగ్ అడల్ట్స్' అన్న సినిమాకు కాపీనే. హీరోయిన్‌లు (ఇద్దరు!), పాటలు (ఎన్నో తెలియదు!) ఎక్కువై పోయిన సినిమాలో ఏదైనా థ్రిల్(!?)కు చోటు వుండే అవకాశాలు తక్కువే. పైగా ఇద్దరు హీరోలు. కానీ అందమైన లొకేషన్‌లు - అమ్మాయిలు - ఫొటోగ్రఫీ చూడాలనుకుంటే ఈ సినిమా సరిపోతుంది. ఆ ఆ 'విభాగాల్లో' మరీ నిరాశ పరచదు. అయితే మొత్తంగా సినిమా మాత్రం బోర్ కొట్టిస్తుంది. మరో విషయం ఏమిటంటే ఇందులో సస్పెన్స్ (వుంటే!) ముందే తెలిసిపోతుంది. పాత్రల చిత్రణ అలా వుంది మరి. పాటలు ఎంత తక్కువయ్యాయంటే - ఒక హీరో పోలీసుల బారినుంచి తప్పించుకునే క్రమంలో - టెన్షన్‌లో వున్నపుడు కూడా ఒక పాట పాడుకోవటమంత! అది లేకపోతే సినిమా మరింత వేగంగా నడిచేదని మాత్రం కాదు. అసలే నత్తనడక నడుస్తున్న సినిమా మరింత నవ్వుకునేలా తయారయ్యింది. జానీలీవర్ (మనకి తెలుగులో ఎల్బీ శ్రీరాం లాగా!) కామెడీ గందరగోళంగా, గొడవ గొడవగా వుండి పెద్దగా అర్థం కాదు. సినిమా వేగాన్ని మందగిస్తుంది. సినిమా సగభాగం వరకు ఆటలు పాటలతోనే గడిచిపోయి - మిగతా సగం వేగం తగ్గి (ముందు వేగం వుందని కాదు) డల్‌గా, చివరకు ఓహో అయిపోయిందా? అనేలా వుంది.

సినిమా కథ బాబీడియోల్‌కు - కరీనాకు పెళ్ళి కావటంతో మొదలవుతుంది. ఇద్దరూ స్విట్జర్లాండ్ (మనకి తెలిసిన ప్రదేశమే!) వెళ్ళి ఒక ఇంట్లో చేర్తారు. పక్కింట్లో మరో జంట అక్షయ్ కుమార్ - బిపాష బాసు (కొత్తమ్మాయి) వుంటారు. నలుగురు మంచి (?) స్నేహితులవుతారు. షికార్లు అవీ మామూలే. ఇది సినిమా మొదటి భాగం. ఇందులోనే కథకు ట్విస్ట్ అనబడే సంఘటన వుంది (అలా అన్పించదు). అక్షయ్ కుమార్ బాబీ డియోల్‌తో భార్యలను సరదాగా మార్చుకుందాం అంటాడు (దీన్ని ఆంగ్లంలో వైఫ్ స్వాపింగ్ అంటారట!) కానీ డియోల్ మాత్రం ఒప్పుకోడు.

సరే సినిమా రెండవ భాగంలో అక్షయ్ కుమార్ భార్య హత్య చేయబడుతుంది. నేరం (ఎందుకో మరి?) డియోల్ మీదికి వస్తుంది. అక్షయ్ కుమార్ వేసిన ప్లాన్‌లో మొదటి భాగం అది. సరే డియోల్ సహజంగానే కోర్టులో నుంచి తప్పించుకుంటాడు (మనకి పోలీసులను వెర్రివాళ్ళుగా, చేతకాని వాళ్ళుగా చూపించటం మామూలే కదా!). చివరికి అక్షయ్ కుమార్ ప్లాను గురించి తెలుసుకుంటాడు. ఇక మిగతాది చెప్పటం బావుండదు (సస్పెన్స్ కదా మరి?). చివరికి ఏమవుతుందో చాలావరకు ముందే తెలుస్తుంది కనుక - చివరకు ప్రేక్షకులు ఆశ్చర్యపోవటం వంటిది జరగదు.

సినిమాలో చాలాలోపాలున్నాయి. ముఖ్యమైంది అక్షయ్‌కుమార్ వేసిన ప్లాను - బలహీనంగా వుంది. అంత పకడ్బందీగా ప్లాను వేసినవాడు మూర్ఖంగా కొన్ని 'క్లూ'లు వదిలేయటం విడ్డూరం. సాధారణంగా ఒక మర్డర్ మిస్టరీలో వుండాల్సిన వేగం దీంట్లో లోపించింది. చివరకు అక్షయ్ తన ప్లానంతా వివరంగా పూసగుచ్చినట్లు చెప్పటం - అది రికార్డు కావటం ఎంతో పురాతన పద్ధతి. కంప్యూటర్ ద్వారా కూడా కొంత తమాషా చేయబడింది. డియోల్ (ఒక 'పోలో' కోచ్) కంప్యూటర్‌ను ఎంతో సులువుగా హ్యాండిల్ చేసి (పాస్‌వర్డ్ గట్రా), మాయ చేసి ఇంకా ఏదేదో చేస్తాడు?

సినిమాలో కథ లేదు. కథనం మరీ పేలవం. ఎక్కువ భాగం హీరోయిన్‌లనే నమ్ముకోవటం జరిగింది. కొన్ని పాటలు మరీ శృతి మించాయి. ఇద్దరు హీరోయిన్‌లు 'ఒళ్ళు దాచుకోకుండా' శ్రమ పడ్డారు. హీరోలు కూడా ఒళ్ళు వంచి శ్రమించారు. నటన వరకు అక్షయ్ ఓవర్ యాక్షన్ చేశాడు. బాబీ డియోల్ పర్వాలేదు. కరీనా, బిపాషా గురించి పెద్దగా చెప్పుకోదగ్గ విషయాలేమీ లేవు. సినిమాలో చాలా అందమైన, ఖరీదైన లొకేషన్‌లు వున్నాయి. భారీగా ఖర్చు చేయబడింది. మారిషస్ నుంచి స్విస్ దాకా ఎన్నో సుందర ప్రదేశాలను మనోహరంగానే చూపించారు. అయితే శ్రద్ధంతా 'అందాల'పైనే పెట్టటంతో సినిమా అందంగా తయారు కావటం సంగతి అటుంచి-పేలవంగా తయారైంది. హీరోయిన్‌లు పోటీలు పడి తమని తాము ప్రదర్శిం చుకున్నారు. అది చాలా వరకు 'చీప్'గా వుంది.

క్లైమాక్స్ తర్వాత చివరకు ఇద్దరూ (ఒక హీరో, హీరోయిన్) ఇండియా ఎలా చేరుకోగలిగారో అర్థం కాదు. పైగా చివరి సన్నివేశాల రూపకల్పన ఊహకు కూడా అందదు. ఇంకో విషయం ఏమిటంటే ఇలాంటి సినిమాల్లో నేపథ్య సంగీతానికి ఎంతో ప్రాధాన్యత వుంటుంది. ఈ సినిమాలో అది కనిపించలేదు. ఒకటి రెండు పాటలు హిట్టయి నప్పటికీ సినిమా హిట్ కావటం కష్టమే. నిజానికి సస్పెన్స్ - థ్రిల్లర్‌ను సిన్సియర్‌గా వదిలేసి రొమాంటిగ్గా చివరి వరకు సినిమా తీసినా బావుండేదేమో? అలా చేసి ఇలా చేసి ఓ సాధారణమైన సినిమా తీశారు ఇద్దరు పోల్లర్స్ (అబ్బాస్ - మస్తాన్. 'పోల్లర్' కూడా వీళ్ళు తీసిందేనని ఇక్కడ ప్రస్తావించటం అవసరం)●

- సి.యస్. సలీంబాషా

